
# సుమతి


అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

01-08-2023 సంపుటి -1 స్వాతంత్ర్య దినోత్సవ (ఆగస్టు ) సంచిక-6 రూ.25/-
















చీఫ్ ఎడిటర్
**శ్రీమతి ఎ. శ్రీవిద్య**






ఎడిటర్
**శ్రీమతి కె. వీణ**

## తెలుగు సాహితీ జగత్తులో
## అనతి కాలంలోనే ధ్రువతారగా నిలిపినందుకు
## సుమతిని
## (సమగ్ర సకుటుంబ మాసపత్రిక)
## ధన్యవాదాలు తెలుపుతూ

- ఎడిటోరియల్ బోర్డ్

# సుమతిలో ప్రకటనలు ఇవ్వండి

అనతి కాలంలోనే అశేష పాఠకలోకానికి చేరువైన
సుమతి సకుటంబ మాసపత్రికలో ప్రకటనలు ఇవ్వండి
కవర్ పేజి కలర్ :రూ.5000/-
కవర్ పేజి బ్లాక్ అండ్ వైట్ :రూ. 3000/-
లోపలి పేజీల్లో కలర్ :రూ2000 /-
లోపలి పేజీల్లో బ్లాక్ అండ్ వైట్ :రూ.1000 /-

# రచనలకు ఆహ్వానం


యువ రచయితలను ప్రోత్సహించాలనే సదుద్దేశంతో కథలు, కవితలు, కార్టూన్లను, సమకాలీన వ్యాసాలను ఆహ్వానిస్తున్నాము. రచనలు తమ సొంతమేనని మరెక్కడా ప్రచురితం కాలేదని హామీ పత్రం తప్పని సరిగా జత చేయాలి. రచనలన్నీ యునికోడ్ లో టైపు చేసి ఈ క్రింది ఇ మెయిల్ కు పంపగలరు

sumathi.kathalu2023@gmail.com

sumathi.kavitalu2023@gmail.com



చీఫ్ ఎడిటర్
**శ్రీమతి ఎ. శ్రీవిద్య**





ఎడిటర్
**శ్రీమతి కె. వీణ**



# సుమతి చందాదారులుకండి

ఆరోగ్యకరమైన సాహిత్యాన్ని కుటుంబం మొత్తానికి అందించాలని తెలుగు భాషకు మరింత ఉన్నత స్థానాన్ని కల్పించాలని మీ ముందుకు ప్రతి నెల ఒకటవ తారికునే వస్తుంది. ఇప్పుడు సుమతి పత్రికను ఆన్లైన్లో కూడా చదవ వచ్చు

https://sumathimasapathrika.com

## సుమతి

కుటుంబ మాసపత్రిక

**సుమతి** మాసపత్రిక అంతర్జాల పత్రిక విడి ప్రతి వెల. **రూ. 25 /-** రూపాయలు

సంవత్సర చందా కి కేవలం **రూ. 250/-**

ఐదు సంవత్సరాల చందా కేవలం **రూ. 1,200/-**

ఐదు సంవత్సరాలు చందా కట్టిన వారికి 200 విలువచేసే పుస్తకాలను ఉచితంగా పంపబడును

ఈ క్రింది ఫోన్కు గూగుల్ పే కు లేదా ఫోనేపే కు చేయవచ్చు. 7893111985

# సుమతి



## సంపాదకీయం

### ఎన్నాళ్ళీ నరమేధాలు

ఓ  మహిళ దేహం మీద నిర్భీతిగా, నిర్లజ్జగా, నిస్సంకోచంగా ఎగబడిన మగ చేతులను చూసి అక్కడి ప్రజానీకం నిస్సహాయ క్రోధం తో వణికిపోతున్నారు. గిరిజన తెగకి చెందిన ముగ్గురు మహిళలను నగ్నంగా మార్చి, ఊరేగించి, అందులో ఒకరిని అత్యాచారం చేసిన ఘటన తాలూకు వీడియో ఇప్పుడు దేశంలో అనేకమందిని కలవరానికి లోను చేస్తోంది. సోషల్ మీడియా అందరికీ అందు బాటులోకి వచ్చాక స్త్రీలను, దళిత, గిరిజనులను వివస్త్రలను చేసి చితక బాదడం, చంపడం వంటి వీడియోలు అడపాదడపా వైరల్ అవుతూ ఉన్నాయి. నచ్చిన దుస్తులు వేసుకోవడం, నచ్చిన చోట్లకి వెళ్ళడం, నచ్చిన వారితో కలిసి గడపడం, ఇష్టమైన ఆహారం తినడం తప్పుగా మారి పోయాయి. ప్రేమలు, పరువులు, చేతబడుల వంక బెట్టి వారి శరీరాలను దారుణంగా హింసించడం. వీటన్నిటికీ పీడిత వర్గాల పట్ల సమాజానికి ఉన్న తక్కువ భావనే తక్షణ కారణం అయి ఉండొచ్చు. కానీ చాలా సందర్భాల్లో వేరే బలమైన కారణాలు ఉంటాయి.కులమైనా, మతమైనా దేశమైనా సమాజంలోని ఏ ప్రధానమైన ఆంశంలోనయినా బలమైన వర్గం బలహీన వర్గంపై దాడి చేయాలంటే అందుకు అనువుగా దొరికేది ముందుగా స్త్రీలు. వారి ద్వారా ప్రత్యర్థి వర్గం మీద పైచేయి సాధించడం ఆటవిక సమాజాల స్వభావం. అదిప్ప టికీ సాగుతూనే ఉంది. అయితే స్త్రీలే ప్రధానంగా బాధితులు అన్నది గ్రహించడం చాలా ముఖ్యం. పై మహిళల విషయానికి వస్తే వారి చుట్టూ కొల్లగొట్టదగిన ఖనిజ సంపదలు ఉన్నాయి కనుక, ఈ అస్తిత్వాలు మైనార్టీవి కనుకనే వారి మీద వందలాదిగా తరలి వచ్చి దాడి చేశారు. వందల, వేల గుంపులు కూడి సాగించే దాడులలో ప్రధానంగా కులమో, మతమో, వర్గమో, దేశభక్తో ఉండి తీరుతుంది. ఆయా కక్షలు తీర్చుకోవడానికి స్త్రీలను వాహికలుగా ఉపయోగించుకుంటారు. ఈ ఘటనలో నగ్నంగా ఊరేగించిన తమ స్త్రీలను కాపాడుకోవడానికి ప్రయత్నించిన ఒక తండ్రిని, అతని కొడుకుని విద్వేషకారులు చంపేయడం చూస్తే అక్కడి . మైనార్టీలకి మాత్రమే సంపదలు ఒనగూడుతున్నాయన్న తీవ్ర ద్వేషం కనపడుతుంది.మూకదాడులు చెలరేగిన ప్రతిచోటా మహిళల దేహాలు శత్రువుల చేతుల్లో ఆయుధాలుగా మారుతూనే ఉన్నాయి. చిత్రవధల రచనకు క్యాన్వాస్ వుతూనే ఉన్నాయి. ఈ ధోరణి ఇప్పుడు మాత్రమే ప్రారంభం కాలేదు, రేపటితో  అంతమూ కాదు. మూకదాడుల్లో తమ ప్రాబల్య విస్తరణ పరమార్థమున్న రాజకీయ శక్తులున్నంతకాలం దేశం మండుతూనేఉంటుంది . మానవత్వం కాలు తూనే ఉంటుంది.

సుమతి


## సుమతి

మాసపత్రిక

సంపుటి :1 సంచిక:5

జులై 2023

సంపాదకుడు

ఏ . శ్రీవిద్య

సహసంపాదకుడు

కె .వీణ

ముఖచిత్రం

కృత్రిమ మేధా ద్వారా జనించిన మన దేశ పాలకులు

చందా వివరాలు

సంవత్సర చందా రూ 250

ఐదేళ్ళ చందా రూ 1200

ప్రకటనలు , చందాలకు మరియు రచనలు ,అభిప్రాయాలు పంపవలసిన చిరునామా

SUMATHI.POTILU@GMAIL.COM

ప్రచురణ

సుమతి పబ్లికేషన్స్

c/o SHE & HE SOCIETY

(RC NO.:538/2006 )

హౌస్ నం :26 -46 -79

వేణుగోపాల నగర్ ,గుంటూరు

లోపలి పేజీలలో....




# ఈ నెల కుసుమాలు...

## అందరి కోసం


6 ముఖచిత్ర కథ
11 అంతర్నేత్రం
22 కార్టూన్స్ పేజి
27 వార్తల్లో వ్యక్తి
32 హెల్త్ టిప్స్
34 సెటైర్
38 కార్టూన్స్ పేజి
40 చూడాల్సిన ప్రదేశం
59 నమ్మకాలూ –నిజాలు
75 మన కథానాయకులు
79 కార్టూన్స్ పేజి
80 వైరల్
81 జీవన చిత్రాలు
96 వినాల్సిన పాట
98 చదవాల్సిన పుస్తకం
100 చూడాల్సిన సినిమా
128 సాహితీ శిఖరాలు
131 సన్మానాలు –సత్కారాలు
133 కొత్త గా వచ్చాయి
136 ఈ నెల స్మరణీయులు
139 పండుగ
145 పుస్తక వీక్షణమ్
162 ధర్మసందేహాలు
167 రాశి ఫలాలు



## పోటీలు


37 పాటల పోటీలు
158 చిత్రకవిత
165 సాహితీ పద సుమతి


## యువత కోసం


62 కరెంట్ అఫైర్స్
67 ఫోటోగ్రఫి పాఠాలు
73 యువతా తెలుసుకో
77 టెక్నాలజీ
127 క్రీడా ప్రపంచం


## మహిళల కోసం


39 వంటా వార్పు
123 మన పురాణాలు




## పిల్లల కోసం


163 పిల్లల కథ
164 పిల్లలు పిడుగులు


## సీరియల్స్



23 రాణా ప్రతాప్ (చరిత్రాత్మక సీరియల్)
29 గర్భ శోకం (క్రైం సీరియల్)
90 డెత్ మెసేజ్ (క్రైం సీరియల్ )
102 పరుగులు తీసే నీ వయసునకు (సీరియల్)
149 విధి విన్యాసం ( సీరియల్ )


## కథలు


14 రేర్ స్పెసిమెన్ (హాస్య కథ )
18 మలి వయసులో (సరసమైన కథ)
43 యు ఆర్ అండర్ అరెస్ట్ (క్రైంకథ)
48 శిశిరం లో వసంతం (కథ)
55 మనుషులున్నారు జాగ్రత్త (కథ )
84 తెర తీయగా రాదా (కథ)
106 సెకండ్ ఇన్నింగ్స్ (కథ)
112 గుడ్డి లోకం (వాస్తవ కథ )
118 తేనేటీగ(కథ)
153 పాపం సత్తిబాబు (కథ )
159 సైబరాయణం ( కథ )


## కవితలు


12 ఆత్మావలోకనం
26 ఎగిరే జెండా
54 జయహో భారతి
61 దుబాసి
89 చిత్తవైకల్యం
95 అమ్మ భారతి
105 మధ్య తరగతి
111 మంచుదుప్పటి
148 నాదభూమి నాదేశం
157 దేశమంటే మట్టి కాదు

ముఖచిత్ర కథ

# దేశమంటే.. మట్టికాదోయ్..



స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్నా స్వాతంత్ర్యోద్యమ కాలంలోని స్ఫూర్తి దేశంలో ఎక్కడా ఏ కోశానా కనపడక పోవడం మాత్రం దురదృష్టకరం. ప్రజలలో ప్రశ్నించే తత్వం పోయింది ,జాతిలో చేవ చచ్చింది. దేశంలో ఒకపక్క నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోతోంది, మరోపక్క పెట్రోల్ రేటు రోజూ పెరుగుతూనే ఉంది, ఇంకోపక్క కూరగాయలు ఆహార ధాన్యాలు నలుగురి ప్రాణాలు బలిగొన్నా కూడా దేశంలో ఏ ఒక్కరు గొంతు ఎత్తలేదు. చివరకు మీడియా కూడా సామాన్యుడి పక్షాన నిలవడానికి ఇష్ట పడటం లేదు. అసలు ఏంటి పరిస్థితి, ఎందుకు ఈ దుస్థితి, అసలు ఎవరికీ చీమకుట్టినట్లు కూడా లేదు ,అసలు దేశంలో ప్రజలు ఉన్నారా లేదా అనే అనుమానం వస్తోంది.

ఒకప్పుడు ప్రభుత్వాలు పన్నులు పెంచడం వంటి ఏమైనా నిర్ణయాలు తీసుకోవాలి అంటే ప్రజల నుంచి నిరసనలు ఎదురవుతాయి ఏమోనని బయటపడేవి. రూపాయి పన్ను పెంచాలన్న ఒకటికి వందసార్లు ఆలోచించేవి ప్రభుత్వాలు,కానీ నేడు ప్రభుత్వాలకు అటువంటి భయాలు ఏమీ లేవు, ఎందుకంటే



రేట్లు ఆకాశాన్నంటుతున్నాయి, అయినా కూడా ఏ ఒక్కరూ అదేమిటని ప్రశ్నించడం లేదు ఎందుకీ నిర్లిప్తత, ఎందుకీ బాధ్యతా రాహిత్యం, ఎలాగోలా బతికేస్తే చాలా? చివరకు రైతుల మీదకు కారు పోనించి

దేశమంతా చచ్చిన జనంతో నిండిపోయిందా అనే సందేహం వస్తోంది అని అధికార పక్షానికి చెందిన ఒక మాజీ నేత వ్యాఖ్యనించారు అంటే దేశంలో జనం ఏ రకంగా బతుకుతున్నారో మనం అర్థం చేసుకోవచ్చు.

జనాల్లో స్వార్థం పెరిగిపోయింది, అవినీతి ఎక్కువైంది, తద్వారా జనాల్లో భయం పెరిగిపోయింది. ఆ భయంతో తమకు ఏదైనా అవుతుందేమోనని, దేశంలో ఏం జరిగినా చూసీ చూడనట్లు పక్కకు తప్పుకొని తిరుగుతున్నారు. మనకి ఎందుకు వచ్చిన గొడవ,

## ముఖచిత్ర కథ



సర్దుకుపోతే పోలా అనే ధోరణి పెరిగిపోతూ ఎలాగోలా బతికితే చాలు అని రాజీ పడి పోతున్నారు. దేశంలో ఏం జరుగుతుందో, సర్దుకుపోవాలి అనే పేరుతో అసలు పట్టించుకోవడం మానేసారు. దీంతో పాలకులు తామేం చేసినా చెల్లుబాటు అవుతుందని మరింత రెచ్చిపోతున్నారు. తమని అడిగేవాళ్లు లేరు అని ఇష్టారాజ్యంగా పరిపాలన చేస్తున్నారు. ప్రజలలో నిర్లిప్త ధోరణి వల్ల ప్రజాస్వామ్యం కుప్పకూలే పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయి అంటే ఆశ్చర్యం ఏమీ లేదు.

ఆ పార్టీ ఈ పార్టీ అని మనం వేరు చేసి చెప్పనక్కర్లేదు, ప్రతి ఒక్కరూ అధికారంలోకి వచ్చాక ప్రజలను పట్టించుకోవడం మానేశారు. ముఖ్యమంత్రులు, ప్రధాన మంత్రులకు ప్రజలకు మధ్య అగాధం పెరిగిపోతోంది. సామాన్యుల ఆవేదన, ఆక్రోశం వినపడనంత దూరంగా వీళ్లు జరిగి పోయారు. పెట్రోల్ ధరలు, కూరగాయల ధరలు ఆహార ధాన్యాలు పప్పు నూనె ధరలు ఆకాశాన్నంటుతుంటే సామాన్యుడి బతుకు నానాటికి అదోగతి పాలవుతోంది. ప్రతిపక్షాలు కూడా ఈ విషయంలో నోరు విప్పటం లేదు. ఒకప్పుడు కరెంట్ చార్జీలు పెంపును నిరసిస్తూ ప్రతిపక్షాలు చేసిన పెద్ద ఆందోళనలో ముగ్గురు ప్రాణాలు సైతం కోల్పోవడం జరిగింది. కానీ నేడు ప్రశ్నించడానికి ఎవరూ కూడా ముందుకు రావడానికి ఇష్టపడటంలేదు. పైపెచ్చు మీరు మాకు ఓట్లు వేయలేదుగా మేము ఎందుకు మీ పక్షాన పోరాడాలి అని బాహాటంగా ప్రజలను ప్రశ్నించే ధోరణి కూడా పెరిగిపోతోంది. కొంతమంది నాయకులు బహిరంగంగానే ప్రజలను ప్రశ్నించడంతో ప్రజలకు ఏమి జవాబు చెప్పాలో తెలియక తెల్ల మొఖాలు వెయ్యటం వాళ్ళ వంతు అయింది. రాజకీయ నాయకులే ఇటువంటి ధోరణి లో మాట్లాడితే ఇక సామాన్య ప్రజలు ప్రశ్నించడానికి ఎంత వరకు ముందుకు వస్తారు అనేది సందేహమే.

200 సంవత్సరాల క్రితం అహింస అనే ఆయుధంతో పరాయి దేశం పాలకులను తరిమికొట్టిన జాతి ఇదేనా అని ఒక్కోసారి సందేహం వస్తుంది. ఒకప్పుడు ప్రజలు ధైర్యంగా ఉండే వాళ్లు ఎంత పెద్ద నేత అయినా తప్పు చేస్తే నడిరోడ్డు మీద పెట్టి కడిగేసే వాళ్లు . ప్రభుత్వాలు తప్పు చేస్తే నిలదీసే వాళ్ళు. కానీ ఇప్పుడు ఏం చేయాలన్నా భయం, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా మాట్లాడాలంటే అందరికీ భయమే. జాతి మొత్తాన్ని పిరికితనం ఆవరించిందా, లేక స్వార్థం పెరిగిపోయిందా, రాజకీయాలు మనకెందుకు అని తప్పుకు తిరిగే ధోరణి పెరిగిపోయిందో అర్థం కావట్లేదు. ప్రజా సమస్యలపై ప్రశ్నించడానికి రాజకీయాలకు సంబంధం ఏమిటో అర్థం కాదు. ప్రజలలో స్వార్థం పెరిగిపోయి తనవరకు బాగుంటే చాలు అనే ధోరణితో, అవినీతికి పాల్పడే వారి సంఖ్య పెరిగి పోవడం వల్ల వారిలో భయం కూడా పెరుగుతూ వచ్చింది. ఆ భయంతోనే ప్రజా సమస్యల పట్ల ప్రశ్నించడానికి ధైర్యం రావట్లేదు అన్నది నిజం. స్వాతంత్ర్యానికి పూర్వం ప్రతి

## ముఖచిత్ర కథ





ఒక్కరిలో నీతి నిజాయితీలు ,విలువలు కట్టుబడే మనస్తత్వం ఉండటంవల్ల అత్యంత ధైర్యంగా స్వాతంత్ర సమరంలో కి దూకి పరాయి దేశపు పాలకులను తరిమికొట్టారు. కానీ నేడు మన సమాజంలో విలువలకు కట్టుబడే వాళ్ళ సంఖ్య నానాటికీ తగ్గిపోతూ వస్తోంది ఏదో ఒక రకంగా డబ్బు సంపాదిస్తే చాలు అనే ధోరణి పెరిగిపోతోంది .ఈ ధోరణి వల్లే అనైతిక చర్యలకు, అవినీతికి ,అక్రమాలకు పాల్పడుతూ చివరకు పిరికి వాళ్లు గా మిగిలిపోతున్నారు. ఏదైనా మాట్లాడితే తమకు ఎక్కడ చుట్టుకుంటుందోననే వాళ్ల సంఖ్య కూడా పెరిగిపోవడానికి కారణం స్వార్థమే.

ఒకప్పుడు ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు పిలుపునిస్తే పార్టీలకతీతంగా ప్రజలు పాల్గొని వాటిని దిగ్విజయం చేసి పాలకపక్షానికి భయమంటే ఏమిటో తెలియని చెప్పేవాళ్ళు. అధికారపక్షానికి చెందిన కార్యకర్తలు కూడా నిజమైన సమస్యలపైన జరుగుతున్న నిరసనలు, ధర్నాలకు మద్దతు తెలియచెప్పక తప్పని పరిస్థితులు ఒకప్పుడు ఉండేవి. కానీ ఇప్పుడు కాగడాలు పెట్టి వెతికినా ఇటువంటి పరిస్థితులు కానరావు. ప్రతిపక్షాలు కూడా ప్రజా సమస్యలపై పోరాటం చేయడం ఏనాడో మర్చిపోయాయి. వాళ్ల స్వార్థం కోసం వాళ్ల వ్యక్తిగత అవసరాల కోసం నిరసన కార్యక్రమాలు ధర్నాలు వంటి కార్యక్రమాలు జరుపుతున్నారని ప్రజలు అర్థం చేసుకోవడం వల్లే వాటి పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నది దానికి ఉదాహరణే ఇటీవల ఒక ప్రతిపక్ష నాయకుడు తమ కార్యాలయంపై దాడులు జరిగాయని బందుకు పిలుపునిస్తే ప్రజలు ఎవరూ కూడా అందించకపోవడమే. రాజకీయ పక్షాలు చేసే నిరసనలు ధర్నాలు పట్టించుకోకుండా ప్రజలు ఏనాడో మానివేశారు.ఎందుకంటే అటువంటి ధర్నాలు నిరసన వల్ల తమకు ఒరిగేదేమీ లేదని రాజకీయ పార్టీలో స్వార్థంతోనే ఎటువంటి కార్యక్రమాలు జరుపుతున్నారని ప్రజలు గట్టిగా నమ్ముతున్నారు. అదిగో.. పులి అని ఒకటి రెండుసార్లు మాత్రమే మనం నమ్మించ గలం కానీ ,ప్రతిసారీ ప్రజలను నమ్మించడం కష్టం. నిజమైన ప్రజా సమస్యలపై పోరాటం ప్రారంభిస్తే ఇప్పటికైనా సరే ప్రజలు ముందుకు వస్తారు అనేది నిజం.

ప్రతిదీ ఉచితంగా కావాలన్న ధోరణి వల్ల కూడా ప్రజలలో ప్రభుత్వాలను ప్రశ్నించే తత్వం తగ్గిపోతోంది. ఒకరి నుంచి మనం ఏదైనా ఆశించినప్పుడే వారిని ప్రశ్నించడానికి భయపడతాం. ప్రభుత్వ పథకాల నుంచి లబ్ది పొందే వారి ఈ సంఖ్య క్రమంగా పెరుగుతూ ఉన్నప్పుడు సమాజంలో ప్రశ్నించే ధోరణి కూడా తగ్గిపోతూ వస్తుంది. ప్రజలకు చేపలు పట్టడం నేర్పాలి గానీ చేపలను ఉచితంగా అందించకూడదు అని ఒక మహానుభావుడు సెలవిచ్చాడు. ఇందులో ఎంతో గూడార్థం దాగి ఉందని ఇప్పుడు ఇప్పుడే అర్థం అవుతోంది. చేపలు పట్టడం నేర్పిస్తే ప్రజలు తమ కాళ్ల మీద తాము నిలబడి ప్రభుత్వానికి ప్రశ్నించే స్థాయికి ఎదుగుతారు.అదే చేపలు దానం చేస్తే, ప్రతిరోజు చేపల కోసం బిచ్చ గాళ్లుగా ప్రభుత్వాల ఎదుట చేయి జాచి ప్రశ్నించటం

**ముఖచిత్ర కథ**





మర్చిపోతారు ప్రజలు. అందుకే ఏ ప్రభుత్వం అయినా ఉచిత పథకాల పేరుతో ప్రజలను బిచ్చగాళ్ళుగా చేయటానికి ఇష్టపడతాయి గాని వారిని వాళ్ళ కాళ్ళమీద నిలబడి ఆ మాత్రం చేయటానికి ఉత్సాహం చూపులు. దేశ ప్రజలందరూ ఉచితంగా టీకాలు కోరుకున్నప్పుడే ప్రభుత్వాన్ని ప్రశ్నించే అధికారాన్ని కోల్పోయామని అర్థం చేసుకోవాలి. ఉచిత టీకాలు కావాలి అంటే పెట్రోల్ రేట్లు పెంచక తప్పదని కొంతమంది అధికార పక్ష నేతలు వ్యాఖ్యానించి నప్పుడు ఎవరు ప్రశ్నించకపోవడమే ఇందుకు ఉదాహరణ.

ఎవరన్నా ఒకరూ ఇద్దరూ నిస్వార్ధపరులైన రాజకీయ నాయకులు ప్రజా సమస్యలపై ఉద్యమం చేద్దామని రమ్మన్నా, మాకెందుకు వచ్చి గొడవ అంటూ పక్కకు పోయే వాళ్ళు ఎక్కువయ్యారు ఈ రోజుల్లో. మా బతికి ఏదో మేం బతికేస్తా అనే నిర్వేదం ప్రజల్లో పెరిగిపోయింది. మనిషి సంఘజీవి సమాజంలో జరిగే సంఘటనల ప్రభావం కచ్చితంగా వ్యక్తిగత జీవితం మీద ఉంటుంది. అందుకనే కేవలం మన ఇల్లు బాగుంటే సరిపోదు సమాజం కూడా బాగు నీటిలో చూసుకోవాల్సిన బాధ్యత మనది కానీ ఇప్పటి పౌరులు హక్కులకే పౌరులు కానీ బాధ్యతలకు మాత్రం కాదు అని ఏనాడో రుజువు అయిపోయింది .

ఒక గంట వాట్సాప్ ఆగిపోతే గగ్గోలు పెడతారు, ఒక అరగంట ఫేస్బుక్కు పని చేయకపోతే రచ్చ రచ్చ చేస్తారు, కానీ దేశంలో నిరుద్యోగం పెరిగిపోతున్న ధరలు పెరిగిపోతున్న మాత్రం వీళ్లు నోరు తెరిచి మాట్లాడారు. అసలు వీళ్ళకి ప్రభుత్వాలు అన్నా, నేతలు అన్నా భయం ఎందుకో అర్థం కాదు. ఒకప్పుడు ప్రభుత్వాలకు ఎటువంటి అధికారాలు ఉన్నాయో ఇప్పుడు ప్రభుత్వాలు కూడా అధికారులు ఉన్నాయి కొత్తగా ఎటువంటి అధికారాలు రాజ్యాంగం కట్ట పెట్టలేదు .ప్రజాస్వామ్యం పోయి రాచరికం రాలేదు నియంతలు ఎవరూ ఇక్కడ పరిపాలించడం లేదు. అయినా సరే అందరిలో ఏదో భయం, ఎవరిని ఏమంటే ఏమవుతుందోననే పిరికితనం, గట్టిగా నోరు విప్పి మాట్లాడలేని పరిస్థితి. ఈ పరిస్థితులకు కారణం ఎవరు.

90వ దశకంలో వచ్చిన ఆర్థిక సరళీకృత విధానాల వల్ల ప్రజల్లో చైతన్యాన్ని చంపేశారని చదవాలనుంది. అంతకుముందు విద్యార్థి ఉద్యమాలు చాలా బలంగా ఉండేది కానీ ఎప్పుడైతే సంస్కరణలు మొదలయ్యాయో అందరి దృష్టి తమ భవిష్యత్తు, సంపాదన మీదే పెట్టడంతో ప్రజా సమస్యల మీద పోరాడిన వాళ్ళ ఆ సంఖ్య గణనీయంగా తగ్గి పోయింది మానవత్వపు విలువలు పక్కకు పోయి కేవలం డాక్టర్లు ఇంజనీర్లు కావటమే లక్ష్యంగా చేసుకుని ఎదగడం మొదలు పెట్టింది యువత. విద్యార్థులు కూడా సమాజం పట్ల ఆలోచిస్తూ సమయాన్ని వృధా చేసుకోవడం ఎందుకు అనే ధోరణి పెరిగిపోయింది. దేశానికి యువతకీ మధ్య ఉన్న అనుబంధం 30 ఏళ్ల క్రితమే తెగిపోయింది అంటే ఏ మాత్రం ఆశ్చర్యం లేదు. న్యూటన్స్ థర్డ్ లా ప్రకారం ప్రతి చర్యకు ప్రతిచర్య ఉంటుంది. కానీ నేడు సమాజంలోని చర్యలకు ఎటువంటి ప్రతిచర్యలు లేక పోవడం చూస్తుంటే యువత ఎంతగా స్వార్ధంతో నిర్వీర్యం అయిపోయిందో మనకు అర్థం అవుతోంది.



పెద్దపెద్ద సమస్యలను ప్రశ్నించటం తర్వాత చిన్న చిన్న సమస్యలు కూడా స్పందించలేకపోవడం చూస్తుంటే అసలు మనం సమాజం బతికి ఉందా అనే అనుమానం వస్తోంది. ఒకప్పుడు లంచం తీసుకుంటే పెద్ద నేరంగా పరిగణించే వాళ్ళు,లంచం తీసుకున్న వ్యక్తిని సమాజం నుండి బహిష్కరించిన అంత పని చేసే వాళ్లు. కానీ నేడు లంచం తీసుకుంటే లంచం తీసుకోవడం కూడా పెద్ద నేరమేనా అనే ధోరణిలో ప్రజలు ఉన్నారు. గతంలో మునిసిపాలిటీలు పంచాయతీలో పని జరగకపోతే గట్టిగా నిలదీసే వాళ్ళు కానీ నేడు తమ పనులు చేయించు కోవడానికి బతిమాలడం లేక లంచాలు ఇచ్చుకోవడానికి అలవాటుపడిపోయారు ప్రజలు. సమాజం వేసే స్థాయికి దిగజారింది అంటే అవినీతి అక్రమాలు నిలదీయడం మానేసి అలా నిలదీసే వాళ్ళను ఎందుకింత గొడవ చేస్తున్నారు సర్దుకుపోతే పోలా అని అడిగే వాళ్ల నోళ్ళనే మూయిస్తోంది. దీనితో ఎవరికైనా అడగాలని మనసులో ఉన్న కూడా మనకెందుకులే అని నోరు మూసుకుని పక్కకి వెళ్ళి పోయే మనస్తత్వం పెరిగిపోతోంది. దేశంలో రైతు చట్టాలకు వ్యతిరేకంగా రైతు ఉద్యమాలు ఏడాదికి పైగా జరిగాయి .ఇప్పుడు మూడునెలలుగా మణిపూర్ మంటల్లో కలుతోంది . కానీ వీటిపట్ల సామాన్య ప్రజలు ఎవరూ కూడా స్పందించక పోవడం మన దౌర్భాగ్యం. రైతులు,దేశ ప్రజలు ఎవరు తమకు మద్దతు పలకడం లేదని కోపగించి ,వ్యవసాయం మానేస్తే ,మన పరిస్థితి ఏమిటో ఒక్కసారి ఎవరైనా ఆలోచించారా? రైతు సమస్యలు తర్వాత సంగతి, నల్ల చట్టాలను రద్దు చేయమని రైతులు చేస్తున్న ఉద్యమం పైకి కారు నడిపి రైతులు ప్రాణాలు తీసినా కూడా, దేశంలోని సామాన్యులు ఎవరు స్పందించక పోవడం చూస్తుంటే ఈ దేశంలో ప్రజలు ఇంకా బతికే ఉన్నారా అనే సందేహం రావడం లో ఎటువంటి తప్పు లేదనుకుంటాను.

ప్రభుత్వాలను అడగాలంటే భయం, ఉద్యమాలు చేయాలంటే భయం ప్రజా సమస్యలపై పోరాడాలి అంటే భయం, ఫోనే కనీసం ఐదేళ్లకోసారి వచ్చి తమ ఓటును సక్రమంగా వినియోగించుకుంటున్నారు అంటే అదీ లేదు. నీతి నిబద్ధత గల అభ్యర్థులు ఎన్నుకుంటున్నారు అంటే అది లేదు. కేవలం కులం మతం ప్రాంతం డబ్బుకే ప్రాధాన్యతనిస్తున్నారు గాని ,ప్రజా సమస్యలకు ఏనాడు ప్రాధాన్యత ఇచ్చినట్టు మనకి కనపడదు. ఐదేళ్లపాటు జరిగిన పరిపాలన మర్చిపోయి ఎన్నికల ముందు ఏదో భావోద్వేగానికి లోనై ఓట్లు వేయడానికి అలవాటుపడిపోయారు మన ప్రజలు. అందుకే రాజకీయ పార్టీలు కూడా ఎన్నికల ముందు ఏదో ఒక భావోద్వేగ పూరితమైన అంశాన్ని తెరపైకి తీసుకు రావడం పరిపాటిగా మారిపోయింది. ప్రజాస్వామ్య విలువలను గాలికి వదిలేసి మూక స్వామ్యం లో కొట్టుకు పోతున్నారు.

దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయి అన్నారు గురజాడ. కానీ ఇప్పుడు చూస్తుంటే దేశంలో మనుషులు లేరు కేవలం మట్టే ఉందనిపిస్తోంది. ఇకనైనా ప్రతి ఒక్కరం సమాజం పట్ల తమ వంతు బాధ్యతను గుర్తెరిగి ప్రజా సమస్యల అట్ల స్పందించడం నేర్చుకుందాం. ప్రశ్నిస్తే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప అన్న శ్రీశ్రీ నినాదాన్ని గుర్తు చేసుకుంటూ ప్రజా సమస్యల పైన ప్రభుత్వాలను నిలదీయటం నేర్చుకుంటారో ,అప్పుడే దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడవారి మాటలు నిజం అవుతాయి.





అంతర్నేత్రం



# నీతో నువ్వు స్నేహం చెయ్యి

**రోజుకు ఒక్కసారైనా మీతో మీరు మాట్లాడకపోతే ఒక అద్భుతమైన వ్యక్తితో సంభాషించే అవకాశం కోల్పోతారు.**

నీకు నిజమైన స్నేహితుడెవ్వరు? ఎవరితో నీ ఆనందం పంచుకుంటే పెరుగుతుంది. ఆవేదన తరుగుతుంది? మానవ సంబంధాలెప్పుడు దుఃఖమయమే. ఎవరితో స్నేహం చేసినా, మనం పొందే దానికంటే పోగొట్టుకునేవే ఎక్కువ. మనుషులతో కాకుండా మరెవరితో మన ఆలోచనల్ని, ఆశ నిరాశల్ని పంచుకోగలం. ఎవరితో పంచుకున్నా, మన శ్రేయాన్ని, సంతోషాన్ని, అసూయారహితంగా స్వీకరించగలరనే విశ్వాసం లేదు. మన బాధల్ని వాస్తవమైన సానుభూతితో అర్థం చేసుకుంటారనే నమ్మకం అసలే లేదు.

మన అంతరంగాన్ని మనకంటే బాగా అర్థం చేసుకునేవారు మరొకరు లేరు. మనంత ఉదారంగా మన తప్పుల్ని మన్నించే వారు మరొకరు ఉండరు. మనం మన అంతరంగంతో స్నేహం చెయ్యగలగాలి. అయితే మన అంతర్యం మనకు సమాధానమిస్తుందా. సానుభూతి చూపిస్తుందా, సహాయం చేస్తుందా?

ఆంతరంగం అంటే ఆత్మే, పరమాత్మే. నీ అంతరంగంతో స్నేహం చేస్తున్నావంటే, పరమాత్మతోనే స్నేహం చేస్తున్నట్లు. అది ఎంత తీయని భావనో, అనుభవిస్తేగాని తెలియదు. మనిషి అంతర్ముఖుడై, తనతో తను స్నేహం చేస్తుంటే ప్రపంచం ఎంత అర్థరహితమో అవగతం అవుతుంది. భద్రమూ, భయరహితమూ అయిన ఆత్మానుబంధం మనల్ని ఉన్నత ప్రమాణాలవైపు తీసుకుళ్తుంది. ఈ ప్రాపంచికమైన భయాలు, అసూయ ద్వేషాలు... ఇవన్నీ మనదరిదాపుల్లోకి కూడా రావు. నేలబారు ఆలోచనలకు దూరంగా, ఎత్తుగా ఉన్నతమైన జీవన సరళి ఆలోచనా క్రమంలో విహరిస్తాయి.

రంగురంగుల విశాల ప్రపంచాన్ని తిరస్కరించి అంతరంగమనే చీకటిలోకి మన చూపు మళ్ళించటం ఎంత వరకు సబబని వాదించేవారు లేకపోలేదు. కాని వాస్తవం ఏమిటంటే ఆ రంగుల వెలుగును చూడటానికి బాహ్యనేత్రాలు చాలవు. దాన్ని అంతర్నేత్రంతోనే చూడగలం. ప్రమాణ ప్రపంచంలో నుంచి, అనంతంలోకి కళ్ళు తెరచినవాడు, ఎన్నడు లేనంతగా విస్మయానికి గురౌతాడు.

ఆంతర్యంలో వ్యవహరించేది మరల నువ్వే కాబట్టి నీతో నీకు పేచీలేదు. ఈర్ష్యాసూయలు లేవు. సంతోషం, సానుభూతి, సానుకూలత, శ్రేయాకామన ఇవే మనకు మనం పొందేవి. నీతో నీవు స్నేహం చేసిన రోజు నీవు





ఏనాడు ఒంటరివి కావు అనే భావన నీలో రాదు. అందువల్ల ఎప్పుడూ మానసికంగా ఉన్నతమైన స్థితిలో ఉండి ఎల్లప్పుడు ఆత్మస్థైర్యంతో ఏ సమస్యనైనా ఎదుర్కొనగలవు.

జీవితంలో అంతర్గత విజయం సాధించగలిగితే నిజమైన గెలుపు లభిస్తుంది. మనల్ని మనం జయించడం అంత సులువు కాదు. అందుకు సాధన అవసరం. అంతర్గత విజయం వల్ల ప్రపంచం అంతా సమంగా కనిపిస్తుంది. భుజబలం చూసుకుని బలహీనులపై విజయం సాధించాలని ప్రయత్నించేవారి వెన్నంటే అవమానం పొంది వుంటుంది. వినయ సంపన్నుడు మొదట తనను తాను గెలవాలని ప్రయత్నిస్తాడు.

నిగ్రహంతో నిజాన్ని గ్రహించే వారే ఉన్నతులుగా ఎదుగుతారు. ఒక దీపం ఎన్నో దర్పణాల మధ్య ఉంటే వాటికి ప్రతిఫలించి, ఎంతో ఎక్కువ కాంతిని ప్రసరింపచేస్తుంది. అంతేకాని బోర్లించిన దీపంలా మారిపోయి వెలగలేక, ఆరలేక వెలుగీయలేక మసిబారి మరిగిపోకూడదు. ఆత్మోన్నతి పొందాలంటే ఎప్పటికప్పుడు మనోదర్పణం మీద తన స్థితి చూసుకుంటూ ఉండాలి. అది ఇచ్చే సూచనల మేరకు నడుచుకునేవాడే. సఫలీకృతుడౌతాడు. ★★★

## ఆత్మావలోకనం

పరిచయం అక్కరలేని ప్రహసనం మన దేశ చరితం

నైతికతకు, అనైతికతకు మధ్యన ఊగిసలాడే బ్రతుకుల కథనం

భిన్నత్వం లో ఏకత్వం మన భారతీయతత్వం

గమనించాల్సిన,గర్వించాల్సిన గతం మన దేశ చరితం

సద్భావన, సచ్ఛీలత, సహనం ,సంయమనం, సత్యాగ్రహం మన ఆయుధాలు

శ్రమైకజీవన యానం సమైక్య భారత సుదీర్ఘ పయనం

జాతీయ,అంతర్జాతీయ వేడుకలు,వేదికలు ఉత్సవాలు, ఉద్యమాలు

అబ్బురమైనవి, అపూర్వమైనవి ,పరిపూర్ణమైనవి ,సమ్మోహనమైనవి

భారతదేశ ఐక్యతకు, సమగ్రతకు ఉక్కుకోట మన ఎర్రకోట

ఉరికంబం ఎక్కిన ఉదాత్తులు కర్మయోగులు,కార్యదక్షులు

భాతదేశ అస్తిత్వ పతాకాన్ని రెపరెపలాడించిన త్యాగధనులు ఎందరో!

పాఠ్య పుస్తకాలకే పరిమితమైపోయారు పాపం ఆ పుణ్యమూర్తులు

భూమధ్యరేఖలతో నిమిత్తం లేని భాగ్యరేఖలు భారతీయ జీవనరేఖలు

తెలిసిపోయిన చరితలు, వెలసిపోయిన చరితలు,మరచిపోయిన చరితలు

చెరిగిపోయిన చరితలు, చెదరిపోయిన చరితలు ,చిరిగిపోయిన చరితలు

భారతదేశ పటంలో ఏదొక మూల సమోన్నత స్థానం లోనే

ఇమిడిపోయివుంటాయ్ ,

సార్వజనీన సమస్యలు, సమకాలీన సమస్యలు సతమతం చేస్తున్నయ్

సాధికారత లేని అధికారాలు , స్వార్థపూరిత రాజకీయాలు పతనం

చేస్తున్నయ్

అన్నార్తుల ఆర్తనాదాలు, క్షతగాత్ర గానాలు ,నిర్వాసితుల నిర్వేదాలు

నిర్వీర్యం చేస్తున్నయ్

ఊపిరాడనివ్వని ఉక్కపోత ఏదో భరత జాతిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది

దాస్యవిముక్తి లభించింది కానీ నైతికాభివృద్ధి జరగటంలేదన్న అంబేద్కర్ మాటల్ని

దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ పలుకుల్ని

ఏ దేశమేగినా, ఎందు కాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని అన్న రాయప్రోలు వారి వాణిని

ఆలకిద్దాం, ఆలపిద్దాం , ఆలోచిద్దాం, ఆచరిద్దాం , ఆనందిద్దాం ,ఆత్మావలోకనం చేసుకుందాం

పెనుమాక నాగేశ్వరరావు

# అవి - ఇవి



## గౌరవంగా 'అంతిమ సంస్కారం' జరగాలి

మనుషులు ఎలా బతికినా మరణానంతరం కాస్త అయినా మర్యాద ఉండాలి. అంతిమ సంస్కారం గౌరవ ప్రదంగా సాగాలి. కానీ ఈ విషయంలోనూ కొన్నిచోట్ల పెడ ధోరణులు కనిపిస్తున్నాయి. తమ డిమాండ్ల సాధన కోసం మృతదేహాలతో కూర్చొని నిరసన ప్రదర్శనలకు దిగడం మనం చూస్తూనే ఉన్నాం. ఎంతోమంది విషయంలో ఈ అంతిమయాత్ర సవ్యంగా జరగడం లేదు. ఎవరైనా వ్యక్తి మరణించిన తర్వాత కూడా వారికి హక్కులుంటాయి. వారి అంతిమ సంస్కారం గౌరవప్రదంగా వారి వారి మతాచారాలు, సంప్ర రాయాలకనుగుణంగా నిర్వహించాలి. వ్యక్తి ప్రాణం పోయిన తర్వాత వీలైనంత త్వరగా వారి అంత్య క్రియలు పూర్తి చేయాలి. కాని చాలామంది విషయంలో కొడుకులు , కూతుళ్ళు ఆస్తుల కోసం , హక్కుల కోసం మృతదేహాలను ఇంటిముందే పెట్టుకుని గొడవలు చెయ్యటం అ మృతదేహాన్ని అవమానించటమే . పెద్ద దినాలకు , చిన్న దినాలకు , పెద్దఎత్తున సంతర్పణలు చేసే బదులు , మృతదేహానికి గౌరవంగా అంతిమ యాత్ర నిర్వహిస్తే చాలు .

రాజస్థాన్లో మృ తదేహాలతో ధర్నాలు అధికంగా కనిపిస్తూ ఉంటాయి. ఈ రకమైన ట్రెండ్ కు అడ్డుకట్ట వేయడానికి రాజస్థాన్లోని అశోక్ గెహ్లోత్ ప్రభుత్వం ఏకంగా ఒక చట్టాన్నే తీసుకొచ్చింది. ది రాజస్థాన్ అనర్ ఆఫ్ డెడ్ బాడీ బిల్లు, 2023' కు గత వారమే అసెం ఆమోద ముద్ర వేసింది.

రాజస్థాన్లో మృతదేహాలతో నిరసనలకు దిగడం సర్వసాధారణంగా మారిపోయిం ది ప్రాణాలు కోల్పోయి వారం రోజులు దహన సంస్కారాలు నిర్వహించ కుండా ఉద్యోగం కోసమో, డబ్బుల –కోసమో అస్పత్రులు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ధర్నాలకు దిగుతు న్నారు. 2014–2018 మధ్య బీజేపీ హయాంలో ఇలాంటి ధర్నాలు 82 వరకు: జరిగాయి. 30 వరకు కేసులు నమో దయ్యాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 2019–2023 మధ్య కాలంలో మృతదేహాలతో ధర్నా కేసులు 306కి పెరిగాయి. అందుకే ఈ చట్టాన్ని తీసుకువచ్చినట్టుగా రాజస్థాన్ శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శాంతి ధారివాల్ చెప్పారు. మరోవైపు ప్రతిపక్ష బీజేపీ దీనిని వ్యతిరేకించింది. మృతదేహాలతో ధర్నాకు దిగారంటే వారిలో ఎంతటి ఆక్రోశం ఉందో అర్థం చేసుకోవాలే తప్ప వారి ఆగ్రహ ప్రదర్శనని అడ్డుకోవడం సరికాదని వ్యాఖ్యానించింది. రాజస్థాన్లో కాంగ్రెస్ సర్కార్కు. అయితే ఈ తరహా ఒక చట్టాన్ని చేసిన తొలి రాష్ట్రంగా రాజస్థాన్ చరిత్ర పుటల్లో నిలిచిపోతుంది.

మృతదేహాల మర్యాదకి ఏ మాత్రం భంగం కలిగిందని భావించినా వివిధ రకాల నేరాలకు వివిధ రకాల శిక్షలూ ఉంటాయి. కుటుంబసభ్యులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకోవడానికి నిరాకరించడు, మృతదేహాలతో నిరరిక ప్రదర్శనలకి దిగడం, అలాంటి ప్రదర్శనలకు అనుమతు లివ్వడం వంటివి నేరాల కిందకే వస్తాయి. ఆ నేరాలకు ఆరు నెలలు, ఏడాది, రెండేళ్లు, అయిదేళ్లు ఇలా జైలు శిక్ష పడుతుంది. ఈ చట్టం ప్రకారం ప్రమాదాలు, ఘర్షణలు ఇతర విన త్కర పరిస్థితుల్లో ఎవరైనా మర ణించి వారి మృత దేహాన్ని ఎవరూ క్లెయిమ్ చేసుకోని పక్షం లో ఇప్పత్రులు, జిల్లా యంత్రాం గం ఆ మృతదేహం కుళ్లిపోకుం డా. దెబ్బ తినకుండా సకల జాగ్ర త్తలతో ఫ్రీజర్లో భద్రపరచాలి. బందులేవ్వారు రాకపోతే జిల్లా యంత్రాంగమే సకల మర్యాదలతో అంతిమ యాత్ర నిర్వహిస్తారు .జిల్లాల వారిగా డేటా బ్యాంకులను ఏర్పాటు చేసి వాటి వివరాలను సేకరించి బద్రపరుస్తారు. ఇదీ నిజంగా గొప్ప కార్యమే , ఎవరు లేని అనాధలు , బిచ్చగాళ్ళు బిడ్డల వల్ల నిర్లక్ష్యానికి గురైనవాళ్ళ మృతదేహాలు ఇకనుంచి అనాధశవంలా కాటికి వెళ్ళనక్కర లేదు .

బహుమతి పొందిన కథ

# రేర్ స్పెసిమెన్

కామెడీ కథ



ఎం.వి.ఎస్.ఎస్. ప్రసాద్.

సుబ్బారావుకి చిన్నప్పటినుంచి అన్ని విషయాల్లో ,అందరికంటే , వినూత్నంగా కనిపించాలనే తహతహ ఎక్కువ.

చిల్లపెంకు ఆటనుంచి చదువు వరకూ అన్నింటిలోనూ తన ప్రత్యేకతని చూపించుకోవాలని ప్రయత్నం చేసేవాడు . పరీక్షల సమయంలో అందరూ రాసే ప్రశ్నలకి కాక ,కష్టమైన ప్రశ్నలకి ,తనకి అర్థం కాని, సమాధానం తెలయని ప్రశ్నలకి, సమాధానాలు రాసేవాడు .కష్టపడి పాస్ అయ్యేవాడు.

సుబ్బారావు గవర్నమెంట్ ఉద్యోగం సంపాదించాడు .ఆఫీసులో కూడా తన ప్రత్యేకత నిలుపుకోవాలని తెగ తాపత్రయ పడిపోతాడు సుబ్బారావు .అందరూ లంచ్ డైనింగ్ రూమ్ లో చేస్తే అతను స్టోర్ రూమ్ లో చేసేవాడు !?మొదట్లో ఆఫీసులో వాళ్ళు అతనికి దిష్టిలాంటి భయాలవల్ల అలా వేరే కూచుంటున్నాడేమో అనుకున్నారు .రాను రాను సుబ్బారావు పరిస్థితి అర్థం అయి నవ్వుకోవడం మొదలు పెట్టారు.

సుబ్బారావుకి ,మేనమామ సుబ్బరామయ్య, షష్టిపూర్తికి ఆహ్వానం వచ్చింది.

సుబ్బరామయ్యకి ఇద్దరూ అమ్మాయిలే. అల్లుళ్ళకి పనులు చెపితే బాగుండదు గనుక ,అన్ని పనులు సుబ్బారావు దగ్గరుండి చెయ్యాలని ,పది రోజులు శలవు పెట్టి రావాలని , సుబ్బరామయ్య ఫోన్ చేసాడు .అది విన్న సుబ్బారావు పెద్ద కేక వేసి ,ఒక్క గెంతు గెంతాడు . ఎందుకంటే సుబ్బారావు మీద అంత నమ్మకం ఉంచి, సుబ్బారావు కి అంత విలువ,బాధ్యత ఇచ్చిన వ్యక్తి జీవితంలో అంతవరకు తారసపడలేదు.అతని అరుపుకి ,గెంతుకి, ఆరు నెలల వయస్సు ఉన్న అతని కూతురు, దడుచుకుని, పెద్దగా ఏడుపు లకించుకుంది .పిల్లకి ఏమయ్యిందో అనుకుని కంగారుగా పరిగెత్తుకు వచ్చిన సుబ్బారావు భార్య చారులతకి, జరిగిన విషయం, తెలిసి కోపం నషాళానికి అంటింది.

“నీ పిచ్చి కేకలు ,చేష్టలు ఈసారి నా కూతురు ముందు ప్రదర్శించావంటే, కాళ్ళు విరగగొడతాను “అంది చారులత కళ్ళల్లో నిప్పులు కురిపిస్తూ .బిక్కచచ్చిపోయాడు సుబ్బారావు.

చారులతని పడకగదిలో ప్రసన్నం చేసుకున్నాక సుబ్బారావు తన మేనమామ ఫోన్ చేసిన సంగతి చెప్పాడు .

అతను ఊహించిన సమాధానమే వచ్చింది .

“కావాలంటే నువ్వు వెళ్ళు .నా కూతురిని ఆ ఫంక్షన్ కి తీసుకు వచ్చి ,దాని ఆరోగ్యం ,నా మనఃశ్శాంతి పాడు చేసుకోను .”అంది చారులత కటువుగా .

★ ★

సుబ్బారావుని చూడగానే సుబ్బరామయ్య బ్రహ్మానందపడ్డాడు .

బహుమతి పొందిన కథ

# రేర్ స్పెసిమెన్



"సుబ్బు నువ్వు వచ్చేశావు .ఇక నాకు నిశ్చింతగా ఉంది ........ అమ్మాయిలయితే " సుబ్బు బావని ఇబ్బంది పెట్టడం ఎందుకు నాన్నా? " అన్నారు. ఎంతైనా అల్లుళ్ళకి ఆ పని చెయి,ఈ పని చెయి అని చెప్పడం బాగుండదు కదా ."అన్నాడు సుబ్బరామయ్య, సుబ్బారావుని, కౌగిలించుకుంటూ ."నీకేమి పరవాలేదు మామయ్యా నేను ఉన్నాను ."అంటూ అభయ హస్తం ఇచ్చాడు సుబ్బారావు .

" అదేరా నా ధైర్యం .శకుంతలా సుబ్బుగాడు వచ్చాడు ."అని భార్యతో సుబ్బారావు వచ్చిన విషయం గట్టిగా చెప్పాడు సుబ్బరామయ్య .

వంటిట్లోంచి గబగబా వచ్చిన శకుంతల "ఏమయ్యా బావున్నావా ?మీ ఆవిడ,మీ అమ్మాయి ఏరి ?" అని సుబ్బారావుని పలకరించింది .

"ఫంక్షన్ కి వస్తారు అత్తయ్యా"అంటూ అవలీలగా అబద్ధం చెప్పాడు సుబ్బారావు.

"అదే ...మీ ఆవిడ కాస్త గడుసుది అని విన్నాను .అయినా ఈ రోజుల్లో ఆ మాత్రం గడుసుదనం ,తెలివితేటలూ ఉండాలిలే"అంది శకుంతల నవ్వుతూ .

అసలు శకుంతల అత్త పరమ గయ్యాళి అని , మామయ్య నోట్లో నాలిక,ఆఖరికి ఏదైనా అవసరం వచ్చినప్పుడు డాక్టర్ దగ్గరకి వెళితే ,ఆయనికి కూడా కనిపించేది కాదని చుట్టాలు అనుకుంటుంటే విన్నాడు సుబ్బారావు !!??

" వచ్చినవాడికి కాస్త కాఫీ తీసుకురా .మేము ఫంక్షన్ గురించి చాలా విషయాలు మాట్లాడుకోవాలి "అన్నాడు సుబ్బరామయ్య .

"ఈ రోజునుంచే మొదలు అయ్యింది అనుకుంటా గరుడసేవ "అంది శకుంతల , మూతి ముప్పయి మూడు వంకర్లు తిప్పి, తన నైజం బైట పెట్టుకుంటూ .

అత్తయ్య మాటలకు కాస్త కంగారు పడ్డాడు సుబ్బారావు . ఇంకా పది రోజులపాటు ఆ ఇంట్లోనే గడపాలి.తిండితిప్పలు ఆవిడ చేతుల మీదగానే రావాలి .సుబ్బారావుని గమనించిన మేనమామ ,అతని భుజం మీద చెయ్యివేసి, 'భయపడకు 'అని సూచించాడు .

ఆ రోజు సాయంత్రం సుబ్బారావు,సుబ్బరామయ్య కూతుళ్ళు ఇద్దరూ ,కూర్చుని,షష్టిపూర్తి ఏర్పాట్లు, ఎప్పుడు,ఏది, ఎలా చేయాలి అని చర్చించుకున్నారు . షష్టిపూర్తి సుబ్బరామయ్య ఇంటికి దగ్గరలో ఉన్న కళ్యాణ మండపంలో చెయ్యాలని, అలా అయితే ,అన్ని విధాలా సులభంగా ఉంటుందని నిర్ణయించుకున్నారు. చీరసారెలకి ,మిగతా బట్టలకి, సుబ్బరామయ్య కూతుళ్ళు , బజారు పనులకి సుబ్బారావు వెళ్ళాలని నిర్ణయం జరిగింది . అనుకున్న ప్రకారం పనులు చకచకా జరిగిపోతున్నాయి.

★ ★

ఫంక్షన్ మరునాడే. సుబ్బారావు హడావిడిగా అక్కడకి ,ఇక్కడకి తిరగసాగాడు .

ఆ రోజు అగరవత్తులు కొనడానికి షాప్ కి వెళ్ళాడు . వాళ్ళు చూపించిన అగరవత్తులు ఏవీ అతనికి నచ్చలేదు .

"నా సెలక్షన్ రేర్ గా ఉండాలి. ఘుమఘుమలతో ఫంక్షన్ కి వచ్చిన వాళ్ళంతా అదిరిపోవాలి "అన్నాడు సుబ్బారావు .

దుకాణంవాళ్ళు ఎంతో ఖరీదైన ,దిగుమతి చేసుకున్న,ఎగుమతి చేసే , రకరకాల పాకెట్లు చూపించారు. సుబ్బారావుకి ఏవీ నచ్చలేదు .

సుబ్బారావుతో విసిగిపోయి 'కొంటే కొంటాడు .పోతే పోతాడు .వచ్చే పది రూపాయలికి చంపుకు తింటున్నాడు' అనుకున్నారు దుకాణంవాళ్ళు. సుబ్బారావు మాత్రం ఇంకా దుకాణం అంతా కలయచూస్తున్నాడు.

**బహుమతి పొందిన కథ**

# రేర్ స్పెసిమెన్



"ఆ మూల ఉన్నాయి చూడండి. అవి చూపించండి "అన్నాడు ఒక మూలగా ఉన్న కట్టలను చూపిస్తూ .

"అంటే అవి మరీ ఎక్కువ వాసన వేస్తాయి ..." తటపటాయించింది దుకాణంలో అమ్మాయి .

"నేనెప్పుడూ స్పెషల్ . "అంటూ స్టైల్ గా తన చేతిని ఆ కట్టలవైపు చూపించాడు సుబ్బారావు.

దుకాణం యజమాని సుబ్బారావు చూపించిన అగరవత్తి కట్టలు కౌంటర్ మీద పెట్టాడు .సుబ్బారావు డబ్బులు చెల్లిం,,వాటిని బాగ్ లో పెట్టుకున్నాడు .

తరువాత పూల దుకాణం దగ్గరికి వెళ్ళాడు సుబ్బారావు .

"చూడండి.నాకు స్పెషల్ వెరైటీ పూల దండలు చూపించండి "అన్నాడు సుబ్బారావు .

"దేనికి సార్ ? పెళ్లికా!?" పెద్ద బేరం దొరికింది అనే సంతోషంతో హుషారుగా అడిగాడు ఫ్లవర్ షాప్ ఓనర్ .

" దేనికో చెపితే కాని పూలు అమ్మరా !?" సుబ్బారావు కంఠంలో కోపం ధ్వనించింది .

షాప్ ఓనర్ కంగారు పడ్డాడు "సార్ అలాంటిది ఏమీ ఉండదు కదా !?మీరు పువ్వులు కొనుక్కుంటారు. మేము అమ్ముతాం. అంటే అకేషన్ చెపితే మంచి రకాలు,మంచి దండలు ఇద్దామని...... "అన్నాడు అతను .

"ఖరీదు ఎంత అయినా కొంటాను .కాని నేను కోనేవి అపూర్వంగా ఉండాలి .ఏ శుభకార్యానికి ఎవరూ కొనని టైపు ఉండాలి.ఒక మాటలో చెప్పాలంటే నేను కొన్నవి చూసిన బంధువులు,ఫంక్షన్ కి వచ్చిన వాళ్ళందరూ నోట మాటరాక ఉండిపోవాలి" అన్నాడు సుబ్బారావు ఉత్సాహంగా .

"అలాగే సార్ .చూడండి.ఇన్ని వందల దండలలో ఏవి కావాలో మీరే తీసుకోండి "అన్నాడు ఓనర్.

"అలాగ అన్నారు బావుంది "అంటూ సుబ్బారావు ఆ పూల దుకాణంలో ఉన్నవందల దండలలో ప్రతీది పరిశీలించాడు .ఆఖరికి కొన్ని చూపించి ,వాటిని నీటుగా ముచ్చి రేకులు వేసి కట్టమన్నాడు .

"వీటికి రేకులా !? ఇవి.....!? "అంటూ తన సందేహం వెలిబుచ్చాడు షాప్ లో ఉన్న ఒక అతను.

"నువ్వు నాకు చెపుతున్నావేమిటి!? నేను చెప్పినట్టు చెయ్యి .....ఇక్కడ చాలా పూల దుకాణాలు ఉన్నాయి " అని వేరే షాప్ కి వెళిపోతానని ఇన్డైరెక్ట్ గా బెదిరించాడు సుబ్బారావు .

షాప్ లో అతను,ఓనర్ వైపు, నిస్సహాయంగా చూసాడు .ఓనర్ 'ఆయన చెప్పినట్టే చెయ్యి 'అన్నట్టు తల ఆడించాడు.

సుబ్బారావు కోరిన విధంగానే ఆ దండలు రేకులు చుట్టి ప్యాక్ చేసి ఇచ్చాడు షాప్ లో అతను.

"నేను ఏది చేసినా స్పెషల్ గానే చేస్తాను . ఏ ఒక్కరూ కూడా, నేను చేసినట్టు, ఏ సెలక్షన్ చేయలేరు. అయాం ఏ రేర్ పర్సన్ "అన్నాడు సుబ్బారావు గర్వంగా ఛాతి విరుచుకుంటూ .

★ ★

షష్టిపూర్తి వేడుక మొదలయ్యే సమయం ఆసన్నం అయింది . షష్టిపూర్తికి , కొంచం వయస్సు వచ్చిన ఆడవాళ్ళు, పట్టు చీరలతో వచ్చారు .చిన్న అమ్మాయిలు మోడరన్ బట్టలతో కూచున్నారు .మగవాళ్ళు కొంతమంది పైజమా ,

లాల్చీ,కొంతమంది ప్యాంటు,షర్టు , ఇంకొంత మంది పంచలు కట్టుకుని వచ్చారు. సుబ్బారావు ఎప్పటిలాగే స్పెషల్ గా కనిపించాలని వెరైటీ బట్టలు వేసుకు వచ్చాడు .అతి పొట్టి నిక్కరు , పొట్ట మీదకు లేచిపోయిన పువ్వుల చొక్కా ,రంగు రంగుల కళ్ళజోడుతో హాల్లోకి వచ్చిన సుబ్బారావుని చూసి 'అచ్చు పిట్టల దొరలా ఉన్నాడు' అని, కొంతమంది అతని వస్త్రధారణ

**బహుమతి పొందిన కథ**

# రేర్ స్పెసిమెన్



చూసి, నవ్వుకుంటే, కొంతమంది అసహ్యించుకున్నారు.

సుబ్బరామయ్య పెద్ద అమ్మాయి సుబ్బారావుని పిలిచి ,అతను తెచ్చిన వస్తువులు ఎక్కడ ఉన్నాయో చెప్పమంది.

దానికి సమాధానంగా ,సుబ్బారావు చిరునవ్వు నవ్వి, తనే అవి తెచ్చి , ఫంక్షన్ జరిగే ప్రదేశంలో పెడతానని,చెప్పాడు.

సుబ్బారావు తను కొన్న అగరబత్తులు,దండలు, సుబ్బరామయ్య,శకుంతల కూర్చుని ఉన్న మండపం దగ్గరకి తెచ్చాడు.సుబ్బరామయ్య,తన మేనల్లుడిని,అక్కడున్న వాళ్ళకి పరిచయం చేసాడు.

“వీడు మా మేనల్లుడు సుబ్బారావు.పాపం పది రోజులు శలవు పెట్టుకుని వచ్చాడు.అన్ని పనులు దగ్గరుండి చూసుకున్నాడు. అసలు వాడు రాకపోతే ఈ షష్టిపూర్తి కార్యక్రమం ఇంత సజావుగా జరిగేది కాదు.”అన్నాడు సుబ్బరామయ్య.

సుబ్బారావు ముఖం మతాబులా వెలిగిపోయింది.

“ఏదో అంతా నీ అభిమానం మామయ్యా.నేను ఏం చేసాను!?” అన్నాడు సుబ్బారావు ,అందరివైపు ,గర్వంగా చూస్తూ.

“నువ్వు ఎంత కష్టపడ్డావో నేను చూసానురా”అన్నాడు సుబ్బరామయ్య నవ్వుతూ.

“బావా ఏవీ నువ్వు తెచ్చినవి?”అని అడిగింది సుబ్బరామయ్య పెద్ద అమ్మాయి.

“ఇదిగో “అంటూ రెండు పెద్ద పాకెట్లు అందించాడు సుబ్బారావు. అవి ఇచ్చేసి ,మళ్ళీ మేకప్ దిద్దుకోవడానికి రూమ్ లోపలకి వెళ్ళాడు సుబ్బారావు.అలా అయిదు నిమషాలపాటు మేకప్ సరిచేసుకుంటూనే ఉన్నాడతను.

అంతలో కంగారుగా, సుబ్బరామయ్య పెద్దల్లుడు, అక్కడకు వచ్చాడు. సుబ్బారావు ,అతనివైపు , కృశ్చన్ మార్కులా ముఖం పెట్టి చూసాడు. అతను కంగారుగా సుబ్బారావు భుజం మీద చెయ్యి వేసి “తమ్ముడుగారు మీ ఆఫీస్ నుంచి ఫోన్ వచ్చింది. ఏదో అర్జంట్ పని ఉందట .మిమ్మల్ని ఉన్న పళంగా బయలుదేరి రమ్మన్నారు”. అన్నాడు .

“అదేమిటి !?నాకు ఫోన్ రాలేదే ? అయినా ... వాళ్ళకి మీ ఫోన్ నెంబర్ ఎలా తెలిసింది!!?? . ఒక పక్కన ఫంక్షన్ నడుస్తూంటే.... నేను ఎలా వెళతాను!? “అంటూ తన ఫోన్ అందుకుని ఫోన్ చేయబోయాడు సుబ్బారావు .

సుబ్బారావు ప్రయత్నం ఆపి “దయచేసి నా మాట విని పరిగెత్తండి “అన్నాడు సుబ్బరామయ్య అల్లుడు .కానీ జరగాల్సిన అనర్థం అప్పటికే జరిగిపోయింది.

“ ఏరా షష్టిపూర్తి ఫంక్షన్ కి ఆశుభాలకి వాడే అగరవత్తులు , పూలదండలు తెస్తావా ?”అంటూ అటుగా వస్తున్న సుబ్బరామయ్య ఉగ్ర రూపం చూసిన సుబ్బారావుకి భయం వేసింది .

“బట్ ఐయామ్ స్పెష............” అంటూ ఏదో చెప్పబోయిన సుబ్బారావు గూబ గుయ్యిమనిపించాడు సుబ్బరామయ్య .అప్పుడు అక్కడే ఉన్న, తన పెద్ద అల్లుడు అడ్డుకుని ఉండకపోతే, సుబ్బరామయ్య, సుబ్బారావుకి అతనే తెచ్చిన దండలు,అగరబత్తులు ఉపయోగించేసేవాడే !!??


(అయిపోయింది )

SUMATHI TV Channel సుమతి

బహుమతి పొందిన కథ

# మలివయసులో

సరసమైన కథ



నామని సుజనాదేవి

నల్లటి ఆకాశంలో గుండ్రంగా ఉన్న పౌర్ణమి చంద్రుడు చల్లని వెన్నెలను కురిపిస్తూ తాపాన్ని రేపుతున్నాడు. కిటికీ నుండి బయటి ఆకాశాన్ని చూస్తున్న చంద్ర కళ గాడంగా నిట్టూర్చింది. ఆమె వంట్లో నుండి వేడి ఆవిర్లు వస్తున్నాయి. ఎందుకో ఎ కారణం లేకున్నా కళ్ళ నుండి నీళ్ళు కారి పోతున్నాయి. పక్కకు తిరిగి చూసింది బెడ్ లైట్ వెలుగులో భర్త గుర్రుపెడుతూ నిద్ర పోతున్నాడు.

బనియన్ పై పడుకున్నందుకేమో బలిష్టమైన చేతులు , విశాలమైన వక్షస్థలం మరింత మరులు గొలుపుతున్నాయి. తల అక్కడక్కడ నెరిసి వయసుని తెలియజేస్తున్నా పచ్చని పసిమి ఛాయ తో ఉన్న మోము , సన్నని మీసం కట్టు, నున్నగా షేవ్ చేసుకున్న గడ్డం మగసిరి ఉట్టిపడుతూ అందాన్ని ఇనుమడింప జేస్తున్నాయి . కళ్ళు తుడుచుకుంటూ మళ్ళీ వచ్చి పడకమీద పడుకుంది. ఊహూ ... ఎ మాత్రం చలనం లేదు. కావాలని కొంచెం దగ్గింది. ఊహు ! ఏ కదలిక లేదు.

ఛీ ! వెధవ జీవితం. కేవలం పొద్దటి నుండి రాత్రి వరకు చాకిరి తప్పితే మరేం లేదు. పెళ్ళయిన కొత్తలో ఎలా ఉండేది? తన తోడిదే లోకమన్నట్లు , తను లేనిది జీవితమే లేనట్లు, ఎంత ఆనందంగా జరిగిపోయింది. పిల్లలు వారి చదువులు, జబ్బులు , ఉపవాసాలు, మొక్కులు, డాక్టర్లు, హాస్పిటళ్ళు అన్నీ చకచకా జరిగిపోయాయి. తర్వాత పిల్లలు పెద్దగా కావడం వారి వారి ఉద్యోగాల కోసం తమని వదిలి పోవడం అన్నీ జరిగి పోయాయి. సుడిగుండం లా క్షణం ఖాళీ లేకుండా గిరగిరా బిజీ గా తిరిగిన జీవితం ఒకేసారి అనంతమైన శూన్యం ఆవరించినట్లు నిశ్శబ్దంగా, నిశ్చలంగా మారి పోయింది. ఇంతకాలం భర్త పై నుండి పిల్లలే లోకంగా ఉన్న జీవితం ఒకేసారి కేవలం జీవిత భాగస్వామి తో మాత్రమె ఒంటరిగా ఉండాల్సిన పరిస్థితి. జీవిత భాగస్వామి! ఒంటరిగా!... నిజమే చిత్రంగా ఉంది .

అదేమీ విచిత్రమో గాని పెళ్ళయిన కొత్తలో అత్తామామలు ఉండగా, ఇలాంటి ఇద్దరం మాత్రమె ఉన్న ప్రైవసీ కోసం కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూసేవాళ్ళు. ఆ తర్వాత పిల్లలు వచ్చాక వాళ్ళు నిద్రపోయే వరకు వేచి వేచి అలసి సొలసి నిద్రపోయేవారు. కాని ఇప్పుడు తామింత కాలం ఎదురుచూసిన ఏకాంతం అనంతంగా దొరికితే మాత్రం స్తబ్దు గా మారిపోయారు. అప్పుడు దొరికిన ఆ కాస్త ఏకాంతమైనా జీవితానికి సరిపడా మధుర జ్ఞాపకాలను మిగిల్చింది. కాని ఇప్పుడు ఉన్న ఏకాంతం జీవితానికి సరిపడా విషాదాన్ని , వేదనను మిగుల్చుతోంది. ఏదో ఆలోచన వచ్చి లేచి అద్దం లో చూసుకుంది. కొంచెం జుట్టు అక్కడక్కడ చిన్నగా నెరిసినా అంతగా ఏమీ కనబడడం లేదు. అందంగానే ఉంది. ఎ నైటీనో వేసుకోకుండా ఇలా చీర కట్టుకుంటే ఆయనకి చాలా ఇష్టమని తను రోజూ ఈ మధ్య చీరే కట్టుకుంటుంది. కాని ఏమిటో ? తన ఉనికే చూడకుండా , ఊహూ

బహుమతి పొందిన కథ

# మలివయసులో



.... అసలు తనేం కట్టుకుందో ఆయన చూస్తేగా! కేవలం పక్కన మాత్రమె పడుకోవడం . అదీ డబల్ కాట్ కాబట్టి పక్క పక్క పడుకుంటున్నారన్న మాటే గాని అసలా ఆలోచనే లేనట్లు , నిద్ర మరెప్పుడూ దొరకనట్లు ఆబగా నిద్రపోవడమే తప్ప ఒక సరసం , సల్లాపం ఏమీ లేదు. తనకు మెనోపాజ్ వచ్చినా తీరిక చిక్కడం వల్లనో , సినిమాలో ఏవో చూడడం వల్లనో గాని ఆయన పొందు కావాలని పిస్తోంది.

నిద్ర పగబట్టినట్లు అస్సలు రావడం లేదు. అంతకు ముందు ఆయనతో కలిసిపోగానే మత్తుగా ఆయన పరిష్వంగం లో గువ్వలా ఒదిగిపోయేది. బెడ్ పక్క నున్న టీపాయ్ పై నున్న రాగి నీళ్ళ చెంబు ను కొంచెం శబ్దం చేస్తూ తీసి తాగినట్లు చేసి మళ్ళీ పెట్టింది. ఊహూ! ఏ మాత్రం చలనం లేదు. ఇక లాభం లేదనుకుని అతనిపై చేయి వేసింది. కొంచెం కదిలాడు , కాని తను ఊహించినట్లు తన వైపు తిరిగి ఆయన గాఢ పరిష్వంగం లోకి తీసుకోలేదు. దుఃఖము ముంచుకొచ్చింది. ప్రపంచం లో ఎవరికీ ఏమీ కాని ఒంటరిని అన్నబావం తొలిచేస్తుంటే కన్నుల వెంట నీళ్ళు కారిపోతుంటే అలా అటూ ఇటూ బొర్లి ఎప్పటికో నిద్రపోయింది.

'హాయ్ ! చంద్ర! వాటే సర్ప్రైజ్ ? ఎలా ఉన్నావే ?' బజార్లో కూరగాయలు కొంటుంటే తన భుజంపై చేయి వేసి పలకరిస్తున్న ఒకప్పటి ప్రాణ స్నేహితురాలు హేమలత కనబడడం తో ఆప్యాయంగా హత్తుకుంది. తర్వాత ఎడతెగని మాటలు అరగంట గడిచాక , ఇల్లు దగ్గరగానే ఉందంటూ తన వెంట ఇంటికి తీసుకొచ్చింది.

ఇంటివిషయాలు , పిల్లల గురించి , భర్తల గురించి మాట్లాడుకున్నాక , 'అమ్మో! ఇవ్వాళ ఆయన రిజిస్టర్ ప్రకారం పుట్టిన రోజు. సర్ప్రైజ్ గా ఆయనకి ఇష్టమైన కలర్ షర్ట్ తీసుకెళ్ళాలి. ఆయనకి ఇష్టమైన డిష్ వచ్చేసరికి తయారు చేయాలి . మల్లెపూలు తీసుకెళ్ళాలి . రెండు గంటలే ఉంది . వస్తానే ' అంది హడావుడిగా లేస్తూ హేమలత .

'రిజిస్ట్రార్ ప్రకారం, తిది ప్రకారం పుట్టినరోజు ఏమిటే?అయినా నీకు మల్లెపూలు ఇష్టం ఉండవు కదా. '

'అదంతే ! నిజమే! నాకిష్టం ఉండవు . కాని నేను మల్లెపూలు పెట్టుకుంటే ఆయనకు ఇష్టం . ఆయన ఇష్టమే నాకిష్టం కదా! ' అంటూ కన్ను గీటింది హేమలత.

'అంటే! ఈ వయస్సులో కూడా గానా బజానా బాగానే ఉందా'

'ఈ వయసు ఏమిటి? మహా అంటే యాభై మూడు అంతేగా! ఇదే సరైన వయసు. ఇప్పటి వరకు అటు అత్తా మామ చూస్తారో, ఇటు ఆడపడుచులు, తోటికోడళ్ళు చూస్తారో , ఏమనుకుంటారో అని , ఆ తర్వాత ఇటు పిల్లలు పెద్దగవుతున్నారు , వాళ్ళ ముందు డీసెంట్ గా ఉండడం కోసం , వాళ్ళ చదువులని, ఆరోగ్యాలని, వంటలు, ఎడతెరిపి లేని పనులు క్షణం ఖాళీ లేకుండా జరిగిపోయింది. ఏ మాత్రమైనా తీరికగా, మన గురించి మనం ఆలోచించు కుంటూ న్నాము అంటే ఇప్పుడే కదా...'

'అంటే మీ ఆయన కూడా అంత బాగానే ఉంటాడా? '

'ఆ! అసలు నేను లేకపోతె క్షణం ఉండడు. పక్కన లేకపోతె ఒక్కరోజు పడుకోడు.'

'అవునా! దేనికైనా అదృష్టం ఉండాలి.'

'ఎందుకు? మీ దాంపత్యం బాలేదా?'

'హా! ఎం చెప్పేది? ఏడవని రోజులేదు . ఆడవాళ్ళం! ఇంతకన్నా ఏం చేస్తాం? ' అంటూ అంతా చెప్పింది.

'ఎందుకు చేయం ? ఇక్కడ ఇద్దరూ సమానమే. ఆడ మగ లేదు . అర్ధనారీశ్వర స్వరూపమంటే ఆలూమగలే కదా. అయినా మొదటి

బహుమతి పొందిన కథ

# మలివయసులో

నుండి ఇంతేనా?నువ్వంటే ప్రేమ లేదా? ‘

‘అబ్బే! అదేమీ కాదు . నేనంటే చాలా ఇష్టం. నా ఆరోగ్యం గురించి కూడా చాలా శ్రద్ధ తీసుకుంటాడు. కాని పిల్లలు ఉన్నప్పుడు , ఇప్పటికీ నాకు ఉపవాసాలు కాబట్టి ఆయన దగ్గర కొస్తే నాకు సోమ, మంగళ, గురు, శని వారాలు ఉపవాసాలు కాబట్టి వద్దని ,పాపమని కోప్పడే దానిని. దానితో కోపంగా అటు తిరిగి పడుకునేవాడు. ఇక ఇప్పుడు మిగతా రోజులలో అయినా దగ్గరకు రావడమే లేదు . అడగడమే లేదు. అయినా దగ్గరకయినా తీసుకోవచ్చుగా. ఊహూ! ‘

‘అలా చెప్పు. అసలు తప్పు నీ దగ్గరే ఉంది . పెళ్లి చేసింది ఎందు కోసం? ఒకరికోసం ఒకరు బతకడం కోసం. దానికి శారీరకంగా ఒక్కటి కావడం అనేది చాలా ముఖ్యం. అది దంపతులల్లో దగ్గరి తనాన్ని, అనురాగాన్ని, ఆత్మీయతను పెంపొందిస్తుంది. మానసికంగా ప్రశాంతతను, భరోసాను ఇస్తుంది.

ఎదో వారానికి ఒకటో రెండో రోజులంటే ఉపవాసాలు అనుకోవచ్చు గాని, అన్ని రోజులు అలాగే అయితే వారికి ఇంట్రెస్ట్ పోదూ. బయట పడ్డ శ్రమ, మనతో శృంగారంలో మర్చిపోతారు. రిఫ్రెష్ అవుతారు. పైగా ఆ దగ్గరి తనం ఇద్దరి మధ్య ఎన్నో మాటలకు , ఎన్నో అనురాగ బంధాలకు దారి తీస్తుంది. సెలబ్రేట్ చేసుకోవడానికి మనసుని ఉత్సాహ పరుచుకోవడానికి ఎదో ఒక అకేషన్ మనమే క్రియేట్ చేసుకోవాలి. ఇవ్వాళ ఆయన రిజిస్టర్ ప్రకారం బర్త్ డే! ఆయన్ని సంతోష పరచడానికి, ఇంగ్లీష్ నెల ప్రకారం, తెలుగు ప్రకారం అంటూ ఎదో విధంగా ఆయనలో ఉత్సాహం చూడడానికి ప్రయత్నిస్తాను. దానితో ఆయనకు నాపై ప్రేమ పెరుగుతుంది. వయసు పెరిగిందే కాని, మనసు ఇంకా చిన్నగానే ఉంది కాబట్టి ఆయన ఇష్టమైన దేదైనా సర్ప్రైజ్ చేస్తూ ఇస్తాను. ఆయన అలాగే బంగారం, చీరలు అలా తెస్తూ ఉంటారు. ఇద్దరం ఆ ఆనందం అనుభవిస్తుంటాం. ‘

‘నిజంగా మీరు అదృష్ట వంతులే , హేమా! జీవితాన్ని బాగా ఎంజాయ్ చేస్తున్నారు’

‘మీ జీవితం కూడా అలా చేసుకోవడం నీ చేతిలోనే ఉంది. మాఇంట్లో కూడా దాదాపు అందరి ఇళ్ళలో లా ఇద్దరమే మిగిలిపోయాం. ఈ వయసు కొచ్చాక అనుకోకూడదు కాని ఎవరం ఎప్పుడు పోతామో తెలీదు. ఉన్నప్పుడు ఇద్దరం ఆ సాన్నిధ్యాన్ని ఎంత అనుభవిస్తే అంత మంచిది. లేని వాళ్ళు ఒక జీవిత భాగాస్వామిని కోల్పోయినవాళ్ళు , మంచిగా ఉన్నప్పుడు ఎందుకు బాగా అనుభవించక నిర్లక్ష్యం చేసామని బాధ పడుతున్నారు. ఒకరు చేసిన తప్పులను చూసి మనం అలాంటి తప్పు చేయకుండా సరి దిద్దుకోవడం తెలివైనవాళ్ళ లక్షణం’

‘కాని, ఆయన జడ పదార్థం . ఆడవాళ్ళం నోరు విడిచి ఎలా అడగడం’

‘పిచ్చిదానా! అడిగేది కాదు. ప్రోవోక్ చేసి ఆ ఇచ్ఛ కలిగించాలి. మన భర్త ముందు మనం స్వేచ్ఛగా ఉంటె తప్పేం ఉంది? నిజానికి వాళ్లకి మనం అలా ఉండడం, వాళ్ళని కదిలించడమే ఇష్టం. అలా అయితే ఇంకా ఎక్కువ అనురక్తి కలుగుతుందట. మీ ఆయన్ని అలా చేసింది నువ్వే. మగాళ్ళకి మంచి ఆహారం, రాత్రి మంచి విందు ఇస్తే చాలు . అల్ప సంతోషులు. మనకైనా బంగారం , పట్టుచీరలు అలా ఎన్నో విలువైనవి కావాలి. ఇప్పటి కైనా ఎ రకంగా ఆయనకి ఏవేవి ఇష్టాలో తెల్సుకుని ఆ విధంగా ప్రయత్నించు. బెస్టాఫ్ లక్...’

‘ఆగవే... మా వారికిష్టమైన షర్ట్ నేనూ నీతో వచ్చి కొంటాను. అలాగే ఆయన కిష్టమైన లాల్చీ పైజామా తీసుకుంటాను’

బహుమతి పొందిన కథ

# మలివయసులో



★★★

'కళా.... ఉన్నావా.... తల నొప్పోంది.... కొంచెం కాఫీ ఇస్తావా...'

'మరుక్షణం కళ్ళు మూసుకున్న నుదుటి పైన , కణతల పైన మృదువైన చేతులతో సన్నని మర్దన ఎంతో హాయి గోల్పుతుంటే, 'ఏమిటో ఎప్పుడూ లేనిది ఇంత దయ ' అనుకున్నా మాట్లాడే ఓపికలేక కళ్ళు తెరిచే ఓపిక లేక అలాగే కళ్ళు మూసుకున్నాడు. తర్వాత వేడి వేడి పొగలు కక్కే కాఫీ సువాసన ముక్కుకు సోకగానే సగం తలనొప్పి పోయినట్లయి ఆత్రంగా కళ్ళుతెరిచి ఎదురుగా ఉన్న కాఫీ కప్పు అందుకున్నాడు.

'వేడినీళ్ళు బాత్రూమ్లో పెట్టాను.' అన్న మాటతో బెడ్ రూమ్ లోని అటాచ్డ్ లో కి వెళ్ళాడు. రోజ్ వాటర్ ఉడుకులాం వేసినట్లుంది. కమ్మని సువాసన వస్తున్నాయి నీళ్ళు. స్నానం చేసేసరికి తలనొప్పి హుష్ కాకి లా ఎగిరిపోయింది. నైట్ పైజామా తీసిపెట్టి ఉంది . వేసుకుని బయటకు రాగానే డైనింగ్ టేబిల్ మీద అతనికి ఇష్టమైన వేడి వేడి పకోడీ ఉంది. ఆ ప్లేట్ తీసుకుని తినేసి మంచినీళ్ళు తాగేసాడు . హాయిగా అనిపించింది.

అప్పుడు ,అయ్యో ..'కళ తిన్నావా' అనికూడా అడగలేదు...అవునూ ..రోజు కన్నా డిఫరెంట్ గా ఉంది వ్యవహారం.... ఇప్పుడు కంటికి కనబడకుండా అన్నీ చేసేస్తోంది, అనుకుంటూ , 'కళా..ఏంటి ఈరొాజు నాపై ఇంత దయ ....' అంటూ 'కళా.... కళా' అంటూ వంటింట్లోకి వచ్చాడు... అక్కడ లేదు... మళ్ళీ పిలుస్తూ ముందు గదిలోకి వచ్చాడు. అక్కడ లేదు.... గాజుల శబ్దం , వెండి మువ్వల శబ్దం బెడ్ రూమ్ నుండి వినిపించడంతో ,'పిలుస్తుంటే పలకవెం..' అంటూ లోనికి వెళ్ళిన వాడు అలాగే నిలబడి పోయాడు. ఇంతసేపు చూడలేదు , తనకు కనబడలేదు గాని , తనకిష్టమైన హాఫ్ వైట్ చీర లో తలనిండా మల్లెపూలతో అభిసారికలా అటువైపు నిలబడి అలమరా లో ఎదో సర్దుతోంది.

'ఏయ్.... వాటే సర్ప్రైజ్... వెనక నుండి వచ్చి చుట్టేస్తూ మెడ వొంపు లో తల దాచుకున్నాడు.

'అరె.... ఎక్కడిదీ షర్ట్ చాలా బావుంది ..ఎవరిదీ...' ఆమె చేతిలోని షర్ట్ చూసి అడిగాడు.

'మీదే....'

'నాకెక్కడిది...'

'నేనే తెచ్చాను.... ఈరొాజు మన శోభనం రోజు .... గుర్తుందా....'

'నిజమా...ఈరొాజు నవంబర్ ఇరవై అయిదు ...అరె నిజమే... '

'అందుకే మీ కోసమే....'

'నువ్వు పక్కన ఉంటె అవన్నీ అవసరమా.... ఇలా రోజూ నా పక్కకు వస్తే చాలు.... దున్నేయనూ...'

'ఆ... రోజూ గుర్రు పెడుతూ భలే దున్నేస్తున్నారు.....'

'మరే... ప్రతీరోజు ఎదో ఒక వంక చెబితే అసలు ఇక అడగనే కూడదనుకున్నా... నీ వైపు తిరిగితే ఎక్కడ నా మనసు కంట్రోల్ తప్పుతుందో అని భయపడుతూ అటు తిరిగి పడుకుంటున్నా.... నువ్వు వచ్చాక పడుకుంటే నాలో మళ్ళీ ఎక్కడ కోరిక విప్పి నీతో తిట్లు తినాల్సి వస్తుందో నని చంపుకుని నువ్వు రాక ముందే నిద్రాదేవిని ఆశ్రయిస్తున్నా....'

'చ... నా చాదస్తంతో మిమ్మల్ని ఎంత బాధ పెట్టాను .... సారీ నండి... ఇప్పుడు అన్నింటికీ బదులు తీర్చుకుంటా'ఆయన్ని లతలా అల్లుకుపోతూఅంది

'అంత మాట ఎందుకు కళా... కాని నాకు ఆఫీసులోనివి , మా ఫ్రెండ్స్ పంచుకునే విషయాలు , చదివిన సరసమైన జోక్స్ ఇలా ఎన్నో చెప్పాలని ఉంటుంది.... నువ్వు ఏమంటావో నని భయం... ఏది మాట్లాడితే ఏం తప్పో నని


బహుమతి పొందిన కథ


# నవ్వండి ప్లీజ్ !


మాట్లాడడం తగ్గించా... కాని అయ్యో మంచి ఏకాంతాన్ని ఎంజాయ్ చేయలేక పోతున్నామే అనే బాధ వేధించేది... భార్యా భార్తలమే కదా ... ఎదో తప్పు అన్నట్లు నువ్వు ప్రవర్తిస్తే ఎందుకొచ్చిన తలనొప్పి అనుకున్నా' తమకంగా ముద్దులతో , నాలుకతో శరీరంలోని అన్ని బాగాలను శృతి చేస్తూ అన్నాడు .

ఆపైన ఇక మాట్లాడడానికి మాటలు లేకుండా వేడి నిట్టూర్పులను చూసి కిటికీ నుండి తొంగి చూస్తున్న చందమామ సిగ్గుపడి మబ్బుల చాటుకు వెళ్ళిపోయాడు.

(అయిపోయింది )




## సుమతి సాహితీ స్రవంతి

కవులకు ,సాహిత్య ప్రియులకు ఇక నెల నెల పండగే . ప్రతి నెల 2 వ, 4 వ ఆదివారం జూమ్ లో సాహిత్య గోష్టులు జరప తలపెట్టింది సుమతి. కవులు తమ కవితలను , కథలను , సాహితీ విమర్శలను , ఇతర సాహిత్య ప్రక్రియలను సుమతి సాహితీ స్రవంతిలో ఆన్లైన్ లో శ్రోతలకు వినిపించవచ్చు .ఒక రకంగా సుమతిరేడియో అన్నమాట .తదనంతరం . సాహితీ స్రవంతిని రికార్డు చేసి సుమతి ఛానల్ లో(యు ట్యూబ్ ) ప్రసారం చెయ్యబడును .సుమతిచందా దారులకు ముందుగా అవకాశం ఇవ్వబడును .

ఆగుస్టు 15 న మొదటి ప్రసారం , సా:5.00గల నుండి 8.00 గల వరకు

చరిత్రాత్మక సీరియల్



# రాణాప్రతాప్ సీరియల్

- డా. పులిచెర్ల సాంబశివరావు



ఆది 25, ఫిబ్రవరి 1568. బహుశా ఇప్పటికీ గోరీలో ఉండే అక్బరు ఆ తేదీ గుర్తుకువచ్చినప్పుడల్లా ఉలిక్కిపడుతూ వుండివుంటాడు. ఉదయాన్నే చిత్తోడ్ కోటపైన నల్లని పొగ కనబడింది! ముందు సువాసన వచ్చింది. తరువాత కమురువాసన వచ్చింది. కాసేపటికి మంటలు ఆకాశానికి ఎగిశాయి. సైన్యాన్ని యుద్ధానికి సన్నద్ధం చేస్తున్న అక్బర్ ఆశ్చర్యంతో ఆ వింత దృశ్యాన్ని తిలకించాడు.

'మాన్సింగ్! ఏమిటి ఆ మంటలు?' అక్బర్ ప్రశ్నించాడు చిత్తోడ్ కోటవైపు చూస్తూ.

'జహాపనా! దాన్ని జోహార్ అంటారు!' అన్నాడు మాన్సింగ్ ఉద్వేగాన్ని అణచుకుంటూ. "'అంటే?'"ఇప్పుడు జరగబోయేది తుది సమరం. రసపుత్రవీరులంతా కఫన్లు తలలకు కట్టుకుని యుద్ధభూమిలోకి దూకుతారు' 'కఫన్ అంటే?' 'ఎర్రటి జేబురుమాలు! దాన్ని సాధారణంగా శవాలపై కప్పుతారు. యుద్ధ భూమిలో వీరస్వర్గం పొందడమే వారి లక్ష్యం! ఇక వారి స్త్రీలు మన చేతికి చిక్కకుండా గంధపుచెక్కలు కుప్పగావేసి మండించి ఆ చితిలో సామూహికంగా దూకి ఆత్మార్పణ చేసుకుంటారు. ఇప్పుడదే జరుగుతోంది!'

చిత్తోడ్ దుర్గంలో మంగళ వాయిద్యాలు వినబడ్డాయి. 'ఏమిటవి?" ప్రభువు ప్రశ్నించాడు.

'జోహారు ప్రారంభమైంది! సంగీతవాయిద్యాల ధ్వనుల మధ్య పవిత్ర మంత్రోచ్చాటన నడుమ పెండ్లికి పోయినట్లుగా రసపుత్రాంగనలు తమ మాన సంరక్షణార్థం అగ్నికీలకు ఆహుతి అవుతున్నారు!

"'మూర్ఖులు!' అక్బర్ హిందూ స్త్రీల శీల సంరక్షణ విధానాన్ని అపహాస్యం గావించాడు. ప్రక్కనే ఉన్న భగవాన్క మనస్సులో బాధవేసింది.

'హుజూర్! కఫన్లు కట్టుకొచ్చిన రసపుత్రవీరుడు సాక్షాత్తు ప్రళయకాలరుద్రుడే అవుతాడు. మీరు యుద్ధభూమికి కొంతదూరంలో ఉండడం మంచిది.' అక్బర్ జంకలేదు. 'ఈ ప్రళయకాలరుద్రుల్ని వెయ్యిమందిని భస్మంచేసే మంత్రం నా దగ్గరుంది. ఇప్పుడు మనం ఇన్నాళ్ళనుండి వాడకుండా వుంచిన మొత్తం ఫిరంగుల్నీ, తుపాకీ మందునూ ఒక్కసారిగా ప్రయోగించబోతున్నాం! చూడండి తడాఖా!" అని అక్బర్ మహాసముద్రంలా ఉన్న తన సైన్యాన్ని ఉవ్వెత్తుగా విరుచుకుపడమని ఫర్మానా ఇచ్చాడు..

కోటలో మిగిలిన రాజపుత్ర సైన్యానికి మహావీరుడైన చూడావత్పత్తా నాయకత్వం వహించాడు. అతడికి ఈమధ్యనే పెండ్లయింది. కాళ్ళ పారాణి కూడా ఆరని అతని భార్య నవ్వుతూ దీవించి రక్తతిలకం దిద్ది భర్తకు కఫన్ కట్టింది.

చరిత్రాత్మక సీరియల్

# రాణాప్రతాప్



**జరిగిన కథ**

అక్బర్ చక్రవర్తి! అశేష సైన్యసమూహాలతో, విశేషాయుధ సంపత్తితో చిత్తోడ్ను కైవసం చేసుకోవడానికి అవకాశం కోసం ఎదురుచూస్తున్నాడు! ఇవతల సోదర భారతీయులు – అంతఃకలహాలతో కుమ్ముదుమ్మవుతున్నారు!ఈ ఆలోచనలతో సతమతమవుతూ, మనశ్శాంతి కోసం ఉదయసింహుడు రాజధానిని విడిచి అరణ్యమార్గాన అనుచరవర్గంతో ఏకలింగనాథస్వామి సన్నిధికి చేరాడు.అక్కడ 'ఓం నమశ్శివాయ!' అంటూ వినపడింది. ఆ శబ్దం వచ్చిన దిశగా వెతుక్కుంటూ వెళితే ఓ సాధువు కనిపించాడు . 'ఉదయా చిత్తోడ్ వదిలి నేను చుపించాచోట కోట నిర్మంచమని చెపుతాడు . దానికి ఉదయసింహుడి మంత్రులు అది పిచ్చి ఆలోచన అంటారు .కాని ఉదయ సింహుడి కొడుకు మాత్రం తండ్రి ఆజ్ఞ పాటించలంటాడు. అక్బర్ అనుమతితో బైరాంఖాన్ తన కరకు కరవాలంతో హేమూ శిరమును ఒక దెబ్బతో తెగనరికాడు .

**ఇక చదవండి**

ఆ నూతన వధువు భర్తను స్పృశించిన మధురక్షణం మొదటిదీ తుదిదీ అదే! 'స్వామీ! భారత స్వాతంత్ర్య వీరులు తరతరాలుగా మీ పేరు స్మరించే విధంగా నేడు సమరం గావించండి! జోహారు చేయడానికి నాకు అనుజ్ఞ ఇవ్వండి!"

' దేవీ రసపుత్ర స్త్రీల త్యాగం నిరుపమానం! మీ చితాభస్మంతో మేవాడలక్ష్మి పునీతం అవుతుంది! నేడు తెగిపడబోయే పుట్టెడు నల్లపూసలనుండి కోట్లాది పత్తా చూడావత్తులు పుట్టుకొస్తారు. వారే మనలను పున్నామనరకం నుండి తప్పిస్తారు! పవిత్ర భరతమాతను విదేశీ దురాక్రమణదారులనుండి రక్షిస్తారు!' అని పత్తా తన అనుచరులతో గూడి కోట ద్వారాలు తెరచి బయటకు దూకాడు.

పత్తా పత్ని ఇతర రాజపుత్ర కాంతలతో జోహారుచేసింది. కుసుమకోమలులైన స్త్రీలు ముద్దులు మూటగట్టే పసిపిల్లలతో అగ్నిలో పడి బూడిదగా మారారు! విదేశీ రాక్షసాధముల అంతఃపురాల్లో బానిసలుగా జీవించడం కంటే అగ్నికి ఆహుతికి కావడమే మేలని వారు భావించారు.

'జయ మేవాడ్ మాతా! జయజయ ఏకలింగేశ్వరా! హరహరమహాదేవ్!" ఘనభోంతరాళాలు దద్దరిల్లేటట్లుగా గర్జిస్తూ మేవాడ్ సైనికులు శత్రు సైన్యంపై బడి, వీరసింహాలై విజృంభించారు. కఫన్లు కట్టిన క్షణానే రాజపుత్ర వీరులకు స్వర్గద్వారాలు తెరిచివుంటాయి! ఇక వారికి ప్రాణభయం లేదు. వీలైనన్ని ప్రాణాలు తీసి మరీ ప్రాణాలు వదలడం వారి లక్ష్యం. యుద్ధభేరీల మ్రోతలతో చావుకేకలతో రణరంగం మారుమ్రోగిపోతోంది.

పత్తా ప్రతాపాన్ని, సమర కళాకౌశలాన్నీ చూచి అక్బర్ ఆశ్చర్యచకితుడయ్యాడు.

'ఆహా! ఇటువంటి వీరవరేణ్యుడు నా కొలువులో వుంటే ప్రపంచానికే అధినేతను కాగలనుగదా!' అని అక్బర్ పత్తాను లోలోన మెచ్చుకున్నాడు.

రాజపుత్రవీరులు ఒక్కొక్కరొక్కొక్క యమదూతై తురుష్క సైన్యాన్ని ఊచకోత కోశారు. వేలమంది అక్బర్ సైన్యం ఒక్కుమ్మడిగా నరకలోక ముఖద్వారం దగ్గర మూగారు.

మేవాడ్ వీరవరులు సృజించిన ప్రళయాగ్ని ముందు ఫిరంగి నుండి పుట్టిన నిప్పు కణాలు వెలవెల పోయాయి. అక్బర్ స్వయంగా కత్తిపట్టి కదనరంగాన దూకాడు. అక్బర్ సైన్యం వేలల్లో నేలకూలుతుండగా, చిత్తోడ్ వీరులు వందల్లో నేలతల్లి ఒడిలో చేరుతున్నారు.

కొద్దిగంటల్లోనే మేవాడ

**చరిత్రాత్మక సీరియల్**

# రాణాప్రతాప్



వీరులు నిశ్శేషంగా యుద్ధభూమికి ఆహుతై పోయారు. ఒళ్లంతా తుపాకీగుండ్లతో తూట్లుపడగా పత్తా వీరమరణం పొందాడు. మాతృదేశం కోసం రణరంగంలో ప్రాణాలను తృణప్రాయంగా వీడిన మహావీరాధివీరులైన జయమల్, పత్తాల జీవితాలు ధన్యాలు. మానధన సంరక్షణార్థం చితులపైకి చిరునవ్వుతో ఎక్కిన చిత్తోడ్ సాధ్వీమణుల జీవితాలు సార్థకాలు!

అల్పసంఖ్యాకులైన మేవాడ్ వీరుల దుర్గరక్షణ ప్రయత్నాలన్నీ అక్బర్ చక్రవర్తి అసంఖ్యాక సేనావాహిని ముందు వ్యర్థమయ్యాయి. హనుమాన్పోల్, భైరవోపోల్ మధ్య రాజపుత్రవీరుడు 'కల్లా' కూలిపోయాడు.

ఖిల్లాలో కొద్దిమంది వీరులు అక్బర్ సైన్యాన్ని ఎదుర్కొన్నారు. ఈశ్వరాస్ రోషంతో అక్బర్ని చూస్తూ "ఈశ్వరాస్ సగౌరవంగా ఇచ్చే బహుమతి ఇదే!" అంటూ అక్బర్పైకి ఈటెను విసిరాడు. వెంట్రుకవాసిలో అది తప్పిపోవడంతో బ్రతుకుజీవుడా అని అక్బర్ ఆ స్థలాన్ని విడిచిపోయాడు.

సాయిదానందావత్ సూరజ్పోల్ దగ్గర తన అనుచరులతో కూడి ఘోరసమరం గావించి అక్కడే నేలకొరిగిపోయాడు.

డోడియాసోండా అశ్వారూఢుడై శత్రుసేనావాహినిని ఎదిరించి నిలిచి గంభీరీనది పడమటిగట్టుపై ప్రాణాలు కోల్పోయాడు. అన్నివైపులనుండి మొఘల్ సైనికులు అగ్నిజ్వాలలతో కోటలోకి ప్రవేశించారు. అదే సమయంలో ముందుగా యాభై ఏనుగులు, తరువాత మూడువందల ఏనుగులూ దుర్గంలోకి ప్రవేశించాయి. వాటి తొండాలకు కత్తులు కట్టారు. వాటిల్లో ముఖ్యమైనవి మధుకర్, జన్గియ, శబ్దలియ, కదిర అనేవి. ఈ మదగజాలు కోటలోని ప్రజలపై బడి బీభత్సం సృష్టించాయి. ఈశ్వరాన్ చౌహాన్ ఖడ్గంతో మధుకర్ తొండాన్ని నరికాడు. ఈ మారణ కాండను అక్బరచక్రవర్తి స్వయంగా ఒక ఏనుగుపై ఎక్కి పరిశీలించాడు. ఆయన కుంభశ్యామ్దే వాలయ సమీపానికి రాగానే మొఘల్ సైనికులు పత్తా శరీరాన్ని తెచ్చి ఆయనకు చూపారు.

కొన ఊపిరితో ఉన్న పత్తా అక్బర్ సమక్షంలోనే తుదిశ్వాస విడిచాడు. సాహిబాన్, ఈశ్వరస్లు అవక్రపరాక్రమాన్ని ప్రదర్శించి వందలాది మొఘలు సైన్యాన్ని వధించి, చివరకు మేవాడ్మత ఒడిలో కడపటి శ్వాస వీడారు. ఆరోజు మధ్యాహ్ననికి యుద్ధం సమాప్తమైంది. అక్బర్ కోటలోనికి విజయగర్వంతో ప్రవేశించాడు. కాలుతున్న చితులు ఆయనకు ఆహ్వానం పలికాయి.

"హరహరమహాదేవ్!" అనే అరుపులు ఆగిపోయాయి. "దీన్–ఎ–ఇస్లామ్! నారాయె తక్బీర్! అల్లాహో అక్బర్ షాహిన్ షా అక్బర్ జిందాబాద్!" అనే కేకలతో చిత్తోడ్ దుర్గం ప్రతిధ్వనించింది.

షాహిన్షా వెంట ఒక ఏనుగుపైనెక్కి ఈ మారణకాండను చూస్తున్న అబుల్ఫజల్ తన అక్బర్నామాలో ఇలా వ్రాశాడు –
"....కోటలో నలభైవేలమంది పౌరులున్నారు. మొఘల్ సైన్యం దుర్గంలోకి ప్రవేశించగానే వాళ్ళు దేవాలయాల్లోకి జొరబడ్డారు. పవిత్రాలయాల్లోని విగ్రహాలు తమని రక్షిస్తాయని వారి నమ్మకం. మొఘల్ వీరుల ఖడ్గాలకు, ఈటెలకు, ఆ దురదృష్టవంతులు బలిఅయ్యారు. తెల్లవారుజామునుండి మధ్యాహ్నం లోపు మహా యోధుడయిన చక్రవర్తి చేతిలో దురదృష్టవంతులెందరో ప్రాణాలు పోగొట్టుకున్నారు. సుమారు ముప్పయివేలమంది చనిపోయారు. చాలామందిని బందీ గావించారు....."

చిత్తోడ్ మొఘల్ సర్కారుగా మారిపోయింది. అసఖాన్ చిత్తోడు సర్కారుకు పాలకుడుగా నియుక్తుడయ్యాడు. 28 ఫిబ్రవరి, 1568 నాటికి షాహిన్ చిత్తోడులో తన పని పూర్తిచేసుకొని తిరిగి

**చరిత్రాత్మక సీరియల్**

వెళ్ళిపోయాడు. ఆ తరువాత కొన్ని సంవత్సరాల దాకా ఉదయపూర్ లో ఉన్న రాణాపైకి అక్బర్ సైన్యాన్ని పంపలేదు..

అక్బర్ ఆగ్రా కోటద్వారానికి ఇరువైపులా జయమల్, పత్తాల విగ్రహాలను నిలిపాడు. “ఈ బొమ్మలను చూచిన భారతీయుడెవడూ తనను ఎదిరించ సాహసించడు!” అని వాటిని చూచినప్పుడల్లా అక్బర్ లోలోన పొంగిపోతూ వుండేవాడు. “అక్బర్చక్రవర్తి ఔదార్యానికి ఈ బొమ్మలు గుర్తు! మహావీరులను షాహిన్షా ఎల్లప్పుడూ గౌరవిస్తాడు! శత్రువులైన జయమల్, పత్తాల ప్రతిమలను కోట వెలుపల ప్రదర్శించడమే అందుకు నిదర్శనం!” అని ఆయన మెహర్బానీకోసం వెంపర్లాడే చరిత్రకారులు రాసిన రాతలను గాంచి అక్బర్ లోలోన నవ్వుకునేవాడు!

నిత్యకళ్యాణం పచ్చతోరణంగా కళకళలాడే చిత్తోడ్ ఇనపగజ్జెలతల్లి పదఘట్టనలతో శ్మశానభూమిగా మారిపోయింది. దేవాలయాలు పాడుబడిపోయాయి. ఇండ్లు నేలమట్ట మయ్యాయి. కోటలు కూలిపోయాయి. అక్బర్ సైన్యం దుష్కృత్యాలకు సాక్షీభూతంగా చిత్తోడ్ శిథిలాలు నేటికీ నిలిచి చూడవచ్చినవారికి మూగభాషలో అక్బర్ ‘ఔదార్యాన్ని’ చాటుతున్నాయి.!

మొక్కు చెల్లించుకోవడానికి 120 మైళ్ళ దూరంలో ఉన్న అజ్మీర్కి అక్బర్ 28 ఫిబ్రవరి, 1568 తేదీన అంతఃపురకాంతలతో కాలినడకన బయలుదేరాడు. మండల్గఢ్ చేరాడు. ఇంతలో దర్గా నుండి ముల్లాలు ఎదురువచ్చి తమకు ఖ్వాజా కలలో కన్పించాడనీ, చక్రవర్తి నడవాలిసిన పనిలేదని ఆదేశించాడనీ చెప్పి అందర్నీ వాహనాల్లో తీసుకువెళ్ళారు.

( ఇంకా ఉంది )

## సుమతి సాహితీ స్రవంతి

కవులకు ,సాహిత్య ప్రియులకు ఇక నెల నెల పండగే . ప్రతి నెల 2 వ, 4 వ ఆదివారం జూమ్ లో సాహిత్య గోష్టులు జరప తలపెట్టింది సుమతి. కవులు తమ కవితలను , కథలను , సాహితీ విమర్శలను , ఇతర సాహిత్య ప్రక్రియలను సుమతి సాహితీ స్రవంతిలో ఆన్లైన్ లో శ్రోతలకు వినిపించవచ్చు .ఒక రకంగా సుమతిరేడియో అన్నమాట .తదనంతరం . సాహితీ స్రవంతిని రికార్డు చేసి సుమతి ఛానల్ లో(యు ట్యూబ్ ) ప్రసారం చెయ్యబడును .సుమతి చందా దారులకు ముందుగా అవకాశం ఇవ్వబడును .

ఆగుస్టు 15 న మొదటి ప్రసారం , సా:5.00గల నుండి 8.00 గల వరకు



## ఎగిరే జెండా

కాగడాల వెలుగుల్లో
కొరడాలా వేటలో
పోరాడి ఓడిన
బ్రతుకుల్లో
హరివిల్లు మన జెండా
మనకు కొండంత అండ

జాలి దయ కంటిని చేరక
సహాయనిరాకరణ వినపడక
కళ్లను కమ్మిన చీకటి
యేరులై సెలయేరులై పారే
ఎర్రని ప్రవాహాలెన్నో

పైరంతా కమ్మిన
పచ్చని మొలకలు
ఆనాడు ప్రాణాలోడిన విత్తనాలే


ఉప్పుకై పోరాటం
గెలుపుకై ఆరాటం
బ్రతుకు చక్రాల బాట కట్టి
కలుపు తీసే ఆయుధం
చేత పట్టి హక్కుకై
విప్లవ సంగీతం
స్వాతంత్ర్య నినాదం

– యం. లక్ష్మి

**వార్తల్లో వ్యక్తి**


# " శ్రీ రామణ "





ప్రముఖ రచయిత , సంపాదకులు ప్రముఖ కథకులు .వ్యంగ్య వ్యాస రచయిత.పేరడీ రచనలతో ప్రసిద్ధులు, 'మిథునం' కథతో సుప్రసిద్ధులు శ్రీరమణ ( శ్రీ కామరాజు రామారావు ) 21 సెప్టెంబర్ 1952 లో వరాహ పురం అగ్రహారంలో జన్మించారు .అసలు పేరు వంకమామిడి రాధాకృష్ణ.

పత్రికల్లో వ్యంగ్య హాస్య భరితమైన కాలమ్స్ నడిపిన కాలమిస్టుగా, కథకుడిగా, సినిమా నిర్మాణంలో నిర్వహణ పరంగా పలు విధాలుగా సాహిత్య, కళా రంగాల్లో ప్రసిద్ధి వహించారు. ఆయన "పత్రిక" అనే మాసపత్రికకు గౌరవ సంపాదకుడిగా కుడా పనిచేసారు . ఆంధ్రప్రభ, నవ్య వారపత్రికలలో




పనిచేసారు .బాపు రమణ లకు అత్యంత సన్నిహితులు .చాలామంది ముళ్ళపూడి వెంకటరమణ ,శ్రీ రమణ ఒకటే అనుకునేవారు ..

శ్రీరమణ పేరు చెప్పగానే చాలాకాలం పాటు ఆయన హాస్యం, వ్యంగ్యం గుర్తుకు – వచ్చేవి. హాస్యానికి, వ్యంగ్యానికి చిరునామాగా ఆయన పేరే వినబడేదంటే అతిశ యోక్తి కాదు. తర్వాత సినీ రచయితగా, బాపు – రమ ణల అంతే వాసిగా ప్రసిద్ధ లయ్యారు. 'బంగారు మురుగు' కథ తర్వాత నుంచి ఆయనకు గొప్ప కథకుడిగా పేరు వచ్చింది. హాస్యమూ, వ్యంగ్యమూ మాత్రమే కాదు, సెంటిమెంటు కూడా అంతే గొప్పగా పండించ గలడని విదితమైంది. ఇక 'మిథునం'తో ఆయన ఆకాశమంత ఎత్తుకు ఎదిగిపోయారు. ఏ వృద్ధ దంపతులను చూసినా 'మిథునం' గుర్తుకు వచ్చేటంతగా ఆయన పాఠకుల హృదయాలపై ముద్ర వేసేశారు. ముసిముసి నవ్వులు పూయించే వికటకవే కాదు, గుండెను తట్టి మనసు పొరల్లో తడి స్రవింపచేసే కవీ తనలో ఉన్నాడని నిరూపించుకున్నారు.


శ్రీరమణ తెలుగులో పేరడీ రచయితగా సుప్రసిద్ధులు. అనేక మంది ప్రసిద్ధ రచయితల శైలిని అనుకరిస్తూ వందలకొద్దీ పేర డీలు రాసి స్వయంగా అయా రచయితల అభినందనలనూ పొందారు. అనేక పత్రికల్లో పేరడీలు, శ్రీకాలమ్, శ్రీచానెల్, చిలకల పందిరి. హాస్యజ్యోతి, మొగలిరేకులు వంటి ఎన్నో శీర్షికలు నిర్వహించారు. ఆయన మొదటి కథ వెలుగు తగ్గని వజ్రం 1970లలో ఆంధ్రప్రభలో ప్రచురితమైంది. సుదీర్ఘ విరామం తర్వాత బంగారు మురుగు పేరిట కథ రాశారు. మిథునం కథల సంపుటి ప్రచురించారు. సినీ రంగంలోనూ పనిచేశారు. ఆంధ్రప్రభ, నవ్య వారపత్రికలకు సంపాదకులు గా, పత్రిక అనే మాసపత్రికకు గౌరవ సంపాదకుడిగా వ్యవహ రించారు. హాస్యరచన విభాగంలో తెలుగు విశ్వవిద్యాలయం నుంచి 2014కిగాను కీర్తి పురస్కారాన్ని అందుకున్నారు.

శ్రీరమణ తన మనసులో బాల్యం నుంచి నాటుకున్న ఆలో చనలకు అక్షరరూపంగా మిథునం కథా

# " శ్రీ రమణ "

సంపుటిని రచిం చారు. ఇది ఎన్నో సంప్రదాయ కుటుంబాల కథ అని ఆయన చెప్పేవారు. దీన్ని చదివి ముచ్చటపడిన దర్శకుడు బాపు స్వదస్తూరిలో ఆ కథను రాసి శ్రీరమణకు పంపారు. ఆమెరికాలో స్థిరపడిన ప్రముఖ సైకియాట్రిస్ట్, తెలుగు భాషాభిమాని, సాహితీప్రియుడైన డాక్టర్ వి. జంపాల చౌదరి ఆ దస్తూరితోనే మిథునం కథను ప్రచురించి ఇప్పటికి 4 లక్షల మందికి అందజేశారు.

'రంగుల రాట్నం'తో కాలమిస్టుగా పేరొచ్చింది. 1978–80 రెండేళ్ళపాటు 'రాధాకృష్ణ' పేరుతో 'హాస్యజ్యోతి' శీర్షికని నిర్వహించారు. 'అక్షర తూణీరం!





శ్రీరమణ చివరి కాలమ్. మరోవైపు శ్రీరమణ సినిమాల విషయంలో బాపు రమణలకు సహకరించేవారు , బహుశా బాపు గారి 'శ్రీరామరాజ్యం' శ్రీరమణ పనిచేసిన చివరి సినిమా కావచ్చు. ముళ్ళపూడి వెంకటరమణ మీద ఆరాధనతో 'శ్రీరమణ' అనే కలం పేరు ఎంచుకున్నారని చాలామంది భావిస్తుంటారు. కానీ అసలు స్ఫూర్తి రమణ మహర్షి.

రాజకీయాలలో కొడుకు కారణంగా దెబ్బతిన్న సందర్భంలో 'సన్ స్ట్రోక్ ' అనే మాట వాడిన తొలి రచయిత శ్రీరమణే కావచ్చు. ఆయన 'టీ కప్పులో సూరీడు' అనే కాలమ్ చాల ప్రసిద్ధి పొందింది .

వీరి పుస్తకాలను వసుధేంద్ర, అజయ్ వర్మ ,అల్లూరి గార్లు కన్నడంలోకి,గౌరి కృపానందన్ గారు తమిళంలోకి అనువదించారు.

చరిత్రను మరచిపోకూడదంటే దానిని కథలుగా చెప్పాలి. చెబితే ఎన్నటికీ ఎవరూ మరచిపోరు. అలాగే ఈ తెలుగుకథా ప్రపంచంలో కథకునిగా శ్రీరమణ మహాశక్తిమంతుడు. అతనిని తెలుగుభాష మరచిపోదు.




శ్రీ రమణ గారి ముద్రిత పుస్తకాలు :శ్రీరమణ పేరడీలు

ప్రేమ పల్లకి (నవల)

రంగుల రాట్నం (కాలమ్)

శ్రీఛానెల్

హాస్య జ్యోతి

నవ్య మొదటి పేజి

గుత్తొంకాయ్ కూర – మానవ సంబంధాలు

శ్రీకాలమ్

మిథునం (కథా సంపుటి)

శ్రీరామాయణం మహాభారతం (విరాట వుద్యోగ పర్వాలు)

మొదటి పేజి (II)

మానవ సంబంధాలు

సరసమ్.కామ్ (5 సంపుటాలు)

శ్రీరమణీయం సింహాచలం

సంపెంగ (కథా సంపుటి) బొమ్మ – బొరుసు (రూరల్ ఎకానమీ కథా కమామిషు)

క్రైం సీరియల్

# గర్భ శ్లోకం

--ఈదర శ్రీనివాస రెడ్డి

డిసిపి జీపులోకి ఎక్కుతూ, "బ్యారేజి ఏరియా పోలీసు స్టేషనుకు పోనీ "అన్నాడు డ్రైవరుతో .

ఎస్.ఐ. వివేక్, మరో ఇద్దరూ కాన్స్టేబుళ్ళు జీపు వెనుక ఎక్కి కూర్చున్నారు మౌనంగా .

పది నిమిషాల్లో, జీపు పోలీస్టేషను చేరుకుంది.

జీపులో నుంచి ఒక్క సారిగా కిందకు దూకి, వడివడిగా నడుచుకుంటూ స్టేషన్లోకి అడుగు పెట్టాడు డి.సి.పి.

అయనను అనుసరించారు వివేక్ బృందం.

స్టేషన్లోకి రాగానే, అక్కడ వున్న ఎస్.ఐ. , కానిస్టేబుల్స్ అందరు ఎలర్టు అయిపోయి, ఒక్కసారిగా డి.సి.పి కి సెల్యూట్ చేశారు.

" సి.ఐ., ఎక్కడా ?" ఎస్. ఐ ని చూస్తూ అడిగాడు డి.సి.పి శ్రీనివాస రావు.

"ఇంకా రాలేదు సార్" చిన్నగా నసుగుతున్నట్టు సమాధానం ఇచ్చాడు ఎస్.ఐ.

"ఎవరు ఇక్కడ సి.ఐ"కొద్దిగా స్వరం పెంచి అడిగాడు.

"అంబుజం సార్, సార్" నీళ్ళు నములుతూ జవాబిచ్చాడు అక్కడి హెడ్ కానిస్టేబుల్.

చిన్నగా కేసులో చిక్కు ముక్కు వీడుతున్నాయి అని మనసులో అనుకుంటూ " అతనే అయిఉంటాడు అని అనుకున్నాను" అంటూ పైకి అన్నాడు.

"సరే, అతనితో నాకేమి పనిలేదు కాని ఎఫ్. ఐ . ఆర్ .రిజిష్టరు పట్టుకురండి అంటూ", అక్కడే ఎదురుగా వున్న సి.ఐ. కుర్చి లో కూర్చున్నాడు.

ఇంతలో హెడ్ కానిస్టేబులు ఎఫ్.ఐ.ఆర్. రిజిష్టరు తీసుకు వచ్చి టేబుల్ మీద పెట్టాడు.

"డి.సి.పి. వివేక్ వంక చూస్తూ ఎఫ్ .ఐ.ఆర్ రిజిష్టరు వివేక్ ముందుకు తోశాడు.

వివేక్ తల పంకిస్తూ,పేజీలు తిప్పుతూ దేనికోసమో వెతక సాగాడు .

ఒకటికి రెండు సార్లు వెనక్కి, ముందుకి తిప్పి, డి.సి.పి వంక చూస్తూ తల అడ్డంగా ఊపాడు.

ఏదో అర్ధమయిన వాడిలా, "ఆ వీడియో వాళ్ళందరికి చూపించు "అన్నాడు డిసిపి .

అందరిని దగ్గరకు రమ్మని, తన సెల్ ఫోన్ లోని వీడియో ఆన్ చేసి టీబుల్ మీద పెట్టాడు వివేక.

ఆ వీడియోని చూసిన అక్కడి వాళ్ళందరి మొహాల్లో ఒకింత ఆశ్చర్యం తొంగి చూసింది.

వాళ్ళు వీడియోని చూస్తున్నంత సేపు వాళ్ళ మొహాలు గమనిస్తూ వున్నాడు డి.సి.పి.

తను అనుకున్నదే జరుగుతున్నందుకు లోలోన సంతోషించాడు.

వీడియో పూర్తిగా చూడటం అయ్యింతరువాత "అ కానిస్టేబుల్స్ఎవరు?" కొంచెం గట్టిగానే అడిగాడు ఎస్ ఇ వివేకి

"వాళ్ళందరూ ఎవరో మాకు తెలియదు సార్ "" అందరూ ఒక్క సారిగా ముక్త కంఠంతో అన్నారు.

"అసలు వీళ్ళు మా స్టేషను కాదు సార్ " అన్నాడు హెడ్ కానిస్టేబుల్

"పోనే , బ్యారేజీ మీ ఏరియా కిందకే వస్తుందా?."ఇంకో ప్రశ్న వేశాడు. వివేక్

"వస్తుంది సారే " జవాబిచ్చాడు హెడ్డు

'మరి ఆ ఏరియా మీదే అయినప్పుడు, ఆ పోలీసులు కూడా మీ వాళ్ళే అయిఉండాలి కదా ? తెలివిగా అడిగాడు.

'సార్ , ఆ ఏరియా మాకిందకే వస్తుంది కాని వాళ్ళుమాత్రం

క్రైం సీరియల్

# గర్భ శ్లోకం

**జరిగిన కథ**

ఓ గుర్తు తెలియని మహిళ , పోలీసులు వెంబడిస్తుంటే తన బిడ్డతో సహా కృష్ణా నదిలోకి దూకుతుంది .ప్రముఖ హీరోయిన్ సుస్మిత హత్యకు గురవుతుంది .డి సి పి శ్రీనివాస రావు కేసు టేక్ అప్ చేస్తాడు .సుస్మితను పెళ్లి చేసుకోమని హీరో నవీన్ బ్లాక్మెయిల్ చేస్తుంటాడు .జూనియర్ ఆర్టిస్ట్ కాంతం తన కూతురు సుస్మితని ఇండస్ట్రీలో పెద్ద స్టార్ని చెయ్యాలని ప్రయత్నిస్తుంది.డి . సి పి మళ్ళీ ఒకసారి హత్యా జరిగిన ఇంట్లో వాళ్ళఅందిరిని ప్రశ్నిస్తాడు . ఊరి శివార్లలో ఎవరిదో శవం ఉన్నాడని తెలిసి అక్కడకు వెళతాడు డి .సి .పి.అక్కడ శవం పక్కన పోలీసులు పెట్టుకునే స్టార్ పడి ఉంటుంది. సుస్మితను పెళ్లి చేసుకోవటానికి నవీన్ ఇష్టపడకపోతే సి .ఐ. అంబుజం ఒప్పిస్తాడు. సి సి టి వి ఫుటేజిలు పరిశీలించిన డి . సి .పి ఎదో అర్థమయిన వాడిలా తన బృందంతో ముందుకు కదులుతాడు .

**ఇక చదవండి**

మా స్టేషను కాదు సార్, నిజం" హెడ్డును సమర్థిస్తూ చెప్పాడు. అక్కడి ఎస్ ఐ

"వీళ్ళు మీ స్టేషను కాకపోతే, మీ ఏరియాలో అర్ధరాత్రి పూట ఒక మహిళ వెంట అంత ధైర్యంగా ఎందుకు వెంటపడతారు?" గద్దించాడు వివేక్ వాళ్ళేదో దాస్తున్నారు అన్న అనుమానంతో .

"మేం చెప్పేది నిజమే సార్ " ఒకేసారి హెడ్డు, ఎస్.ఐ . జవాబిచ్చారు ఏక కంఠంతో .

"అవును వివేక వాళ్ళు ఈ స్టేషనుకు సంబంధి చిన వాళ్ళు కాదు. ఇంకా మాట్లాడితే వాళ్ళసలు పోలీసులే కాదు' వివేక్ ప్రశ్నలకు మధ్యలో అడ్డుపడుతూ అన్నాడు డి.సి.పి.

"పోలీసులు కాదా? "ఆశ్చర్యపోతూ అడిగాడు వివేక్

"ఎస్, వివేక్ వాళ్ళు పరిగెడుతున్నప్పుడు కాళ్ళుకు బూట్లు లేవు చూశావా? అలాగే భూజాల మీద ఫ్లాప్స్, వేలాడుతున్నాయి చూడు " అన్నాడు డిసిపి

. డి.సి.పి విశిత పరిశీలనను మనసులోనే మెచ్చు కోకుండా వుండ లేక పోయారు అక్కడి వాళ్ళందరూ.

అ విడియో చూసిన ఎవ్వరికీ ఆ అనుమానం. రాలేదు.

'అవును సార్, మీరన్నది కరక్ట్" వీడియో ని రీప్లే చేసి చూస్తూ అన్నాడు వివేక్

" మరి వీళ్ళు ఎవరై వుంటారు" అన్నాడు స్టేషన్ ఎస్.ఐ .

'ఎవరా? వాళ్లు మీ సి. ఐ. అంబుజం పెంచి పోషిస్తున్న రౌడీలు ,ఏది, రౌడీ షీటర్ల ఫైలు పట్టుకు రండీ" కాస్త కోపంతో అన్నాడు. డి.సి.పి

ఒక్క సెకన్లో పక్కనే వున్నఫైలు తీసి ఇచ్చాడు.ఎస్ .ఐ .

తర్వాత ఏమి చెయ్యాలో అర్థమయిన వాడిలా, ఆఫైలని చేతిలోకి తీసుకుని అందులోని ఒక్కొక్క ఫోటో పరిశీలించ సాగాడు వివేక్

'ఈ ఏరియాలో బాగా పేరు మోసిన రౌడీ ఎవరు "అడిగాడు డి.సి.పి.

"వన్ టౌన్ శంకర్ 'సార్' " జవాబిచ్చాడు ఓ కానిస్టేబులు

"అతని ఫోటో అందులో వుందా?" అడిగాడు డి.సి.పి.

ఈ సారి మౌనంగా తల దించుకున్నాడు ఆ కానిస్టేబుల్.

ఈ లోపు రౌడీషీటర్ల ఫైల్ మొత్తాన్ని చూడటం పూర్తి చేసి వాటిలో అతని ఫోటోలు లేవు సార్ "అన్నాడు వివేక

"వుండవు వివేక్, ఉంటె మనం ఆశ్చర్యపోవాలి. అసలు రౌడీలను వదిలేసి, చిల్లర నేరస్తులను, అమాయకులను, ఇంకా చెప్పాలంటే రోడ్డు మీద అడుక్కునే యాచకులను తీసుకొచ్చి

క్రైం సీరియల్

# గర్భ శ్లోకం

నేరస్తులుగా చూపిస్తున్నారు. అందుకనే మనమీద జనాల్లో నమ్మకం లేకుండా పోయింది. మనం వచ్చిన అని అయిపోయింది, పదా " అంటు కుర్చి లో నుండి లేచాడు డి.సి.పి.

ఓ రెండడుగులు ముందుకు వేసి, అక్కడి సి.ఐ. ని కూడా తమతో రమ్మన్నట్టు సైగ చేశాడు.

★★★

మేడమ్ మీతో ఒక సారి మాట్లాడాలి. అలా ఒకసారి పక్కకు వస్తారా ? " షూటింగ్ స్పాట్లో ,షాట్ గ్యాప్ లో రిలాక్స్ అవుతున్న సుష్మితను అడిగాడు, ఆ సినిమా అసిస్టెంటు డైరెక్టర్ వేణు.

అతని వంక ఒకసారి చూసి, సరేనన్నట్లు తల ఊపి, కుర్చీలో నుంచి లేచి పక్కకు వెళ్ళింది. సుస్మిత

చుట్టూ ఎవరూ లేరని నిర్ధారణ చేసుకుని "ఏమిటి నువ్వు చేస్తున్న పని " నిలదీశాడు .వేణు

నేనేమి చేశాను అన్నట్టు చూసింది సుస్థిత మౌనంగా

"ఏం మాట్లాడవే?" లోగొంతుకతో అరిచినంత పనిచేసాడు వేణు.

"ఏంచేశాను. " అంది సుస్మిత ఇంకా చిన్నగా

"ఆ ముసలోడిని పెళ్ళి చేసుకుంటున్నా వంట 'ప్రశ్నించాడు.

మౌనంగా తల దించుకుంది సుస్మిత, ఏమి జవాబు చెప్పాలో తెలియక

"అంటే ఇంతకాలం నువ్వు నన్ను ప్రేమ పేరుతో వంచిస్తూ వచ్చావన్న మాట ' వేణు మొఖంలో రంగులు మారుతుండటం చూసింది సుస్మిత

"లేదు వేణు నేను నిజంగానే నిన్ను ప్రేమించాను"

"మళ్ళీ అదే మాట ,ఎన్నాళ్ళు ఇలా నన్ను మోసం చేస్తావు" అంటు అసహ్యంగా చూశాడు సుస్మిత వైపు

'అలా చూడకు వేణు, నాకంటూ ఈ లోకంలో ఎవ్వరూ లేరు నువ్వు తప్ప, ఇప్పుడు నువ్వు కూడా ఇలా మాట్లాడితే నేనేమి చెయ్యను 'అంది కన్నీళ్ళు పెట్టుకుంటూ

"ఒక పక్క నన్ను ప్రేమిస్తూ, ఇంకొకడితో పెళ్లికి ఒప్పుకున్నావంటే ఏమనుకోవాలి, నీలాంటి ఆడదాన్ని" చిత్కారంగా అన్నాడు.

ఓ క్షణం ఏం మాట్లాడాలో అర్థం కాక, అలాగే నిలబడి పోయింది సుస్మిత.

వాళ్ళను దూరం నుండి గమనిస్తున్న ఉష ఏమైన వుంటుందా అని దగ్గరకు వచ్చింది

'నమస్తే మేడం అంటూ ' అక్కడ నుంచి తప్పుకోబోయాడు వేణు.

"వేణు గారు ఒక్క నిమిషం. మీ ఇద్దరి మధ్య ఏమి జరిగిందో నాకు తెలియదు కాని, ఒక ఆడపిల్లను కన్నీళ్లు పెట్టించటం భావ్యం కాదు' అంది.

'ఒకడిని ప్రేమించి, ఇంకొకడితో పెళ్ళికి ఒప్పుకోవటం భావ్యమా "కోపంలో అసలు నిజం బయటపెట్టాడు.

కథ అంతా అర్థమయిన దానిలా ఉష, "ఒకే వేణు గారు మేడమ్ మిమ్మల్నే పెళ్ళి చేసుకుంటారు ,ఆ తరువాత సినిమా ఛాన్సులు తగ్గిపోతే పరిస్థితి ఏమిటి "అడిగింది వేణుని

'ఎల్ల కాలం సినిమా ఛాన్సులు వుండవు కదా? ఏదో ఒక రోజు స్టార్ డం తగ్గిపోతుంది .అది ముందే అయింది అనుకుంటే సరిపోతుంది"వాస్తవం చెప్పాడు వేణు

"సరే అలాగే అనుకుందాం. మరి సుష్మిత గారిని పువ్వుల్లో పెట్టి చూసుకోగలరా? ఇంత వరకూ మీరే సెటిల్ కాలేదు. సరయిన ఆదాయం లేదు "అంటూ వేణు పరిస్థితిని గుర్తు చేసింది ఉష.

(ఇంకా ఉంది )

హెల్త్ టిప్స్

# మధుమేహం ఓ మాయరోగం



డా.కె. వేణుగోపాల రెడ్డి

ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువమంది జనాభా బాధపడుతుంది మధుమేహం వ్యాధి తోటే. ప్రముఖ మధుమేహం వైద్యులు **డాక్టర్ కే. వేణుగోపాలరెడ్డి** గారు సుమతి పాటకుల కోసం ప్రతి నెల మధుమేహం వ్యాధి తో బాధపడే వాళ్ళకు తగు సూచనలు సలహాలు ఇవ్వదలచారు. కావున పాటకులు తమ సందేహాలను, ప్రశ్నలును sumathi.doctorsalahalu@gmail.com కు పంపవచ్చు.

CSII – నిరంతర్ధం శరీరంలోకి ఇన్సులిన్ ను పంపే చిన్న పరికరం దీని ఆవిష్కరణ ఎంతో మంది ఇన్సులిన్ వాడే వారికి ఒక శుభవార్త లాంటిది. ఎందుకంటే ఇన్సులిన్ చేసుకోవడానికి ఎక్కువ మంది భయపడేది దాని వలన కలిగే నొప్పి గురించి (ఇంజక్షన్ చేయడం వలన)

Insulin Pump ని వాడటం ద్వార ఈ భాధను పూర్తిగ తొలగించవచ్చు. ఆ విధంగా ఇన్సులిన్ ఇంజక్షన్ గురించి భయపడే వారికి ఇది ఒక అద్భుతమైన సాధనం.

Insulin Pump ఉపయోగాలు :

★ దీని ద్వారా ఇన్సులిన్ నిర్ణీత మోతాదులో శరీరంలోకి నిరంతరం ప్రవేశిస్తుంది. ఆ విధంగా Pancreas పనితనానికి దగ్గరగా ఇది పనిచేస్తుంది.

★ రోజు ఎక్కువ సార్లు ఇన్సులిన్ ఇంజక్షన్ గుచ్చుకునే బాధవుండదు. ★ రోజు వారి వాడే ఇన్సులిన్ అవసరం కూడా 10–15% తగ్గుతుంది.

★ చాలా అరుదుగా షుగర్ తక్కువ అయ్యే అవకాశం వుంది. ★ ఇంతకు ముందు సరిగా షుగర్ కంట్రోల్ కాని వారిలో ఈ పరికరం ద్వారా మంచి కంట్రోల్ను సాధించవచ్చు.

★ ఆహారం తీసుకునే దానిలో కూడా చాలా సౌలభ్యం వుంటుంది. ★ కొంత మందిలో షుగర్ చాలా ఎక్కువగా హెచ్చుతగ్గులకు గురవుతుంది. అటువంటి వారికి ఇది చాలా ఉపయోగం.

★ బాగా షుగర్ను అదుపులో ఉంచుకోవల్సిన కొన్ని ముఖ్యమైన పరిస్థితులు

ఉదా: గర్భం ధరించినప్పుడు దీని అవసరం ఉంటుంది.

Type-1 షుగర్ (చిన్న పిల్లలో) ఉన్న వారికి కూడా ఈ పరికరం దీర్ఘకాలంలో మంచి ఫలితాలు సాధిస్తుంది.

ఇన్సులిన్ ఎక్కువసార్లు వాడుతూ ఆర్థికంగా దీనిని భరించ దగిన వారు అందరూ కూడా వాడవచ్చు.


V.G.R DIABETES SPECIALITIES HOSPITAL
మీరు 30 సంవత్సరాలు పైబడి ఉన్నారా...?
ఖచ్చితంగా ప్రతి సంవత్సరం షుగర్ మరియు ముఖ్యమైన
అవయవాలన్నింటిని తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోండి.
వి.జి.ఆర్. రక్త పరీక్షల ల్యాబ్ కి క్వాలిటీ పరంగా BIORAD అనే
ప్రతిష్టాత్మక అమెరికన్ ల్యాబ్ నుండి గుర్తింపు రావడం జరిగినది.
మా వద్ద Cobas C111, Cobas C311 మరియు Cobas e411 వంటి అధునాతనమైన
Fully Automatic మిషన్ లతో అతి తక్కువ రేట్లకే అనుభవజ్ఞులైన నిపుణులచే
కంటికి మరియు కాళ్ళకు సంబంధించిన కంప్లీట్ షుగర్ పరీక్షలు
మరియు హార్మోన్ పరీక్షలు చేయబడును..
• రాష్ట్ర ప్రభుత్వ E.H.S రీయంబర్స్మెంట్ సదుపాయం కలదు.
• 50 పడకల హాస్పిటల్
• ప్రపంచస్థాయి అత్యాధునిక డయాబెటిస్ ల్యాబ్
• ఫుట్ కేర్ బృందం అందుబాటులో కలదు
• ప్రైవేటు క్యాష్ లెస్ హెల్త్ ఇన్సూరెన్స్ సదుపాయం కలదు
Cobas C311
Cobas e411
Philips CV 350
3 Nethra
Sysmex
JAMMI CHETTU CENTER, MOGHALRAJAPURAM, VIJAYAWADA
Ph: 0866 - 2485933,944, 7702954455

సెటైర్

# నెట్టింటి రామాయణం

## ‘టమాటో’ తెచ్చిన తంటాలు

-ఈ. సాయి అలేఖ్య



హైవే పై , మల్లేష్ లారీ వింటిని విడిచిన బాణంలా దూసుకుపోతోంది. సరుకును అనుకున్న టైముకు పార్టీకి అందిస్తే వచ్చే డబ్బు గురించి అంతే వేగంగా ఆలోచిస్తున్నాడు మల్లేష్. ఇంతలో రోడ్డు మీదు ఒక కారు సడన్ గా లారీకి అడ్డంగా రావటంతో ఒక్కసారిగా లారి బ్రేకులు వేసాడు మల్లేష్, బ్రేకులు పెద్దగా అరుస్తూ, లారీని ఆపటానికి విశ్వప్రయత్నం చేశాయి. చివరకు లారి చిన్నగా వచ్చి కారును తాకి తకినట్లు ఆగింది . కారుకు ఏమన్న అయిందేమోనని మల్లేష్ లారి దిగాడు.

ఇంతలో కారులో వున్న ఇద్దరు భార్యా భర్తలు కిందకు దిగి, తమ కారు డ్యామేజీ అయినందుకు నష్ట పరిహారం చెల్లించమని గొడవకు దిగారు . కారుకు ఏ డ్యామేజ్ జరగక పోవటం వల్ల నష్ట పరిహారం చెల్లించటానికి నిరాకరించాడు మల్లేష్. ఇంతలో అక్కడికి మరో ముగ్గురు చేరుకున్నారు. అందరూ కలసి మల్లేష్ ను చితక్కొట్టి లారితో సహా ఉడాయించారు. ఇదంతా వింటుంటే అచ్చు తెలుగు క్రైం సినిమాలో సన్నివేశం గుర్తుకు రావట్లేదు ?

ఇంతకీ ఆ లారీలో అంత విలువైనవి ఏమున్నాయి. అనుకుంటున్నారా? గంధపు చెక్కలో, ఎర్రచందనమో, గంజాయి బస్తాలో అని మీరు అనుకుంటే ,వేడి వేడి పప్పులో మీరు కాలు వేసినట్లే. అది టమాటాల లోడుతో వెళ్తున్న లారీ. రోజు రోజుకూ టమాటా రేటు పెరిగిపోతుండటంతో 2.5 లక్షల విలువ చేసే టమాటాల లారీని దొంగిలించటాని భాస్కర్, సింధూజ అనే దంపతులు ప్లాన్ చేసి కొట్టేశారు. తరువాత వీరిని పోలీసులు పట్టుకున్నారనుకోండి.

ఇంగ్లీషులో ఒక సామెత ఉంది , “Every dog has its own day “ అంటే దీని అర్థం ప్రతి కుక్కకు ఒక మంచి రోజు వస్తుంది అని. నిన్న మొన్నటి దాకా కిలో రూపాయి కూడా టమాటా ధర పలకక పోవటంతో, టన్నుల కొద్దీ టమాటాలను రోడ్ల మీద పారబోసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి .ఇనాళ్ళు కన్నీళ్ళలో కాపురాలు చేసిన రైతన్నల కళ్ళల్లో ఇప్పుడిప్పుడే ఆనందం కనిపిస్తోంది. ఆ ఆనందాన్ని కాస్తా కాజేద్దామని చూసేవాళ్ళు కాచుకు కూర్చునివున్నారు.

విదేశాలకు వెళ్ళినవాళ్ళు, ఇండియాకు తిరిగివస్తూ మీ కోసం ఏం తీసుకు రమ్మంటారు? అని బంధువులను అడిగితే ,ఈ మధ్య బంగారం కన్నా విలువు పెరిగిపోయిన టమాటా లపై ఎటువంటి ఆంక్షలు, పన్నులు లేకపోవటంతో వాటి వైపు మొగ్గుచూపుతున్నారు. ఓ

సెటైర్

# నెట్టింటి రామాయణం





పదికిలోలు టమాటాలు తీసుకు రండి అంటున్నారు .

మరికొంత మంది ఒక అడుగు ముందుకేసి, బంగారు ఆభరణాల బదులు, టమాటాల ఆభరణాలను చేయించుకుంటున్నారు. కొంత మంది వ్యాపారులు అప్పటిదాకా బంగారు వస్తువులు కొంటే వెండి ఉచితంగా ఇచ్చేవాళ్ళు, ఇప్పుడు ఇదేఅదనుగా భావించి వెండికి బదులు టమాటాలు ఉచితంగా ఇస్తున్నారు.

ఛండీగఢ్ కు చెందిన ఆటో డ్రైవర్ తన ఆటోలో ఐదుసార్లు ప్రయాణించిన వారికి కిలో టమాటోలు ఉచితంగా ఇస్తున్నాడు. కన్నడ నటి రశ్మి ప్రభాకర్ కు ఆమె పుట్టిన రోజునాడు అత్యంత ఖరీదైన బహుమతి అందించాడు ఆమె భర్త . అదేమిటి ఇప్పటికే మీకు అర్థమయ్యే ఉంది ఉంటుంది . కిలో టమాటాలు బహుమతిగా ఇచ్చాడు

'మెక్ డోనాల్డ్స్' సంస్థ తాము అందించే బర్గర్లు,శాండ్విచ్ల నుండి టమాటాల వినియోగాన్ని విరమించుకుంది. ఒక్క 'మెక్ డోనాల్డ్స్' ఏం ఖర్మ, ఇప్పుడు ఏ భోజన హోటల్ కెళ్ళినా టమాటా లేని సాంబారే దర్శనమిస్తోంది. ఇక వంటల్లోకి,కూరల్లోకి పచ్చళ్ళలోకి టమాటాకు ప్రత్యమ్నాయంగా చింతపండు , మామిడి కాయ లేక నిమ్మ కాయ తోనో లాగించేస్తున్నారు.

మన దేశంలో పుష్కలంగా కూరగాయలు పండుతాయి కాబట్టి వాటిని మనం ఆహారంలో వినియోగిస్తున్నాము . జపాన్, కొరియా వంటి ద్వీపదేశాల్లో సముద్రంలో దొరికే చేపలు, పాములు, వంటి వాటితోనే తమ ఆహారం తయారు చేసుకుంటున్నారు. థాయ్ లాండ్ లో మిడతలను ఆహారంగా ఉపయోగిస్తున్నారు. అందుకనే అన్నారేమో ఆకలి రుచి ఎరుగదు అని .

ఇంతకీ ఇంతటి ఘనమైన చరిత్ర కల టమాటా ను 'రామ ములక్కాయ్" అనికూడా పిలుస్తారు . ఇది అమెరికాలో పుట్టి, ఇంగ్లాండులో తేలి , మన దేశంలో కాలుమోపింది. అక్కడ నుంచి 1850 ప్రాంతాలలో మన దేశంలోకి ప్రవేశించింది. తెలుగు లోగిళ్ళలో టమాటా లేనిదే వంటలు పూర్తవ్వనంతగా ఇది పెనవేసుకు పోయింది. టమాటా పప్పు, టమాటా పచ్చడి, టమోటా చారు రుచి చూడని తెలుగు వాడు బహుశా వుండడేమో. అటువంటి టమాటాను చూసి నేడు సామాన్యుడు భయపడుతున్నాడు.

ఓ రెండు టమాటూలు సాంబారులో ఎక్కువ వేసాడని ఇటీవల ఒకావిడ భర్తతో గొడవకు దిగింది. చివరకు ఇద్దరికీ పోలీసులు సర్దిచెప్పడంతో గొడవ సద్దుమణిగింది.

చివరకు ఈ టమాటాలను విదేశాల నుండి మాఫియా ముఠాలు స్మగ్లింగ్ చేస్తున్నారంటే సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థం అవుతోంది . రైతులు కూడా తమ టమాటా పొలాల నుండి టమాటాలు దొంగలపాలు కాకుండా సి సి కెమెరాలు పెట్టుకుని తెల్ల వార్లు కాపలా కాస్తున్నారు . మోతుబరి రైతులు ఒక అడుగు ముందుకేసి ఇందుకోసం ప్రైవేటు సెక్యూరిటీ ని నియమించుకుంటున్నారు. ఇప్పటికి ఇద్దరు టమాటో రైతులను దుండగులు హత్య చేశారు. టమాటాలు అమ్మిన 30 లక్షల రూపాయల కోసం ఒకరిని హత్య చేస్తే, మరొకరు పొలంలో కాపలా కాస్తున్నందుకు హత్య చేశారు.

మన దేశంలో టమాటా గోల ఇలా వుంటే, ఇప్పుడు అమెరికాలో బియ్యం దొరకక భారతీయులు నానా అగచాట్లు పడుతున్నారు. ఇక్కడ కుటంబానికికి ఒక కిలో టమాటా అమ్మినట్లు, అక్కడ కుటుంబానికి ఒక బస్తా( 10 కిలోల) మాత్రమే అమ్ముతున్నారు. దీనికి కారణం మనవేశం

## సెటైర్



అమెరికాకు బియ్యం ఎగుమతులు ఆపెయ్యటమే. ఇప్పుడు అమెరికాలో కిలో బియ్యం రూ. 200 పైనే అమ్ముడ వుతోంది. ధాన్యం సాగు తగ్గిపోవటంతో అంతర్జాతీయంగా బియ్యానికి కొరత ఏర్పడింది. ప్రపంచంలో పండే ధాన్యంలో 40% మన దేశంలోనే పండుతుంది. ఇప్పటికైనా మనిషికి కావాల్సింది మారణాయుధాలు కావు, ఆహార ధాన్యాలు అని అమెరికా వాసులు తెలుసుకుంటే మంచిది.


టమాటాలు కాని, బియ్యం కాని ఇతర ఏ నిత్యవసర వస్తువులు రేట్లు పెరిగినా ధనవంతులకు పొయ్యేదేమి వుండదు . ఇటు పేదవాళ్ళు గంజి తాగి బతకటం అలవాటు చేసుకున్నారు కాబట్టి వాళ్ళకూపెద్ద నష్టమేమి వుండదు . ఎటొచ్చీ ఆదాయం తక్కువ– ఆశలు ఎక్కు వ' గావుండే మధ్యతరగతి వాళ్ళే, అటు అంతంత రేట్లు పెట్టి కొనలేక, కలోగంజో తాగి బతకలేక అల్లల్లాడిపోతున్నారు.

అన్నట్టు ఈ మధ్యా టమాటోను చూసి ఉల్లిపాయల ధరలు కుడా పెరుగుతున్నాయి .అప్పుడప్పుడు ఉల్లిపాయలు కుడా కన్నీళ్ళు పెట్టిస్తున్నాయి .వాటి ధరల్లో హెచ్చుతగ్గులను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇరేడియేషన్ సాంకేతికతను తెరపైకి తెచ్చింది.

దేశవ్యాప్తంగా ప్రస్తుతం టమోటా ధరలు ఆకాశాన్నంటుతు న్నాయి. గతంలో ఉల్లిపాయల పరిస్థితి కూడా ఇలాగే ఉండేది. ఇరేడియేషన్ ప్రక్రియలో ఆహా రాన్ని రేడియేషన్ అయనీకరణానికి గురిచేస్తారు.

ఇందుకోసం గామా కిరణాలు, ఎక్స్ కిరణాలు, ఎలక్ట్రాన్ కిరణాలను వినియోగిస్తారు. ప్రస్తుతం మన ఉల్లిపాయలను గామా రేడియేషన్కు గురి చేయ నున్నారు. ఫలితంగా అందులోని సూక్ష్మజీవులు, కీటకాలు నశిస్తాయి. దీనివల్ల ఉల్లిపాయల నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. అదే సమయంలో.. నాణ్యత, రుచి, ఆకృతి తదితరాల్లో ఎలాంటి మార్పు ఉండబోదు.

ఉల్లిపాయలు, బంగాళాదుం పలు వంటివి ఎక్కువ కాలం నిల్వ ఉంచితే మొలకలు వస్తాయి. ఈ ప్రక్రియ అలా రానివ్వదు. ఉ ల్లిపాయల ధరల్లో హెచ్చుతగ్గులను నివారించేం దుకు ఈ ఏడాదిలో కేంద్ర ప్రభుత్వం సుమారు 3లక్షల టన్నుల సరకును అదనపు బఫర్ స్టాక్ సేకరించనుంది. శీతల గిడ్డంగికి తరలించడానికి ముందే వాటిని ప్రయోగాత్మకంగా ఇరేడియేషన్కు గురిచేస్తుంది. ఇందుకు బాబా అణు పరిశోధన కేంద్రం సాయాన్ని తీసుకోనుంది.



టమాటో లకు కుడా ఇలాంటి ప్రక్రియ ఏదన్న కనిపెడితే బాగుండును.ముందు ముందు ఇలాంటి పరిశోధనలు ఎక్కువగా జరిగితే , సామాన్యుడు హాయిగా జీవితం గడపగాలుగుతాడు .

★★★

## సుమతి సాహితీ స్రవంతి

కవులకు ,సాహిత్య ప్రియులకు ఇక నెలల పండగే . ప్రతి నెల 2 వ, 4 వ ఆదివారం జూమ్ లో సాహిత్య గోస్టులు జరప తలపెట్టింది సుమతి. కవులు తమ కవితలను , కథలను , సాహితీ విమర్శలను , ఇతర సాహిత్య ప్రక్రియలను సుమతి సాహితీ స్రవంతిలో ఆన్లైన్ లో శ్రోతలకు వినిపించవచ్చు .ఒకరకంగా సుమతిరేడియో అన్నమాట .తదనంతరం . సాహితీ స్రవంతిని రికార్డు చేసి సమతి ఛానల్ లో(యు ట్యూబ్ ) ప్రసారం చెయ్యబడును .సుమతిచందా దారులకు ముందుగా అవకాసం ఇవ్వబడును .

ఆగుస్టు 15 న్ మొదటి ప్రసారం , సా:5.00గల నుండి 8.00 గల వరకు

పాటల
పోటీలు

# మనం సత్తేనె మేలు....



సాధారణ ప్రచురణకు ఎంపికైన పాట

శింగరాజు శ్రీనివాసరావు

ఏడబోయినా, ఎంత ఒదిగినా అక్కా
ఎదురు రాయి బొడుసుకుంటున్నదె అక్కా
అత్తిపత్తిలా ముడుసుకు తిరిగినా అక్కా
బురదజల్లి పోతున్నరే అక్కా .....
ఏడబోయినా...

సిట్టి సిలకలా పలుకులు నేరిసి
బుట్టబొమ్మలా గౌనును యేసేసి
పలకనట్టుకని బడికి పోదమంటే
మన్ను జనమ నీది సదువెందుకంటూ
తట్ట నెత్తినెట్టి పదపదమంటూ
కూలి చీమ చేసి పంపినరక్కా
ఎగిరేటి నా రెక్కలు తుంచినరక్కా
పంజరాన వెట్టి సోద్యం సూత్తున్నరే అక్కా .......
ఏడబోయినా...

పసరుకాయ వయసు దాటకముందే
పాలకంకి మెత్తన ఈడకముందే
పలుపుతాడు మెడను వేసినారె
మందు సీసాను తలకు సుట్టినారె
పులిగాడి సేతిలొ పరువాలన్నిబాయె
పిందెలొక్కక్కటి నేలకు జారె
కాయకట్టమె నాకు మిగిలింది అక్కా
ఇసకతట్టె నాకు దిక్కాయనక్కా .....
ఏడబోయినా....

వంటిలోన మంట సూరీడు లెక్కాయె
ఎర్రరంగు నీళ్ళె మందుసుక్కలాయె
పిందెల కడుపుల గంజి సుక్కలేసి
కడుపుకు శివరాతిరి పండుగజెప్పేసి
నేలకు నావంటిని అప్పజెప్పేసి
కంటికి సెలవిద్దమనుకుంటినక్కా
కాముడల్లె మొగుడు కాటేసినాడె అక్కా
ఎముకలిరిగేలా కుళ్ళబొడిచినాడె అక్కా ......
ఏడబోయినా...

జల్లెడ చీరచుట్టి కడవెత్తుకెలుతుంటె
బొక్కల సొచ్చుక సూపులు కాలుతుంటె
చేదబావి సిగ్గుతో సచ్చిపోయినాదక్కా
కడవలోని నీరు కన్నీరు కార్సినాయక్కా
వావి వరసలేని పశువుల మద్దెన
బతుకు మునిగిపాయె ఊబిలో లెక్కన
ఆడదాని బతుకు నరకమె అక్కా
భూమిలోని ఇత్తు మాడిన తీరుగ
కడుపులోనె సత్తేనె మేలే అక్కా..మనం సత్తేనె మేలే అక్కా

.....ఏడబోయినా....

# కార్టూన్స్




నవ్వటం ఒక యోగం ,

నవ్వలేక పోవటం ఒక రోగం ,ఆ తరువాత మీ ఇష్టం



## మండుతున్న టమాటో ధరలు
















# ‘వరలక్ష్మి వ్రతం ’ స్పెషల్ వంటకాలు

## అప్పం

**కావలసినవి :**

ముడి బియ్యం - 3/4 కప్పు

తురిమిన కొబ్బరి - 1/2 కప్పు

యాలకుల పొడి - 1/4 tsp

తురిమిన బెల్లం - 1 కప్పు

గోధుమ పిండి - 1/4 కప్పు + 1 1/2 టేబుల్ స్పూన్

వేయించడానికి నూనె

తయారు చేసే విధానం :

బియ్యాన్ని (పచ్చరిసి) 1 -1 1/2 గంటలు నానబెట్టండి

తయారు చేసే విధానం :

నీటిని పూర్తిగా తీసివేసి, ముందుగా బియ్యాన్ని మిక్సీలో మెత్తగా రుబ్బుకోవాలి. తర్వాత కొద్దిగా నీరు, తురిమిన కొబ్బరి, యాలకుల పొడి వేసి మెత్తగా పేస్ట్ చేయాలి. మీరు మిక్సీని 2 టేబుల్ స్పూన్ల నీటితో శుభ్రం చేసి, పిండిలో వేయవచ్చు.దానికి తురిమిన బెల్లం వేసి కరిగిపోయే వరకు బాగా కలపాలి.తర్వాత గోధుమ పిండిని వేసి బాగా కలపాలి. పిండి పులియబెట్టాల్సిన అవసరం లేదు, మీరు దానిని గ్రైండ్ చేసిన వెంటనే అప్పమ్‌లను తయారు చేయాలి. చిన్న కడాయిలో నూనె వేడి చేసి, మీడియం మంటలో ఉంచి, ఒక టేబుల్ స్పూన్ లేదా చిన్న గరిటెలో కొద్ది మొత్తంలో పిండిని తీసుకొని నూనెలో మెల్లగా వదలండి.అది బంగారు గోధుమ రంగు వచ్చేవరకు మరొక వైపు కూడా ఉడికించాలి. స్వీట్ అప్పం సర్వ్ చేయడానికి సిద్ధంగా ఉంది.

## ఆపిల్ పాయసం

**కావలసినవి :**

యాపిల్ - 1 కప్పు తురిమినది

పాలు - 4 కప్పులు + 1/4 కప్పు

చక్కెర - 1/4-1/3 కప్పు

నెయ్యి - 1 tsp

జీడిపప్పు - 15

బాదం - 5

యాలకుల పొడి - 2 పొడి

కుంకుమపువ్వు తంతువులు – 4-

తయారు చేసే విధానం :

పాలను దాని అసలు పరిమాణంలో 3/4కి తగ్గించే వరకు మీడియం వేడి మీద మరిగించండి. జీడిపప్పు మరియు బాదం పేస్ట్ వేసి కొన్ని నిమిషాలు నిరంతరం కదిలించండి . చక్కెర వేసి పూర్తిగా కరిగిపోనివ్వండి. మీరు 2-3 టేబుల్ స్పూన్ల ఘనీకృత పాలను కూడా జోడించవచ్చు. ఆ సందర్భంలో, మీరు చక్కెరను తగ్గించవచ్చు లేదా దానిని వదిలివేయవచ్చు. వేడి నుండి తొలగించండి. ఒక యాపిల్‌ను కడిగి, తొక్క తీసి, కోర్ చేసి తురుముకోవాలి. ఒక టీస్పూన్ నెయ్యి వేడి చేసి, తురిమిన యాపిల్‌ను కొన్ని నిమిషాలు లేదా అది ఉడికినంత వరకు వేగించండి. పూర్తిగా చల్లబరచడానికి వదిలివేయండి. వేయించిన యాపిల్, కుంకుమపువ్వు పాలు, యాలకుల పొడి వేసి బాగా కలపాలి తక్కువ వేడి మీద కొన్ని సెకన్ల పాటు ఉడికించి, వేడి నుండి తీసివేయండి. పూర్తిగా చల్లబరచడానికి వదిలివేయండి. తర్వాత నానబెట్టిన మరియు తరిగిన జీడిపప్పు వేసి 2 గంటలు ఫ్రిజ్‌లో ఉంచండి.ఈ యాపిల్ పాయసం చల్లారాక సర్వ్ చేయాలి..



చూడాల్సిన ప్రదేశం



# చతుర్ముఖ బ్రహ్మ దేవాలయం

## చేబ్రోలు



బ్రహ్మ దేవుడిది త్రిమూర్తులలో ప్రథమ స్థానం. అయినా బ్రహ్మదేవుడికి పూజలు చేయడం అరుదు. ఆలయాలూ ఉండవు. భృగు మహర్షి శాపం కారణంగానే భూలోకంలో బ్రహ్మ దేవుడికి ఆలయాలు ఉండవని, పూజలు జరగవని పురాణాల ప్రకారం చెబుతారు. అయితే కాశీ, రాజస్థాన్‌లోని అజ్మీర్‌కు దగ్గర్లోని పుష్కర్‌లో బ్రహ్మదేవుడికి ఆలయాలు ఉన్నాయి. ఇక మూడోది మన రాష్ట్రంలో ఏకైక ఆలయం గుంటూరు జిల్లా చేబ్రోలులో ఉంది. ఇక్కడి చతుర్ముఖ బ్రహ్మ లింగేశ్వరస్వామి ఆలయాన్ని రెండో కాశీగా చెబుతారు. శివలింగం చుట్టూ బ్రహ్మ నాలుగు ముఖాలతో ఉండటంతో ఆలయానికి విచ్చేసిన భక్తులు, ఒకేసారి శివుడిని, బ్రహ్మదేవుడిని దర్శించుకున్న అనుభూతి చెందుతారు.

ఈ ఆలయం గుంటూరు జిల్లా చేబ్రోలు గ్రామంలో వెలసిన క్షేత్రం.ఈ ఆలయం జిల్లాలోనే కాక రాష్ట్రంలోనే పురాతన ఆలయంగా చరిత్రకెక్కింది.ఇక్కడ కోనేటిలో చతుర్ముఖ బ్రహ్మలింగేశ్వరాలయం కలదు.

పూర్వం అమరావతి ప్రాంతాన్ని రాజా వాసిరెడ్డి వేంకటాద్రి నాయుడు పాలించే కాలంలో దోపిడీ దొంగల తాకిడితో ప్రజలు అల్లాడిపోసాగారు.ఆ దొంగలు చెడు మార్గాన్ని వీడి తనకి లొంగితే వారికి ఎలాంటి కీడు తలపెట్టను అని అయన అన్నం మీద ఒట్టేసి ప్రమాణం చేస్తాడు. ఆయన మాటలు నమ్మిన దొంగలు లొంగిపోయారు కానీ, రాజు తన మాట నిలబెట్టుకోలేక వారిని వధిస్తాడు.ఆ తరువాత నుండి అయన భోజనం చేసేప్పుడు అన్నం అంతా రక్తం ఓడుతూ కనిపించడం మొదలైంది.దీంతో రాజావారు భయపడి పండితులను సంప్రదించగా వారు అన్నం పరబ్రహ్మ స్వరూపం. అలాంటి అన్నం మీద ఒట్టేసి అపరాధం చేసారు.దోష పరిహారార్థం బ్రహ్మదేవాలయం కట్టించాలని పండితులు సూచిస్తారు.

చేబ్రోలులోని ఈ ఆలయం దక్షిణ భారతదేశంలోనే ఏకైక బ్రహ్మ ఆలయంగా ప్రసిద్ధి. ఆలయ కట్టడాలు, శివలింగం.. అన్నీ కాకతీయ వాస్తుశైలిని పోలి ఉన్నాయి. నాలుగు వైపుల్నుంచి స్వామిని దర్శించుకొనేలా నిర్మించిన అరుదైన సార్వతోభద్ర ఆలయం ఇది. ఎనిమిది దిక్కుల్లోనూ ఎనిమిది దిక్పాలకులకు దేవాలయాలుండటం మరో ప్రత్యేకత. సృష్టికర్తయిన బ్రహ్మ పేరిట ఆలయాన్ని నిర్మించి, దిక్పాలకుల పర్యవేక్షణలో సత్యలోకాధిపతిని సందర్శించుకోవటం అన్ని పాపాలకు పరిహారమని నాటి జమీందారు నమ్మారు.

చూడాల్సిన ప్రదేశం

# చతుర్ముఖ బ్రహ్మ దేవాలయం





అయితే ఇక్కడ వచ్చిన చిక్కు ఏంటంటే, శాప కారణంగా బ్రహ్మదేవుడికి ఆలయాలు ఉండటానికి వీలు లేదు.అపుడు వారు బ్రహ్మతో కలిపి శివుడిని ఒకేమూర్తిగా ప్రతిష్ఠిస్తే ఎలాంటి దోషం ఉండదని చెప్పగా, అలా నిర్మితమైనదే ఈ ఆలయం.

బ్రహ్మదేవుడు కమలగర్భుడు కనుక ఒక కమలంలో ఓ సృష్టికర్త నాలుగు ముఖాలు ఉండి పైన శివలింగాకృతి వచ్చే విధంగా ఏర్పాటు చేసి ఆ మూర్తిని కోనేరులో ప్రతిష్ఠించారు. అయితే దీనికి కూడా ఒక కథ చెబుతారు. ఆగమాల ప్రకారం శివాలయానికి ఎదురుగా, విష్ణుమూర్తి గుడికి వెనుక భాగంలోను, అమ్మవారి ఆలయానికి పక్కభాగంలోను ఏ నిర్మాణము ఉండకూడదు.

బ్రహ్మ ఆలయం గురించి ఏ ఆగమంలోను లేదు కనుక దాంతో ఏ దోషం అంటకుండా ఇలా కోనేటి నడి మధ్యలో నిర్మించారు. పురాణాల ప్రకారం బ్రహ్మకు పూజ అర్హతలేదు కనుక పరోక్షంగా ఈశ్వరునికి అభిషేకం చేసి అది బ్రహ్మకు చెందేలా రూపొందించబడటం ఈ ఆలయం ప్రత్యేకత.

ఈ ఆలయం కోనేరు మధ్యలో నిర్మించబడి, నాలుగువైపులా శివ, విష్ణు,శక్తి దేవాలయాలతో అలరారుతుంది.

అప్పట్లో చతుర్ముఖ బ్రహ్మ దేవాలయాన్ని ఏనుగుల మీద ఎర్రటి ఇసుకను తీసుకొనివచ్చి కట్టారన్నది చారిత్రక కథనం.

ఈ ఆలయానికి ఎంతో మంది భక్తులు వచ్చి దర్శనం చేసుకొని వెళుతుంటారు. కోనేరులో స్వామి వారి దేవాలయం ఉన్నా నేటికీ చెక్కుచెదరని శిల్ప సౌందర్యం అందరినీ మంత్రముగ్ధులను చేస్తుంది.

తొట్ట తొలుత ఈ క్షేత్రం పేరు తాంబ్రావ, తాంబ్రాప. క్రమంగా అది చేబ్రోలు అయింది. లోహ యుగపు మొదలులో ఇక్కడ తామ్ర లోహం చాలా విరివిగా దొరికేదట.

ఇక్కడ రాగి, తామ్రం తో కూడిన తయారీ పనివారు ఉండేవారు. అలా తామ్రమును సంస్కృతంలో 'చెం' అని అంటారని.(చిన్న చిన్న రాగి, ఇత్తడి లోటాలను / దొక్కులను చెంబులు అంటారు) ఈ చెంబులు తయారీ అయే పేరు కాస్తా చేబ్రోలు అయిందని వినికిడి.

ఇక్కడే పన్నెండు అడుగుల నటరాజ విగ్రహం ఉండేదట కానీ ప్రస్తుతం ఆ ఆలయమూ లేదు దాని ఆనవాళ్ళు కూడా లేవు అక్కడ. కానీ ఆలయముందు భాగంలో ఉండవలసిన ఒక పెద్ద నంది విగ్రహం మాత్రం ఉంది...

కాలగర్భంలో ఎన్నో ఆలయాలు భూమిలో కలిసిపోయినా ఆంధ్రుల శిల్పకళా ప్రాభవాన్ని చాటిచెప్పే దేవాలయాలింకా ఇక్కడ ఉన్నాయి. పల్లవ, చాళుక్యుల, చోళుల శిల్ప కళా వైభవానికి ఇక్కడి ఆలయాలు వేదికగా ఉన్నాయి.

సుమారు 50 గజాల పొడవు, వెడల్పులతో ఉన్న కోనేరు మధ్యలో

చూడాల్సిన ప్రదేశం

# చతుర్ముఖ బ్రహ్మ దేవాలయం

స్వామి ఆలయం నిర్మాణమై ఉంది. మధ్యలో సుమారు ఏడు అడుగులు చదరంగా గర్భగుడి, దాని చుట్టూ నాలుగువైపులా ఆరు అడుగుల వెడల్పున వరండా, ముందు వైపు ధ్వజస్తంభం, గర్భగుడిపైన గోపురంతో దేవాలయం నిర్మాణమైంది. కోనేరు గట్టు మీద నుంచి మధ్యలో ఉన్న ఆలయం వరకు 10 అడుగుల వెడల్పు న వంతెన నిర్మించారు.

ఇక ఆలయ గర్భగుడి విషయానికి వస్తే, నాలుగు అడుగుల ఎత్తున, నాలుగు అడుగుల కైవారం ఉండే శిలపై పద్మం ఆకారాన్ని తయారు చేసి దాని మధ్యలో మూడు అడుగుల ఎత్తున నలుచదరంగా ఉన్న చతుర్ముఖ బ్రహ్మదేవుడు కూర్చుని వున్న భంగిమలో భక్తులకు దర్శనమిస్తాడు. లింగాకారంగా ఉండటంతో స్వామివారిని బ్రహ్మేశ్వరునిగా పిలుస్తుంటారు.

బ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయసముదాయంలో రాజ్యలక్ష్మి అమ్మవారి దేవాలయం, భీమేరాశ్వరాలయం, వేణుగోపాల స్వామి, నరసింహస్వామి, ఆంజనేయస్వామి, వీరభద్రుడు, రంగనాథ స్వామి, చంద్రమౌళీశ్వర స్వామి, సహస్ర లింగేశ్వర స్వామి, నవగ్రహమూర్తులు, నాగేశ్వరాలయాలు, ఒక నంది విగ్రహం పక్కపక్కనే ఉన్నాయి.



ఇలాంటి అరుదైన పురాతనమైన ఆలయాన్ని దర్శించి మనం కూడా ఆ బ్రహ్మ దేవుని ఆశీస్సులు పొందుదాం.

★★★


## పాఠకులకు విజ్ఞప్తి

సుమతి సకుటుంబ వార పత్రికకు పాఠకులే మూల స్తంభాలు . మీరిచ్చే ప్రోత్సాహమే సుమతికి ఆయువు . మీరు కట్టే చందాలే సుమతికి ఆధరవు. అందుకనే పాఠకుల అభిప్రాయాలకు సుమతి ఎప్పుడు అత్యంత విలువనిస్తుంది. కావున సుమతి పాఠకులు తమ తమ అభిప్రాయాలను ఈ కింది మెయిల్ కు పంపండి . పాఠకుల కోసం ఇకనుండి ఒక పేజిని కేటాయించటం జరుగుతుంది. పాఠకుల అభిప్రాయాలతో పాటుగాphoto కుడా ప్రచురించ బడును. ఉత్తమ అభిప్రాయానికి రు 11 6 / – బహుమతిగా ఇవ్వ బడును . sumathi.salahaalu@gmail.com

బహుమతి పొందిన క్రైమ్ కథ

# యు ఆర్ అండర్ అరెస్ట్

క్రైమ్ కథ



ఎనుగంటి వేణుగోపాల్

"యు ఆర్ అండర్ అరెస్ట్!"ఖంగుమని ఆ మాట పలికిన ఎస్సైఅక్షత్ ఆద్యను చూస్తూనే చేతిలోని పుస్తకం టీపాయ్ మీద పెట్టి కుర్చీలోంచి హఠాత్తుగా లేచి నిలబడ్డాడు కృపాకర్.

ఎస్సై రాక అతడిని ఏమంత విస్మయానికి గురి చేస్తున్నట్టు లేదు.

"సర్!విత్‌ఔట్ ఎనీ కాజ్... మీరు మా ఇంటికి వచ్చి నన్ను అరెస్ట్ చేయబూనడం సరికాదు" బెరుకు లేదతడి గొంతులో.

కృపాకర్ ని ఆపాదమస్తకం పరిశీలనగా చూస్తూ "ఐనో యు ఆర్ జీనియస్!నేనెందుకు వచ్చానో తెలియనంత వెర్రి వాడివేం కాదు.డిడ్ యు నో...యు ఆర్ సఫరింగ్ ఫ్రమ్  సైకలాజికల్ పిడో ఫిలిక్ డిజార్డర్!..."

సినిమాలోని ప్రతి నాయకుడిలా  నవ్వుతూ "యా!ఐనో ఎబౌట్ పిడోఫిలియా!అది  పది, పదమూడు లోపు సంవత్సరాల పిల్లల్లో అంటే... కౌమారదశకు ముందస్తు ఉండే అధిక లైంగిక ఆకర్షణ! ఐ యామ్ నాటే అడల్ట్... ఐ హావ్ నౌ ట్వంటీ ఫైవ్!" నిర్లక్ష్యంగా బదులిచ్చాడు.

"అణిచి వేసుకుంటే మానసిక రుగ్మతలు దాగిపోవుగా! వయోజనుల్లో కూడా ఈ పారాఫిలియా లక్షణాలు ఉంటాయని నీకు తెలియంది కాదు.అందుకు నీకు మినహాయింపేమీ లేదు!నీ మానసిక పాథాలజీలతో సంబంధం ఉన్న నీలోని వివిధ నాడీ అసాధారణతలు ఉసిగొల్పిన అసాంఘిక కార్యకలాపాలు నన్ను ఇక్కడికి రప్పించేలా చేశాయి"

"సబ్జెక్టు బాగా స్టడీ చేసినట్టున్నారు"

"విభిన్న మానసిక నేరస్థుల ఏరివేతకు మా డిపార్ట్మెంట్ కు అది అవసరమే!"

"పిడో ఫిలిక్ డిజార్డర్ కలిగి ఉండడం క్రైమా? ఆ రుగ్మతకి లోనైన వాళ్లందరినీ అరెస్టు చేసుకుంటూ పోతారా?అయినా మనుషులు లైంగిక ఆకర్షణ కలిగి ఉండటం చట్ట విరుద్ధం కాదే!" విస్మయం వెలిబుచ్చాడు.

"బాలికలను లైంగిక వేధింపులకు గురి చేసే వారిని క్రిమినల్ గానే పరిగణించాల్సి ఉంటుంది.తనని తాను సంతోష పెట్టుకోవడానికి అమ్మాయిలపై లైంగిక దాడికి పాల్పడటాన్ని చట్టం క్రైమ్ పరిధిలోకే తీసుకుంటుంది"

"పిడోఫిలియా చట్ట బద్ధమైన పదం కూడా కాదనుకుంటాను" అతడి సమాధానంలో కాన్ఫిడెన్స్ ధ్వనించింది.

"అందుకేగా ఇండియన్ పీనల్ కోడ్ శిక్షలకు కూడా లొంగని నీలాంటి వారి కోసం ప్రత్యేకంగా పోక్సో చట్టాన్ని తీసుకువచ్చింది.పద్దెనిమిదేళ్ళ లోపు ఆడపిల్లలను శారీరకంగా

బహుమతి పొందిన హాస్య కథ



# యు ఆర్ అండర్ అరెస్ట్

మానసికంగా వేధించడం చైల్డ్ అబ్యూజ్ కిందికే వస్తాయి.అవి పోక్సోచట్టం పరిధికి లోబడినవే!"

"బట్! నేనేం చేశానని?"

"విద్యార్థినులపై లెక్చరర్ గా నీ ఫిడోలిక్ ప్రవర్తన వలన ఆ పిల్లల స్వేచ్ఛాజీవనానికి భంగం వాటిల్లుతోంది. లెక్చరర్ ముసుగులోని నీ వికృతత్వం వాళ్లని అభద్రతకు లోను చేస్తోంది.నీ నిరంతర లైంగిక ఆలోచనలు, కల్పనల దాడులు వాళ్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి"

తల పంపిస్తూ "ఈస్ దేర్ ఎనీ ఎవిడెన్స్?" డైరెక్ట్ గా మ్యాటర్ లోకి వచ్చాడు కృపాకర్.

★★

"జగిత్యాల నవచేతన ఇంటర్ కాలేజీ సైన్స్ లెక్చరర్ కృపాకర్ మేకవన్నె పులి!అతడి లైంగిక వేధింపులకు గురవుతున్న ఎందరో నాలాంటి విద్యార్థినులు ఈ విషయాన్ని బయటకు చెప్పుకోలేకపోతున్నారు.నాతోటి పిల్లల గొంతుకలను కలుపుకొని నేనీ సాహసానికి పూనుకున్నాను. ఆ కీచకుడి చర్యలకు ఆనకట్ట వేయండి"

మృణాళిని ఇంటర్ ఫైనల్ ఇయర్ అమ్మాయి .తన ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ చేసిన ఈ న్యూస్ ఎంతలా వైరల్ అయ్యిందంటే... పూర్వ విద్యార్థినుల నుండి కూడా ఎన్నో మెయిల్స్,వాట్సాప్ మెసేజ్ లు,ఉత్తరాలు పెద్ద ఎత్తున కాలేజీ అడ్మిన్ కి చేరుకునేలా ఉత్ప్రేరకంగా పని చేశాయి.

ఆ విషయం సంచలనం రేపడమే కాక ఒక తుపానులా సోషల్ మీడియాలో అత్యంత వేగంగా వ్యాపనం చెందింది.

కాలేజీ అడ్మిన్ ప్రవీణ్ చేరాగుల స్టేషన్లో ఫిర్యాదు చేసి పోస్టులన్నింటిని ఎస్సైఅక్షత్ ఆద్యకు చేరవేశాడు.

★★

"సోషల్ మీడియాలో ఇప్పుడు ఇదే టాపిక్ దుమ్ము దుమారం రేపుతోందన్న విషయం నీవెరిగే ఉంటావు"

"ఓ ఐసీ!అందుకని నా దగ్గరకు పరిగెత్తుకు వచ్చారన్నమాట" అతడి స్వరంలో నిర్లక్ష్యం.

"నీ పైన ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి!"

"నాపై ఇవి అసంబద్ధపు నిందారోపణలే!"

"ఎవ్విథింగ్ ఇన్వెస్ట్ గేషన్ జరిపాకే నిందితుడిని వెతుక్కుంటూ వచ్చాను"

★★.

స్కూటీని ఆపిన పోలీస్ జీప్ ని చూసి తత్తర పడింది మృణాళిని.

"డోంట్ వర్రీ!ఈ దర్యాప్తు గోప్యంగానే ఉంచబడుతుంది. కో ఆపరేట్ విత్ మీ!"జీపు దిగిన ఎస్సైఅక్షత్ ఆ అమ్మాయికి అర్థమయ్యేలా సౌమ్యంగానే చెప్పాడు.

తలూపుతూ ఎస్సై రమ్మన్న ప్రదేశానికి స్కూటీని పరిగెత్తించింది మృణాళిని.

ఆమె చెబుతున్నది శాంతంగా వినసాగాడు ఎస్సై అక్షత్ ఆద్య.

"మృణా!యు ఆర్ వెరీ జీనియస్! ఆన్లైన్ క్లాసుల్లో... ఇఫ్ యు హావ్ ఎనీ డౌట్స్...ట్రై టు షేర్ విత్ మీ!విల్ బి క్లారిఫైడ్ పర్సనల్లీ!"కృపాకర్ సార్ నుండి పర్సనల్ మెసేజ్ చూసి ఆనంద పడిపోయింది మృణాళిని.

అర్థం కాని టాపిక్స్ పై వాట్సాప్ ద్వారా సందేహాలను నివృత్తి చేసుకోవడం ప్రారంభించింది.

కృపాకర్ సార్ నుండి ఓ రోజు అశ్లీలకరమైన బొమ్మలు తనకు చేరేసరికి పెద్దగా

**బహుమతి పొందిన హాస్య కథ**



# యు ఆర్ అండర్ అరెస్ట్

పట్టించుకోకుండా, ఏదో పొరపాటు జరిగిందనుకొని డిలీట్ చేసేసింది.

అశ్లీల చిత్రాల లింకులు సైతం వెల్లువలా వాట్సప్ ని చుట్టుముట్టుతుండడంతో... ఆయన తన పై ప్రత్యేక శ్రద్ధ ఎందుకు వహిస్తున్నాడో ఆలస్యంగా అర్థమైందామెకి.

అయినా తొందరపడకుండా "సర్!ప్లీజ్... ఇది కరెక్ట్ కాదు"అని అభ్యర్థనగానే మెసేజ్ పాస్ చేసింది.

అతడి వక్రబుద్ధి మానుకోలేదు.

మృణాళిని తన అనుభవాన్ని తోటి స్నేహితురాలు మోనాల్ తో మొరపెట్టుకుంది.

"ఇంకా నయం అంతటితో అతడి పర్సనల్ నెంబర్ ని బ్లాక్ లో పెట్టుకున్నావు.నేనింకా బురదలో అడుగు వేసి వచ్చాను"

"వాట్?"అదిరిపోయింది మృణాళిని.

"ఇంట్లో చెప్పలేక,నాకై బయటపడలేక లోలోపలే మగ్గిపోతున్నాను" మోనాల్ గొంతులో జీర కనబడింది.

"ఇంతకీ ఏం జరిగింది?"మృణాళిని వదనంలో ఆత్రుత కనబడుతోంది.

"నన్ను కూడా ఇలాగే డౌట్స్ క్లియర్ చేసుకోమని ఎంకరేజ్ చేసేవాడు.

'వావ్!ఇప్పటివరకు ఎవరూ అడగని క్వశ్చన్ రెయిజ్ చేశావు. బ్రిలియంట్!బట్!మోనా... ఫోన్ లో డీటెయిల్డ్ గా ఎక్స్ ప్లెయిన్ చేయడం సాధ్యపడదేమో? వీలుంటే సండే నా రూమ్ వరకు రాగలుగుతావా?'

సబ్జెక్టు చెబుతానంటే వెళ్లానారోజు.

పక్కనే కూర్చోబెట్టుకొని చాలా డీప్ గా అర్థమయ్యేలా సబ్జెక్టు మొదలుపెట్టాడు.

కొంత టాపిక్ చెప్పాక 'నీలో నీకు ఏ పార్ట్ అంటే ఇష్టం మోనా?'అనడిగాడు హఠాత్తుగా.

సార్ అలా అడుగుతున్నప్పుడు అతడి చూపులోనూ స్వరం లోనూ తేడా స్పష్టంగా తెలుస్తోంది.

ఇక్కడకు వచ్చి అనవసరంగా ఇరుక్కు పోలేదు కదా! అనిపించిందా క్షణంలో.

'సర్!టాపిక్ త్వరగా పూర్తి అయిపోతే తొందరగా వెళ్ళాలి. ఇంట్లో అమ్మ నాకోసం వెయిట్ చేస్తుంది' అన్నాను మనసులో గుబులు రేగుతుంటే.

'ఎందుకలా వర్రీ అవుతావు,మోనా...? నన్ను చూడు.నా వరకు జిమ్ చేస్తూ పెంచుకుంటున్న ఈ చెస్ట్,కండలు అంటే నాకెంతో మక్కువ' అన్నాడు వంకరగా నవ్వుతూ.

ఊహించని అతడి ప్రత్యక్ష లైంగిక వేధింపు ప్రశ్నలకు బెంబేలెత్తి పోయాను.

ఇంతలో 'కృపాకర్!ఏం చేస్తున్నావు?' అని పలకరిస్తూ అతడి ఫ్రెండేమో చనువుగా లోపలికొచ్చాడు.

బిక్కుబిక్కుమంటూ కూర్చున్న నేను ఊపిరి పీల్చుకుంటూ అదే అదనుగా పుస్తకాల్ని చేతపట్టుకొని బయటకు పరుగులు తీశాను"

చెమట్లు పట్టిన మోనాల్ చెప్పడం ఆపినా, భయాందోళనల తాలూకు శ్వాస ఎగపోత ఆమెని ఉక్కిరి బిక్కిరికి గురిచేస్తోంది.

★★

"నా దర్యాప్తు డీటెయిల్డ్ గా మైండ్ కి ఇంజెక్ట్ అవుతోందనుకుంటా!"ఎస్సైఅక్షత్ ఆద్య కదిపాడు కృపాకర్ నీ.

తల పంకిస్తూ "ఇట్స్ ఓకే సర్!ఎవిడెన్స్ లు లేకుండా నా దాకా మీరు రారని అర్థమవుతోంది" అన్నాడు నర్మ

బహుమతి పొందిన హాస్య కథ



# యు ఆర్ అండర్ అరెస్ట్

గర్వంగా.

"సిల్లీ అటాకింగ్! నేను రాక ముందే నీ మొబైల్ నుండి అన్ని ఫోటోలను,అశ్లీల వెబ్సైట్ లింకులను తొలగించి జాగ్రత్త పడతావని నాకు తెలుసు" చిరునవ్వు నవ్వి కంటిన్యూ చేశాడు ఎస్సై ఆద్య.

ఎస్సై కొత్త తరహా ఇంటరాగేషన్ గురించి ఆశ్చర్య పోవడం లేదు కృపాకర్.క్యాజువల్ చూపులతోనే ఎస్సై చెప్పబోయే దాని కోసం ఎదురుచూస్తున్నాడు.

"డేటాని తిరిగి పొందడానికి సైబర్ క్రైమ్ ప్రయత్నిస్తోంది.వాళ్లకి ఆ బాధ్యత అప్పచెప్పే వచ్చాను ఇక్కడికి"

హఠాత్తుగా అప్పుడు మోగింది టీపాయ్ పైనున్న కృపాకర్ ఫోన్.

ఫోన్ ఎత్తడానికి వంగబోతున్న కృపాకర్ ని వారిస్తూ "మొబైల్ టచ్ చేసే ప్రయత్నం చేయొద్దు"ఆజ్ఞా పించాడు ఎస్సై.

ఎస్సై మాటల్ని పెడచెవిన పెట్టిన కృపాకర్ చేయి, క్షణంలో మొబైల్ ని తాకేదే!

ఇక ఉపేక్షించదలచుకోలేదు ఎస్సై.

తన ఫ్యాంట్ జేబులోంచి వేగంగా పిస్టల్ ని తీసిన ఎస్సై వాయుద్రుతితో కదిలి,దాన్ని కృపాకర్ కణతలకి తాకిస్తూ "డోంట్ మువ్ కృపాకర్!యు డు జస్ట్ ... వాట్ ఐ సెడ్!" కఠినంగా వార్నింగ్ ఇచ్చాడు.

విధిలేక చేతిని వెనక్కి తీసుకుంటూ శిలాప్రతిమలా మారిపోయాడు కృపాకర్.

భయంతో కలవరపడుతున్న అతడి కనుపాపల వంక చూస్తూ సెల్ ని హాండోవర్ చేసుకున్నాడు ఎస్సై.

"ముందీ సెల్ లాక్ తెరిచి నాకివ్వు" అన్నాడు ఎస్సై సెల్ ని కృపాకర్ చేతిలో పెడుతూ.

"డోంట్ ట్రైటు టేక్ ఆక్షన్ ఫర్ అన్ నెససరీ థాట్స్! అలా జరిగిన మరు నిమిషం నిర్దాక్షణ్యంగా నా పిష్టల్ కి పని కల్పించాల్సి వస్తుంది" బిగ్గరగా హెచ్చరించాడు ఎస్సై.

అప్పటివరకు ఉన్న ధైర్యం నీరుకారి పోతుంటే వేరే ఆలోచనలకు తావివ్వకుండా సెల్ ఓపెన్ చేసి బుద్ధిగా అక్షత్ ఆద్యకు అందించాడు కృపాకర్.

కృపాకర్ తన మొబైల్లో ఫీడ్ చేసుకున్న దాని ప్రకారం ఇందాక కాల్ వచ్చింది నవచేతన కాలేజీ ప్రిన్సిపాల్ దయాకర్ నుండి!

చప్పున టెక్స్ట్ మెసేజ్ అండ్ వాట్సాప్ డేటా ఒకసారి చెక్ చేశాడు.

అతడి ఊహ వృథాగా పోలేదు.

జస్ట్ పది నిమిషాల క్రితమే అదే దయాకర్ నుండి ఓ మెసేజ్ పాస్ అయ్యింది ఈ మొబైల్ కి!

"ప్లీజ్ !డోంట్ రివీల్ ఎనీ మ్యాటర్!కమింగ్ ఫస్ట్ కి

త్రీ లాక్స్ నీ అకౌంట్ కి జమ చేస్తాను!"అని.

ఎస్సై వదనంలో మారుతున్న రంగులకి అర్థం వెతుక్కునే పనిలో పడ్డాడు కృపాకర్.

మొబైల్ ని పాయింట్ జేబులో కుక్కుకుంటూ "కమ్ విత్ మీ!" అజ్ఞాపించాడు కృపాకర్ ని.

★★

కృపాకర్ తో వచ్చిన ఎస్సై అక్షత్ ఆద్యని చూస్తూనే కలవరపాటుకు లోనయ్యాడు దయాకర్.

"అలా సోఫాలో కూర్చుని మాట్లాడుకుందాం ప్రొలాంగ్ లేకుండా..."ఎస్సై పలుకుల్లో కాఠిన్యత లేకపోవడం దయాకర్ ని ఆశ్చర్యానికి గురి చేసింది.

"ఇందాక నా ఇన్వెస్టిగేషన్ ని కృపాకర్ కి తెలియపరిచాను.

**బహుమతి పొందిన హాస్య కథ**



# యు ఆర్ అండర్ అరెస్ట్

దయాకర్...ఇపుడు వినడం నీ వంతు..."కృపాకర్ వంక చూస్తూ"జస్ట్...మోనాల్ అనుభవం మాత్రమే!...నో నీడ్ టు ఫీల్ బోర్!" అన్నాడు ఎస్సై.

అప్పటికే ఒళ్ళంతా చెమటతో తడిసిపోయి వణికి పోతున్నాడు దయాకర్.పైకి బింకంగా కనబడుతున్నా కృపాకర్ అంతర్లీనంగా ఆవిరై పోతున్నాడు.

'సర్!టాపిక్ త్వరగా పూర్తి అయిపోతే తొందరగా వెళ్ళాలి. ఇంట్లో అమ్మ నాకోసం వెయిట్ చేస్తుంది' అన్నాను మనసులో గుబులు రేగుతుంటే.

'ఎందుకలా వర్రీ అవుతావు,మోనా...? నన్ను చూడు.నా వరకు జిమ్ చేస్తూ పెంచుకుంటున్న ఈ చెస్ట్,కండలు అంటే నాకెంతో మక్కువ' అన్నాడు కృపాకర్ సార్ వంకరగా నవ్వుతూ.

ఊహించని అతడి ప్రత్యక్ష లైంగిక వేధింపు ప్రశ్నలకు బెంబేలెత్తి పోయాను.

అనూహ్యంగా 'కృపాకర్!ఏం చేస్తున్నావు?'అని పలకరిస్తూ మన కాలేజీ ప్రిన్సిపాల్ దయాకర్ సార్ చనువుగా లోపలికొచ్చాడు.

ఆయనకి విష్ చేసాక కాస్త ధైర్యం వచ్చింది నాకు.

'ఓహ్! క్లాస్ చెబుతున్నట్టున్నావ్! మళ్ళీ కలుస్తాలే!'అంటూ వెనుతిరిగి పోతున్న ప్రిన్సిపాల్ సార్ ని 'పర్లేదు సార్! క్లాస్ అయిపోవస్తుంది. రండి.కూర్చోండి' అంటూ ఆహ్వానించాడు కృపాకర్ సార్.

ఆయన వచ్చి నన్ను తాకుతూ పక్కనే కూర్చోవడంతో కంగారు పడిపోయాను.ఆయన నా భుజం మీద వేసిన చేయిని విదల్చబోతుంటే వినపడిందా ప్రశ్న.

"మృణాళిని కాలేజీకి ఫస్ట్ రావాలని ఆశిస్తున్నావా? నీవు రావాలని కోరుకుంటున్నావా?" కోరిక నింపుకున్న తన 'అరచేయి'తో నా భుజాన్ని నిమురుతూ అడుగుతున్నాడు ప్రిన్సిపాల్.

జుగుస్పాకరంగా మరింత ముందుకు పాకుతున్న ఆ 'పాముని' బలంగా విసిరికొట్టాను. ఎక్కడలేని ధైర్యాన్ని తెచ్చుకుని ఎలాగోలా బయటకు పరిగెత్తుకు వచ్చి అప్పటికలా అక్కడి నుండి తప్పించుకున్నాను"

ఆ టాపిక్ ని ముగించి"వండర్ అవుతున్నావా కృపాకర్! అప్పుడు నీకు కాస్త మార్చి చెప్పాను. జరిగింది ఇదే కదా!శాంపిల్ ఒకటే చెప్పాను. సాక్ష్యాలుగా ఇంకా బోలెడన్ని ఉన్నాయి కథనాలు... అమ్మాయిల పట్ల మీ ఇద్దరి అసభ్యకర ప్రవర్తనల లీలలు!!" ఆగ్రహోదగ్రుడయ్యాడు ఎస్సై.

కళ్ళు అగ్నిగోళాలు అవుతుంటే "ఇక మీ ఇద్దరిని అరెస్ట్ చేసి శిక్ష అభ్యంతరం ఏమీ లేదు కదా! పదండి స్టేషన్ కి!" ఆ గది దద్దరిల్లేలా అరిచాడు ఎస్సై.

ప్రతిఘటించకుండా అనుసరించారిద్దరు.

★★★


## సుమతి సాహితీ స్రవంతి

కవులకు ,సాహిత్య ప్రియులకు ఇక నెలల పండగే . ప్రతి నెల 2 వ, 4 వ ఆదివారం జూమ్ లో సాహిత్య గోస్టులు జరప తలపెట్టింది సుమతి. కవులు తమ కవితలను , కథలను , సాహితీ విమర్శలను , ఇతర సాహిత్య ప్రక్రియలను సుమతి సాహితీ స్రవంతిలో ఆన్లైన్ లో శ్రోతలకు వినిపించవచ్చు .ఒకరకంగా సుమతిరేడియో అన్నమాట .తదనంతరం . సాహితీ స్రవంతిని రికార్డు చేసి సమతి ఛానల్ లో(యు ట్యూబ్ ) ప్రసారం చెయ్యబడును .సుమతిచందా దారులకు ముందుగా అవకాసం ఇవ్వబడును .

ఆగుస్టు 15 న మొదటి ప్రసారం , సా:5.00గల నుండి 8.00 గల వరకు



సాధారణ ప్రచురణకు ఎంపికయిన కథ



# శిశిరంలో వసంతం

బి .వి . రమణ మూర్తి

"అదృష్టవంతురాలివే పిల్ల. ఆరడుగుల అందగాడు, లక్ష్మీ పుత్రుడిని మొగుడిగా కొట్టేసావు. ఆ ముచ్చటలో కూడా మొనగాడైతే నీ పంట పండినట్టే''...సుబ్బమ్మ ఆటపట్టిస్తోంది.

లిఖిత ముసి ముసిగా నవ్వుకుంది. కార్తీక్‌తో పెళ్లయి మూడు రోజులైంది. ఆ రోజు శోభనం. రాత్రి తొమ్మిది గంటలకు ముహూర్తం. పెళ్లయినప్పటి నుంచి సుబ్బమ్మ ఆటపట్టిస్తూనే వుంది. అందులో ఏదో తెలియని ఆప్యాయత, దగ్గరితనం కనిపిస్తుండడం లిఖితకు నచ్చింది.

కార్తీక్ ఆమె పక్క ఊరి అబ్బాయే. మోతుబరుల కుటుంబం. ఒక్కడే కొడుకు. ఢిల్లీలో ఉద్యోగం. లక్షల్లో జీతం. తండ్రి సంబంధం గురించి ప్రస్తావించినప్పుడు కొంచెం భయపడింది. ఎప్పుడూ బిజీగా ఉంటాడు, తల్లిదండ్రులు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయడం అరుదని వినడం అందుకు కారణం.

ఎంత పెద్ద ఉద్యోగమైతే మాత్రం మరీ ఫోన్ కూడా అటెండ్ చేయలేనంతా బిజీనా? రేప్పొద్దున భార్య అయినా అంతేనేమో?'' ఈ ఆలోచన రాగానే లిఖితకు భయం వేసింది. అదే విషయం తల్లిదండ్రులకు చెప్పి వద్దంది.

"మంచి సంబంధం...కోరి కాళ్ల వద్దకు వచ్చింది. వద్దనుకుంటే తర్వాత బాధపడాల్సి వస్తుందేమో. మరోసారి ఆలోచించు తల్లీ''... అని వాళ్ళు నచ్చజెప్పడంతో ఆలోచనలో పడింది.

"అమ్మానాన్నా చెప్పిందీ నిజమే, ముందే అన్నీ ఊహించుకోవడం ఎందుకు?'' తనకు తానే సర్దిచెప్పుకొని. కార్తీక్‌తో పెళ్లికి సరే అంది.

పెళ్లి చూపుల సమయంలో కార్తీక్ ఎంత హడావుడి చేస్తాడో అని భయపడిరది. అటువంటిదేం కనిపించలేదు. వచ్చాడు, చూశాడు. "మీకు మనస్ఫూర్తిగా ఇష్టమే కదా'' అన్న మాట మాత్రం రెండు సార్లు అడిగాడు.

పైగా "కట్నం, లాంచనాలు వంటి ఫార్మాలిటీస్ నాకు నచ్చవండి. అలా అని నేనేదో గొప్పవాడిని, ఆస్తిపరుడిని అని జాలిపడి చేసుకుంటున్నాననుకోవద్దు. ఇది పాలసీ మేటర్ అంతే. నేను పుట్టింది ఇక్కడే అయినా ఊహ తెలిసినప్పటి నుంచి పట్టణంలోనే పెరిగాను. ఇంటర్ తర్వాత ఢిల్లీలోనే చదువు. ఆ తర్వాత అక్కడే ఉద్యోగం. గడచిన పదేళ్ళు గా ఢిల్లీలోనే ఉంటున్నాను. మంచి జీవిత భాగస్వామి లేకుంటే ఎన్ని వున్నా వృధా అనేది నా అభిప్రాయం. పెళ్లి కూడా సింపుల్‌గా చేసుకోవాలనుకున్నాను.

"ఈ ప్రాంతంలో మనది పేరున్న కుటుంబం. అలా అంటే ఎలా రా?'" అని నాన్న అన్నాక కాదనలేకపోయా'' అని తన మనసులో మాట విస్పష్టంగా చెప్పడంతో లిఖితకు కార్తీక్ పట్ల గౌరవం పెరిగింది. అప్పటి వరకు ఆమెలో ఉన్న చిన్న అనుమానపు తెర కూడా తొలగిపోయింది. పెళ్లాయ్యాక కార్తీక్ పట్ల అతని కుటుంబ సభ్యులు, బంధువులు చూపుతున్న అభిమానం, గౌరవం చూశాక తన నిర్ణయం తప్పు కాదనుకుంది.

"ఏమ్మా...ఇంకా స్నానం చేయలేదా" ... అత్తగారి మాటలతో ఈ లోకంలోకి వచ్చింది. ఓ అరగంటలో ఫార్మాలిటీస్, పూజా అన్నీ పూర్తిచేసి ఇద్దరినీ శోభనం గదిలోకి పంపించారు. పడక గది అందంగా అలంకరించారు. గది తీర్చిదిద్దినట్టు ఉండడం లిఖితకు నచ్చింది.

ఖరీదైన తెల్ల పంచె, దానిపై లాల్చిలో కార్తీక్ చాలా అందంగా కనిపిస్తున్నాడు.

సాధారణ ప్రచురణకు ఎంపికయిన కథ

# శిశిరంలో వసంతం

ఆమెకు ముచ్చట వేసింది. వచ్చి మంచంపై అతని పక్కనే కూర్చుంది. ఆమె గుండె వేగంగా కొట్టుకుంటోంది. కార్యక్రమం ఎలా ప్రారంభమవుతుంది, ఎవరు చొరవ తీసుకోవాలి? అర్థం కాక అటూ ఇటూ చూస్తోంది.

"ఊరికి వస్తే ఈ గదిలోనే నా జీవితం లిఖితా. నాకు కావాల్సిన సదుపాయాలన్నీ ఇక్కడ ఏర్పాటు చేసుకున్నాను. నేను లేనప్పుడు అమ్మానాన్న తప్ప సాధారణంగా మరొకరు ఈ గదిలోకి రారు''... కార్తీక్ ప్రస్తావనతో ఆలోచనల నుంచి బయటపడింది. అతనివైపు ఆరాధనగా చూసింది. అలా చాలా సేపు మాట్లాడడంతో లిఖితలో భయం పోయింది. అతని కళ్లలోకి సూటి గా చూసి మాట్లాడగలుగుతోంది. అలా చాలాసేపు మాట్లాడుకున్నారు.

"అయామ్ సారీ లిఖిత...ఇఫ్ యూ డోంట్ మైండ్, నువ్వు పడుకో... నాకు కొంచెం అర్జంటు పనిఉంది. ఈ ముహూర్తాలు, ముచ్చట్లపై నాకు నమ్మకం లేదు. ప్రశాంతంగా ఉన్నప్పుడే మంచి ముహూర్తం అనేది నా అభిప్రాయం'' అని చెప్పి లేచి టేబుల్ వద్దకు వెళ్లిపోవడంతో షాక్ తింది.

ఆ సందర్భంలో ఊహించని మాట విన్నట్టయింది. ఆమెకు నోట మాట రాలేదు.

"శోభనం రోజు తాను ఎదురుకాగానే కార్తీక్ ఎంత దూకుడుగా వ్యవహరిస్తాడో అని భయపడింది. ఏదో చెప్పబోయేలోపే అతను ల్యాప్‌టాప్ ఆన్ చేయడంతో మరి మాట్లాడలేకపోయింది. ఆలోచిస్తూనే నిద్రలోకి జారుకుంది. ఉదయం మెలకువ వచ్చి చూసేసరికి కార్తీక్ తన పక్కనే అటు తిరిగి పడుకున్నాడు.

రాత్రి ఏమీ జరగలేదని గుర్తుకొచ్చింది. శోభనం రోజు అలా జరగడం గిల్టీగా అనిపించింది. భయం, ఆశ్చర్యం రెండూ ఒకేసారి చుట్టుముట్టాయి. లేచి అద్దం ముందు నిల్చుంది. జుట్టు చెరిగి పోయింది. బొట్టు చెదిరి ఉంది. ఏమీ జరగకున్నా బయట వారికి అనుమానం రాని విధంగా అవతారం ఉందనుకుంది. గది నుంచి బయటకు వెళ్లింది.

"ఏం పిల్లా...రాత్రంతా నిద్రలేనట్టుంది'' తనదైన శైలిలో ఆటపట్టిస్తూ వెళ్లిపోయింది సుబ్బమ్మ.

ఆమెకు ఎలా స్పందించాలో అర్థం కాలేదు.

రెండు రోజులు గడిచిపోయాయి. కార్తీక్‌లో ఏ మార్పు లేదు. రాత్రయితే గదిలోకి రావడం, ల్యాప్‌టాప్ ముందు కూర్చుని పన్లో మునిగిపోవడం, ఏ అర్ధరాత్రో చడీచప్పుడు కాకుండా వచ్చి మంచంపై వాలిపోవడం...ఇదే తంతు.

తొలిరోజు, ఆ తర్వాత ఒకటి రెండు రోజులు లిఖిత పెద్దగా పట్టించుకోలేదు. పని ఒత్తిడి అని తనకు తాను సర్దిచెప్పుకుంది. రానురాను ఆమెలో అనుమానం, భయం మొదలయ్యాయి.

"ఎలాంటి మగాడైనా...శోభనం రోజు భార్య జోలికి రాకుండా ఉండడు. మరి ఇతనేమిటి? కొంపదీసి...?''... ఆ ఆలోచన రాగానే లిఖిత శరీరం వణికింది. అగాధంలోకి జారిపోతున్న భావన కలిగింది.

"తాము వారికి ఏ విధంగానూ సరితూగమని తెలిసినా ఏరి కోరి తనను కోడలిని చేసుకునారు. బహుశా ఈ కారణం వల్లేనా? డబ్బు, ఉద్యోగం చూసి అమ్మానాన్న కూడా అంతా బాగుందనుకున్నారా? మోజులో పడి మోసపోయామా!. జీవితాన్ని ఎంత అందంగా ఊహించుకుంది. ఎన్ని కలలు కన్నాది. అవన్నీ కల్లలేనా. ఊహలేనా'' ఆమె గుండె వేగంగా కొట్టుకుంటోంది.

"కొత్త జంటకు ఏవేవో ముచ్చట్లుంటాయి...పడుకోనీలేవే'' సుబ్బమ్మ మాట వినిపించగానే ఉలిక్కిపడి లేచింది. టైం చూస్తే

సాధారణ ప్రచురణకు ఎంపికయిన కథ



# శిశిరంలో వసంతం

ఆరు గంటలు దాటిపోయింది. పల్లెటూరిలో ఆ సమయం వరకు పడుకుంటే ఆశ్చర్యంగా చూస్తారు. కంగారుపడుతూ లేచింది. పక్కన కార్తీక్ కూడా లేడు. బయటకు వస్తుంటే అత్తగారు ఎదురయ్యారు.

"కార్తీక్‌కి ఆఫీస్ నుంచి అర్జంటు కాల్ వచ్చిందమ్మా. ఈరోజే బయలుదేరి వెళ్తున్నాడు. వారం తర్వాత వచ్చి నిన్ను తీసుకు వెళ్తానన్నాడు. నీతో మాట్లాడాలని చెప్పాడు, వెళ్లమ్మా'' అంటూ ఆమె వెళ్లిపోయారు.

ముఖం కడుక్కుని వెళ్దామనేలోగానే కార్తీక్ వచ్చాడు.

"లిఖిత...ఐయామ్ సారీ టు సే ఇట్...ఏన్ అర్జంట్ కాల్ ఫ్రం హెడ్డాఫీస్...సమ్ టెక్నికల్ ప్రాబ్లమ్ హేపెండ్..ఐ హేవ్ టు అటెండ్...విల్ కమ్ బ్యాక్ విదిన్ వీక్...ఇఫ్ యూ డోంట్ మైండ్ ప్లీజ్ బీ రెడీ టూ కమ్ విత్ మి టు ఎయిర్ పోర్టు''... రిక్వెస్ట్ చేసి వెళ్లిపోయాడు.

ఆమెకు నోట మాట రాలేదు. పెళ్లయి ఏ ముచ్చటా తీరకుండానే మొగుడు డ్యూటీ అంటూ వెళ్లిపోతున్నందుకు బాధపడాలో, అసలు కారణం ఏమిటో తెలియక మధన పడాలో అర్థం కాలేదు. అన్యమనస్కంగానే రెడీ అయి ఎయిర్ పోర్టుకి వెళ్లి వచ్చింది.

వారం తర్వాత చెప్పినట్టే కార్తీక్ వచ్చాడు. ఒక వారం ఉంటానని, ఆ తర్వాత ఇద్దరం కలిసి ఢిల్లీ వెళ్లిపోవాలని చెప్పాడు. సరే ఈసారైనా ఆ ముచ్చటపై మోజు పడతాడేమో అనుకుంది. పుట్టింట్లో అయినా, అత్తవారింటయినా అదే తీరు. ఆమెలో ఏ మూలో కొడిగట్టినట్టున్న ఆశ కూడా ఆవిరైపోతుంది. అనుమానం బలపడుతోంది.

అటువంటి పరిస్థితుల్లో ఓరోజు రాత్రి హడావుడిగా వస్తూ "సెక్స్ ఈజ్ నాటోన్లీ లైఫ్ ఆఫ్ ది పార్టనర్స్, జస్ట్ ఇట్స్ వన్ వే టు ఇంప్రూవ్ యువర్ క్వాలిటీ ఆఫ్ లైఫ్'' అన్న మెసేజ్ చూపిస్తూ "లిఖితా హౌ యూ ఫీల్ ఎబౌట్ దిస్ మెసేజ్. చాలా ఇన్‌స్పైర్డ్‌గా ఉంది కదా'' అంటూ అనేడంతో ఆమెకు నవ్వాలో, ఏడవాలో అర్థం కాలేదు. ఆ మెసేజ్ చూపించిన తర్వాత ఆమెలో అనుమానం స్థిరపడుతోంది.

"కచ్చితంగా అతనికి ఏదో శారీరక, మానసిక సమస్య ఉంది. దాన్ని కప్పిపుచ్చుకోవడానికే ఇటువంటి చౌకబారు ఎత్తుగడలు ప్రదర్శిస్తున్నాడు'' అనుకుంది. ఆమెకి అంతా అగమ్యగోచరంగా ఉంది.

కచ్చితంగా కార్తీక్‌లో దాంపత్య జీవిత సమస్య ఉంది. లేదంటే తప్పించుకు తిరగాల్సిన అవసరం ఏమొచ్చింది. ఆలోచించి టైం వృథా చేసుకోకూడదు. అత్తమామల వద్దే విషయం బయటపెడితే అసలు రంగు బయటపడుతుంది'' ఇలా ఆలోచిస్తుండగా హాయ్ అంటూ కార్తీక్ వచ్చాడు.

మన్మధుడిలా ఉన్నాడు. తొలిరోజుల్లో ఆలా కనిపించినప్పుడు తనెంత అదృష్టవంతురాలో'' అనుకునేది. ఇప్పుడు మేడిపండు చూస్తున్నట్టు అనిపించి నిర్లిప్తంగా నవ్వింది.

వారం ఉంటానని వచ్చిన భర్త ఐదు రోజులకే ఏదో అర్జంట్ కాల్ అంటూ బయలుదేరాడు. నెలరోజుల్లో అక్కడ కాపురానికి ఏర్పాట్లు చేసి వస్తాను, ఏకంగా తీసుకు వెళ్లిపోతానని చెప్పాడు.

"ఏయ్ లిఖిత...ఏంటి ఆలోచిస్తున్నావ్. డోంట్ వర్రీ. ఈసారి ఎటువంటి వాయిదా ఉండదు. కచ్చితంగా నిన్నుతీసుకువెళ్తాను. ఢిల్లీ వెళ్లాక నీ అనుమానాలన్నీ పటాపంచలవుతాయి'' టెన్షన్ కారణంగా అతని మాటల్ని అంతగా పట్టించుకోలేదు. యధాలాపంగా నవ్వేసింది. అన్యమనస్కంగానే ఎయిర్ పోర్టుకి వెళ్లింది.

కారులో తిరిగి వస్తుండగా అత్తగారే అడిగారు. "ఏమ్మా...ఈ

సాధారణ ప్రచురణకు ఎంపికయిన కథ



# శిశిరంలో వసంతం

మధ్య మరీ డల్‌గా ఉంటున్నావ్. కార్తీక్ గురించేనా. వాడి ఉద్యోగమే అంతమ్మా. డబ్బు, హోదా అన్న మాటేగాని ఏం తింటున్నాడో, ఎలా ఉంటున్నాడో తెలియదు. నెలరోజులు ఉందామని ఓసారి ఢిల్లీ వెళ్లాం. ఆ నెల రోజుల్లో రెండు రోజులు మాతో గడిపేందుకు నానా అవస్థలు పడ్డాడంటే నమ్మగలవా?. ఉద్యోగం అన్నాక తప్పదని మేమే సర్దుకుపోయాం'' అంది.

ఆమె ఆలోచిస్తున్నది దానికోసం కాదు.

"ఈ పదిహేను రోజుల అనుభవంలో అత్తమామల మాటల్లో ఎటువంటి దాపరికం ఆమెకు కనిపించ లేదు. ఒకవేళ కార్తీక్ సమస్య గురించి వీరికి కూడా తెలియదా?'' అదీ ఆమె సందేహం.

"ఏదైనా ఇక చేయగలిగిందేమీ లేదు. కనీసం విడాకులు కావాలన్నా పెళ్లయి ఆరు నెలలైనా పూర్తయ్యిందా? అని కోర్టు అడుగుతుంది. అప్పటి వరకు ఆగక తప్పదు. ఈలోగా ఇప్పటికి మించి తాను పోగొట్టుకునేదేం ఉండదు. ఏం జరిగితే అదే జరగనీ'' ఈ ఆలోచన రాగానే ఆమెకు కాస్త రిలాక్స్‌గా అనిపించింది.

నెలరోజుల్లో వస్తానని వెళ్లిన కార్తీక్ ఐదు వారాల తర్వాత వచ్చాడు. వచ్చీ రావడంతోనే ఎక్కువ రోజులు సెలవు లేదు, నాలుగు రోజుల్లో బయలుదేరి వెళ్లిపోవాలని చెప్పాడు. ఇళ్ళు చూసేసానని, ఫర్నీచర్ కొనేశానని, నేరుగా వెళ్లి దిగిపోవడమేనని చెప్పాడు. కార్తీక్ ఎంతో ఉత్సాహంగా చెబుతున్నా ఆమె అన్యమనస్కంగానే వింటోంది.

అత్తమామలతో పాటు తల్లిదండ్రులు ఢిల్లీ కి బయలుదేరారు. ఢిల్లీలో మూడు బెడ్ రూంల ఇల్లు కావడంతో చాలా సౌకర్యవంతంగా, రిచ్‌గా ఉంది. ఓ పదిహేను రోజులు ఉండాక అత్తమామలతో పాటు తల్లిదండ్రులు కూడా వెళ్లిపోయారు.

పెళ్లయిన ఆ మూడున్నర నెలల కాలంలో ఆమెకు అర్థమయింది ఒక్కటే. అన్ని విషయాల్లో కార్తీక్ ఓకే...ఒక్క పడక గదిలో తప్ప.

"సమస్య ఏమిటని కార్తీక్‌నే అడిగితే...?''

"ఏమని అడుగుతుంది... ఇంత అందమైన భార్యను దగ్గర పెట్టుకుని ఏమీ చేయడం లేదు, నువ్వు మగాడివి కాదా అని అడగాలా? కనీసం భార్య ఒంటిపై చెయ్యి కూడా వేయడం లేదు, నువ్వేం మగాడివోయ్ అని పచ్చిగా మాట్లాడాలా? అలా అడిగితే అతని రియాక్షన్ ఎలా వుంటుంది? మొరటుగా ప్రవర్తిస్తే?'' ఆమెకు ఏమీ అర్థం కావడం లేదు. తన అనుమానాన్ని ఎలా నివృత్తి చేసుకోవాలో తెలియక బుర్ర బద్దలు కొట్టుకుంటోంది.

ఢిల్లీకి వచ్చి నెల రోజులు దాటిపోయింది. కార్తీక్ పడక గది ప్రవర్తనలో ఏ మాత్రం మార్పు లేదు. ఆమెలో అసహనం కట్టలు తెంచుకుంటుంది. అది శారీరక సుఖం దక్కడం లేదని కోపం కాదు. సమస్య ఏమిటో అర్థం కాక వచ్చిన ఆగ్రహం. ఎడారిలో ప్రయాణిస్తున్నట్టు, ఎండమావి చూసి నీళ్లని భ్రమపడుతున్నట్టు అనిపిస్తుంది.

"లేదు ఈ ప్రశ్నకు సమాధానం రాబట్టాలి. పెళ్లంటే నూరేళ్ల పంటన్నారు పెద్దలు. ఇలా మోడు వారిన జీవితం తాను మాత్రం ఎన్నాళ్ళు గడప గలదు. ఇవేమీ పాతకాలం రోజులు కావు. భర్తగా తనపై అతనికి ఎంత హక్కుందో, భార్యగా అతనిపై తనకూ అంతే హక్కుంది. పెళ్లితోనే అంతా అయిపోయిందని అతను అనుకుంటున్నారేమో గాని, తనలా అనుకోవడం లేదు. డబ్బు, హోదాను చూసుకుంటూ ఎన్నాళ్లిలా సంతోషం లేకుండా గడుపుతుంది. ఇది తన జీవితంతో ముడిపడివున్న సమస్య. ఈ విషయంలో కార్తీక్‌ను నిలదీయడమే మంచిది. ఏదో ఒకటి తేలి పోవాలి'' ఆ నిర్ణయానికి రాగానే ఆమెకు ప్రశాంతంగా నిద్ర పట్టింది.

సాధారణ ప్రచురణకు ఎంపికయిన కథ



# శిశిరంలో

కాలింగ్ బెల్ అదే పనిగా మోగుతుంటే హఠాత్తుగా మెలకువ వచ్చింది ఆమెకు. వెళ్లి తలుపు తీసింది. ఎదురుగా కార్తీక్.

"హాయ్ డార్లింగ్..ఏంటి డల్‌గా ఉన్నట్టున్నావు. నీ సెల్‌కి చాలాసార్లు ఫోన్ చేశాను. లిఫ్ట్ చేయలేదు. మా బాస్ పెళ్లిరోజు. రమ్మన్నాడు. ఎనిమిది గంటలకు కేక్ కటింగ్. ఉద్యోగంలో ఆయనే నాకు గాడ్‌ఫాదర్. తప్పక వెళ్ళాలి. వేగంగా తయారవ్వు. ప్లీజ్ గో ఫాస్ట్'' అంటూ హడావుడిగా వెళ్లి బట్టలు మార్చుకుని వాష్ రూంలోకి వెళ్లిపోయాడు.

అన్యమనస్కంగానే విన్న ఆమెకి తన అనుమానాన్ని నివృత్తి చేసుకునేందుకు అది సరైన సమయం కాదనిపించింది. తన ఆలోచనలను తాత్కాలికంగా వాయిదా వేసింది. స్నానం చేసి తయారవ్వాలని మరో వాష్‌రూంలోకి వెళ్లింది. కాసేపటికి స్నానం పూర్తిచేసుకుని టవల్ చుట్టుకుని బయటకు వచ్చింది. అద్దం ముందు నిల్చుని తల తుడుచుకుంటూ ఉండగా ఎప్పుడు వచ్చాడో కార్తీక్ అమాంతం హత్తుకున్నాడు. ఊహించని ఆ సంఘటనతో ఉలిక్కిపడింది. ఆమె ఇటు తిరిగేలోగానే ఎత్తుకు వెళ్లి మంచంపై పడేశాడు.

ఆ సందర్భంలో ఆమె ఒంటిపై టవల్ ఊడిపోయింది. ఆమె సిగ్గుల మొగ్గ అయింది. బుగ్గలు ఎరుపెక్కాయి. అవేమీ పట్టించుకునే స్థితిలో లేనట్టు కార్తీక్ తన పని తాను చేసుకు పోతున్నాడు. ఇద్దరి శరీరాలు అల్లుకుపోయాయి. తమకంతో మరో లోకంలో విహరిస్తున్నారు.

ఆమె ఊహించని సన్నివేశం అది. మూడున్నర నెలలుగా ఆమె ఏం కోరుకుంటుందో, ఏ అనుమానం ఆమెను దహించి వేస్తోందో , తన కలలు కల్లలయ్యాయని భయపడిందో, వాటన్నింటిని పటాపంచలు చేస్తూ జీవితంలో సరికొత్త ఆనందాన్ని అందించిన అద్భుత సన్నివేశం. దాంపత్య జీవితంలో ఎప్పటికీ మిగిలిపోయే తీపిగురుతు.

జీవితాన్ని చీకటి కమ్మేసిందని ఆందోళన చెందుతున్న వేళ వెలుగు పంచిన ఉషోదయం. గుండె గుడిలో కార్తీక్ పట్ల పెంచుకున్న ఆరాధన, ప్రేమ అనురాగ సంగమంగా మారి ఆమె స్వర్గలోకపు అంచుల్లో విహరిస్తోంది. ఆ సంతోషంలో తనను తాను అర్పించుకుంది. ఢీకొట్టిన రెండు మేఘాలు ఘనీభవించి వర్షించినట్టు కాసేపటికి ఇద్దరి శరీరాలు అలసిపోయి తడిసిపోయాయి.

వాష్ రూంకి వెళ్లి స్నానం చేసి వచ్చింది. సిద్ధమవుతుంటే అప్పటికే తయారై వచ్చాడు కార్తీక్ . అతని ముఖంలోకి చూడలేక సిగ్గుతో తలదించుకుంది. ఆరాధనగా చూశాడు కార్తీక్.

"ఐయామ్ సారీ డియర్, ఇన్నాళ్ళు నిన్ను ఇబ్బంది పెట్టానేమో? నన్ను క్షమిస్తావా?'' ప్రాధేయపూర్వకంగా అన్నాడు

ఆమెకు ఏం చెప్పాలో అర్థం కాలేదు. నోటమాట రాక కాసేపు తటపటాయించింది. కానీ అడిగే సందర్భం అదే అనుకుంది. తలదించుకునే "ఒకటి అడగనా?'' అంది.

"ఇనాళ్ళు నన్నెందుకు దూరం పెట్టారు? అనేగా. లిఖితా... దాంపత్యం అంటే కేవలం పడక గది సుఖం కాదు. అదో బాధ్యత. కష్టసుఖాల్లో దంపతులిద్దరూ ఒకరినొకరు అర్థం చెసుకుంటూ, కష్టసుఖాల్లో తోడూనీడగా ఉంటూ దాంపత్య జీవన సౌందర్యాన్ని ఆస్వాదించాలని పెద్దలు కుదిర్చిన పవిత్రబంధం. శారీరకంగా, మానసికంగా నా వల్ల ఇబ్బందులు ఎదురయ్యేటప్పుడు నువ్వు ఎంత సహనం చూపుతావు, ఓర్పుతో నాకు సహకరిస్తావో తెలుసుకుందామనే పెళ్లి తర్వాత నీకీ చిన్న పరీక్ష పెట్టాను''...ఆరాధనగా చూస్తూ అన్నాడు.

సాధారణ ప్రచురణకు ఎంపికయిన కథ



# శిశిరంలో వసంతం

"అంటే..." ఆశ్చర్యపోతూ అడిగింది.

"డోంట్ మిస్ అండర్ స్టాండ్ లిఖితా. ఓ సారి అమ్మానాన్న ఢిల్లీ వచ్చారు. ఆ తర్వాత ఎన్నిసార్లు రిక్వెస్ట్ చేసినా ఇన్నేళ్లలో ఎప్పుడూ మళ్లీ ఢిల్లీ రాలేదు. ఎందుకో తెలుసా... వాళ్ళు నెల రోజులుంటే కనీసం రెండు రోజులు వారితో నేను గడప లేకపోయాను. నాన్న పెద్దగా పట్టించుకోలేదు. కానీ అమ్మ మాత్రం చాలా బాధ పడింది.

"నీకు పెళ్లయితే వచ్చే అమ్మాయి పరిస్థితి ఊహించుకుంటేనే భయం వేస్తోందిరా కార్తీక్. ఇప్పుడు నీది ఒంటరి జీవితం. ఎలావున్నా పర్వాలేదు. పెళ్లాయాక ఇంత దూరంలో నీ భార్యకు నువ్వే ప్రపంచం. మేము రాలేము. వాళ్లమ్మా నాన్న రావడానికి ఇష్టపడకపోవచ్చు. నువ్వు ఇలా వారాలు, నెలలు తరబడి ఇంటి ముఖం కూడా చూడకుండా ఉద్యోగం అని తిరిగితే ఎంతటి ఉత్తమ ఇల్లాలికైనా ఏదో సందర్భంలో విసుగు, కోపం వస్తుంది. ఏ ఇల్లాలికైనా చిన్నచిన్న కోరికలు, ముచ్చట్లు ఉంటాయి. అవి కూడా తీరని పరిస్థితులను తట్టుకోలేదు. దంపతుల మధ్య మనస్పర్థలు మొదలైతే ఆ ప్రయాణం నరకం. అటువంటి ఇబ్బందే ఎదురైతే నీ పరిస్థితి ఏమిటనేది నా భయం" అంది.

"అమ్మ భయం సమంజసమే అనిపించింది. నా జీతం ఎంత ఎక్కువో, బాధ్యతలు అంతకంటే పెద్దవి లిఖితా. ఒక్కోసారి వారాలపాటు నిద్రాహారాలు పట్టించుకోకుండా పని చేయాల్సి వస్తుంది. అటువంటి సందర్భాల్లో భార్యను కూడా ఎలావున్నావు? అని అడిగే ఆలోచన రాదు. నా వృత్తి ధర్మం నాదైనా వచ్చే అమ్మాయి అందుకు ఎంతమేరకు సహకరిస్తుందన్నదానిపైనే నేను ప్రశాంతంగా ఉద్యోగం చేసుకోవడం ఆధారపడివుంటుంది. అందుకే ప్రారంభంలోనే నీకీ పరీక్ష పెట్టాను"... సంజాయిషీ ఇచ్చాడు కార్తీక్.

ఆమె ఆరాధనాపూర్వకంగా కార్తీక్ వైపు చూస్తోంది.

"నువ్వు తీవ్ర ఆగ్రహంతో రగిలిపోతావని తెలిసినా నీలో సహనాన్ని అంచనా వేసేందుకు నాకు ఇంతకు మించిన మార్గం కనిపించ లేదు. దాంపత్య జీవితంలో పవిత్రమైన తొలి అడుగు ఇదే అన్నది నా అభిప్రాయం. తొలిరోజు ఆశ్చర్యపోవడంతోనే సరిపెట్టుకున్నావు. తర్వాత నీలో ఆగ్రహం మొదలైంది. అనుమానం కలిగింది. నీలో ఏంగర్ మేనేజ్‌మెంట్ శక్తి తెలుసుకునేందుకే ఆ రోజు నీకా కొటేషన్ చూపించాను. ఆ సందర్భంలో నువ్వు జాలిగా నా వైపు చూసిన చూపు ఇప్పటికీ గుర్తుంది" అన్నాడు.

ఆమె సిగ్గుపడి తలదించుకుంది.

"అసహనం కట్టలు తెంచుకుంటున్నా ఆవేశానికి లోనుకాకుండా, వేచి చూద్దామనే నీ ధోరణి చాలా ఉత్తమం. దంపతుల మధ్య కావాల్సింది ఈ అవగాహనే. నా అంచనా తప్పు కాదు అని రుజువయింది. ఐయామ్ వెరీ హేపీ. నువ్వనుకున్నట్టు నాకే సమస్య లేదు. ఐయామ్ మిస్టర్ పర్‌ఫెక్ట్. కావాలంటే మళ్లీ..." ఆపాయంగా లిఖితను దగ్గరకు తీసుకున్నాడు కార్తీక్.

ఆమె ముసిముసిగా నవ్వుకుంటూ కార్తీక్ ఒడిలో వాలిపోయింది.

★★★

సాధారణ ప్రచురణకు ఎంపికయిన కవిత

# జయహో...'భారత్'!



అదిగో....అటుచూడు!
అల్లంత దూరాన!....'ఆకాశ' మార్గాన!!
ఉత్తుంగ తరంగమై....!
ఉవ్వెత్తున ఎగసిపడుతూ...!
గర్వంగా ఎగురుతోంది.....!
ముచ్చటగొలుపుతూ...'మువ్వన్నెల' నా 'జెండా'!!
సుస్థిర 'స్వేచ్ఛా, స్వాతంత్ర్య' పవనాల నడుమ...
ప్రజల బ్రతుకులు 'శాంతి, సామరస్యాల'తో
తులతూగుతుండగా...
నేడే మనకు నిజమైన 'పండుగ'...!
ఎగరనీ...రెపరెపలాడుతూ....
మన జాతీయ 'జెండా'ను నిండుగా!!

తల్లి 'భారతి' దాస్య 'శృంఖలా'లను తెగత్రెంచే
'మహాయజ్ఞం'లో....
నాడు పరాయి పాలకులను పారద్రోలగ...
'గుండు'కు 'గుండె'నెదురు నిలిపి 'పోరాడీ'...
జాలిలేని 'ఉరికొయ్య'లకు నిర్జీవంగా వ్రేలాడీ...
అసువులు బాసి అమరులైన.....
ఎందరో దేశభక్తుల ఆత్మ 'బలిదానా'ల
పర్యవసానమే.....!
నేడు మనం అనుభవిస్తున్న ఈ సుస్థిర
స్వాతంత్ర్య 'స్వేచ్ఛా ఫలం'!
'అమర వీరు'లందించిన ఆ నిరుపమాన
'త్యాగఫలా'న్ని.....
'ప్రాణాధికం'గా ప్రేమిస్తూ.....!
పదికాలాలపాటు పదిలంగా
కాపాడుకుందాం....!!

'స్వార్థా'న్ని విడనాడీ....
'సంకుచితత్వా'న్ని మన 'మనసు' పొరల్లో నుండి
శాశ్వతంగా తరిమికొట్టీ .....
'మంచి'ని పెంచుదాం!...'మమత'ను పంచుదాం!
'మానవత'ను పెంపొందిద్దాం.....!!
'అవినీతి' అంటని., 'అక్రమా'లు సోకని...
'స్వచ్ఛ'మైన మనుగడతో.....
మచ్చలేని 'మనుషులు'గా జీవిద్దాం...!
'భిన్నత్వం'లో 'ఏకత్వా'నికి ప్రతీకలమై...
అందరొకటై..... అన్నదమ్ములై......
'ఆత్మీయతానురాగాల' నడుమ 'సహజీవనం'
సాగిద్దాం!
అఖిల జగతికే 'ఆదర్శం'గా నిలుద్దాం!!
జయహో 'భారత్'!... జయ జయహో 'భారత్'!!

--రాయపురెడ్డి సత్యనారాయణ

సాధారణ ప్రచురణకు ఎంపికయిన కథ



# మనుషులున్నారు జాగ్రత్త

ఎం.వి.ఎస్.ఎస్.ప్రసాద్.

మండు వేసవి కాలం.
సమయం సాయంత్రం నాలుగు గంటలు. ఆకాశమంతా, దట్టమైన నల్లని మబ్బులతో, నిండిపోయింది.వెలుతురు పూర్తిగా మందగించి, అంతా చిమ్మ చీకటి అయిపోయింది.చిన్న చినుకులుగా ఆరంభమైన వాన, క్షణాలలో, భారీ వర్షంగా మారిపోయింది.

నేను వెళ్ళే రోడ్డు ఆ ఊరి శ్మశానానికి వెళ్ళేది. హఠాత్తుగా వాన పడేసరికి నేను తడవకుండా ఒక చెట్టుకింద తల దాచుకున్నాను. చెట్టుకింద తల దాచుకోవడం ప్రమాదమనీ ,పిడుగులు పడే అవకాశం ఉందనీ శాస్త్రజ్ఞులు అంటారు.నేను నవ్వుకున్నాను. నాకు ప్రమాదమేమిటి!? భయం కలిగించే ,ఆ మానసిక స్థితి నుంచి, ఎప్పుడో బయట పడ్డాను. నేనే మనుషులను భయపెట్టే మొండితనం,అవకాశం వచ్చేసాయి.అయితే ప్రస్తుతం ఎవ్వరినీ భయపెట్టే అవసరం గానీ,పరిస్థితి గానీ లేవు కనుక,నేను మామూలుగానే ఉన్నాను.

నేను వర్షంలో వేగంగా నడుస్తూ, ఇంచుమించు ఎగురుకుంటూ, ఒక ఇంట్లోకి వెళ్ళాను.ఇల్లు బాగా పాడుబడిపోయి ఉంది.మొండి గోడలు, సాలె గూళ్ళు,గబ్బిలాల కీచు ధ్వనులు ,ఇంటినిండా మట్టి పేరుకుపోయి ఉంది. అదేదో అంటారే దెయ్యాల కొంప అని, అచ్చం అలాగే ఉంది. బహుశా చాలా కాలం నుంచి, మనుషులు అన్నవాళ్లు, అందులో ఉండటం లేదేమో!? వర్షానికి తల దాచుకోడానికి వచ్చిన వాడికి నాకు అవన్నీ ఎందుకు అనిపించింది. అసలు నాకు హాయిగా ఉండదగ్గ స్థలం అదేనేమో !? ఆకాశానికి చిల్లు పడింది అనుకుంటా. వర్షం హోరు ఇంకా పెరిగింది.

ఆ ఇంట్లో కూర్చుందామన్నాఎక్కడా స్థలం లేదు.అలాగే నిలబడి ఉన్నాను. అంత వరకు వంటరిగా , ఆ ఇంట్లో , అటువంటి వాతావరణంలో ఉన్న నాకు కాస్త డల్ గా అనిపించింది. మెల్లి మెల్లిగా చీకట్లు ముసురుతున్నాయి. నాలో ఏదో కొత్త శక్తి వచ్చినట్టనిపించింది.

ఈ వర్షం తగ్గేలా లేదు . అక్కడ స్మశానం వీధిలో ,నాకు కాస్త పని ఉంది. అయినా వర్షం నన్నేం చేస్తుందిలే అనుకుంటూ మెల్లిగా బయలుదేరబోయాను.

అంతలో అనూహ్యమైన సంఘటన జరిగింది. ఆ ఇంటి ముందుకు, ఒక కారు వచ్చి ఆగింది.అందులోంచి ముగ్గురు వ్యక్తులు దిగారు .

అందులో ఒకడు “ఇక్కడేరా అమ్మాయిని ఉంచింది “అంటూ ఇంటివైపు నడిచాడు.

“ఒరేయ్ రాజూ .... మన ఎంజోయ్మెంట్ ఇలాంటి ఇంట్లో పెట్టావేమిటిరా!?ఏదో దెయ్యాలు,భూతాలు నివసించే భూత్ బంగ్లాలా ఉంది” అన్నాడు ఇంకొకడు.

“విక్కీ మనం చేసే పనికి ఇదే కరెక్ట్......అయినా లోపలి గది శుభ్రం చేయించి ...చక్కటి మంచం ,పరుపు వేయించాను” అన్నాడు రాజు అన్న వ్యక్తి వెకిలిగా నవ్వుతూ.

“ఏరా విశ్వం వీడు చెప్పేది నమ్మమంటావా?” అన్నాడు విక్కీ, మూడో వ్యక్తి వైపు తిరిగి.

“నమ్ముదాం .అయినా ఇటువంటి పనులు ఎంత రహస్యమైన ప్రదేశాలలో చేస్తే అంత సేఫ్.మనం ఎవరికీ దొరకం.దొరికినా తెలిగ్గా తప్పించుకోవచ్చు.”అన్నాడు విశ్వం అనే వ్యక్తి.

వాళ్ళ వెంట కుర్చీలు, మడిచే బల్ల,మందు బాటిల్లు,ఇంకా ఏవో

సాధారణ ప్రచురణకు ఎంపికయిన కథ



# మనుషులున్నారు జాగ్రత్త

తెచ్చుకున్నారు.వాళ్ళప్లాన్ ,వాళ్ళ ఉద్దేశ్యం నాకు అర్థం అయ్యాయి. ముగ్గురూ,తమ వెంట తెచ్చినవి పట్టుకుని,నడుచుకుంటూ, ఇంటివైపు రాసాగారు .

ఆ చీకట్లో అప్పుడే వాళ్ళు నన్ను చూసినట్టున్నారు .గతుక్కుమన్నారు.

ముగ్గురూ ఏదో గుస,గుసలాడుకున్నారు .

"మీరు ఎవరు?ఇక్కడ ఎందుకు ఉన్నారు ?" అని అడిగాడు విశ్వం.

"అదే .వర్షం పడుతోంది కదా....... అయినా నాకు పని ఉంది. వెళిపోతానులెండి."అన్నాను నేను .

"ఆహా... లోపలకి వెళ్ళలేదు కదా?"అన్నాడు రాజు.

"అబ్బే ....లోపల అంతా దుమ్ము, ధూళిగా ఉంది.ఇంతకీ మీరు ఇటువంటి ప్రదేశానికి, ఈ వానలో ..."ఇంకా నా మాటలు పూర్తి కాకుండానే సమాధానం ఇచ్చాడు విక్కీ.

"ఏదో ముఖ్యమైన విషయం...కాస్త రహస్యంగా చర్చించుకోవాలని ఇక్కడకు వచ్చాం"

వర్షం ఉధృతి పెరిగింది. బయట అడుగు పెట్టేటట్లు లేదు. ఆ ముగ్గురూ లోపలకి పరిగెత్తుకొచ్చారు.

"మీకు అభ్యంతరం లేదంటే వర్షం తగ్గేవరకు ఇక్కడే ఉంటాను.మీరు రహస్యంగా మాట్లాడుకోండి.నేను దూరంగా ఉంటాను."అన్నాను. నా మాటలకి, ఇక విధి లేక ,వాళ్ళు దూరంగా నించుని మాట్లాడుకోసాగారు.

"వీడికి కూడా వాటా ఇవ్వాలేమో!?"అన్నాడు విశ్వం .

"అదే మంచిది .వీడి నోరు మూయించొచ్చు.అయినా మనం పీల్చి పిప్పి చేసిన ,ఆ పిల్లని, వీడేమి చేసుకుంటే మనకేం?"అన్నాడు రాజు మళ్ళీ వెకిలిగా నవ్వుతూ.

"నువ్వు చెప్పినదే కరెక్ట్.అయిన వీడు బయట ఎక్కడైనా నోరు మెదిపాడా ,వీడి నోరు శాశ్వతంగా మూయించి వేస్తాం" అన్నాడు విక్కీ నా వేపు చూస్తూ.

వాళ్ళ మాటలు నాకు వినిపించట్లేదు అనుకున్నారు. కాని అంతా నేను స్పష్టంగా వినగలిగాను.

అంటే వీళ్ళు ఆ లోపల ఉన్న అమ్మాయిని ,ఎత్తుకొచ్చి,బలవంతంగా అమ్మాయిని తీసుకొచ్చి అనుభవించాలని చూస్తున్నారు.

అందుకే అంత రహస్యంగా, పకడ్బందిగా ప్లాన్ చేసుకున్నారు.

నాకేమీ వినిపించనట్లు,తెలియనట్లు నటిస్తూ,బయటకి చూస్తూ నుంచున్నాను.

అంతలో రాజు నా దగ్గరకు వచ్చి "గురువుగారు .చల్లకొచ్చి ముంత దాచడం దేనికి?మేము చక్కని ఫిగర్ ని తెచ్చుకున్నాం. మందుకొడుతూ,చికెన్ పకోడీ తింటూ...ఒక్కొక్కరం మజా చేద్దామనుకున్నాం.కావలిస్తే .... మీరు మా తరువాత ఎంజాయ్ చేయండి....ఏదో పని ఉందన్నారు కదా.ఆ పని, ఈ పని, తరువాత చేసుకోవచ్చులెండి. రండి మందు కొడదాం."అన్నాడు తన సహజమైన వెకిలి ధోరణిలో.అప్పటికే, మిగిలిన ఇద్దరూ,టేబుల్ దగ్గర కుర్చీలలో కూర్చుని,గ్లాసులలోకి ,మందు పోస్తున్నారు.చీకటిగా ఉండడం వలన టేబుల్ మీద పెద్ద కొవ్వొత్తులు వెలిగించి ఉన్నాయి.

"నేను..నేను...సరే పదండి. "అన్నాను నేను టేబుల్ వైపు నడుస్తూ.

"నేను తాగను.దయ చేసి బలవంతం చేయకండి." అన్నాను నేను.'సరే' అన్నట్లు తలలు ఊపారు వాళ్ళు.

ముగ్గురూ తాగుతూ , తింటూ,నేను మాత్రం జీడి పప్పు తింటూ, పిచ్చాపాటి మాట్లాడుకుంటూ ఉన్నాం.

సాధారణ ప్రచురణకు ఎంపికయిన కథ

# మనుషులున్నారు జాగ్రత్త

“ మీకు ఒక తమాషా కథ చెప్పనా!?’అన్నాను నేను.

“ఇప్పుడు కథా!?”అన్నాడు విక్కీ. అతను అందరిలోకి కుర్రవాడు.

“కథ అంటే పేదరాసి పెద్దమ్మ కథ కాదు.నిజమైన కథ. నా జీవితంలో జరిగిన సంఘటన ”అన్నాను నేను.

“నిజమైన కథా!?ఇంటరెస్టింగ్. చెప్పండి గురువు గారు “అన్నాడు విశ్వం నా వైపు ఆసక్తిగా చూస్తూ.

“ నేను వయస్సులో ఉండగా ,నేను, నా స్నేహితులు,ఒక రోజు ఇలాగే, ఒక అమ్మాయిని మోసం చేసి, మా గెస్ట్ హౌస్ కి తీసుకెళ్ళాం. పాపం అ ఆమ్మాయి కాళ్ళా,వేళ్ళా పడింది. బతిమాలింది. ఏడ్చింది

.....కానీ అదంతా నటన అని తరువాత తెలిసింది!!??” అన్నాను నేను తాపీగా.

“నటనా !!??.......... అని తరువాత తెలిసిందా!? ” అన్నాడు విక్కీ ఒక్కసారిగా గొంతు పెంచి .

“అవును.మొదట తెలియలేదు. తెలుసుంటే కథ ఇంకోలా ఉండేదేమో? ఆ రోజు కూడా విచిత్రంగా ఉరుములు,మెరుపులతో వాన.”అని నేను అంటుండగా పెద్ద గాలి వీచి, కొవ్వత్తులు ఆరిపోయాయి.

“అరె ..ఆ రోజు కూడా పవర్ పోయింది. అంతా చీకటి. దెయ్యాలు కాటిక పూసుకు తిరుగుతున్నట్టుగా చీకటి.

“ఆహా “అన్నాడు రాజు లైటర్ తో కొవ్వత్తులు వెలిగిస్తూ.

“అందరూ మంచి వయస్సులో ఉన్నామేమో, అమ్మాయి పొందు ఎప్పుడు అందుకుందామా, అని ఉవ్విళ్ళూరుతున్నాం. ఎవరు ముందు అని మాలో మేము తగాదాలు పడుతున్నాం. అంతలో ఒక భయంకరమైన కేక వినిపించింది.”అన్నాను నేను, మిగతా వాళ్ళ ముగ్గురి ముఖాలను, పరిశీలనగా చూస్తూ.అందరి ముఖాల్లో అదోరకమైన ఆందోళన ,భయం స్పష్టంగా కనిపిస్తున్నాయి.

కానీ పైకి మాత్రం మామూలుగా “ఇంతకీ అరిచింది ఎవరు గురువు గారు?” అన్నాడు విశ్వం.

“ ఆ కేక ఆ అమ్మాయిదే!!??అప్పుడు మాకు మెల్లిగా ఒక విషయం అవగాహన కాసాగింది.బహుశా మేము తీసుకు వచ్చినది మానవ స్త్రీ కాదేమోనని అనుమానం కలిగింది”.

వెంటనే “ అంటే దెయ్యాలు ఉన్నాయంటారా!?” అన్నాడు విశ్వం భయంగా,ఆత్రంగా.

“ ఉన్నాయనే నమ్మాల్సివచ్చింది....” అన్నాను నేను ముగ్గురు ముఖాలలోకి పరిశీలనగా చూస్తూ.

నా మాట ముగియకుండానే “ నాన్సెన్స్...ఈ రోజులలో కూడా, దెయ్యాలు,భూతాలు,మానవాతీత శక్తులు ఉన్నాయనుకోవడం, మన మూర్ఖత్వం.అవగాహనా రాహిత్యం.”అన్నాడు రాజు నా వైపు చూస్తూ.

“మేమూ అలాగే అనుకున్నాం. మమ్మల్ని, మేం,ఒకరిని ,ఒకరు, ఉత్సాహపరుచుకుంటూ, ధైర్యం చెప్పుకుంటూ,మాట్లాడుకోసాగాం. ఆ అమ్మాయి హఠాత్తుగా మా మీదకు పరిగెత్తుకుంటూ వచ్చి “మిమ్మల్ని చంపేస్తాను.”అని గట్టిగా అరిచింది. ఆ రోజు మేము కూడా, వంటరి ఆడది మమ్మల్ని ఏం చేస్తుందిలే అని, నవ్వుకుంటూ, ఆమె అందాన్ని కళ్ళతోనే తాగేస్తున్నాం.అంతలో అప్పుడు, ఏ మాత్రం ఊహించని ,ఊహించలేని సంఘటన జరిగింది............... కళ్ళు మూసి,తెరిచేంతలోగా ఆమె,తన నోటితో, మాలో ఒకడి పీక పట్టుకుంది........... కామిని పిశాచాలు రక్తం పీల్చి చంపేస్తాయంటారు!!”అన్నాను నేను భయంగా ముఖం పెట్టి .

“తరువాత ఏమయ్యింది!?” అంటూ వణుకుతున్న కంఠంతో అడిగాడు విశ్వం.

నేను విశ్వం అడిగిన ప్రశ్నకు

సాధారణ ప్రచురణకు ఎంపికయిన కథ

# మనుషులున్నారు జాగ్రత్త

సమాధానం చెప్పబోయాను. అంతలో ,ఎక్కడో, తీతువు పిట్ట, భయంకరంగా అరిచింది. ఆకాశం కళ్ళు మిరిమిట్లు గొలిపేలా మెరిసింది. దగ్గరలో పెద్ద శబ్దంతో పిడుగు పడింది.ఆ మెరుపుకి, శబ్దానికి, మా అందరి ఒళ్ళు జలదరించిందింది. మిగతా వాళ్ళ పరిస్థితి తెలియదుగాని,నేను,త్వరగానే కోలుకుని ,తిరిగి చెప్పడం మొదలుపెట్టాను.

"మిగతావాళ్ళం చూస్తుండగానే అతను రక్తం కక్కుకుంటూ పడిపోయాడు.అప్పుడు మిగిలన మాకు భయంవేసింది."

"మరి మీరు ఎలా తప్పించుకున్నారు!?" ఈసారి విక్కీ అడిగాడు.

"మనుషుల నుంచి తప్పించుకోవచ్చు.........కాని అత్మలనుంచి, భూతాలనుంచి, దెయ్యాలనించి అంటే..........కష్టం కదా "

"మరి!!??" విక్కీ మళ్ళీ అడిగాడు.

"తరువాత వంతు నాదే అయ్యింది..............కొంతసేపటికి, నేను కిటికీ లోంచి ఎగురుకుంటూ, చెట్లవైపు వెళ్ళిపోయాను.ఇక దెయ్యాలంటే భయం పోయింది. ఒక్క మనుషులు తప్ప,ఎవరు కూడా తమ జాతి వాళ్ళని చూసి, భయపడరు కదా!?"అన్నాను నేను, గొంతు మార్చి, భయంకరంగా నవ్వుతూ.

మళ్ళీ పెద్ద గాలి వీచి కొవ్వొత్తులు ఆరిపోయాయి.అ చీకట్లో, సెల్ లైట్ సహాయంతో , ముగ్గురూ , ఇంటి బయటకు పరుగులు తీయడం, చూసాను. కొద్ది క్షణాల్లో కారు వెళ్ళిన ధ్వని వినిపించింది.

నిజానికి ,అంతటి దుర్మార్గానికి సిద్ధపడ్డ వాళ్ళు ,నా మాటలు నమ్మాలని లేదు.ఆ క్షణంలో నన్ను నరికి పోగులు పెట్టవచ్చు.కాని వాళ్ళ చావు భయం,నా ఆలోచన ,ధైర్యం, నన్ను నిలబెట్టాయి. నేను,వాళ్ళలాగే, మామూలు మనిషిని, అన్న నిజం, వాళ్ళకి ఎప్పటికీ , తెలిసే అవకాశం లేదు.

నేను, నా జీవితంలో, చాలా కథలు,నవలలు రాసాను. ఆ తృప్తి కన్నా , ఎక్కువ ఆనందం ,తృప్తి, ఆ క్షణంలో ,నాలోని రచయిత, ఒక చెల్లెలి జీవితాన్ని కాపాడాడు, అనే విషయం, కలిగించింది. అది జీవితాంతం నాకు ఆనందం కలిగిస్తూనే ఉంటుంది.

(అయిపొయింది )



## కార్ల్ మార్క్స

కమ్యూనిజం సిద్దాంతకర్త కారల్ మార్క్స కడు బీదవాడు. బీదరికంలో, కష్టాలు పడేవాడు. ఒకసారి మార్క్స తాకట్టు పెట్టిన వస్తువుని అనుమానించి కొట్టు యజమాని పోలీసు రిపోర్టు ఇవ్వగా మార్క్స ని అరెస్టుచేసి ఒక రోజు జైల్లో వుంచారు. మార్క్స కుమార్తె చనిపోతే అంత్యక్రియలు జరిపించటానికి చేతిలో పైసా లేకపోతే నలుగుర్నీ యాచించవల్సి వచ్చింది. అప్పులవాళ్ళ బాధపడలేక మార్క్స కొన్నిరోజులు మొఖం చాటేస్తూ వుండేవాడు.ఈ అప్పుల బాధ తప్పించుకోవటానికి ఏదైనా ఉద్యోగంలో చేరాలని ప్రయ త్నించాడు. లండన్ రైల్వే కార్యాలయానికి దరఖాస్తు చేశాడు. ఇంటర్వ్యూ వచ్చింది కాని ఆయన దస్తూరి పరమ దరిద్రంగా వుండటంతో ఆయనకు ఉద్యోగం ఇవ్వటానికి అధికార్లు ఒప్పుకోలేదు.మార్క్సిజం సిద్ధాంత గ్రంథం "క్యాపిటల్" మొదటిభాగం రాసి దానిపై వచ్చే ఆదాయంతోనైనా తన ఆర్థిక బాధలు తీరతాయని ఆశించాడు. కాని అది కూడా నిరాశే అయింది. మొదట్లో జనం ఆ గ్రంధాన్ని పెద్దగా ఆదరించలేదు. మొదటి వెయ్యి ప్రతులు నాలుగేళ్ళకు గాని అమ్ముడుపోలేదు, నిరాశ, నిస్పృహలతో మార్క్స తన అల్లుడికి రాసిన ఉత్తరంలో "క్యాపిటల్" పుస్తకం రాస్తూ కాల్చిన సిగరెట్ల ఖర్చు కూడా ఆ పుస్తకం అమ్మకాల ద్వారా రాలేదని వాపోయాడు.



# నమ్మకాలు- నిజాలు



## గ్రహణాలు ఉన్నాయా

విష్ణు పురాణం ప్రకారం దేవతలు, రాక్షసులు పాలకడలిని చిలికినప్పుడు అమృతం వస్తుంది. అమృతం తాగితే మరణం అనేది రాదు. దాని కోసం దేవతలు, రాక్షసులు పోటీ పడతారు. అప్పుడు విష్ణువు మోహిని అవతారంలో వచ్చి రాక్షసులను మాయ చేసి అమృతాన్ని పంచడం ప్రారంభిస్తాడు.

దేవతలకు అమృతం పంచేటప్పుడు ఒక రాక్షసుడు వేషం మార్చుకొని దేవతల్లో కలిసి పోతాడు. కానీ ఆ విషయం తెలియక విష్ణువు అమృతం పోస్తాడు. అయితే అతను రాక్షసుడు అని గమనించిన చంద్రుడు, సూర్యుడు విష్ణువుకు చెబుతారు.

విష్ణువు తన చక్రంతో వెంటనే ఆ రాక్షసుని తలను నరికేస్తాడు. కానీ అప్పటికే అమృతం కొంత తాగి ఉండటం వల్ల తల, మొండెం బతికే ఉంటాయి. ఆ తల పేరు రాహువు. మొండెం పేరు కేతువు.

తన గురించి విష్ణువుకు చెప్పినందుకు పగబట్టి చంద్రుణ్ని, సూర్యుణ్ని రాహువు మింగుతాడు. దీనే గ్రహణం అని చెబుతారు. కానీ మొండం లేనందున మళ్లీ వాటిని బయటకు వదిలేస్తాడు.

ఈ రాహు కాలాన్ని అత్యంత అశుభంగా భావిస్తారు. ఈ కాలంలో దుష్ట శక్తులు యాక్టివ్‌గా ఉంటాయని నమ్ముతారు. సూర్యకాంతి ఉండదు కాబట్టి బ్యాక్టీరియా పెరుగుతుందని చెబుతారు.

గ్రహణాలెలా వస్తాయో చెప్పాలంటే సూర్యుడొక నక్షత్రమని భూమి సూర్యునిచుట్టూ తిరిగే గ్రహమని, చంద్రుడు భూమిచుట్టూ తిరిగే ఉపగ్రహమని, ఇవన్నీ గోళాకార వస్తువులని, ముందుగా తెలుసుకోవాలి. అవి నిజాలు కాబట్టే నమ్మమంటున్నామనుకోండి. అయితే బ్రిటన్లో ఒక సంఘం వుంది. దాని పేరు "ఫ్లాట్ ఎర్త్ సొసైటీ" (భూమి బల్లపరుపుగా వుందని నమ్మేవాళ్ళ సంఘం) ఇటువంటి వాళ్ళకు గ్రహణాల సంగతి చెప్పాలంటే తాతలు దిగిరావల్సిందే.

టూకీగా చెప్పాలంటే – సూర్యుడి చుట్టూ భూమి తిరిగేటప్పుడు భూమికీ, సూర్యునికీ మధ్య చంద్రుడు అడ్డంవస్తే దాన్ని “సూర్యగ్రహణ” మంటాము. సూర్యుని కాంతిని పూర్తిగా అడ్డుకుంటుంది. కాబట్టి పగలే చుక్కలు కన్పడుతాయి. పొద్దుకుంకిందనుకొని పక్షులు గూళ్ళకు చేరటం మొదలెట్టాయి. ఈ మార్పులన్నింటినీ 1982వ సంవత్సరం వచ్చిన సూర్యగ్రహణం రోజున మనం గమనించాము. ఆ తర్వాత కూడా చూస్తూనే ఉన్నారు.

అలాగే చంద్రునికీ, సూర్యునికీ మధ్య భూమి అడ్డం వస్తే సూర్యుడి కాంతి చంద్రుని మీద పడకుండా భూమి అడ్డుకుంటుంది. దాన్ని ‘చంద్రగ్రహణం’ అంటారు. అంతేగాని ఆకాశమంతా కళ్ళు కాయలు కాసేట్టు టెలిస్కోపుతో వెదికినా యింతకు ముందు చెప్పిన రాహువు, కేతువులాంటివి ఇంతవరకూ కన్పడలేదు.

సూర్యగ్రహణమప్పుడు అదెంత శోభాయమానంగా



వుంటుందోనని చూడాలని అందరికీ తహతహ వుంటుంది. దాంతో గ్రహణమున్నంతసేపు నాలుగైదు నిమిషాలు చూశా మనుకోండి. సూర్యునినుండి వచ్చే తీక్షణమైన కిరణాల వలన కళ్ళు పోయే ప్రమాదముంది. ఆ కళ్ళు పోవటమనేది. అంత సమయం సూర్యుణ్ణి మామూలు వేళల్లో, రోజుల్లో చూసినా జరుగుతుంది. గ్రహణమప్పుడు చూస్తాంగాని మామూలప్పుడు చూడటానికి మనకేమన్నాపిచ్చా? చాదస్తమా?

పూర్వం మూడవ తరగతి పుస్తకాల్లోని, చెప్పులూ, గొడుగులూ లేని మహాపురుషులు ఊరికూరికే సూర్యునివైపు గుడ్లురిమి చూస్తారు గాని మనకేంపని? కళ్ళు పోవటమనేది తగు రక్షణ లేకుండా వెల్డింగు ఆర్కును చూసినా జరుగుతుంది. ఈ వెలుతురు క్షణతో పోల్చదగిన స్థాయిలో వుంటుంది కాబట్టి.

గ్రహణమనగానే మనవాళ్ళు కొందరు తిండి తినరు. మరికొంతమందయితే పచ్చి మంచినీళ్ళయినా త్రాగరు. చక్కగా దగ్గర్లో వున్న సముద్రం దగ్గరకెళ్ళి సముద్రస్నానాలు చేసి వస్తారు. ఎందుకీ తతంగమని నిలదీసి అడిగితే రాహుకేతువులు దుర్మార్గులు. మన సూర్యచంద్రులను మింగారు. కాబట్టి త్వరగా విడిచి పెట్టేందుకుగాను, ఆ విధంగా సూర్యచంద్రులకు త్వరగా విముక్తి కలిగించేందుకుగాను అలా చేస్తున్నామంటారు. అక్కడ కూడా "దేవతల దాయాదులం, వారసులమని" చెప్పుకోవాలని తాపత్రయం మనకు.

మాకు తెలిసిన సైన్సు పంతులొకాయన ఉన్నారు. ఆయన పాఠంలోనేమో గ్రహణాలెలా వస్తాయో బోర్డుమీద బొమ్మవేసి మరీ చెప్తాడు. గ్రహణం రోజు రాగానే ముందుగానే సెలవు. పెట్టి సముద్రం దగ్గర ప్రత్యక్షమవుతాడు. గ్రహణ స్నానం చేసి సూర్యచంద్రులకు విముక్తి కల్గిద్దామని. అప్పట్లో మా లేత మనసులకు అంతుబట్టేది కాదనుకోండి. పంతులుగారు క్లాసులో చెప్పింది నిజమా? మా అమ్మమ్మ ఇంట్లో చెప్పిన కథ నిజమా? అని. మరిప్పుడయితే సునాయాసంగా చెప్పవచ్చు జవాబు.

బ్రతుకుదెరువుకు సైన్సు పంతులయ్యాడుగాని, ఆ సైన్సును ఆయన నిత్య జీవితంలో ఆచరించటానికి మాత్రం కాదు. అందువలన పంతులుగారి గ్రహణ స్నానాలకున్న విలువ ఏమీలేదు. ఇదే కోవకు చెందుతాయి. " గ్రహణ శాంతులు" కూడా.

గ్రహణం రోజు గర్భిణి స్త్రీలను బయటకు రానీయరు. రాహుకేతువులు ఆవహించి పుట్టబోయే బిడ్డలకు జబ్బులొస్తాయని. పిల్లలకు కాళ్ళు, చేతులు వంకర్లు రావటం (గ్రహణ వంకర్లు), కళ్ళ చూపు లేకపోవటం, మూగ చెవుడు, మందబుద్ధి, కండరాల బలహీనత, తొర్రి పెదవి – ఇలాంటి అనేకానేక పుట్టుకతో వచ్చే జబ్బులు గ్రహణ ఫలితం కాదని ఎప్పుడో నిరూపించబడింది . గ్రహణం సమయంలో నెగిటివ్ ఎనర్జీ విడుదల కావడం అనేది అవాస్తవం. అసలు ఏ శక్తి రాదు. గ్రహణం అంటే ఏంటి? నీడ. భూమికి, సూర్యునికి మధ్య చంద్రుడు వస్తే అది సూర్యగ్రహణం. అంటే సూర్యుని వెలుగు చంద్రుని మీద పడి, చంద్రుని నీడ భూమి మీద పడుతుంది. ఎండలో గొడుగు వేసుకున్నప్పుడు జరిగేది కూడా అదే. అంతకు మించి గ్రహణం సమయంలో ఏం జరగదు. ఏ నెగిటివ్ ఎనర్జీ విడుదల కాదు.

గ్రహణానికి, గ్రహణం మొర్రికి అసలు సంబంధమే లేదు. మొర్రి అనేది జన్యుపరమైన వ్యాధి. మేనరిక వివాహాలు, ఒకే కులంలో జరిగే పెళ్లిళ్ల వల్ల జన్యులోపాలు తలెత్తి మొర్రి వస్తుంది. కొన్ని వ్యాధులు, కొన్ని కులాల్లోనే వస్తున్నాయని సీసీఎంబీ చేసిన పరిశోధనలో తేలింది. అందువల్ల దాన్ని మొర్రి అనాలి. గ్రహణం మొర్రి అనకూడదు.

★★★

## మున్సిపాలిటి మహిళలకు 10 కోట్ల లాటరీ

లాటరీ టికెట్ కొనేందుకు నానా హైరానా పడిన ఈ మహిళలు ఎన్నడూ ఊహించని విధంగా జాక్పాట్ కొట్టేశారు. కేరళ లాటరీ విభాగం ప్రకటించిన వర్షాకాల ఫలితాల్లో వీరు కొనుగోలు చేసిన టికెట్ ఒకటీ రెండూ కాదు..ఏకంగా రూ.10 కోట్లు గెలుచుకుంది. కేరళలోని పర ప్పనంగడి మున్సిపల్ కార్పొరేషన్లో ఇంటింటికీ తిరిగి సేకరించిన చెత్త నుంచి 'హరిత కర్మ సేన'కు చెందిన 11 మంది మహిళా సభ్యులు ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేస్తుంటారు. వీరు తలా రూ.25 కంటే తక్కువగా పోగేయగా జమయిన రూ.250 పెట్టి ఇటీవల కేరళ లాటరీ టికెట్ కొనుగోలు చేశారు. బుధవారం ప్రకటించిన ఫలితాల్లో హరితకర్మ సేన కొనుగోలు చేసిన టికెట్ రూ.10 కోట్ల జాక్పాట్ పరించింది. దీంతో, వీరి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. గత ఏడాది కూడా ఓనమ్ పండుగ సందర్భంగా తలా కొంత పోగేసి. కొన్న టికెట్కు రూ.7.500 రాగా అందరం సమానం గా పంచుకున్నామని చెప్పారు. అదే ధైర్యంతో ఈసారి కొన్న టికెటు ఏకంగా రూ.10 కోట్లు వస్తాయని ఊహించలేదన్నారు. ఈ డబ్బును అం దరం సమంగా పంచుకుంటామని తెలిపారు. అప్పులు తీర్చుకుని, పిల్లల పెళ్లిళ్లు చేస్తామని, కుటుంబసభ్యులకు అవసరమైన వైద్యం చేయించు కుంటామని చెబుతున్నారు. వీరి నెలవారీ వేతనం రూ.7,500– రూ. 14,000 వరకు ఉంది.

# ★దుబాసి★

ఏదో తెలియని అసంతృప్తి
ఆలోచనల పాయల మధ్య...
వొద్దు వొద్దు అనుకుంటూనే
మళ్ళీ వెనక్కి తిరిగి చూస్తూ
నడుస్తుంటాను...
జ్ఞాపకమై జారిపడిపోయిన
నువ్వే ఆల్చిప్పవై మళ్ళీ ఒక
స్మృతిగా దొరుకుతావేమోనని,
చిన్ని ఆశ...!
ప్చ్...
వెనుతిరిగి చూసానన్న
సిగ్గుతో కాబోలు?
విసురుగా వచ్చి లుంగలేసుకున్న
కెరటమొకటి కాళ్ళ క్రింద నుంచి
జారి మెల్లగా సందేశమేదో
ఇచ్చిపోతుంటుంది...
బహుశా...!
సముద్రుడు కూడా నాలాగే...
పోగొట్టుకున్నదేదో
అన్వేషిస్తున్నాడు కాబోలు...?!
మా ఇద్దర్నీ
ఓదార్చుతున్నట్లు
దూరంగా...
నాలుగు దిక్కులకూ
నిరీక్షణా లాంతరుని త్రిప్పుకుంటూ
తను కూడా ఎదురు చూపులకు
వ్రేలాడుతూ లైట్ హౌస్...,
అచ్చం మా ఇద్దరిలాగే...!

చెమ్మలాగి ఆరిపోతున్న
తడిఇసుకలో ఇంకా
నీ పాద ముద్రల్ని ఎంతకనీ
వెతికేదీ...?!
అలలు చెరిపేస్తున్న గురుతులని
పోల్చుకోలేని సాగరుడు
దుగ్ధాతో కాబోలు?
హృదయాన్ని హోరు భాషగా
తర్జుమా చేసుకుంటూ రాత్రంతా
దుబాసీ అవుతూనే ఉంటాడు...
బహుశా!నావ లో వచ్చే ప్రియురాలి
కోసం ఎదురుచూసే ప్రియుడిలా,
అచ్చం నాలాగే...!
ఏ శోక గీతికనూ
శృతి చేసుకోలేని హృదయం
విస్ఫోటనం అయ్యే బడబానలము
కాక మరేం అవుతుంది...!?
వర్షించే ఏ మేఘమూ
అటు సాగరుణ్ణి
ఓదార్చలేదు...

లోలోన వర్షించే నీ తలపుల వర్షమూ
ఇటు నన్నూ ఆపలేదు...!


కాలమే ప్రశ్నార్థకంగా
లెక్కలు విసురుతూ ఉంటుంది...!!!

–దాకరపు బాబూరావు.

కరెంట అఫైర్స్

# ‘చంద్రయాన్ ‘



కొండేటి వీణ

చంద్రయాన్ 3 ప్రయోగ తేదీ మరియు సమయం:

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) జూలై 14, 2023 మధ్యాహ్నం 2.35 గంటలకు సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి చంద్రయాన్–3 మిషన్‌ను విజయవంతంగా ప్రయోగించింది.

చంద్రయాన్ 3 చంద్రునిపైకి ఎప్పుడు చేరుతుంది?

మాడ్యూల్ ప్రారంభించిన సమయం నుండి చంద్రుడిని చేరుకోవడానికి దాదాపు ఒక నెల పడుతుంది మరియు అందువల్ల, ఆగస్ట్ 23 – 24, 2023న ల్యాండింగ్ షెడ్యూల్ చేయబడింది

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీహరికోట ద్వీపంలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి 590–కిలోల (1,300–పౌండ్లు) పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ చంద్రయాన్–1ని అక్టోబర్ 22, 2008న ప్రయోగించింది. చంద్రయాన్–1 ఒక చిన్న క్రాఫ్ట్, మూన్ ఇంపాక్ట్ ప్రోబ్ (MIP)ని ప్రారంభించింది, ఇది భవిష్యత్తులో ల్యాండింగ్‌ల కోసం వ్యవస్థలను పరీక్షించడానికి మరియు చంద్రుని ఉపరితలంపై వాతావరణాన్ని అధ్యయనం చేయడానికి రూపొందించబడింది. MIP దక్షిణ ధ్రువం దగ్గర ప్రభావం చూపింది, కానీ, అది క్రాష్ అయ్యే ముందు, చంద్రుని వాతావరణంలో చిన్న మొత్తంలో నీటిని కనుగొంది. చంద్రయాన్–1 కార్యకలాపాలు వాస్తవానికి రెండు సంవత్సరాల పాటు కొనసాగాలని ప్రణాళిక చేయబడాయి, అయితే అంతరిక్ష నౌకతో రేడియో సంబంధాలు కోల్పోవడంతో మిషన్ ఆగస్ట్ 28, 2009న ముగిసింది.

చంద్రయాన్–2 జూలై 22, 2019న శ్రీహరికోట నుండి జియోసింక్రోనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ మార్క్ III ద్వారా ప్రయోగించబడింది. అంతరిక్ష నౌకలో ఆర్బిటర్, ల్యాండర్ మరియు రోవర్ ఉన్నాయి. ఆర్బిటర్ 100 కిమీ (62 మైళ్లు) ఎత్తులో ఒక సంవత్సరం పాటు ధ్రువ కక్ష్యలో చంద్రుడిని చుట్టుముడుతుంది. మిషన్

కరెంట అఫైర్స్

# చంద్రయాన్

యొక్క విక్రమ్ ల్యాండర్ (ఇస్రో వ్యవస్థాపకుడు విక్రమ్ సారాభాయ్ పేరు పెట్టబడింది) సెప్టెంబరు 7 న దక్షిణ ధ్రువ ప్రాంతంలో ఉపరితలం క్రింద నీటి మంచు కనిపించే ప్రాంతంలో ల్యాండ్ చేయడానికి ప్రణాళిక చేయబడింది. యునైటెడ్ స్టేట్స్, రష్యా మరియు చైనా తర్వాత చంద్రునిపై అంతరిక్ష నౌకను ల్యాండ్ చేసిన నాల్గవ దేశం భారతదేశం. విక్రమ్ చిన్న (27-కిలోలు [60-పౌండ్లు]) ప్రజ్ఞాన్ (సంస్కృతం: "వివేకం") రోవర్ని తీసుకెళ్లాడు. విక్రమ్ మరియు ప్రజ్ఞాన్ ఇద్దరూ 1 చాంద్రమాన రోజు (14 ఎర్త్ డేస్) పనిచేసేలా రూపొందించారు. అయితే, విక్రమ్ చంద్రుడిని తాకడానికి ముందు, 2 కిమీ (1.2 మైళ్ళు) ఎత్తులో నుండే నియంత్రణ కోల్పోయింది .



చంద్రయాన్-3 అనేది చంద్రయాన్-2కి పొడిగింపుగా కొనసాగుతున్న మిషన్. చంద్రుని ఉపరితలంపై సురక్షితంగా రాబోట్లు దిగటమే కాక అక్కడి వాతావరణాన్ని , ఇతర పర్యావరణ అంశాలను పరిశిలించటానికి ఈ కార్యక్రమం నిర్దేసించబడింది . ఈ ఉపగ్రహంలో ల్యాండర్ మరియు రోవర్ కాన్ఫిగరేషన్ను కలిగి ఉంటాయి. ఇది శ్రీహరికోటలోని షార్ నుండి LVM3 ద్వారా ప్రయోగించబడుతుంది . ప్రొపల్షన్ మాడ్యూల్ ల్యాండర్ ,రోవర్ కాన్ఫిగరేషన్ను 100 కి.మీ చంద్ర కక్ష్య వరకు తీసుకువెళుతుంది. ప్రొపల్షన్ మాడ్యూల్ చంద్ర కక్ష్య నుండి భూమి యొక్క స్పెక్ట్రల్ మరియు పోలారి మెట్రిక్ కొలతలను అధ్యయనం చేయడానికి స్పెక్ట్రో-పోలరిమెట్రీ ఆఫ్ హాబిటబుల్ ప్లానెట్ ఎర్త్ (SHAPE) పేలోడ్ను కలిగి ఉంది.

చంద్రయాన్-3 పూర్తిగా 'మేడ్ ఇన్ ఇండియా'. 2019లో చంద్రయాన్-2 విఫలమైన తర్వాత ఇది భారతదేశం యొక్క మూడవ చంద్రయాన్ మిషన్. . జూలై 14న ఆంధ్రప్రదేశ్లోని శ్రీహరికోటలోని అంతరిక్ష



కేంద్రం నుంచి మధ్యాహ్నం 2.35 గంటలకు ప్రయోగించబడింది. చంద్రయాన్-2 కోసం ఉపయోగించిన లాంచింగ్ వెహికల్నే ఉపయోగించి ప్రయోగిస్తున్నారు . ఈ వాహనంలో చంద్రుని ఉపరితలాన్ని అధ్యయనం చేసే అనేక శాస్త్రీయ పరికరాలు ఉన్నాయి. ఈ ఏడాది మార్చిలో ఈ వాహనం పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయి. ఇందులో వాహనానికి ఎదురయ్యే పరిస్థితులను అంచనా వేశారు. చంద్రుని యొక్క దక్షిణ ధ్రువ ప్రాంతానికి వెళ్ళడానికి చంద్రయాన్-2 ప్రపంచంలోని మొట్టమొదటి మిషన్. దక్షిణ ధ్రువం అనేది చంద్రుని 'డార్క్ సైడ్' అని పిలువబడే ప్రాంతం, ఇక్కడ సూర్యరశ్మి సాధారణంగా చేరదు.

చంద్రయాన్-3 ల్యాండర్ చంద్రుని ఉపరితలంపై ల్యాండింగ్ చేయడంలో విజయవంతమైతే, అమెరికా, రష్యా మరియు చైనా

**కరెంట అఫైర్స్**

# చంద్రయాన్



తర్వాత ప్రపంచంలోని నాల్గవ దేశంగా భారత్ అవతరిస్తుంది.

ఒకప్పుడు భారతదేశాన్ని 'కంట్రీ ఆఫ్ స్నేక్ చార్మర్స్' అని పిలిచేవారు, కానీ ఇప్పుడు భారతదేశం అంతరిక్ష ప్రపంచంలో కూడా సూపర్ పవర్‌గా 'కంట్రీ ఆఫ్ స్పేస్ చార్మర్స్'గా అవతరిస్తోంది. గత మూడేళ్లలో అంతరిక్ష రంగంలో భారత్ తన దిశను మార్చుకుంది. 2014కి ముందు, భారతదేశంలో ఈ రంగానికి సంబంధించి ఒకే ఒక్క టెక్నాలజీ స్పేస్ స్టార్టప్ ఉండేది, ఇప్పుడు భారతదేశంలో అలాంటి స్టార్టప్‌ల సంఖ్య 140కి చేరుకుంది. దీనితో పాటు, ప్రైవేట్ స్పేస్ సెక్టార్‌లో భారతదేశం వాటా కూడా పెరిగింది. ఇంతకుముందు మన వాటా 0.1 శాతం కంటే తక్కువగా ఉంటే, ఇప్పుడు అది 2 శాతానికి పైగా పెరిగింది. ఇది కాకుండా, ఉపగ్రహాలు మరియు రాకెట్ ఇంజిన్‌లను అభివృద్ధి చేయడంలో సహాయపడే అటువంటి కంపెనీల సంఖ్య దాదాపు 400కి చేరుకుంది.

అంతరిక్ష సేవలను అందించడంలో, ప్రధాన దేశాలలో, అమెరికా మొదటి స్థానంలో ఉంది, చైనా రెండవ స్థానంలో, జపాన్ మూడవ స్థానంలో ఉంది. నాలుగో స్థానంలో బ్రిటన్. అంతరిక్ష సాంకేతిక రంగంలో 400కు పైగా కంపెనీలు పనిచేస్తున్న భారత్ ఐదో స్థానానికి చేరుకుంది. ఇది భారీ విజయం. అంతరిక్ష సంబంధిత స్టార్టప్‌లు ఏర్పాటవుతున్న వేగంతో అమెరికా తర్వాత భారత్‌ను ప్రపంచంలో రెండో స్థానానికి చేర్చవచ్చని అంచనా.

ప్రస్తుతం ప్రపంచం మొత్తం అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ దాదాపు రూ. 30 లక్షల కోట్లు, ఇందులో భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ విలువ రూ. 57,431 కోట్లు. అయితే వచ్చే ఐదేళ్లలో ఏటా 48 శాతం పెరుగుతుందని అంచనా. ఇదే జరిగితే, ఈ కాలంలో దేశ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ విలువ రూ. 4.10 లక్షల కోట్లు దాటనుంది . భారతదేశంలోని అనేక స్టార్టప్‌లు ఇకపై తయారీకి మాత్రమే పరిమితం కాకుండా , బదులుగా ఈ స్టార్టప్‌లు ఉపగ్రహాలు మరియు రాకెట్ ఇంజిన్‌లను కూడా అభివృద్ధి చేస్తున్నాయి.

ఈ స్టార్టప్‌లలో కొన్ని వచ్చే దశాబ్దంలో 30,000 ఉపగ్రహాలను ప్రయోగించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. భారతదేశం అంతరిక్ష రంగంలో ఇంత పెద్ద శక్తిగా మారింది ఎందుకంటే భారతీయ కంపెనీలు పాశ్చాత్య దేశాలను అనుకరించాలని కాని , వారినుండి సహాయం గురించి కాని ఆలోచించడం లేదు.చాలా వరకు తమ సొంత 'ఇన్నోవేషన్'పై దృష్టి సారిస్తున్నాయి. ఏదైనా దేశాన్ని విజయపథంలోకి తీసుకెళ్లగల ఏకైక ఆవిష్కరణ రాకెట్ ప్రయోగాలే .

భారతదేశంలోని స్టార్టప్‌లు తమ సొంత పరిశోధనలు మరియు సమర్థులైన ఇంజనీర్ల బృందాలతో పని చేస్తున్నాయి. అత్యంత సమర్థులైన ఇంజనీర్లు ఇక్కడ ఉన్నందువల్లె భారతదేశంలోని ఈ స్టార్టప్‌లలో పెట్టుబడులు పెట్టడానికి ప్రపంచంలోని



# చంద్రయాన్

అతిపెద్ద కంపెనీలు క్యూ కడుతున్నాయి. స్టార్టప్‌లు గత సంవత్సరంలో రూ. 1,000 కోట్ల విలువైన తాజా పెట్టుబడులను అందుకున్నాయి.

అంతరిక్ష రంగంలో భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద శక్తిగా మార్చాలనే లక్ష్యంతో ప్రధాని మోదీ ప్రారంభించిన కార్యక్రమం దీనికి ప్రధాన కారణం. అంతరిక్షంలో నిరంతరం కొత్త రికార్డులను నెలకొల్పుతున్న భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఈ విజయానికి ఒక కారణం. ISRO మరియు భారత అంతరిక్ష విభాగం 2014 నుండి 44 అంతరిక్ష నౌక మిషన్లు మరియు 42 లాంచ్ వెహికల్ మిషన్‌లను విజయవంతంగా ప్రారంభించాయి. ఇప్పుడు అమెరికా అంతరిక్ష సంస్థ 'NASA' కూడా ISROతో కలిసి పనిచేయాలనుకుంటోంది.

చంద్రయాన్ మిషన్ బడ్జెట్ రూ.978 కోట్లు.. చంద్రయాన్-3లో ప్రొపల్షన్, ల్యాండర్ మరియు రోవర్ అనే మూడు మాడ్యూల్స్ ఉన్నాయి. ప్రొపల్షన్ మాడ్యూల్ చంద్ర కక్ష్య నుండి భూమి యొక్క స్పెక్ట్రల్ మరియు పోలార్ కొలతలను అధ్యయనం చేయడానికి 'స్పెక్ట్రో పోలారిమెట్రిక్ ఆఫ్ హాబిటబుల్ ప్లానెట్ ఎర్త్' (SHAPE) అనే పరికరాన్ని కలిగి ఉంటుంది మరియు ల్యాండర్ మరియు రోవర్‌లను చంద్ర కక్ష్యలో 100 కి.మీ. అదనంగా, ప్రొపల్షన్ మాడ్యూల్ విలువ జోడింపుగా ఒక శాస్త్రీయ పరికరాన్ని కూడా కలిగి ఉంది, ఇది ల్యాండర్ మాడ్యూల్ నుండి వేరు చేయబడిన తర్వాత నిర్వహించబడుతుంది. ల్యాండర్-సంబంధిత పరికరాలలో ఉష్ణ వాహకత మరియు ఉష్ణోగ్రతను కొలవడానికి 'సర్ఫేస్ థర్మోఫిజికల్ ఎక్స్‌పెరిమెంట్ ల్యాండర్' ఉంటుంది; భూకంపాన్ని కొలవడానికి 'చంద్ర భూకంప చర్య కోసం పరికరం' మరియు ప్లాస్మా సాంద్రత మరియు దాని వైవిధ్యాలను అంచనా వేయడానికి 'లాంగ్‌ముయిర్ ప్రోబ్' పరికరాలుఉన్నాయి.

చంద్రయాన్-3లో స్వదేశీ ల్యాండర్ మాడ్యూల్ (LM), ప్రొపల్షన్ మాడ్యూల్ (PM) మరియు ఇంటర్ ప్లానెటరీ మిషన్‌లకు అవసరమైన కొత్త సాంకేతికతలను అభివృద్ధి చేయడం ,ప్రదర్శించడం అనే లక్ష్యంతో రోవర్ ఉన్నాయి. ల్యాండర్ నిర్దేశిత చంద్ర ప్రదేశంలో సాఫ్ట్ ల్యాండింగ్ చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది మరియు రోవర్‌ను మోహరించగలదు, ఇది దాని



కదలిక సమయంలో చంద్రుని ఉపరితలంపై రసాయన విశ్లేషణను నిర్వహిస్తుంది. ల్యాండర్ మరియు రోవర్ చంద్రుని ఉపరితలంపై ప్రయోగాలు చేసేందుకు సైంటిఫిక్ పేలోడ్‌లను కలిగి ఉన్నాయి.

ల్యాండర్ పేలోడ్‌లు:

ఉష్ణ వాహకత మరియు ఉష్ణోగ్రతను కొలవడానికి చంద్ర ఉపరితల థర్మోఫిజికల్ ప్రయోగం (ChaSTE);

ల్యాండింగ్ సైట్ చుట్టూ భూకంపాన్ని కొలవడానికి లూనార్ సీస్మిక్ యాక్టివిటీ (ILSA) కోసం పరికరం;

ప్లాస్మా సాంద్రత మరియు దాని వైవిధ్యాలను అంచనా వేయడానికి లాంగ్‌ముయిర్ ప్రోబ్ (LP).

చంద్రుని లేజర్ శ్రేణి అధ్యయనాల కోసం NASA నుండి నిష్క్రియాత్మక లేజర్ రెట్రోరెఫ్లెక్టర్ అర్రే ఉంచబడింది.

రోవర్ పేలోడ్‌లు:

ఆల్ఫా పార్టికల్ ఎక్స్-రే స్పెక్ట్రోమీటర్ (APXS) మరియు లేజర్ ఇన్‌డ్యూస్డ్ బ్రేక్‌డౌన్ స్పెక్ట్రోస్కోప్ (LIBS) ల్యాండింగ్ సైట్ సమీపంలోని మూలక

# చంద్రయాన్

కూర్పును పొందడం కోసం.

ఆల్టిమీటర్లు: లేజర్ & RF ఆధారిత ఆల్టిమీటర్లు

వెలోసిమీటర్లు: లేజర్ డాప్లర్ వెలోసిమీటర్ & లాండర్ క్షితిజసమాంతర వేగ కెమెరా

జడత్వ కొలత: లేజర్ గైరో ఆధారిత జడత్వ రిఫరెన్సింగ్ మరియు యాక్సిలెరోమీటర్ ప్యాకేజీ

ప్రొపల్షన్ సిస్టమ్: 800N థ్రాటబుల్ లిక్విడ్ ఇంజన్లు, 58N యాటిట్యూడ్ థ్రస్టర్లు & థ్రాటబుల్ ఇంజిన్ కంట్రోల్ ఎలక్ట్రానిక్స్

నావిగేషన్, గైడెన్స్ & కంట్రోల్ (NGC): పవర్డ్ డిసెంట్ ట్రాజెక్టరీ డిజైన్ మరియు అసోసియేట్ సాఫ్ట్‌వేర్ ఎలిమెంట్స్

ప్రమాదాన్ని గుర్తించడం మరియు నివారించడం: ల్యాండర్ హజార్డ్ డిటెక్షన్ & అవాయిడెన్స్ కెమెరా మరియు ప్రాసెసింగ్ అల్గోరిథం

ప్రయోగ వాహనం ఇంజెక్షన్ నుండి చివరి 100 కి.మీ వృత్తాకార ధ్రువ కక్ష్య వరకు LMని తీసుకువెళ్లడం మరియు PM నుండి LMని వేరు చేయడం PM యొక్క ప్రధాన విధి. ఇది కాకుండా, ప్రొపల్షన్ మాడ్యూల్ విలువ జోడింపుగా ఒక సైంటిఫిక్ పేలోడ్‌ను కూడా కలిగి ఉంది, ఇది ల్యాండర్ మాడ్యూల్ యొక్క విభజన తర్వాత నిర్వహించబడుతుంది.

చంద్రయాన్-3 కోసం గుర్తించబడిన లాంచర్ GSLV-Mk3, ఇది ఇంటిగ్రేటెడ్ మాడ్యూల్‌ను ~170 x 36500 కిమీ పరిమాణంలో ఎలిప్టిక్ పార్కింగ్ ఆర్బిట్ (EPO)లో ఉంచుతుంది.

చంద్రయాన్-3 యొక్క మిషన్ లక్ష్యాలు:

★చంద్ర ఉపరితలంపై సురక్షితమైన మరియు మృదువైన ల్యాండింగ్‌ను ప్రదర్శించడానికి★చంద్రునిపై రోవర్ తిరుగుతున్నట్లు ప్రదర్శించడానికి,ఆ స్థలంలో శాస్త్రీయ ప్రయోగాలు నిర్వహించడానికి.★మిషన్ నిర్దేశిత లక్ష్యాలను సాధించడానికి, ల్యాండర్‌లో అనేక అధునాతన సాంకేతికతలు ఉన్నాయి,

. అయితే, నేటికీ మన దేశంలో కొంతమంది సోషల్ మీడియాలో చంద్రయాన్ మిషన్‌ను ఎగతాళి చేస్తున్నారు. చంద్రయాన్ లేదా భారతదేశం యొక్క స్వంత కోవిడ్ వ్యాక్సిన్ లేదా కొత్త పార్లమెంట్ హౌస్ వంటి ప్రతి మార్పును వ్యతిరేకించే వ్యక్తులు వీరు. 1960వ



దశకంలో ఇస్రో తన మొదటి రాకెట్‌ను ప్రయోగించినప్పుడు, రాకెట్ మరియు దాని విడిభాగాలను సైకిల్స్ మరియు ఎద్దుల బండ్ల ద్వారా లాంచింగ్ స్టేషన్‌కు తీసుకువెళ్లారు. మనం ఎక్కడికి చేరుకున్నామో ఆలోచించుకునే సమయం ఇది.

చంద్రయాన్ 3 లో పాల్గొన్న శాస్త్రవేత్తలు:

చంద్రయాన్ 3 యొక్క ప్రణాళిక మరియు అభివృద్ధికి సంబంధించిన ప్రధాన పేర్లు ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్, చంద్రయాన్-3 ప్రాజెక్ట్ డైరెక్టర్ పి వీరముత్తువేల్, విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ (VSSC) డైరెక్టర్ ఎస్ ఉన్నికృష్ణన్ నాయర్, లాంచ్ ఆథరైజేషన్ చైర్మన్ ఎ రాజరాజన్. బోర్డు (LAB) మరియు M శంకరన్, డైరెక్టర్, U R రావు శాటిలైట్ సెంటర్ (URSC).


చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్ సాధించడానికి గతంలో విజయవంతమైన దేశాలుగతంలో, USA, మాజీ సోవియట్ యూనియన్ మరియు చైనా చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్‌ను . విజయవంతంగా సాధించాయి. చంద్రయాన్ 3 విజయవంతమైతే భారత్ నాలుగో దేశంగా అవతరిస్తుంది.

★★★



# ఛాయాచిత్ర అద్భుతానికి 184 ఏళ్ళు

మూడో కన్ను



**తమ్మ శ్రీనివాస రెడ్డి**

ఆగస్టు 19 ఫొటోగ్రఫీ చరిత్రలో చాలా ముఖ్యమైన రోజు. ప్రపంచవ్యాప్తంగా ఆ రోజునే ఫొటోగ్రఫీ దినోత్సవంగా జరుపుకుంటారు. 1839 ఆగస్టు 19న జాక్వస్ డాగురే, నైప్స్ డిసెయింట్ విక్టర్తో కలిసి ఫ్రాన్స్లో ఫొటోగ్రఫీని ఆవిష్కరించారు. ఫొటోగ్రఫీ ఒక్కరోజులో అకస్మాత్తుగా, కనుగొనబడలేదు. శతాబ్దాల కాలంపాటు భౌతిక, రసాయన శాస్త్రాలలో అనేకమంది శాస్త్రవేత్తల పరిశోధనల ఫలితంగా అది రూపుదిద్దుకుంది. 14వ శతాబ్దంలో ఈ ప్రక్రియకు బీజం పడి అనేకమంది శాస్త్రవేత్తల దృష్టినాకర్షించింది. 1569లో డెల్లా పోర్టా అనే ఇటలీ దేశస్తుడు గాజు పలకను లెన్సుగా ఉపయోగించడం కనుగొన్నాడు. తరువాత కెమెరా నిర్మాణం దిశలో అనేక ప్రయోగాలు జరిగాయి. 1686లో జోహాన్జాన్ నిర్మించిన కెమెరా నేటి ఎస్.ఎల్. ఆర్. కెమెరా నిర్మాణానికి మూలం.

కెమెరా నిర్మాణం తరువాత ప్రతిబింబానికి శాశ్వతరూపం చేకూర్చే దిశలో అనేకమంది రసాయన శాస్త్రవేత్తలు అనేక సంవత్సరాలపాటు ప్రయోగాలు జరిపారు. వారిలో ముఖ్యులు జి. హెచ్. షుల్ట్ (1727), చార్లెస్ విలియమ్ షీలే (1777), థామస్ వెడ్జ్ వుడ్, సర్ హమ్ ఫ్రీ డేవీ (1802). వీరు ప్రతిబింబాన్ని రసాయనిక పూత కలిగిన గాజు, లోహపు పలకలపై ముద్రించగలిగారు. కానీ దానిని శాశ్వతంగా ఉపయోగించడంలో విఫలమయ్యారు. సర్ జాన్ హెరెల్ అనే శాస్త్రజ్ఞుడు సోడియం థయో సల్ఫేట్ (హైపో) ద్వారా ప్రతిబింబానికి శాశ్వతరూపం కల్పించడంలో కొంత వరకు సఫలీకృతుడయ్యాడు. 'కెమెరా అబ్స్క్యూరా', 'పినెరీల్ కెమెరా'ల కాలం నుండి నేటి అత్యాధునిక డిజిటల్ కెమెరా వరకు ఎన్నో మార్పులు చవిచూసిన ఫొటోగ్రఫీ

ఫోటోగ్రఫీ అనేది ఒక కళ, కెమెరాచేతిలో ఉన్న ప్రతి ఒక్కరు ఫోటోగ్రాఫర్ కాలేరు. అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ తమ్మ శ్రీనివాస రెడ్డి గారు సుమతి పాఠకులకు ప్రతి నెల ఫోటోగ్రఫి లో మెలకువలు నేర్పనున్నారు.

ఫోటోగ్రఫి

# మూడో కన్ను





జననం అనేక వింతలు, విచిత్రాలు మరీ ముఖ్యంగా వివాదాస్పదమైన విషయాలతో కూడుకున్నది.

1893 మే నెలలో హిప్పోలైట్ బాయార్డ్ అనే శాస్త్రవేత్త సుమారు 30 ఫొటోలను రూపొందించి బియోట్, అరాగో అనే శాస్త్రవేత్తలకు చూపించాడు. రాజకీయవేత్త, ప్రభుత్వంలో ప్రముఖుడైన అరాగో వాటిని గుర్తించక డాగురేకే ప్రాధాన్యతనిచ్చి డాగురేనే ఫొటోగ్రఫీ కనుగొన్న వ్యక్తి ప్రకటించాడు. ఆ విధంగా సరైన మద్దతు లేక హిప్పోలైట్ బాయార్డ్ చరిత్రలో మరుగునపడిపోయాడు. నిజానికి 1898లో అమెరికన్లు ఫిలిమ్ను రూపొందించారు. 1935లో ప్రస్తుతం వాడుతున్న ఎస్.ఎల్.ఆర్. కెమెరా నిర్మాణం జరిగినప్పటికీ 1957లో జపాన అసాహిఫ్లెక్స్ వారు, 1960లో నికాన్ కంపెనీ వారు ఎస్.ఎల్.ఆర్. కెమెరాలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించారు. అప్పటి నుండి ఫొటోగ్రఫీ అనేక శాఖలుగా విస్తరిల్లి దినదినాభివృద్ధి చెందుతూ వచ్చింది. పోర్ట్రయిల్, కాంటెంపరరీ, అబ్ స్ట్రాక్ట్, డిజిటల్, ఇండస్ట్రియల్, ఫ్యాషన్, అడ్వర్టయిజింగ్, మాక్రో, ఇన్ఫ్రారెడ్, అల్ట్రావైలెట్, నేచర్, పిక్టోరియల్ స్పేస్, అండర్ వాటర్, ఆర్ట్, ట్రావెల్, జర్నలిజం ఇలా ఎన్నో విభాగాలుగా, శాఖోపశాఖలుగా విస్తరిల్లింది.

ఈ సౌలభ్యాలను ఉపయోగించుకొని ఔత్సాహిక, వృత్తి ఫొటోగ్రాఫర్లందరూ ఫొటోగ్రఫీ కళను అభివృద్ధి చేసుకోవాలి. హ్యాపీ ఫొటోగ్రఫీ డే అండ్ హ్యాపీ క్లిక్కింగ్.

**అంతర్జాతీయంగా ఫొటోగ్రఫిలో తెలుగు తేజాలు:**

ఆగష్టు 19 అంటే ప్రతి ఛాయాచిత్రకారుడుకి పండగే. ప్రతిఏడాది ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచిన రాయల్ ఫొటోగ్రాఫిక్ సొసైటీ, ఫెడరేషన్ ఇంటర్నేషనల్ డే గా ఆర్ట్ ఫొటోగ్రఫీ, ఇమేజ్ కొలీగ్ సొసైటీ–యు.ఎస్.ఏ, ఫొటోగ్రఫి సొసైటీ ఆఫ్ అమెరికా, ఆస్ట్రేలియా ఫొటోగ్రాఫిక్ సొసైటీలతోపాటు భారతదేశంలో ఇండియా ఇంటర్నేషనల్ ఫొటోగ్రాఫిక్ కౌన్సిల్, మరియు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫొటోగ్రఫి సంస్థలు వివిధ హానర్స్తో సత్కరిస్తాయి. అసోసియేటివ్, ఫెలోషిప్ తోపాటు మాస్టర్స్ అవార్డు ప్రకటించి ప్రోత్సహిస్తాయి. ఇవికాక ప్రత్యేకంగా ప్రపంచ ఫొటోగ్రఫి దినోత్సవం సందర్భంగా పోటీలు నిర్వహిస్తూ అనేక సంస్థలు ఫొటోగ్రఫి రంగంలో కొనసాగేవారిని గౌరవించటం ఆనవాయితీగా వస్తోంది. పిక్టోరియల్, కలర్, నేచర్, వైల్డ్, ఫొటో జర్నలిజం, ఫొటోట్రావెల్ అంశాలపై ప్రపంచవ్యాప్తంగా పైసంస్థల సహకారంతో ప్రతి ఏడాది 250 ఫొటోగ్రఫి పోటీలు నిర్వహించటం జరుగుతోంది. బ్రిటిషు రాయల్ ఫొటోగ్రాఫిక్ సొసైటీ అత్యున్నతమైన ఫెలోషిప్ హానర్స్ తో ఫొటో ఆర్టిస్టులను ప్రోత్సహిస్తోంది. భారతదేశం ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో



చూస్తే దేశంలోనే ముందువరుసలో ఉన్నారనే విషయం చెప్పటం ఎంతో గర్వంగా ఉంది. తెలుగురాష్ట్రాలలో ఫొటోగ్రఫి అకాడమీలు ఎంతగానో ప్రోత్సహించటం వల్ల ప్రపంచ ఫొటోగ్రఫీ పోటీలలో పాల్గొనాలనే ఆసక్తితో దేశవ్యాప్తంగా జరిగే ఫొటోగ్రఫీ వర్క్షాపులకు వెళ్ళి నేర్చుకుని ఈరోజు అత్యధికులు ప్రపంచ ఫొటోగ్రఫి పోటీలలో భారతదేశం తెలుగు రాష్ట్రాలనుండే అత్యధికులు పాల్గొని వారి ప్రతిభను నిరూపించుకుంటూ తెలుగు వారి ప్రతిభను ఫొటోగ్రఫి ద్వారా విశ్వవ్యాప్తి చేస్తూ ఈరంగంలో రాణిస్తున్నారు. ఈమధ్యకాలంలో అంతర్జాతీయంగా ఈరంగంలో పేరుప్రఖ్యాతులు పొందినవారి వివరాలు పరిశీలిస్తే...




1. **డాక్టర్ వెంకటరమణ నరేంద్ర** : వృత్తిరీత్యా డాక్టర్ అయినప్పటికి అభిరుచి ఫొటోగ్రఫీ. అందులోను నేచర్, వైల్డ్ లైఫ్ అంటే ప్రాణం. దీంతో గత 16 సంIIగా భారతదేశంలోని వివిధ పర్యావరణ కేంద్రాలు, వన్యమృగాల ప్రదేశాలను సందర్శించి మన జాతీయ జంతువైన బెంగాల్ టైగర్పై దృష్టిపెట్టి మూడుతరాల వాటి జీవనవిధానాన్ని తనకెమెరా లో బంధించారు. వీరి డాక్యుమెంటరీని పరిశీలించిన రాయల్ ఫొటోగ్రఫిక్ సొసైటీ న్యాయనిర్ణేతలు ముగ్ధులై అసోసియేటెషిప్తో అభినందించారు. గతంలో అమెరికా నుండి కార్యకలాపాలు నిర్వహించే ప్రపంచంలో పేరుగాంచిన ఇమేజ్ కొలీగ్ సొసైటీ సంస్థనుండి అత్యున్నతమైన మాస్టర్ పురస్కారాన్ని సాధించారు.



2. **ఈగ రవీంద్ర** : నెల్లూరుకు చెందిన ఈగ రవీంద్ర అమెరికాలోని ఇమేజ్ కొలీగ్ సొసైటీ సంస్థ నుండి మాస్టర్ పురస్కారాన్ని సాధించారు. ప్రొఫెషనల్స్కు ఎంతగానో ఉపయోగపడే ఫొటోగ్రఫిలో నూతన మెలకువలు నేర్పాలని అనేక ఫొటోగ్రఫి వర్క్షాప్లను నిర్వహించి దేశవ్యాప్తంగా ఎంతగానో ప్రోత్సహిస్తున్నారు. గత ఏడాది వియత్నాంలో పర్యటించి అక్కడ ప్రజల జీవన విధానంపై ఓ ప్రత్యేక ఫొటో డాక్యుమెంటరీని చిత్రీకరించి రాష్ట్రంలో పలుచోట్ల ప్రదర్శనలు చేశారు.



3. **చావా సంపత్ కుమార్ :** ఖమ్మంకు చెందిన సంపత్కుమార్, కృషి ఫొటోగ్రఫీ పేరుతో వ్యాపారం నిర్వహిస్తూనే తన అభిరుచిని పిక్టోరియల్పై మళ్ళించి పలు వర్క్షాపులకు హాజరై మెళుకువలను నేర్చుకుని స్వయంకృషితో ఎదిగారు. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలనుండి అవార్డులు పొందటమేగాక యునైటెడ్ స్టేట్ ఫొటోగ్రఫీ అలియెన్స్ నుండి ఎక్సలెన్సీ అవార్డుతోపాటు ఐసిఎస్ సంస్థల నుండి ఫెలోషిప్ సాధించారు. మాస్టర్ పురస్కారం కోసం తాను ఉత్తరప్రదేశ్లో కుంభమేళ, వారణాసిలలో జరిగే పుష్కరమేళాలు



తీసిన ఛాయాచిత్రాలుతో ఫొటోడాక్యుమెంటరీని పంపారు. పలు ఫొటోగ్రఫి పోటీలలో పాల్గొంటూ గుర్తింపు పొందారు.

4. **డాక్టర్ బి.ఎ.ఎన్.నందా** : ఇంజనీరింగ్ పట్టభద్రుడైన నంద గతరెండు దశాబ్దాలుగా ఈరంగంలో కొనసాగుతూ అమెరికాలోని ఇమేజ్ కొలీగ్ సొసైటీ నుండి మాస్టర్స్ పురస్కారం పొందారు. గత ఏడాది ఫ్రాన్స్లోని ఫైన్ ఆర్ట్స్ ఫొటోగ్రఫి జిహెచ్చి యూనివర్సిటీ నుండి డాక్టరేట్ను సాధించి తెలుగు వారి ప్రతిభను నిలబెట్టారు. ఐఐసిసి నుండి ఫెలోషిప్, బంగ్లాదేశ్




ఫొటోగ్రఫి సొసైటీనుండి ఫెలోషిప్ను సాధించారు. అరకు, పాడేరు గిరిజనుల జీవనశైలితోపాటు ఫొటోట్రావెల్, జర్నలిజం అంశాలపై పలు ఫొటోడాక్యుమెంటరీలు చిత్రీకరించారు.

5. **గోలి వెంకట శివకుమార్** : విజయవాడకు చెందిన శివకుమార్ ఈఏడాది ఎంతో ప్రతిష్టాత్మకమైన ఎ.ఎఫ్.ఐ.ఎ.పి అంతర్జాతీయ పురస్కారాన్ని సాధించారు. గతంలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫొటోగ్రఫి నుండి ఎక్సెలెన్సీతోపాటు ఐ.ఐ.పి. సి నుండి అసోసియేట్ అవార్డులు పొందారు. జాతీయ, అంతర్జాతీయంగా



జరిగే ఫొటోగ్రఫి పోటీలలో పాల్గొంటూ నిత్యం ఏదోఒకచోట అవార్డును కైవశం చేసుకోవటం జరుగుతోంది. వర్షాపులకు క్రమంతప్పకుండా హాజరవుతూ పిక్టోరియల్, ఫొటోట్రావెల్ అంశాలలో తనదైనశైలిని ఎంచుకుని ప్రపంచస్థాయి పోటీలలో 256 అవార్డులు, బంగారు పతకాలతోపాటు ప్రపంచ ఫొటోగ్రఫి సంస్థలు అందించే తొమ్మిది పురస్కారాలు సాధించారు.

6. **పి.వి.ఎస్.నాగరాజు** : బాపట్ల జిల్లా ముత్తాయిపాలెంకు చెందిన నాగరాజు 2010లో ఈరంగంలోకి అడుగుపెట్టినప్పటికి ప్రపంచవ్యాప్తంగా జరిగే ఫొటోగ్రఫి పోటీలలో పాల్గొంటూ 150 అవార్డులు సాధించటమేగాక, పలు ఫోటోగ్రఫీ సంస్థలనుండి 12 పురస్కారాలు సాధించారు. పలు ఫొటోగ్రఫిసంస్థలు హానరరీ



అవార్డులతో సత్కరించాయి. వెడ్డింగ్ ఫొటోగ్రఫి చేసుకుంటూనే పిక్టోరియల్ పై అభిరుచితో దేశంలో జరిగే అనేక ఉత్సవాలను డాక్యుమెంటరీలుగా చిత్రీకరించారు. గ్రామీణ జీవన సౌందర్యంపై మంచి అవగాహన కల్గిఉండటమేగాక, మత్స్యకార్మికుల జీవనశైలిని, రాష్ట్రంలో జరిగే పండుగలను క్రమం తప్పకుండా కవర్చేస్తూ తన ప్రతిభను నిరూపించుకుంటున్నారు.

7. **కొండపల్లి నరేష్ :** కాకినాడకు చెందిన నరేష్ 1997లో ఈరంగంలో ప్రవేశించి కోరమాండల్, కాకినాడ సీ పోర్టు,పలుపవర్ప్లాంట్స్కి ఇండస్ట్రియల్ ఫొటోగ్రాఫర్గా



పనిచేస్తూనే పిక్టోరియల్పై దృష్టిమళ్ళించి అరకు, ఒరిస్సా గిరిజనులపైవారి జీవన విదానంపై ఫోటోడాక్యుమెంటరీలు తీశారు. అమెరికాలోని ఇమేజ్ కొలీగ్ సొసైటీనుండి ఫెలోషిప్తో పాటు



ఎ.యు.ఎస్.పి.ఎ పురస్కారాన్ని పొందారు. 2015లో రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీలలో ప్రపంచ ఫొటోగ్రఫి దినోత్సవ వేడుకలలో అవార్డుని స్వీకరించారు. ప్రతీసీజనులో పాడేరు, అరకు, జైపూర్, కోరాపుట్ ప్రాంతాల్లో పర్యటించి ఫోటో డాక్యుమెంటరీలు చేస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు.

8. **దామరచర్ల శంకరరావు:** గుంటూరు రూరల్ మండలం లాలాపురం గ్రామానికి చెందిన శంకరరావు 1992 సంవత్సరంలో ఫొటోగ్రఫి రంగంలోకి అడుగుపెట్టారు. అంచెలంచెలుగా ఎదుగుతూ తన తోటివార్ని కూడా ఈరంగంలో స్థిరపడేందుకు ఎంతగానో కృషిచేశారు. గుంటూరు కేంద్రంగా పనిచేస్తున్న పొట్వా సంస్థకి కార్యదర్శిగా పనిచేస్తున్నారు. గడచిన దశాబ్దం కాలంగా ఆర్ట్ ఫోటోగ్రఫిపై దృష్టి మళ్ళించి జాతీయస్థాయిలో జరుగుతున్న పలువర్క్షాపులకు హాజరయ్యారు. ఒరిస్సా ఛత్తీస్గఢ్



రాష్ట్రాలలో పలుమార్లు పర్యటించి ల్యాండ్ స్కేప్, గిరిజనుల జీవనశైలిపై చిత్రీకరించి ఈ ఏడాది అమెరికాలోని ఇమేజ్ కొలీగ్ సొసైటీ నుండి అసోసియేటివ్ హానర్ను పొందారు.

9. **ఆర్.సీతారాయ్య** : చినగంజాంకు చెందిన సీతారామయ్య గతరెండు దశాబ్దాలుగా ఈరంగంలో కొనసాగుతూ అంచెలంచెలుగా తనప్రతిభను అంతర్జాతీయ వేదికలపై నిరూపించుకుంటున్నారు. ముఖ్యంగా స్థానిక మత్స్యకార్మికులు, సహజ పద్ధతిలో ఉప్పు తయారుచేసే కార్మికుల జీవనవిధానంపై పలు డాక్యుమెంటరీలు తీశారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిఏడాది నిర్వహించే ప్రపంచ ఫోటోగ్రఫి డే సందర్భంగా ఫోటోగ్రఫి పోటీలలో పాల్గొని క్రమం తప్పకుండా



అవార్డులు కైవశం చేసుకున్నారు. కేరళ రాష్ట్రంలో వ్యవసాయ ప్రారంభంలో జరుపుకునే పంటపొలాల్లో ఎడ్లపందేలు, దేశంలో పలు పర్యాటక ప్రదేశాలపై ఫోటోలు తీశారు. ఇమేజ్ కొలీగ్ సొసైటీ నుండి ఫెలోషిప్ సాధించారు. యునైటెడ్ స్టేట్స్ ఫోటోగ్రఫి ఎలయెన్స్ నుండి అసోసియేట్ అప్లను సాధించారు.

10. **మేకా సతీష్ రెడ్డి :** సత్తుపల్లికి చెందిన సతీష్ రెడ్డి వృత్తిరీత్యా వ్యాపార రంగంలో స్థిరపడ్డప్పటికీ ఆర్ట్ఫోటోగ్రఫీపై తన



దృష్టిని మళ్లించి రాణిస్తున్నారు. ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్లోని పలు గిరిజన తండాలు, కోరాపుట్ ప్రాంతంలో నివాసం ఉండే బోండా గిరిజనులపై తన ఫోటోగ్రఫి ద్వారా అమెరికాలోని ఇమేజ్ కొలీగ్ సొసైటీనుండి ఫెలోషిప్ను సాధించారు.

11. **దబ్బకూటి శ్రీనివాసరావు:** నిజాంపట్నంకు చెందిన శ్రీనివాసరావు వెడ్డింగ్



ఫొటోగ్రఫిలో కొనసాగుతూనే ఆర్ట్ఫొటోగ్రఫీపై ఆకర్షితులై పలు వర్క్షాపులకు హాజరై మెళుకువలను నేర్చుకున్నారు. మారుమూల ప్రాంతాల్లో కొండకోనల్లో జీవనం కొనసాగే కొండపుత్రులపై వారు సీజన్లవారీగా జరుపుకునే



పండుగలు, వారి జీవనశైలిని చిత్రీకరించారు. ఈ ఏడాది రెండు భిన్నమైన అంశాలతో కూడిన ఫొటోడాక్యుమెంటరీలు సమర్పించి అమెరికాలోని ఇమేజ్ కొలీగ్ సొసైటీనుండి అసోసియేటిషిప్, అలాగే యునైటెడ్ ఫొటోగ్రాఫర్ ఎలియెన్స్ సంస్థనుండి మరో అసోసియేటెప్ పురస్కారాలు సాధించారు.

12. **రావూరి విజ్ఞాన్ శర్మ :** కనిగిరికి చెందిన విజ్ఞానశర్మ 1979లో జె.ఎన్.టి.యు లో డిప్లమో ఫొటోగ్రఫి నేర్చుకుని అలహాబాద్ ఫొటోగ్రఫి కళాశాలలో సీనియర్ ఫొటోగ్రాఫర్గా పనిచేశారు. దశాబ్దం కాలంపాటు రూట్స్ సెట్ కళాశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేశారు. 1990లో కనిగిరి కెమెరాక్షలు ప్రారంభించి పలుప్రదర్శనలు చేశారు. అకాడమిలో ఇసి మెంబర్గాను, కోశాధికారిగా గడచిన 6 సం॥లు పనిచేశారు. గ్రామీణ జీవనవైవిధ్యం అంశంపై గత రెండు దశాబ్దాలకాలంలో తీసిన ఛాయాచిత్రాలకుగాను అసోసియేటివ్ పురస్కారాన్ని బ్రిటిషు రాయల్ ఫొటోగ్రఫిక్ సొసైటీ నుండి పొందారు. ఇ.సి.ఎస్ సంస్థ నుండి ఫెలోషిప్, ఐ.ఐ.పి.సి సంస్థ నుండి ఫెలోషిప్పు అందుకున్నారు. సింగపూర్ ఫొటోగ్రఫి సొసైటీనుండి అసోసియేట్ పాటు పలు గౌరవపురస్కారాలు అందుకున్నారు. పలు జాతీయ, అంతర్జాతీయ ఫొటోగ్రఫీ పోటీలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించి



ఈరంగంలో రాణించేందుకు ఎంతో మంది ఔత్సాహికులను ప్రోత్సహించారు.

13. **జి.సునీల్ కుమార్ :** దశాబ్దంన్నర క్రితం ఫొటోగ్రఫి రంగంలో ప్రవేశించిన సునీల్



కుమార్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఫొటోగ్రాఫర్గా పనిచేస్తున్నారు. పిక్టోరియల్స్ తన దృష్టిని మళ్ళించి వెసులుబాటు సమయంలో ఋతువులకు అనుగుణంగా పలుమార్లు ఆంధ్రప్రదేశ్లోని అరకు, పాడేరు, ఏజన్సీప్రాంతాలు, ఒరిస్సా, ఛత్తీస్గడ్ రాష్ట్రాలలోని మారుమూల ప్రాంతాల్లో నివాసం ఉండే గిరిజనుల జీవనశైలిపై పలు డాక్యుమెంటరీలు రూపొంది ప్రపంచ ఫొటోగ్రఫి పోటీలలో పలు అవార్డులు సంపాదించారు. ఆస్ట్రేలియా, సింగపూర్ దేశాలలోని సొసైటీలలో అసోసియేటిపురస్కారాలు సాధించారు. ఐ.సి.ఎస్ సంస్థ నుండి మాస్టర్ పురస్కారాన్ని 2020లో సాధించారు. భారతీయం గ్రామీణ జీవనసౌందర్యం, గిరిజనుల జీవన పోరాటం విదానంపై డాక్యుమెంటరీ విభాగంలో బ్రిటిషు రాయల్ పొటోగ్రాఫిక్ సొసైటీనుండి అసోసియేటివ్ పురస్కారాన్ని ఈఏడాది సాధించారు.

★★★

# యువత తెలుసుకో



## మిమ్మల్ని మీరు నమ్మండి

మీ మీద మీకు నమ్మకం వున్నంత వరకు, ఏ వ్యక్తి గాని, ఏ ప్రదేశం గాని మిమ్మల్ని ప్రభావితం చేయలేవు. ముందు మిమ్మల్ని మీరు నమ్మండి. మీ మీద మీకు నమ్మకం లేనపుడు, మీ చుట్టువున్న పరిస్థితులను మీరే సృష్టించుకుని, నిరాశ, నిస్పృహలతో ఇతరులను నిందిస్తూ శక్తిని కోల్పోయి నిర్జీవులౌతారు.

మీ పట్ల మీ జీవితం పట్ల మీ నమ్మకాలే వాస్తవాలవుతాయి. మీ పట్ల మీ గతాన్ని క్షమించండి, వర్తమానాన్ని నమ్మండి. మీకు మీరుగా ఒక పరిమితమైన, సంకుచితమైన భావనను కల్పించుకుని దానికి బంధీ అవుతున్నారు. ఆ బంధనాలు తెంచుకుని బయటకు రండి. మీకు మీరే మీలో వున్న శక్తిని గ్రహించలేక పోతున్నారు.

కోరినదానిని సాధించే శక్తి అందరిలో వుంటుంది. భగవంతుడు ఆ శక్తిని అందరికి సమానంగానే ఇచ్చాడు. కాకపోతే మానవుడు ఎక్కడ తన మాట వినడో అని ఆ శక్తిని ఒకచోట దాచేద్దాం అనుకున్నాడు.

సముద్రంలోనైనా, లోయలలోనైన, అరణ్యంలోనైనా, ఎత్తైన పర్వతాల పయనయినా, ఎక్కడ దాచినా ఆ శక్తిని మానవుడు ఇట్టే కనిపెట్టెయ్యగలడు. అందుకనే దానిని అతని గుండెలలోనే దాస్తే దానిని కనుగొనలేడని, అతని గుండెల్లో ఆశక్తిని దాచాడు. అందుకునే మనిషి తనలోవున్న శక్తిని గుర్తించలేక ఎక్కడెక్కడో తిరుగుతాడు, ఎవరెవరికో బానిస అవుతున్నాడు.

తనను తాను తెలుసుకోలేని వ్యక్తి, శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంత ముందడుగు వేసినా నిరర్ధకమే. శాస్త్ర సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులను స్వాగతించిన దేశాలు అతివేగంగా పతనమౌతున్నాయి.

న్యూటన్, ఎడిసన్, గెలీలియో మొదలైన శాస్త్రవేత్తలు తమ బుద్ధి బలాన్ని మానవ అభివృద్ధి వైపు వినియోగించి ఉంటే ప్రపంచ అభివృద్ధి మరో దిశవైపు పయనించి వుండేది.

సర్వశక్తులు, జ్ఞానం, స్వేచ్ఛ, పవిత్రత అన్నీ నీలోనే వున్నాయి. వాటిని నీవు వ్యక్తపరచట మొక్కటే నీవు చేయవలసినది. నీ శక్తి మూలాలను తెలుసుకున్నప్పుడు మన పరిమితులనుండి, రాగద్వేషాలనుండి స్వతంత్రులమవుతారు.

ఒక పులి పిల్ల తప్పిపోయి గొర్రెల మందలో కలిసి కొన్నాళ్ళు గడిపింది. తను పులిననే విషయం మరచిపోయి, తనుకూడా గొర్రె అనుకుంటూ గడ్డితింటూ బ్రతకసాగింది. ఒక క్రొత్త పులి ఒకరోజు మందలోని పులిని చూచి, "నీవు పులివి, ఎందుకు గడ్డి తింటున్నావు" అని చెరువుగట్టుకు తీసుకు వెళ్ళి నీటిలో దాని ప్రతిబింబాన్ని చూపించింది. తన అసలు స్వరూపాన్ని చూడగానే తను గొర్రెకాదన్న వాస్తవాన్ని గ్రహించి, నాటి నుండి పులిగా తిరగసాగింది. కాబట్టి మీరుకూడా మీ నిజ రూపాన్ని తెలుసుకుని మీ శక్తిని గ్రహించండి. దేనినైతే మనం విశ్వసిస్తామో ఆ నమ్మకమే మన ఆలోచన, ఆ భావనే మన వ్యక్తిత్వంపై ప్రభావం చూపిస్తుంది.

ప్రతి వ్యక్తికి ఆత్మ విశ్వాసం అవసరం. ఆత్మ విశ్వాసం అంటే అహంకారం కాదు. అహంకారం అజ్ఞానం వల్ల ఏర్పడుతుంది. ఆత్మ విశ్వాసం వల్ల అతనిలో దాగిన శక్తి బయటకు వస్తుంది. కొంతమంది ఆత్మన్యూనతా భావంతో బాధపడుతుంటారు. ఓటమి మనస్తత్వం వారిని వదలదు, నిరాశా నిస్పృహలతో పరితపిస్తుంటారు. వీరు బాహ్యంగానే కాకుండా మానసికంగా కూడా మారాలి. వీరిలో ఆత్మ విశ్వాసం పెంపొం చాలి. మనస్సు లోతుల్లో వేళ్ళూనిన

# యువత తెలుసుకో



తమ వ్యక్తిత్వాన్ని గురించి వారి ఆలోచనలు మారాలి.

మనకు తెలిసినా, తెలియకపోయినా మనగురించి మనం ఒక చిత్రం (image) ఏర్పరుచుకుని అందులో చిక్కుకుపోతాం. దీనికి కారణం చిన్ననాటి నుండి మనకు ఏర్పడిన నమ్మకాలు, మన అనుభవాలు తదితర (పలికి) ములు. మనం ఎటువంటి వ్యక్తి అని మనస్సులో చిత్రించు కుంటామో దానికి అనుగుణంగా వ్యవహరిస్తాం. ఎప్పుడైతే మన అనుభవం ఆధారంగా మనం ముందుకెళతామో అది కేవలం సాధారణ విషయాలకే పరిమితమౌతుంది. జీవితంలో మనం సాధించాలనుకున్న దానికి, ప్రస్తుతం మనం ఏర్పరుచుకున్న చిత్రానికి సంబంధం వుండదు. చాలా అంతరం కూడా వుంటుంది. ఈ అంతరాన్ని చూసి భయపడితే మళ్ళీ యధాస్థితిలోనే వుంటాము. ధైర్యంగా ముందుకడుగు వేసి మన దృక్పధాన్ని మార్చుకో గలిగితే గెలుపు నీదే దీనికి నీమీద నీకు పరిపూర్ణమైన నమ్మకం కావాలి.

మనస్సు దేనిని వాస్తవమని గాఢంగా నమ్ముతుందో దాని ప్రభావం వ్యక్తి నడవడిక మీద వుంటుంది. అందువల్ల మనల్ని మనం సంపూర్ణంగా నమ్మినప్పుడే సంపూర్ణమైన ఫలితాలు పొందగలుగుతాము.

ఉద్ధరేదాత్మ నాత్మానం – అంటే ఎవరిని వారే ఉద్ధరించుకోవాలి. మన జీవితాన్ని మలచే స్ఫూర్తి ప్రదాతలు ఎవరూ వుండరు. మిమ్మల్ని మీరే సంస్కరించుకోవాలి. మనలోని లోపాలను అంగీకరిస్తూనే మార్పుపట్ల మొగ్గు చూపాలి. మనం ఏ దశలో వున్నామో, మార్పు ఎంత అవసరమో ఓ అంచనాకు వచ్చి, మిమ్మల్ని మీరు గౌరవిస్తూ, విశ్వాసంలోకి తీసు కుంటూవుంటే ఆత్మ విశ్వాసం పెరుగుతుంది.

భయాల్ని పారదోలే సత్తా, వైఫల్యాల్ని తట్టుకునే శక్తి ఆత్మ విశ్వాసాని కుంది. ఆత్మ విశ్వాసం ఉన్న వ్యక్తులకు తమ ఆలోచనల పట్లా, శక్తియుక్తుల పట్ల, స్వప్నాల పట్ల అపారమైన నమ్మకం ఉంటుంది. మీ విజయానికి మూలకారణం ఆత్మ విశ్వాసం అని గ్రహించండి.

ఆత్మవిశ్వాసం మనకు ఆత్మగౌరవాన్ని, మన సంస్కృతీ వారసత్వాలపట్ల గర్వాన్ని ఇస్తాయి, వినయం, ప్రేమలతో కలసిన విశ్వాసం దైవభక్తి అవుతుంది.

దేవుడ్ని నమ్మనివాడు నాస్తికుడంటారు. కాని నేను తనని తాను నమ్మని వాడే నాస్తికుడంటాను. ప్రతి చిన్న దానికి భగవంతుని ప్రార్థించి మిమ్మల్ని మీరు బలహీనులుగా చేసుకోవద్దు. మీకు మీరే సహాయం చేసుకోండి.

అంగవికలుడు అంటే కాళ్ళు చేతులు లేని వాడుకాదు, సంకల్పం లేనివాడు. తనమీద తనకు నమ్మకం లేనివాడు నిజమైన మానసిక వికలాంగుడు. బాధ్యతల నుండి తప్పించుకుని పారిపోయేవాడు, ఇతరులమీద ఆధారపడేవాడు కూడా వికలాంగుడే.

★★★



మన
కథా
నాయకులు

# మహా కవుల మానస పుత్రులు

## బారిష్టరు పార్వతీశం



ఏ ఊరు పోతావో చెప్పకుండా టిక్కట్లు ఎలా ఇస్తారని తోటి ప్రయాణీకుడు ఒకరు గట్టిగా చెప్పటంతో, “చెన్నా పట్టణం వెళ్ళాలి” అని చెపుతాడు.

తీరా రైలు ఎక్కేటప్పుడు గూడా ఎవరిని అడగకుండా వేరే రైలు ఎక్కుతాడు . అది చూసి స్టేషన్ మాస్టరు రైలు దిగమంటే దిగనని మొండి చేస్తాడు. చివరకు నచ్చ చెప్పడంతో రైలు దిగి వేరే చెన్న పట్టణం రైలు ఎక్కుతాడు. రైలు ఎక్కి సామాన్లు కింద పెట్టుకుంటుంటే రైలు కదలడంతో, ఒక్కసారిగా ఎదురుగా వున్న ఆవిడ మీద పడి, ఆవిడ చేత తిట్లు తింటాడు. అతని వాలకం, వేలాడు తున్న సామాన్లు చూసి పెట్టెలోని అందరూ ఒకటే నవ్వడం మొదలుపెట్టారు.

ఎగ్మూర్ స్టేషన్లో రైలు ఆగటంతో, అదంతా చెన్నాపట్నంలోని భాగమే అని తెలుసుకుని ఆశ్చర్యపోతాడు. రైలు చెన్న పట్నంలోని చాలా స్టేషన్లలో ఆగడంతో ఇంత పెద్ద నగరంలో బంధువులు, స్నేహితులు ఒకరినొకరు చూసుకోవాలన్న ,ఉద్యోగాలకు ఆఫీసులకు వెళ్ళాలన్న రాకపోకలకె వీల్;వీళ్ళ జీతము, జీవితము సగం సరిపోతుంది కదా అని వాపోతాడ. నిజమే కదా నేడు మహానగరాలలో నివసిస్తున్న వాళ్ళ పరిస్థితి ఆనాడే శాస్త్రి గారు ఉహించి రాసారు.

రైలులో తటిప్రయాణికుడిడు పలకరిస్తూ, మాటల్లో పార్వతీశాన్ని ఇంగ్లాడు వెళుతున్నారా? అని అడగ్గా ఆశ్చర్యపోతాడు. తాను ఇంగ్లాండు వెళుతున్నట్లు ఎలా కనిపెట్టారు అని అడగ్గా, "ఏమండి, మీ ఇనప్పెట్ట చూసే పల్లెటూరి వాడవనీ, ఎప్పుడు దూర ప్రయాణాలు చెయ్య లేదని, పెట్టెలోకి ఇంకొకరిని రావద్దనటం చూస్తే ఎప్పుడు సెకండు క్లాసు



ఎక్కలేదని, పైపెచ్చు నీ క్రాఫింగ్ చూస్తే పాడవాటి జుట్టును కత్తిరించినట్లు కనపడుతోంది. కొలంబో దాకాఅయితే జుట్టు తీయాల్సిన అవసరం లేదు.

ఇంగ్లాండకు వెళుతున్నావు కాబట్టి కోట్లు తీశావని ఇష్ట అర్థమౌతుంది “ అంటాడు. ఈయనెవరో తన గుట్టంత కని పెట్టేశాడు. ఇంటికి తన గురించి ఉత్తరం రాస్తాడేమో అనే భయంతో అతనితొ స్నేహం చేస్తాడు . అతను కూడా ఇంగ్లాండు దేశంలో చదువుకున్నాడు అని తెలిసి అతని సలహాలు తీసుకుంటాడు. అతను పార్వతీశాన్ని చిన్న పిల్ల వాళ్లలా చూడటంతో చిన్న బుచ్చుకుంటాడు. మార్గ మద్యంలో అతను దిగి పోవటంలో పార్వతీశం కాస్త స్థిమిత పడతాడు, తన విషయం ఇంటి దాక వెళ్ళనందుకు .

మర్నాడు సాయంత్రనికి టుటికోరిన్ చేరుకుంటుంది రైలు . రైలులోనే కాలకృత్యాలు పూర్తి చేసి , మార్గ మధ్యంలో అమ్మ వచ్చిన ఫలహారాలతో కడుపు నింపుకుంటాడు పార్వతీశం .

టుటికోరిన్ లో ఆగగానే, కొలంబో వెళ్ళే వాళ్ళు తమ సామాన్లు చూపించమని అక్కడి స్టేషన్ మాస్టారు అడుగుతాడు. “మీరు కొలంబో ఎందుకు వెళుతున్నారు?”. అని ప్రశ్నిస్తే , ఇంగ్లాండు వెళ్ళే సంగతి చెపితే కొంపలంటు కుంటాయని మౌనంగా నిలబడతాడు.

సమాధానం చెప్పకపోయినా పరవాలేదు సామాను చూపించమంటాడు. ఎందుకని అడిగితే”, “పన్ను విధించే వస్తువు లేమన్నా తీసుకెళ్తున్నారేమో చూడాలి” అంటాడు స్తతిఒను

మన
కథా
నాయకులు

# మహా కవుల మానస పుత్రులు

మాష్టారు

సామాను తీసుకొచ్చే కూలి వాడు, అతని చేతిలో అర్ధరూపాయి పెడితే వదిలేస్తాడు, లేక పోతేచాలా సమయం పడుతుంది, ఈ లోపు కొలంబో వెళ్ళే స్టీమరు తప్పిపోతుంది అని చెప్పటంతో, అతని చేతిలో అర్ధరూపాయి పెట్టి బయటపడతాడు

ఆ రోజుల్లో కూడా కస్టమ్స్ వాళ్ళు లంచాలకు ఎలా అలవాటు పడ్డారో చెప్పకనే చెప్పారు శాస్త్రిగారుఈ ఉదంతం తొ .

అక్కడినుంచి ఓ చిన్న మర బోటులో సముద్రంలో ఉన్న స్టీమరు చేరుకుంటాడు. స్టీమరు లోపల పెద్దరాజభవనం వుండటంతో ఆశ్చర్య పోవటం పార్వతీశం వంతవుతుంది. స్టేమరుఒ ఎవరికి వాళ్లకు వేరు వేరు గదులు, మంచాలు, పరుపులు సకల సౌకర్యాలు ఉన్నాయి. ఇవన్నీ ఒక పడవలో ఎలా ఏర్పాటు చేశారో అని ఆలోచనలో పడతాడు.

స్టీమరు బయలు దేరిన కాసేపటికి, ఒక గంట మోగితే, ఏమిటా అని వాకాబు చేయగా భోజనానికి పిలుస్తు న్నారని తోటి ప్రయాణీకుడు చెప్పగా, ఆనందంతో భోజన హాలుకు నడుస్తాడు. అక్కడ ఏర్పాట్లు, బల్ల మీద కత్తులు కటార్లు చూసి ఆశ్చర్యపోతాడు. అవి ఎందుకో అని అక్కడ వున్న బంట్రోతును అడిగితే వెక్కిరిస్తారని తెలివిగా పక్క వాడిని అడిగి తెలుసుకుంటాడు.

వడ్డించిన రొట్టెను చెంచాలతో తినే ప్రయత్నం చేస్తే అదికాస్తా ఎగిరి వేరే వాళ్ళ కంచంలో పడుతుంది . అందరుం గొల్లున నవ్వుతారు. చేసేదేమిలేక సిగ్గుతో తల వంచుకుని చేతులతోనే రొట్టె ముక్కను వెన్నెలో అద్దుకుని తినటం ప్రారంభిస్తాడు . ఓ రెండు ముక్కలు తినగానే కడుపులో తిప్పి వాంతి రాగా నోటికి చెయ్యి అడ్డం పెట్టుకుని గుమ్మం కేసి పరుగెడతాడు. ఒక బంట్రోతు అతన్ని ఒక గదిలోకి తీసుకెళ్ళి అక్కడ వాంతి చేసుకోమంటాడు. రెండు రోజులుగా తిండి లేక పోవటంతో, పెద్ద వాంతి అవ్వటంతో కళ్ళు తిరుగుతూ. వుండటంతో, అక్కడేవున్న మంచమీద పదిపోతాడు . తీర నిద్ర లేచే సరికి స్టీమరు కొలంబో చేరుకోవటంతొ అందరికన్నా ఆఖరున చిన్నగా దిగుతాడు.

సామాను తీసుకుని, అక్కడ బస చెయ్యటానికి ఒక సత్రంలో దిగుతాడు. లండనికి ఏస్టీమరు ఎక్కి వెళ్ళాలో వాకాబు చెయ్య టానికి రోడ్డు మీద పడతాడు. రోడ్డు మీద ఎవ్వరికి తెలుగు రాకపోవటం, ఇంగ్లీషు మన పార్వతీశానికి సరిగా రాకపోవటంతో, పార్వతీసాన్ని అందరూ బిచ్చగాడు గా భావించి, చిల్లర లేదంటు వెళ్ళగొడతారు . చివరకు ఓపెద్ద మనిషిని గట్టిగా పట్టుకుని, లండన్కు వెళ్ళేస్టీమరుకు టిక్కెట్లు ఎక్కడ దొరుకుతాయని అడుగగా, థామస్ కుక్ అండ్ సన్స్కు దగ్గరకు వెళ్ళమని చెపుతాడు.

థామస్ కుక్ ఆఫీసు చేరుకోగానే బంట్రోతు విషయం ఏమిటని అడిగితే మనవాడు సమాధానం చెప్పడు. ఇంట్లో చెప్పకుండా వచ్చాడు కదా? అందరి మీద అనుమానమే. ఎవరన్నా తన విషయం ఇంటికి మోస్తారేమోనని వాడి చేతిలో అర్ధ రూపాయి పెట్టి లోపలికెళ్ళాడు. అక్కడ ఒక , లండనుకు టికెట్ కావాలంటాడు. వారం దాకా లండన్ కు స్టీమర్లు లేవంటాడు .అమ్మో వారం రోజులా, ఇలోపు ఇంట్లో తెలిసి తనని తీసుకెళ్తారేమోనని, ఎలాగైనా చూడమని ప్రాధేయపడతాడు. మార్సెల్సు వెళ్ళే ఫ్రెంచి స్టీమరులో మార్సెల్సు వెళ్ళి అక్కడ నుండి రైలులో లండన్ వెళ్ళవచ్చు అవి టిక్కెట్టు ఇస్తాడు. తన దగ్గరున్న డబ్బు మొత్తం వాళ్ళకిచ్చి చెక్కు రూపంలో తీసుకుని, ఒక యాభై రూపాయలు జేబులు ఉంచుకుని లండనకు అదే మార్సెల్సుకు బయలు దేరతాడు. ఎటూ లండన్ చేరుకుంటున్నాము కదా అని ధైర్యంగా తండ్రి, గారికి విషయం మొత్తం వివరిస్తూ ఉత్తరం రాస్తాడు.

(ఇంకా ఉంది )

# AI న్యూస్ యాంకర్

పి. దేవకాంత్



ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) సర్వాంతర్యామిగా మారింది. అన్ని రంగాల్లోకి దూసుకువస్తోంది. మనుషులు చేయాల్సిన పనులన్నీ.. చక్కబెట్టేస్తోంది ఇటీవల ఒడిషాలోని ఒక ప్రైవేట్ న్యూస్ ఛానెల్ తన AI- పవర్డ్ వర్చువల్ న్యూస్ యాంకర్, లిసాను పరిచయం చేసింది. లిసా, కంప్యూటర్‌లో రూపొందించిన మోడల్. ఒడిశా సంప్రదాయ చేనేత చీరను ధరించి అచ్చు మహిళల్లా వార్తలు చదవగలదు .AI న్యూస్ యాంకర్ OTV నెట్‌వర్క్ యొక్క టెలివిజన్ ,డిజిటల్ ప్లాట్ ఫారమ్‌లలో ఒరియా ,ఇంగ్లీష్ రెండింటిలో వార్తలను అందించడానికి ప్రోగ్రామ్ చేయబడింది, అని కంపెనీ పేర్కొంది.

లిసా బహుళ భాషలు మాట్లాడగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఆమె ప్రాథమిక దృష్టి ఒరియా ,ఆంగ్లంలో వార్తలను అందించడంపైనే ఉంది. ఒరియా టెలివిజన్ జర్నలిజంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ఏకీకృతం చేయడంలో లిసా రాక ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది.

కంపెనీ విడుదల చేసిన ఒక ప్రకటన ప్రకారం, భవిష్యత్తులో ఒరియాలో లిసా నైపుణ్యాన్ని పెంచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ మరియు ఇతర ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో లిసాను కనుగొనవచ్చు .

AI వార్తా వ్యాఖ్యాతలు కంప్యూటర్-సృష్టించిన నమూనాలు. ఇవి సహజ భాషా ప్రాసెసింగ్ మరియు లోతైన అభ్యాసాన్ని వాస్తవిక ప్రసంగం ,ముఖ కవళికలను రూపొందించడానికి ఉపయోగించుకుంటాయి. ఈ రాబోట్లు ఎక్కువ స్థాయి ఖచ్చితత్వం మరియు భావోద్వేగ ప్రభావంతో వార్తా కథనాలను అందించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటారు.

కొంతమంది AI న్యూస్ యాంకర్లు ముఖ ముఖి లో ప్రశ్నలకు కూడా ప్రతిస్పందించగలరు. AI వార్తా యాంకర్లు బ్రేకింగ్ న్యూస్‌ల రౌండ్-ది-క్లాక్ కవరేజీని అందించడం మరియు వ్యక్తిగత వీక్షకుల కోసం వార్తా కథనాలను వ్యక్తిగతీకరించడం ద్వారా వార్తల పంపిణీలో విప్లవాత్మక మార్పులు చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంటారని నిపుణులు భావిస్తున్నారు. అయినప్పటికీ, తప్పుడు సమాచారం లేదా ప్రచారాన్ని వ్యాప్తి చేయడానికి AI వార్తా యాంకర్లు ఉపయోగించబడే అవకాశం గురించి ఆందోళనలు ఉన్నాయి.

తాజాగా కంపెనీల ఉద్యోగ నియామక ప్రక్రియలోనూ ఆధిపత్యం చెలాయించేందుకు సిద్ధమయ్యింది. అమెరికాకు చెందిన 'రెజ్యూమ్ బిల్డర్' అనే వెబ్సైట్ నిర్వహించిన సర్వేలో ఈ

# AI న్యూస్ యాంకర్

విషయం వెల్లడైంది. వచ్చే ఏడాది ప్రపంచవ్యాప్తంగా 43 శాతం కంపెనీలు 'ఏఐ' ఇంటర్వ్యూల ద్వారా ఉద్యోగాలను భర్తీ చేయాలనుకుంటున్నాయని నివేదిక పేర్కొంది. ప్రస్తుతం 10 శాతం కంపెనీలు ఎంపికల్లో ఏఐను ఉపయోగిస్తున్నట్లు తెలిపింది. అలాగే 15 శాతం కంపెనీలు పూర్తిగా ఏఐపైనే ఆధారపడి ఇంటర్వ్యూలు చేయాలనుకుంటున్నాయని వెల్లడించింది. దాదాపు మూడింట రెండు వంతుల కంపెనీలు.. ఏఐ ఇంటర్వ్యూల వల్ల నియామక సామర్థ్యం మెరుగుపడుతుందని బలంగా విశ్వసిస్తున్నాయి. అయితే కొన్ని కంపెనీలు మాత్రం కృత్రిమ మేధకు పూర్తిగా పగ్గాలు అప్పగించేందుకు సిద్ధంగా లేవు, ఏఐ కంటే అధునాతన అప్లికెంట్ ట్రాకింగ్ సిస్టమ్లు అభ్యర్థుల ఎంపికలో మరింత మెరుగ్గా పని చేస్తాయని అభిప్రాయపడ్డాయి. అలాగే హెచర్ ఉద్యోగులు కూడా రోడ్డున పడే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తమవుతోంది.

ఇటువంటి టెక్నాలజీ తో లేనిది ఉన్నట్టుగా సృష్టించి, భ్రమించేలా చేసే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత డీప్ ఫేక్ స్కామ్స్ కొత్తగా వెలుగు చూస్తు న్నాయి. స్కామర్లు ఈ ఆధునిక టెక్నాలజీని ఉప యోగించి మోసాలకు పాల్పడుతున్నారు. ఏఐ ఆధారిత ఫోన్ వీడియో కాల్ మోసాలు అవతలివారిని ఒప్పించేవిగా, నమ్మించేవిగా ఉండవచ్చు. నేరగాళ్లు బాధితులను యాదృచ్ఛికంగా ఎంచుకుంటారు. మన సోషల్ మీడియా ప్రొఫైల్ ఇందుకు ఉపయోగ పడుతుంది. ఆ తర్వాత స్కామర్లు బాధి తులతో సోషల్ నెట్వర్క్ తో కమ్యూని కేట్ చేయడం ప్రారంభిస్తారు.

స్కామర్ మనకు తెలిసిన వ్యక్తిలా నటిస్తాడు. తప్పుడు కథనాలను పునరావృతం చేయడం ద్వారా (ఏఐ ఆధారిత డీప్ ఫేక్ లను ఉపయోగిం చడం) బాధితులను పెద్ద మొత్తంలో డబ్బును ట్రాన్స్ఫర్ చేసేలా ఒప్పించడం, లేదా తియ్యగా మాట్లాడుతూ ఆర్థిక సహాయాన్ని అభ్యర్థించడం. వంటి మోసాలకు పాల్పడతారు.

వాళ్ళనుంచి మనకు లైవ్ వీడియో కాల్ వస్తుంది. ఆ వీడియోలో మనకు బాగా తెలిసిన సన్నిహిత వ్యక్తే ఉంటారు. 'మా ఇంట్లో దొంగ తనం జరిగింది. నా దగ్గర అవసరానికి డబ్బేమీ లేదు. సహాయం చెయ్ ప్లీజ్ అని అడుగుతారు. లేదంటే.. సడెన్గా జబ్బు పడ్డాను, అత్యవసర పరిస్థితుల కోసం నాకు డబ్బు కావాలి ఆయాక్సి డెంట్ అయ్యింది, డబ్బు కావాలి' అని అంటారు. ఆ సమయంలో 'అయ్యో, మనకు తెలిసిన వారికే, ఎంతటి కష్టం వచ్చింది అను కుంటాం. డబ్బు సాయానికి ఆన్లైన్ బదిలీలు చేస్తాం. తర్వాత కానీ, జరిగిన నష్టం అర్థం కాదు .

డీప్ ఫేక్ లను (వీడియోలు, ఫేక్వర్చువల్ ఐడెంటిటీలు) రూపొందించడంలో ఏఐ సహాయపడుతుంది. ఇది చాలా వాస్తవికంగా కనిపిస్తుంది. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడానికీ, అసలు వ్యక్తుల్లా నటించడానికీ ఉపయోగపడుతుంది.

మోడర్న్ స్టైల్ లో వాయిస్ ఫిషింగ్ దాడులను నిర్వహించడానికి సైబర్ నేరస్తులు సోషల్ మీడియా అకౌంట్లనుంచి మన ఆడియోలను క్లోన్ చేయవచ్చు. (ఎమర్జెన్సీ సాకుతో డబ్బును బదిలీ చేయడానికి బాధితుల్లా నటించవచ్చు)

ఏఐ టెక్నిక్స్ ఉపయోగించి సైబర్ నేరస్తులు మీ ఇమెయిల్ను పోలినటువంటి మెయిల్స్ క్రియేట్ చేయవచ్చు.

ఇప్పటికే ఉన్న ఆన్లైన్ సేఫ్టీని తప్పించి హైటెక్ మాల్వేరు రూపొందించడానికి ఏఐ ఉపయోగపడుతుంది.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నడిచే డిజిటల్ ల్యాండ్ స్కేప్లు

టెక్నాలజీ


మనుషుల ప్రవర్తనకు తగి నట్టుగా అనుకరిస్తాయి. అందుకే, ఏఐ సాధ నాలను ఉపయోగించి మరింత నమ్మదగిన సోషల్ దాడులకు పాల్పడవచ్చు.

ఇప్పుడిప్పుడే వెలుగు చూస్తున్న ఏఐ మోసాల నుండి మనల్ని మనం కాపాడుకోవా లంటే 'ఏది నిజం – ఏది మాయ' అని తెలుసుకోవడం ముఖ్యం. ఆధునిక పద్ధతుల్లో జరిగే ఏ మోసాలైనా మానవ మేధస్సును ఉపయోగించి అడ్డుకోవడం సులువే. అందుకు కావల్సింది కొంత జాగరూకత మాత్రమే అని గుర్తించాలి.

★★★

# నవ్వండి ప్లీజ్ !






వైరల్ న్యూస్

# వైరల్

## ట్విట్టర్ లోగో

ఇటీవల ట్విట్టర్ అధినేత ఎలాన్ మస్క్, తన సంస్థ ట్విట్టర్ లోగో ను “X” గా మార్చిన విషయం అందరికి తెలిసిందే . ఇంత కాలం పిట్ట బొమ్మకు అలవాటు పడిన నెటిజన్లు దీనిమీద ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .

'నా లోగో నా ఇష్టం' అని ఎలాన్ మస్క్ అనుకున్నా సరే. నెటిజనులు మాత్రం రకరకాల మీమ్స్తో ట్విట్టర్ కొత్త లోగోను ఆటపట్టిస్తున్నారు. అడల్ట్ ఫిల్మ్ సైట్ లోగోలా ఉంది.

"ట్విట్టర్ ఎక్స్-లవర్ ల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. అని చెప్పేలా ఉంది ఈ లోగో... ఇలాంటి కామెంట్స్ సంగతి ఎలా ఉన్నా, సోషల్ మీడియాలో రకరకాల మీమ్స్ సందడి చేస్తున్నాయి. ప్రాంతీయ భాష చిత్రాల నుంచి హాలీవుడ్ సినిమాలలోని సీన్ల వరకు ఈ మీమ్స్ వైరల్ అయ్యాయి.

ఒక సృజనకారుడు పాత ట్విట్టర్ లోగో పిట్ట, కొత్త లోగో 'ఎక్స్'ను మిక్స్ చేసి సరికొత్త లోగోను సృష్టించాడు. ఈ లోగోను మస్క్ గానీ చూశాడంటే పుసుక్కున ఇదే నా కొత్త లోగో' అని ఎనౌన్స్ చేయడం. ఖాయం!

రైలు చివరి బోగీపై పెద్ద సైజులో ‘ఎక్స్’ అనే గుర్తు ఉంటుందనేది తెలిసిందే. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఒకాయన రైల్వే డిపార్ట్ మెంటు ఇలా విన్నవించుకున్నాడు.....

“మీ గుర్తును వాళ్లు లాగేసుకున్నారు. కాబట్టి బోగీ చివర ‘ఎక్స్’ స్థానంలో ట్విట్టర్ పాత లోగో పిట్ట ఉండాల్సిందిగా నా విజ్ఞప్తి.”

కొన్ని కొన్ని బ్రాండ్ల లోగోలు వినియోగదారులతో పెనవేస్కు పోతాయి . అటువంటి వాటిని మార్చాలని చూస్తే ఆ వ్యాపారమే దెబ్బతినే ప్రమాదం లేక పోలేదు . అందుకు ఉదాహరణ , థమ్స్అప్ . కోకో కోల కంపెనీ థమ్స్ అప్ ను కొనుగోలు చేసి దని విలువను తగ్గిస్తే కోకో కోల విలువ పెరుగుతుందని అలోచించి , అప్పటిదాకా ఉన్న థమ్స్ అప్ లోగో ను మార్చాలని శత విధాల ప్రయత్నించి విఫలమయ్యారు. ఇప్పుడు ట్విట్టర్ విషయం లో కుడాఅదే జరగబోతోంది.

ఎలాన్ మస్క్కు ఎందుకో తెలియదు కాని , ట్విట్టర్ ను కొనుగోలు చేసిన దగ్గరనుండి , దాని గుర్తును మార్చాలని తెగ తాపత్రయ పడి పోతున్నాడు .ముందు పిట్ట స్థానం లో ఓ కుక్క పిల్లను పెట్టాలని చూసాడు , నేతిజాన్ల నుండి తీవ్ర వ్యతిరేకత రావటంతో ఆ ఆలోచనను వెనక్కి తీసుకున్నాడు . ఇప్పుడు “X “ గుర్తు . చూడాలి ఇదీ ఎన్నాళ్ళు ఉంటుందో .



## టెంపుల్ ఆఫ్ టీ

అమృత్సర్ పేరు వినబడు గానే 'స్వర్ణ దేవాలయం' గుర్తుకు వస్తుంది. ఈ పవిత్ర నగరంలో ఒక విశే షమైన టీ స్టాల్ ఉంది. 'టెంపుల్ ఆఫ్ టీ "సర్వీస్' అనే ఈ టీ స్టాల్లో టీ ఉచితంగా ఇస్తారు. ఎనభై సంవత్సరాల అజిత్సింగ్ ఎన్నో సంవ త్సరాలుగా ఒక పెద్ద చెట్టు ఊడల మధ్య ఈ టీ స్టాల్ను నిర్వహిస్తున్నా అజిత్సింగ్ను అందరూ 'బాబాజీ' అని పిలుస్తారు.

'టెంపుల్ ఆఫ్ టీ సర్వీస్'లో ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం నాలుగు వరకు ఎప్పుడైనా ఉచితంగా టీ తాగవచ్చు.

గతంలో ఈ టీస్టాల్లోని వస్తువులను దొంగలు దోచుకెళ్లారు. అయినప్ప టికీ బాబాజీ ఉచిత టీ ఇవ్వడం ఆపలేదు.

# జీవన చిత్రాలు



## 'భారతి' పేదింటి సరస్వతి

ఈ ప్రపంచాన్ని మార్చేయగల అత్యంత శక్తివంతమైన ఆయుధం చదువు.. పేదరికం చదువుకు ఏ మాత్రం అడ్డంకి కాదని ఎన్నో సందర్భాల్లో నిరూపితమైంది. అవును నిజమే.. ఈ చదువుల సరస్వతి కూడా పేదరికాన్ని జయించి అనుకున్నది సాధించారు. ఓ వైపు దినసరి కూలీగా పనులు చేసుకుంటూనే.. ఏకంగా కెమిస్ట్రీలో పీహెచ్‌డీ పట్టాను అందుకుంది. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నా.. కుటుంబ పరిస్థితులు అవరోధంగా ఉన్నా సరే భర్త సహకారంతో అనుకున్నది సాధించింది ఈ సాకే భారతి.. ఈ రియల్ విన్నర్ స్టోరీ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

అనంతపురం జిల్లాకు శింగనమల నియోజకవర్గంలోని ఓ గ్రామానికి చెందిన సాకే భారతికి బాగా చదువుకోవాలని ఆశ. ఆమె పదో తరగతి వరకూ శింగనమల ప్రభుత్వ స్కూల్‌లో, ఇంటర్‌ను పామిడి జూనియర్ కాలేజీలో పూర్తి చేసింది. తల్లిదండ్రులకు ముగ్గురు ఆడపిల్లలు. అందరిలో భారతి పెద్ద.. వీరి బాధ్యతలు ఆ కుటుంబానికి భారంగా మారింది. ఆర్థిక స్థితి కూడా అంతంతమాత్రం. అందుకే భారతిని శింగనమల మండలం నాగులగుడ్డంకు చెందిన మేనమామ శివప్రసాద్‌కి ఇచ్చి పెళ్లి చేశారు. అక్కడితో చదువుకు అంతరాయం ఏర్పడింది. బాగా చదువుకోవాలన్న భారతి ఆశపడినా.. ఆ విషయం భర్తకు చెప్పలేక పోయింది. కొంతకాలానికి భారతి భర్త ఆమె కోరిక గురించి తెలుసుకున్నాడు. బాగా చదువుకోవాలని ప్రోత్సాహం అందించాడు. రోజూ కూలి పనులకు వెళితేనే కడుపు నిండుతుంది. అందుకే భారతి కొన్నిరోజులు కాలేజీకి వెళ్లి.. మిగిలిన రోజుల్లో కూలి పనులు చేశారు. అప్పటికే కూతురు గాయత్రి ఉంది.. ఆ బిడ్డ ఆలనా పాలనా చూసుకుంంది. అలా అనంతపురం ఎస్ఎస్‌బీఎన్‌లో డిగ్రీ, పీజీ పూర్తి చేశారు. చదువుతో పాటూ కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉండేందుకు కూలి పనులకు వెళ్లారు భారతి. అన్ని పనులు చక్కబెట్టుకుంటూనే కష్టపడి చదివారు.

తాను కాలేజీకి వెళ్లాలంటే ఊరి నుంచి 28 కిలో మీటర్లు ప్రయాణం. రవాణా ఖర్చులు భరించలేని పరిస్థితి.. ఎనిమిది కిలోమీటర్లలో ఉన్న గార్లదిన్నె వరకూ నడిచి వెళ్లి అక్కడి నుంచి బస్సెక్కి కాలేజీకి వెళ్లేవారు. అలా కష్టపడి చదివి డిగ్రీ, పీజీ మంచి మార్కులతో చేశారు. పీజీతో చదువు ఆగిపోవాల్సిందేనా.. ఆ తర్వాత ఏంటి అనే ప్రశ్న భారతి మనసులో మొదలైంది. ఇంతలో లెక్చరర్లు, భర్త పీహెచ్‌డీ దిశగా అడుగులు వేయించారు. ఈ ప్రయత్నంలో ప్రొఫెసర్ డా.ఎంసీఎస్ శుభ దగ్గర 'బైనరీ మిక్చర్స్' అంశంపై పరిశోధనకు అవకాశం దక్కింది. పీహెచ్‌డీ అంటే ఊరికే రాదు.. ఆర్థికంగా కొంత అండ ఉండాలి. అలాంటి సమయంలో వచ్చిన ఉపకార వేతనం భారతికి సాయమైంది.

పీహెచ్‌డీ చేస్తున్నా సరే కూలి పనులు చేస్తూనే ఉన్నారు భారతి. డాక్టరేట్ అందుకుంటే తన కుటుంబానికి మంచి జరుగుతుందని.. యూనివర్సిటీ స్థాయిలో ఉద్యోగం అందుకోవచ్చని.. అందరి

జీవితాలే బాగుపడతాయని భావించారు. ఇలా కష్టపడి పీహెచ్‌డీ పట్టాను అందుకున్నారు భారతి. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో పీహెచ్‌డీ పట్టా అందుకోవడానికి తన భర్త, కూతురుతో కలిసి వెళ్లారు భారతి. ఎక్కడా గర్వం లేదు.. పారగాన్ చెప్పులూ, ఓ సాదా చీరతో అలా వేదికపైకి వెళ్లగానే అక్కడున్న పెద్దలు, అతిథులు కూడా కొంత ఆశ్చర్యపోయారు. ఆ తర్వాత ఆమె గురించి తెలుసుకుని ప్రశంసించారు.

భారతి పీహెచ్‌డీ పట్టా అందుకున్న విషయం తెలిసి స్థానికులు, బంధువులు ఆమెపై పొగడ్తల వర్షం కురిపించారు. చదువుకు పేదరికం ఏమాత్రం అడ్డంకి కాదని ఈ చదువుల తల్లి భారతి నిరూపించారు. తాను పీహెచ్‌డీ చేశాననే గర్వం కూడా లేదు. రోజూ తమతో పాటు కూలి పనులకొచ్చే భారతి డాక్టరేట్ అందుకుందని తెలిసి తోటి కూలీలు సంతోషించారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని భారతి నిరూపించారు.. ఎన్ని అవాంతరాలు ఎదురైనా తన లక్ష్యం దిశగా ముందుకు సాగారు. భారతి విజయం వెనుక ఉన్న ఆమె భర్త శివప్రసాద్‌ను కచ్చితంగా ప్రశంసించాల్సిందే.★★★

# జీవన చిత్రాలు

## ఆదర్శ పురుషుడు 'హనుమంతు '




చిన్న జాబ్ వచ్చినా.. నా అంత మొగోడే లేడు అన్నంత బిల్డప్ ఇచ్చే వాళ్లు మన సమాజంలో చాలా మందే ఉంటారు. ఎంత ఎదిగినా, తమ ఎదుగుదలకు కారణమైన వ్యక్తులను, మూలాలను గుర్తుచేసుకునే వారు అరుదుగా ఉంటారు. అనంతపురం ASP హనుమంతు గారు చెప్పిన ఈ మాటలు వింటే మాత్రం ఎలాంటి వారైనా కన్నీళ్లు పెట్టుకుంటారు. జిల్లా పోలీసు శాఖకే రెండో అత్యున్నత వ్యక్తి స్థాయిలో ఉండి, చిన్నతనంలో తాను తిండికి లేక అడుక్కొని తిన్నానని చెప్పేందుకు ఎంత ధైర్యం కావాలి..?! అంత ధైర్యం ఉంది కాబట్టే.. పేదరికం అడుగడుగునా వెక్కిరించినా, మొక్కవోని గుండె ధైర్యంతో ఎదిరించి, కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగం సాధించారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలో ఏఎస్పీ హనుమంతు చెప్పిన మాటలు వింటే, ఆయనకు హ్యాట్యాఫ్ చెప్పకుండా ఉండలేరు.

చిన్ననాటి హనుమంతు.. ఆకలితో అల్లాడుతూ, తల్లితో కలిసి ఇంటింటికీ తిరుగుతూ భిక్షాటన చేసే వాడట. గుక్కెడు అన్నం కోసం ఊర్లు తిరిగేవాడట. ఊర్లో ఎవరైనా చనిపోతే, పనిచేసేందుకు వెళ్లేవాడట. చావు, కర్మకాండ పనుల్లో పాల్పంచుకునేవాడట. అంత్యక్రియల కోసం సమాధులు తీసేందుకు కూడా వెళ్లేవారట. ఆ తర్వాత వారు పెట్టే అన్నంతో కడుపు నింపుకునేవారట.

ఇన్ని పనులు చేస్తూ కూడా చదువు కొనసాగించానని చెప్పారు ఏఎస్పీ హనుమంతు. అయితే, చదువు కోసమని పాఠశాలకు వెళ్తే తన బట్టలు చూసి తరిమికొట్టారట. చిరిగిన, మాసిన దుస్తులూ.. కింద చెడ్డీ కూడా లేదు. పైగా ఆ ప్రాంతంలో ఆ బాలుడు అడుక్కొని తింటాడని విద్యార్థులు, టీచర్లు అందరికీ తెలుసు. పాఠశాలకు కూడా అడుక్కునేందుకు వచ్చాడేమో అని అపోహపడి ఆ బాలుణ్ని తరిమేశారు. ఎంత దైన్యం..?

హనుమంతు తల్లి ఇలా కాదు నాన్నా అని చెప్పి.. ఓ రెడ్డి గారింట్లో.. వారి పిల్లల పాత దుస్తులు అడుక్కొచ్చి, తన బిడ్డకు తొడిగి మరుసటి రోజు మళ్లీ పాఠశాలకు తీసుకెళ్లారట. మరో ఇంటి నుంచి సేకరించిన ఓ పగిలిన పలకను ఆ పిల్లాడి చేతిలో పెట్టి లైన్లో నిల్చోబెట్టారు. ఆ పలకను

జీవన
చిత్రాలు

చూసిన ఓ మాష్టారు.. 'రేయ్.. చదువుకునేందుకు వచ్చావా? అడుక్కోవడానికి వచ్చావేమో అనుకొని నిన్న తరిమికొట్టామే..' అని బాధపడి.. ఆ పిల్లాడిని తీసుకెళ్లి తరగతి గదిలో కూర్చోబెట్టారట. 'ఆ రోజు నా చేతిలో సరైన పలక కూడా లేదు. ఇవాళ ప్రభుత్వం మీకు అన్నీ ఇస్తోంది. డిజిటల్ పలకలు ఇస్తున్నారు' అంటూ తన చేదు అనుభవాలు గుర్తుచేసుకున్నారు హనుమంతు సార్.

స్కూల్లో చేరడంతో చిన్నారి హనుమంతు కష్టాలు తీరాయనుకుంటే పొరపాటే. ఇక్కడే మరో పెద్ద సమస్య ఎదురైంది. హనుమంతు దుస్తులు, అతడి వేషధారణ చూసి పిల్లలందరూ అతడిని దూరం కొట్టారు. అడుక్కునేవాడు తమతో కూర్చోవడమేంటని చిన్నచూపు చూశారు. తమతో కలిసి కూర్చోవద్దని తిడుతూ అతడిని కొట్టారు. అది చూసి గురువు రమణాచారి గుండె తరుక్కుపోయింది. తోటి ఉపాధ్యాయుల సహకారంతో మంచి దుస్తులు సేకరించి హనుమంతుకు ఇచ్చారట. ఆ దుస్తులు వేసుకొని వచ్చాక.. పిల్లలకు నచ్చజెప్పి హనుమంతుతో స్నేహం చేయించారు. అయినా, పిల్లలందరూ హనుమంతుతో కలవడానికి రెండేళ్లు పట్టిందట.

★★★

# ఆడియో కథ

## తనదాకా వస్తే..

పైన ఉన్న QR కోడును మీ మొబైల్ ఫోను ద్వారా స్కాన్ చేసి

**తన దాక వస్తే** కథ వినండి .

రచన :ఈదర శ్రీనివాస రెడ్డి

స్వరం:మౌనిక

బహుమతి పొందిన కథ

# తెర తీయగ రాదా

సామజిక స్ఫూర్తి నింపే కథ



గొర్తివాణి శ్రీనివాస్

"ఇంత రాత్రయినా లైట్ తీయకుండా ఏం చేస్తున్నావ్? పడుకో!"అని విష్ణు మరోసారి అన్నాక మైథిలి లైట్ తీసే సి పడుకుంది.

ఆలోచనలు కళ్ళు మూతలు పడనీయట్లేదు. నిద్రను దగ్గరకు రానీయట్లేదు.

కిటికీలోంచి చూస్తే చంద్రుడు కనిపిస్తున్నాడు.

రెప్పలు మూతలు పడకముందే చంద్రుడు మాయమై సూర్యుడు వచ్చేశాడు.

విష్ణు లేచి ఆరోజు చేయవలసిన పనుల్ని రాసుకున్న డైరీ తీసి చూసుకున్నాడు.

మైథిలి లేచి పక్కలు సర్దుతుంటే ఎర్రబారిన ఆమె కళ్ళను చూస్తూ

"ఈరాత్రి నిద్రకు సెలవిచ్చావే?!" అన్నాడు విష్ణు.

అతను ఆ ప్రశ్న ఎప్పుడు వేస్తాడా అని ఎదురుచూస్తూ "అదీ...." అంది మైథిలి.

పక్కబట్టలు పక్కనపెట్టేసి అతని దగ్గరకు వచ్చి చెప్పేలోగా "ఓ..మరీ సాగదీయకుండా త్వరగా చెప్పు. నేనింకా మీటింగ్ కి ప్రిపేరవ్వాలి." అన్నాడు గడ్డం గీసుకుంటూ.

అతను తనమాటకి అడ్డం పడటం నచ్చలేదు మైథిలికి.

మొన్నోసారి ఈ విషయమే చర్చకు వచ్చింది. సగం విని మిగతా సగం వినకుండా తర్వాత చెప్పులే అన్నాడు.

ఇప్పుడు మొదటినుంచీ చెప్పుకురావాలా లేక మిగిలిన ఆసగం నుంచా?

సగం వినటమే నచ్చదు ఈయనకి రెండోసారి చెబితే వింటారా? హు...

సరే ఆ సగం నుంచే చెప్పాలి అనుకుని

"మా అమ్మా నాన్నా వస్తున్నారు" అంది.

"చెప్పేశావుగా"అన్నాడు.

"అత్తయ్యా మావయ్యా కూడా వచ్చేస్తున్నారు"అంది.గొంతులో మరింత కంగారుని ధ్వనింపజేస్తూ.

రేజర్ సహితంగా తలతిప్పి చూసాడు.

ఆ...మీకు తెలుసుగా...అది కాదు విష్ణూ...!"అంది.

మళ్లీ తిరిగి చూసాడు .

"సారీ, ఈ పిలుపు కూడా మార్చుకోవాలి కదూ!

మిమ్మల్ని పేరుపెట్టి పిలవడం అత్తయ్య విన్నారంటే అంతే.." అంది
.

బహుమతి పొందిన కథ

# తెర తీయగ రాదా

"త్వరగా చెప్పు...నాకు ఆఫీసుకు టైం అవుతోంది. "అన్నాడు.

ఈయన గడ్డం పని పూర్తైపోయింది. స్నానం టిఫిన్ ఆ తర్వాత ఇక దొరకరు.ఈలోపలలే చెప్పేయాలని బలంగా ఊపిరి పీల్చుకుంది మైథిలి.

"మా నాన్నకు నోటి దురుసు. మీఅమ్మకి మనుషులంటే అలుసు. వీళ్లిద్దరూ ఒకచోట కలిశారంటేనే ఏమవుతుందో అను నాకు భయంగా ఉంది. నీరసం వచ్చేస్తోంది. " అంది.

"నీకెందుకు నీరసం? వాళ్లిద్దరూ చూసుకుంటారులే"అన్నాడు.

"ఎవరిద్దరు?"

"మా నాన్న, మీ అమ్మా..."

"ఏం చూసుకుంటారు? అన్నీ నా నెత్తినే పడేస్తారు.మొన్నామధ్య కలిసినప్పుడు మీ అమ్మగారు మా నాన్నని 'ఆ జిడ్డు సత్యం వచ్చాడా' అన్నారు.

అదివిన్న ఆయన దానికి ఎంత ఫీలయ్యారో తెలుసా"

"ఆయన ఎంత వద్దన్నా జిడ్డు కృష్ణ మూర్తి ఫిలాసఫీ చెబుతుంటారుగా అందుకుని అనుంటుంది" అన్నాడు విష్ణు టవల్ వెతుక్కుంటూ.

టవల్ అప్పుడే అతనికి దొరక్కూడదని కోరుకుంది మైథిలి.

"మానాన్న అందుకు బదులుగా మీ అమ్మగారిని గుండేశ్వరి వచ్చిందా?అన్నారు గుర్తుందా. "

"అవును ఎందుకన్నారు?"

"మీ అమ్మగారికి భక్తి ఎక్కువ. ఎప్పుడూ తలనీలాలు మొక్కు ఇచ్చేస్తారుగా అందుకేమో. అలా అనకూడదని ఆయనకీ బుర్రలేదు. అదేవంటే ఆవిడకి మల్లీశ్వరి అనే పేరుకన్నా ఈపేరే బాగా నప్పిందని అన్నారు. ఇప్పుడు ఆ ఇద్దరూ కలిస్తే ఏం యుద్ధం చేస్తారో" అంటుండగానే విష్ణుకి టవల్ దొరికేసింది.

హు...ఈ ఆఖరి ముక్కలు ఆయన చెవిన పడాలని "మన పిల్లల్ని కూడా వాళ్లముందే బాహాటంగా విమర్శిస్తారు.తెలుసా మీకు" అంది గట్టిగా విష్ణుకి వినపడేలా.

బాత్ రూమ్ దగ్గర ఆగాడు విష్ణు"అది పిల్లల సమస్య. నీకెందుకు?"

"వాళ్ళని అలా దరిద్రంగా పెంచానని నన్ను కాల్చుకుతింటారు వీళ్లిద్దరూ" గొంతులోంచి దుఃఖాన్ని తోడుతెచ్చుకుని ఊడిపడ్డాయి ఆ రెండు మాటలు.

అటు బాత్ రూమ్ గడియ పడింది.

"కట్టుకున్న మొగుడే నేను చెప్పేది విననప్పుడు ఇంకెవరు వినిపించుకుంటారు.

కూతురు పొద్దున పదింటికి నిద్రలేస్తుంది.అదేం అంటే మా ఫ్రెండ్స్ రాత్రిపూటే ఆన్లైన్ వుంటారంటుంది.వాళ్ళతో చాలా మాట్లాడాల్సింది ఉంటుందని చెబుతుంది.

సాయంత్రం నాలుక్కి బయటకి వెళ్లి రాత్రి తొమ్మిదికి వస్తుంది.అడిగితే కన్సల్టెన్సీ పనులు అయ్యేసరికి అంతాలశ్యమయిందని చెబుతుంది.

నేను అర్థం చేసుకున్నా ఈ వచ్చే పెద్దవాళ్ళు ఊరుకోరు. అది వాళ్ళకీ చెప్పలేను. వీళ్ళకి చెప్పలేను.. రాత్రి పడక ఆలస్యం, పగలు నిద్ర లేవలేకపోవడం.

ఎం ఎస్ కి ఫారెన్ వెళ్లాలంటే ప్రాసెస్ లో వుండే ఇబ్బందులు పడేవాళ్ళకే తెలుస్తాయి. పాపం పిల్లలు. ఒకళ్ళజోలికి పోరు.ఒకరి ఊసెత్తరు. వాళ్ళ తంటాలు వాళ్ళు పడతారు. ఏదోటి అని విసిగించడం ఎందుకని నేనూరుకుంటే మరివాళ్లో..

చాగంటివారు చెప్పిన వీడియోలు చూపెడుతుంది అత్తగారు. అవన్నీ నిజమే అయినా పాటించటానికి ఖాళీ ఏదీ.నిస్సహాయంగా చూసే పిల్లల్ని నా మనసు చంపుకుని వాళ్లముందే కేకలేస్తే గానీ వాళ్ళ ఇగో

బహుమతి పొందిన కథ

# తెర తీయగ రాదా

చల్లారదు.

పిల్లలు వాళ్ళతో కలిసి భోజనాలు చేసే అలవాటు చెయ్యలేదని, పెద్దవాళ్ళ దగ్గరకూర్చుని మాట్లాడరని నా పిల్లలమీద నాకే ఫిర్యాదు చేస్తారు.

మాకాలంలో అయితే పెద్దవాళ్ళ దగ్గర కూర్చుని వాళ్ళ మాటల్ని శ్రద్ధగా వినేవాళ్ళమనీ, పెద్దవాళ్ళకి ఎప్పుడూ సహాయం చేసేవాళ్ళమని ఊకదంపుడు.

నేనేం చెయ్యను. కాలం అలాంటిది.

పిల్లల్ని చదువుల పేరుతో ఒత్తిడి తెచ్చినప్పుడే వాళ్ళ మార్కుల మీద తప్ప అన్నిటిపైనా పట్టు కోల్పోయాం. పిల్లలకు మాత్రం సుఖం ఎక్కడుంది. ఎల్ కే జీ నుంచి ఎం ఎస్ దాకా రన్నింగ్ రేస్.

పాతకాలంలోలా మేం అదిచేసాం ఇది చేశాం అంటే అప్పుడున్న ఖాళీ ఇప్పుడేది."కాస్త మెల్లగా, కాస్త గట్టిగా చెప్పుకుపోతోంది మైథిలి.

బాత్ రూమ్ లో పంపు కట్టబడి తలుపు తెరుచుకుంది. మైథిలి భర్త మొహంలోకి చూసింది.

"ఇప్పుడేవంటావ్?" కోల్డ్ క్రీమ్ ఒళ్ళంతా పట్టించుకుంటున్న విష్ణు ఇప్పుడు సాక్షాత్తు విష్ణుమూర్తులా కనబడ్డాడు.

అతను తీరుబాటుగా చేసే పని అది.

"వాళ్ళు మనపిల్లల్ని ఆడిపోసుకుంటారు" తన బాధకి అసలు మూలం బయటకొచ్చింది.

"అనుకోనీలే.ఇప్పుడేవయ్యిందని"

"మీ అన్నలకీ, వాళ్ళ పిల్లలకి గోరంతలు కొండంతలుగా చేసి చెప్తారు.నా పిల్లల్ని ఇన్సల్ట్ చేస్తారు"తనకు ఇచ్చిన సమయంలో శాయశక్తులా చెప్పగలిగింది.

విని ఊరుకున్నాడు విష్ణు. ఏదీ పట్టించుకోని మానవుడు. బుద్ధిమంతుడని ప్రేమించి పెళ్లిచేసుకున్నందుకు బాగా బుద్ధొచ్చిందని లెంపలు వాయించుకుంటూ కిందకొచ్చింది మైథిలి.

"అత్తయ్యా మావయ్యా వచ్చేశారు"అని కిందనుంచే అరిచి చెప్పింది మైథిలి.

"మా చవటేడీ?" అత్తగారి సహజధోరణికి పెద్దగా నొచ్చుకోకుండా "పైనున్నారు" అంది.

"పదకొండయినా ఇంకా పిల్లలు నిద్ర లేవలేదా?ఈకాలం పిల్లలు...." అత్తగారి మాట పూర్తికాలేదు....

"అబ్బోయ్..."అని పైనుంచి పెద్ద అరుపు వినపడేసరికి అందరూ పైకి పరిగెత్తారు.

ఆఫీసుకు రెడీ అయిన విష్ణు, పైనుంచి చకచకా మెట్లు దిగి కిందకు వస్తుంటే కాలు స్లిప్పయింది.

"ఏవైందిరా? కింద పడ్డావా.... ఇంట్లో మెట్లు వుండే మోడల్ వద్దంటే విన్నావు కాదు. కొంప మధ్యలో మెట్లెందుకురా?" తల్లి కొప్పుడుతుంటే

"అమ్మా . నా కాలు బెణికింది అంతే. మీరేం కంగారుపడకండి." అంటూ లేవటానికి ప్రయత్నించాడు విష్ణు.

విష్ణు అరిచిన అరుపుకు నిద్రపోతున్న పిల్లలూ, పక్కింటి వాళ్ళూ పెరిగెత్తుకు వచ్చారు. అందరూ కలిసి విష్ణుని పట్టుకుని పైకిలేపి మంచం మీద పడుకోబెట్టారు.

"ఆఫీస్ కి సెలవుపెట్టు.రెండ్రోజులు మంచందిగావంటే ఊరుకోను. ఇంటి మధ్యలో ఈ మెట్లెందుకురా"

"ఇది డూప్లెక్స్ మామ్మా. ఇ దిం తే" అన్నాడు మనవడు.

" ఏం ప్లెక్సో ఏంటో. కిందపడికాళ్ళు విరగడానికి ఏదైతేనేం.మా కాలంలో అయితేనా....నేలబారుగా నడవడం ఆరోగ్యం అని ఇళ్లు అట్లాగే

బహుమతి పొందిన కథ



# తెర తీయగ రాదా

కట్టుకునేవాళ్ళం.

ఇప్పుడు అన్నీ సౌకులు ఎక్కువయ్యాయి.మీ నాన్న కాలికి చింతపండు ఉడకపెట్టి పట్టువెయ్యాలి "అంటూ మల్లీశ్వరి హడావిడి చేస్తుంటే మనవరాలు ఏదో స్ప్రే తెచ్చి తండ్రి కాలికి కొట్టింది.

"ఇదేంటే, నల్లుల మందల్లేవుందీ. పాత పద్ధతుల్ని అటకెక్కించి అందరూ తైతక్కడుతున్నారు. నా మాట ఎలాగూ మీరు వినరు. కనీసం నీ పనులన్నా నన్ను చెయ్యనివ్వరా"మల్లీశ్వరి కొడుకుని కేకలేస్తున్నప్పుడు మైథిలి అమ్మా నాన్నా వచ్చారు.అల్లుడు దగ్గరకెళ్లి పరామర్శించారు.

"ఇప్పటిదాకా బానే వున్నారు నాన్నా.ఉన్నట్టుండి పడిపోయారు. అంటూ మైథిలి భర్త పరిస్థితి చూసి కంటనీరు పెట్టుకుంటుంటే

"ఎందుకే ఏడుస్తావ్ పిచ్చిమొహమా. అల్లుడికేం కాదు. బానే ఉంటాడు. ఏది ఎందుకుజరుగుతుందో కార్యకారణ సంబంధాలుంటాయి.

జిడ్డు కృష్ణమూర్తి ఏమంటాడంటే'ప్రపంచం మొత్తం నీతోనే ఉంది.ఎలా చూడాలో గ్రహించాలో తెలిపే తలుపు అక్కడేవుంది. భూమిమీద ఉన్న ఏ ఒక్కరూ నీకాతాళం చెవిని ఇవ్వలేరు. తెరవనూ లేరు. నువ్వు తప్ప.' అర్థమవుతోందా ఏది రాసిపెట్టి ఉంది కాబట్టి ఇలా జరిగింది" మంచందగ్గర అందరూ మీటింగ్ పెట్టారు .

"అన్నయ్యగారూ ఇలా అంటున్నానని ఏమీ అనుకోకండి. జిడ్డు కృష్ణమూర్తిని చదివినవాళ్ళు కూడా చివరాఖరికి నాకెవరూ లేరు బాబోయ్, నేను ఒంటరివాడనైపోయాను దేవుడోయ్ అని ఏడ్చి నెత్తీ నోరూ బాదుకున్నవాళ్లే. చెట్టుకి కొమ్మలూ, ఆకులూ పూలు కాయలు ఉండాలి.ఋతువులకు తగ్గట్టు ఆకులు రాల్చాలి. మళ్లీ చిగుర్లు తొడగాలి. అప్పుడే మనిషికైనా, చెట్టుకైనా కొంత కాలక్షేపం.ఉత్తినే కూర్చుంటే ఏమొస్తుంది"చర్చలు కొనసాగుతుంటే కాఫీలు టిఫిన్లు భోజనాలు అక్కడే కానిస్తున్నారు.

వాళ్ళ నాన్నకి కాలు బాగోలేదని పిల్లలే అన్ని పనులూ చూసుకుంటున్నారు.

పోనీలే పిల్లల్ని ఏమీ అనకుండా వాళ్ళు పనులూ చేస్తున్నారని మెచ్చుకుంటారు అనుకుంది మైథిలి.

"మీకు ఇంతలా సాయపడుతున్న పిల్లల్ని ఫారెన్ పంపడం దేనికిరా. పిల్లలు ఉన్నది తల్లిదండ్రుల బాగోగులు చూసుకోడానికేగా. వాళ్ళని తోలేసి మీరేంచేద్దామని?" అత్తగారి గాలి విసుర్లు ఎటు మళ్లుతాయో ఎవరికీతెలీదు. రెండువైపునా పదునుగా మాట్లాడుతుంటే "అక్కయ్యగారూ, జిడ్డు కృష్ణమూర్తి గారు ఏమన్నారో తెలుసా మీకు, చెట్టుమీద పక్షి పిల్లలకి రెక్కలు వచ్చేదాకానే గూట్లో వుండనిస్తుంది. తర్వాత వాటి బతుకు వాటిని బతకమంటుంది. కానీ మనుషులే బంధాలు పట్టుకుని కూర్చుంటారు"మామగారి మాటల్ని సమర్థింపుగా "అంతే అంతే...పిల్లల్ని పెంచడం వరకే మనవంతు. తర్వాత వాళ్ళ బతుకు వాళ్ళది" కొడుకు మాటలని తిప్పికొడుతూ "ఏవిటి అంతే... ఇంత కష్టపడి పిల్లల్ని పెంచి ఆఖరికి మందుబిళ్ళకి కూడా వాళ్ళ ఆశ లేకపోతే ఎందుకూ ఈ జన్మ." అని సాగదీస్తున్న అత్తగారివైపు నిస్సహాయంగా చూసింది మైథిలి.

వాళ్ళిద్దరికీ అది మామూలే అయినా పాపం కాలు బెణికిన విష్ణుకి విశ్రాంతి లేదనుకుని నొచ్చుకుంది.

నాలుగు రోజులుండి వెళ్లిపోయారు.

వాళ్ళని పంపించి హమ్మయ్య గాలివాన వెలిసింది అనుకుంది. ఈసారి పెద్దగా నాజోలికీ, పిల్లల

బహుమతి పొందిన కథ



# తెర తీయగ రాదా

జోలికి రాలేదు.అనుకుంటూ పైకి వెళ్ళింది.

బాత్ రూమ్ లోంచి వస్తున్న విష్ణు కనిపించాడు.

"మీ కట్టు తడిసిపోతుంది. అలా ఒక్కరే వెళ్లిపోయారే? నన్ను పిలవచ్చుగా సాయం వచ్చేదాన్ని."అంది కంగారుగా.

"నువ్వేం కంగారుపడకు." అన్నాడు,కాలికున్న కట్టుతీసి విసిరేస్తూ.

"ఇదేం విచిత్రం? దెబ్బ అప్పుడే పోయిందా?!" అంది కాలువైపు చూస్తూ.

భార్యని పక్కన కూర్చోబెట్టుకుని"చూడు మైథీ! నీ పేరెంట్స్ కి నువ్వు ఒక్కదానివే కూతురివి .వాళ్ళూ పెద్దవాళ్ళు అయ్యారు కాబట్టి ఇక్కడికి వచ్చి వుండాల్సినవాళ్లే.ఇక మా అమ్మా నాన్నా అంటావా...మేం నలుగురు కొడుకులం కాబట్టి మూడు నెలలు ఇక్కడ వుండి వెళుతుంటారు. వాళ్ళు మనకి మనం వాళ్ళకి అలవాటు పడిపోతాం. పిల్లలు ఎలాగూ ఫారెన్ వెళ్ళిపోతారు. "

"మీరు చెప్పేదేంటి.ఈ కాలు నాటకం దేనికి?"

"అదే అక్కడికే వస్తున్నా.వాళ్ళు వస్తున్నారని నువ్వు కంగారు పడుతున్నావు. నీ ఆరోగ్యం ఏమవుతుందో అని వాళ్ళ దృష్టిని నావైపు మళ్లించేందుకు ఇలా చేసాను" అన్నాడు.

"అవునా...మీరు నా మాటలు విననట్టే వున్నారు పట్టించుకోనట్టే ప్రవర్తించారు...?""ఎందుకు విననోయ్, నాకన్నీ తెలుసు. చివరకు మనకు మిగిలేది మనిద్దరమే.నీకు నేను.నాకు నువ్వు. నీ ఆరోగ్యం నాకు ముఖ్యం. పిల్లలు కూడా వాళ్ళ గమ్యాన్ని వెతుక్కుంటూ వెళ్ళిపోయాక మనిద్దరం ఒకరికొకరం తోడుగా ఉండాలి. వాళ్ళందరిగోలపట్టించుకుని మన ఆరోగ్యాలు పాడుచేసుకుంటే మనం చాలా నష్టపోయినట్టే..."

"ఓ ఆదా...ఈ నాలుగు రోజులూ వాళ్ళు వున్నా నా జోలికి రాకపోవడం వలన నిజంగా నాకు చాలా రిలీఫ్ గా ఉంది,కానీ మీకే పాపం తలవాచిపోయి ఉంటుంది" అంది.

"ఏం లేదులే... ఇవిగో ఈ దూదులు చెవిలో పెట్టుకున్నాగా" అని దిండుకింద నించి దూది ఉండలు తీసి చూపించాడు.

పగలబడి నవ్వింది మైథిలి.

రెండు తరాల మనుషులమధ్య సమన్వయం చేయాలని చూడటం కన్నా,పట్టించుకోకుండా ఉంటేనే ఆరోగ్యం బాగుంటుందని అర్థంచేసుకుంది.

"ఏదైనాసరే మరీ మనసుకి తీసుకోకు మైథూ.

ఎవర్నీ మనం మార్చలేం.ఏదో ఒకరోజుకి మనచుట్టూ వుండే ఈ సందళ్ళన్నీ మాయమైపోతాయి. మిగిలేదల్లా నువ్వూ నేనే . ఇద్దరమే మిగిలి ఉంటామని గుర్తు పెట్టుకుంటే ఇవన్నీ చాలా చిన్న విషయాల్లా కనిపిస్తాయి."అన్నాడు విష్ణు.

"అయితే మీరు కూడా కృష్ణ మూర్తిగారిని ఫాలో అవుతున్నారా?" అంది.

"ఊహూ.... కొన్ని జంటల అనుభవాల్నిచూశాక తెలుసుకున్నాను.

ప్రతిదానికీ ఉప్పుసముద్రపు అలల్లా ఎగసి పడుతుంటే మనకి బీపీలు తప్పవు.

నదిలా నిదానంగా అనుభూతుల్ని ఆస్వాదిస్తూ వెళదాం.

సముద్రపు అలల ఆటుపోట్లతో శిలలు కూడా ఒరుసుకుని సగమైపోతాయి.

వీళ్ళందరి మాటలనూ పట్టించుకుంటే మనం తిరిగి చూసుకుంటే చివరికి అనారోగ్యం తప్ప మనకి ఏదీ మిగలదు.

ముందే జాగ్రత్తపడాలి. కొంత

**బహుమతి పొందిన కథ**

మనకోసం కూడా మనం బతకాలి. మన జీవితంలో మనం బతకడం మర్చిపోకూడదు. ఎవరో ఏదో అంటారని మనసుకి ముసుగేసుకోకుండా మనం కూడా ఫ్రీగా ఉండాలి" అన్నాడు భార్యని దగ్గరకు తీసుకుంటూ.

"నిజమేనండీ...ఈ వర్తమానమే రేపటి భవిష్యత్తు. ఇప్పటి ప్రశాంతతే రేపటి మన ఆరోగ్యం ,ఆనందం. ఇకనుంచి నేనుకూడా ప్రతి చిన్న విషయానికీ ఆదుర్దా పడటం మానేస్తాను.మీలా యోగివేమనలా ఉంటాను" అంది నవ్వుతూ.

"అవసరమైతే ఈ దూదులు కూడా తీసుకో" అన్నాడు విష్ణు ఆమె నవ్వులో శ్రుతి కలుపుతూ.

(అయిపోయింది )

# చిత్త వైకల్యం

ఇక్కడ మనుషులు తప్పిపోతుంటారు
అలౌకికంగా
మజిలీల్ని మననం చేసుకొంటూ.
ఎవరైనా సందేహపడితే
నాకేం సంబంధం లేదు.
చిత్త వైకల్యం మా జన్మహక్కు.
బతుకు గాలిపటం ఎగురుతూనే ఉంటుంది
జీవితానుభావాల్ని కూడగట్టుకొని
దేన్నీ విరమించనీయకు
అన్నీ చుట్టుముడుతున్నాయి
ప్రపంచం ముందు నుంచో!
అసలైన
సౌందర్యం కనపడుతుంది.
ఎవర్రా అక్కడ!
మరో దృశ్యానికి
రంగస్థలాన్ని సిద్ధం చేయండి
అక్కడ ప్రేక్షకుడు
వివిధ అవయవాల్ని
సిద్ధం చేసుకుంటున్నాడు.

★ఏటూరి నాగేంద్రరావు★

SUMATHI TV Channel సుమతి

కొత్త క్రైం సీరియల్

# డెత్ మెసేజ్



క్రైం సీరియల్



కొండగుంట వెం కటేష్.

"రేపు సాయంత్రం కాల్ చేస్తాను. రెడిగా ఉండు"అన్నాడు అవినాష్.

"మా వాళ్ళతో స్నేహితులతో ఔటింగ్ వెళ్తున్నానని చెప్తాను"అంది కుసుమ.

"అలాగే చెయ్యి. నేను వచ్చేవారం వెళుతున్నాను. నీకేమైన కావాలంటే చెప్పు తీసుకువస్తాను."

"ఇప్పుడు చెప్పమంటే ఏం చెప్తాను. రేపు ఎలాగు కలుసుకుంటున్నాం కదా. అప్పుడు చెప్తాను"అంది కుసుమ.

అవినాష్ నవ్వాడు.

అరగంట తరువాత కారు కుసుమ ఇంటికి కొంచం దూరంలో ఆగింది.

"నేను వెళుతున్నాను. గుడ్ నైట్"అంది అలవాటు ప్రకారం.

"అప్పుడే గుడ్ నైట్ చెప్పకు.రాత్రి కాల్ చేసి చాట్ చెయ్యాలిగా. ఆ తరువాత చెప్పు"అన్నాడు.

కుసుమ నవ్వింది. తరువాత చెయ్యి ఊపి తన ఇంటికేసి నడిచింది. కారుకు కొంచం దూరంలో తన బైక్ ఆపాడు ఆ వ్యక్తి.

ఇంటిని జాగ్రర్తగా గుర్తుపెట్టుకున్నాడు. ఎందుకైన మంచిదని చుట్టు గమనించాడు. ఎక్కడ సీసీ కెమేరాలు లేవు. ఆమె లోపలికి వెళ్ళేంతవరకు కాచుకున్నాడు. తరువాత తను ఇంటి దగ్గరకు వెళ్ళాడు. గేటు దగ్గర ఒక సెక్యురిటి ఉన్నాడు. మళయాలి లా ఉన్నాడు. ఏదో మళయాలం పుస్తకం చదువుతున్నాడు.

ఆ వ్యక్తి కుసుమ ఇల్లు తెలుసుకోవటానికి మాత్రమే కాదు.ఆ ఇంటి టోపోగ్రఫీ గురించి కూడా తెలుసుకోవాలని అతని ప్లాన్. తన పథకం విజయవంతం కావాలంటే ఇది చాల ముఖ్యం. అందుకే రిస్క్ అయిన వచ్చాడు. ఆ ఏరియా చాల పాష్ ఏరియా. అక్కడ మాములు ఇళ్ళు లేవు. అన్ని బంగళాలు. కుసుమ ఇల్లు కూడా పెద్ద బంగళ. పోర్టికోలో రెండు కార్లు ఉన్నాయి. అన్ని ఖరీదైన కార్లు. వాటిని మెయిటైన్ చెయ్యటానికి నెలకు కొన్ని వేలు అవుతాయి.

ఇంట్లో ఎలా ఉంటుందో చెప్పనవసరం లేదు. ఊహించుకోవచ్చు. అది అంత ముఖ్యం కాదు. ముందు ఇంట్లోకి ఎలా వెళ్ళాలో ఆలోచించాలి. ఇంటికి ఇంకో దారిలేదు. వెళితే ముందు నుంచి వెళ్ళాలి. గేటు దగ్గర నక్షత్రకుడిలా సెక్యురిటి ఉన్నాడు. అతను పెద్ద అడ్డంకి కాదు.కాని కొంచం గడవఅవుతుంది. ఎవరో ఇంటికి దొంగతనంగా వచ్చారని పోలీసులకు ఇంట్లో వాళ్ళకు తెలిసిపోతుంది. అలా జరగటం అతనికి ఇష్టంలేదు. ఏది చేసిన తన చేతికి మట్టి అంటుకోకూడదు. అది అతని తత్వం.

అప్పుడే ఒక కారులోపలికి వెళ్ళింది. సెక్యురిటి మర్యాదగా గేటు తెరిచాడు. కారు లోపలికి వెళ్ళింది. తరువాత యధాప్రకారం గేటు మూశాడు సెక్యురిటి. కారులో

కొత్త
క్రైం
సీరియల్

# డెత్ మెసేజ్



## జరిగిన కథ

పోలీసు డిపార్ట్మెంటు లో పనిచేసిన సుయోధనరావు ను ఎవరో అనుసరిస్తూ ఉంటారు.అవినాష్,కుసమలుఒకరినిఒకరుఇష్టపడతారు.సుయోధనరావును వెంటాడుతున్న వ్యక్తే అవినాష్ ని కుడా అనుసరిస్తూ ఉంటాడు . .

## ఇక చదవండి

వచ్చిన వాళ్ళు కుసుమ తండ్రి స్నేహితులు. వాళ్ళు కూడా పెద్ద వ్యాపారస్థులు.

బహుశా కుసుమతండ్రి ప్రసాదరావును కలుసుకోవటానికి వచ్చి ఉంటారు. ఎంతసేపు ఉంటారో తెలియదు. అంతవరకు కాచుకుని ఉండటం బాగోదు. పైగా చుట్టుపక్కలవాళ్ళకు అనుమానం వస్తుంది. అందుకే ఆ వ్యక్తి సెల్ తీసి ఆ ఇంటిని ఫోటో తీశాడు. దాని వల్ల పెద్దగా ఉపయోగం ఉండది. కాని రికార్డ్ కోసం పనికొస్తుంది.

సెల్ జేబులోపెట్టుకున్నాడు.బైక్ స్టార్ట్ చేసి ముందుకు వెళ్ళాడు.

గంట తరువాత తన ఇంటికి చేరుకున్నాడు ఆ వ్యక్తి. మధ్యదారిలో ఒక హోటల్ లో కడుపునిండా టిఫిన్ తిన్నాడు. రాత్రి భోజనం చెయ్యవలసిన పనిలేదు. కాఫీ తాగి పడుకుంటే సరిపోతుంది.

బైక్ పార్క్ చేసి లోపలికి వెళ్ళాడు. తలుపులు గడియవేశాడు. పది నిమిషాలలో రిఫ్రెష్ అయ్యాడు. తిన్నగా బెడ్ రూంలోకి వెళ్ళాడు. జేబులోంచి రెండు ఫోటోలు తీశాడు. అవి అవినాష్ కుసుమ ఫోటోలు. పోలరైడ్ కమెరాతో వాళ్ళిద్దరిని ఫోటో తీశాడు. ఈ విషయం వాళ్ళకు తెలియదు.

రెండు ఫోటోలు తీసి సుయోధనరావు ఫోటో పక్కన పెట్టాడు. వాటిని పిన్ తో గుచ్చాడు. నవ్వుతూ సుయోధనరావు వైపు చూశాడు.

"చాల పెద్ద తప్పు చేశావు సుయోధనరావు. అధికారం ఉందనే అహంకారంతో అమాయకులను హింసించావు. మానసికంగా శారీరకంగా వాళ్ళను బాధపెట్టావు. దానికి నువ్వు తప్పనిసరిగా శిక్ష అనుభవించాలి. ఆ శిక్ష మాములుగా ఉండదు. కొత్తగా ఉంటుంది.ఇంతవరకు ఎవరు అలాంటి శిక్ష ఎవరికి వేసి ఉండరు. హాలివుడ్ లో కూడా అలాంటి సినిమాలు రాలేదు. గుర్తుంచుకో. నేను ఇవ్వబోయే షాక్ మాములుగా ఉండదు. జీవితాంతం గుర్తుపెట్టుకుంటావు"అని మెల్లగా అన్నాడు.

ఆ మాటలు బయటకు వినిపించవు. కిటికి తలుపులు మూసి ఉన్నాయి. తరువాత తన తల్లి తండ్రి ఫోటోలను చూశాడు. ఆపుకుందామని ఎంతో ప్రయత్నించాడు. కాని వీలుకాలేదు. కళ్ళలో నీళ్ళు నిండుకున్నాయి. మనస్సు బరువుగా మూల్గింది. అంత సక్రమంగా జరిగిఉంటే అతని తల్లి తండ్రి బతికిఉండేవారు. కోడుకును చూసి మురిసిపోయేవారు. కాని ఆ అదృష్టం వాళ్ళకు లేదు. లేదు అనటం కంటే కలగనివ్వలేదు అనటం సబబుగా ఉంటుంది.

దానికి కారకుడు సుయోధనరావు. అతను ఒక పోలీసు అధికారి. తన అధికారాన్ని దుర్వినియోగం చేశాడు. ఒక కుటుంబానికి తీరని ద్రోహం అపచారం చేశాడు. ఆ బాధ అవమానం ఆ కుటుంబం తట్టుకోలేకపోయింది. బాధతో కుమిలిపోయింది. తీరని అవమానంతో రగిలిపోయింది. బయటవాళ్ళకు మొహం చూపించలేకపోయింది. చివరకు ఆ అవమానం తట్టుకోలేక ఆ ఇంటి యజమానురాలు ఆత్మహత్యచేసుకుంది.

ఇది చూసి ఆ ఇంటి యజమాని తట్టుకోలేకపోయాడు. దుఖ్ఖంతో కుమిలిపోయాడు. భార్య యడబాటు భరించలేకపోయాడు. దాంతో జీవచ్ఛంలా తయారయ్యాడు.

కొత్త
క్రైం
సీరియల్

# డెత్ మెసేజ్



ఆ అవమానం ఎన్నోరోజులు తట్టుకోలేకపోయాడు. కొడకుకు ఉత్తరం రాసిపెట్టి తను ఆత్మహత్యచేసుకున్నాడు.

కన్నవాళ్ళు దూరం కావటం వల్ల ఆ యువకుడు ఒంటరిగా మిగిలిపోయాడు. తండ్రి ఉత్తరం చదివాడు. అందులో అతని తండ్రి అంతా వివరంగా రాశాడు. తను ఎందుకు ఆత్మహత్యచేసుకుంటున్నాడో కూడా చెప్పాడు. అది చదివి కోపంతో రగిలిపోయాడు. అప్పటికి అప్పుడు సుయోధనరావును చంపాలన్నంత అవేశం వచ్చింది. కాని అప్పటికి అతనికి పద్నాలుగు సంవత్సరాలు మాత్రమే. చదువుకునే వయస్సు. ఆ స్థితిలో అలాంటి నేరం చెయ్యటం ఆత్మహత్యతో సమానం. పైగా అతను దాడిచేస్తుంది మాములు మనిషిని కాదు. ఒక పెద్ద పోలీసు అధికారిని. అలాంటి వాడిని చంపటం అంత సులభంకాదు. పైగా ఆ అధికారి దగ్గరకు వెళ్ళటమే చాల కష్టం. పోలీసు సిబ్బందిని దాటుకుని మరివెళ్ళాలి. తరువాత చంపాలి. ఇలాంటివి సినిమాలలో నవలలలో మాత్రమే సాధ్యం. నిజజీవితంలో వీలుకాదు. అందుకే ఆ అబ్బాయి తొందరపడలేదు. కర్తవ్యం ఆలోచించాడు. ముందు చదువు పూర్తిచెయ్యాలని నిర్ణయించుకున్నాడు. డబ్బుకు కొదవ లేదు. అతని చదువుకోసం తండ్రి చాల డబ్బు బ్యాంకులో కూడపెట్టాడు.

దాదాపు ఇరవైలక్షలు ఉన్నాయి. ఆ డబ్బుతో అతని చదవు పూర్తవుతుంది. మంచి ఉద్యోగం కూడా వస్తుంది. ఆ తరువాత సుయోధనరావు గురించి ఆలోచించాలి. ఈ నిర్ణయం తీసుకోగానే అ అబ్బాయి మనస్సు శాంతించింది. పగ ప్రతికారం గురించి తాత్కాలికంగా మరిచిపోయాడు. తన మేదస్సును శక్తిని పూర్తిగా చదవుకు అంకితం చేశాడు.

అనుకున్న లక్ష్యం సాధించాడు. అన్ని క్లాసులలో మెరిట్ లో పాసయ్యాడు. క్రిమినాలజిలో పోస్ట్ గ్రాడ్యుయేట్ చేశాడు.అందులో ర్యాంకు సంపాదించాడు. తరువాత ఒక పెద్ద లా ఫర్మ్ లో చేరాడు. ప్రస్తుతం అక్కడే అతను పనిచేస్తున్నాడు.

చదువు పూర్తయింది. చేతిలో మంచి ఉద్యోగం ఉంది. డబ్బుకు పెద్దగా లోటు లేదు. దాంతో తన పగ మీద దృష్టి కేంద్రీకరించాడు.

ఆ నేపథ్యంలోనే కుసుమ అవినాష్ సుయోధనరావు గురించి వివరాలు సేకరించాడు.

★★★

రాత్రి పదిగంటలు కావస్తోంది. కుసుమ భోజనం పూర్తిచేసింది. తండ్రి తల్లితో కొంచంసేపు మాట్లాడింది. తరువాత తన గదిలోకి వచ్చింది. అప్పుడే ఆమె సెల్ చప్పుడు చేసింది. డిస్ ప్లే మీద నెంబర్ చూసింది. అది అన్ నోన్ నెంబర్. ఆమె కాంటక్ట్ లో లేదు. అయిన ఆన్ చేసింది.

“కుసుమగారేనా”అవతలనుంచి ఒక గొంతు వినిపించింది. అది కొంచం బొంగురుగా ఉంది.

“అవును. మీరెవరు”అంది విస్సుగ్గా.

“అది అంత ముఖ్యం కాదు. నేను చెప్పబోయేది ముఖ్యం.”

“నువ్వు ఎవరో చెప్పలేదు. నీ మాటలు వినమంటావు. నీకు ఏమైన మెంటలా”.

“నా మాటలు వింటే మెంటల్ నీకు వస్తుంది.”

“షటప్ ఇడియట్. ఫోన్ చేసింది కాకుండ పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నావు. పోలీసు రిపోర్ట్ ఇవ్వమంటావా.”

“ముందు నా మాటలు విను. తరువాత పోలీసు రిపోర్ట్ ఇవ్వు.”

“ముందు చెప్పదలుచుకుంది చెప్పు. విసిగించకు”అంది కుసుమ చిరాకుగా.

“నీకు అవినాష్ కు పెళ్ళి జరగదు.

కొత్త క్రైం సీరియల్

# డెత్ మెసేజ్

అది గ్యారంటీ.”

“ఆ విషయం చెప్పటానికి నువ్వు ఎవరు? జ్యోతిష్కుడివా” ఎగతాళిగా అంది.

“కాదు. మీ ప్రాణాలు తీసే యముడిని. నీకు అవినాష్ కు పెళ్ళికాదు. అది మాత్రం నిజం. ఇది బెదిరింపు కాదు. సత్యం. ఈ రోజు నుంచి అతనికి నరకం చూపిస్తాను. ప్రాణభయం అంటే ఎలా ఉంటుందో చూపిస్తాను. ప్రతిక్షణం భయంతో గడిపేలా చేస్తాను. నేనుఎందుకు పుట్టానా అని మదనపడే లా చేస్తాను. ఇదే నేను చెప్పదలుచుకుంది. ఈ విషయం అవినాష్ కు చెప్పు. వీలుఉంటే పోలీసులకు కూడా చెప్పు. నాకేం భయం లేదు. ఉంటాను. ఇంతటితో ఈ డెత్ మెసెజ్ లు ఆగిపోవు. తరుచూ వస్తుఉంటాయి. గుర్తుంచుకో. బై “అన్నాడు.

కుసుమ ఏదో చెప్పబోయింది. ఈ లోగా అతను లైన్ కట్ చేశాడు.

వణుకుతున్న చేతులతో సెల్ ఆఫ్ చేసింది కుసుమ. ఆమె మొహంలో రక్తం పూర్తిగా ఇంకిపోయింది. మాములుగా అయితే ఇలాంటి బెదిరింపు కాల్స్ పట్టించుకునేది కాదు. కాని ఈ కాల్ మాత్రం తేలికగా తీసుకోలేకపోయింది. కాల్ చేసింది ఎవరో తెలియదు. అతని ఉద్దేశం ఏమిటో కూడా తెలియదు. కాని కోపం కసి మాత్రం తెలుస్తున్నాయి. ఆ విషయం అతని గొంతులో కనిపిస్తోంది.

కారణం తెలియదు. ఈ కాల్ ను తేలికగా తీసుకోలేకపోయింది. వెంటనే అవినాష్ కు చెప్పాలనిపించింది. కాని అతను నమ్ముతాడో లేదో తెలియదు. తేలికగా కొట్టిపారేయ్యవచ్చు. పోని పోలీసులకు చెపితే. వాళ్ళు నమ్ముతారో లేదో. ఇది ఒక ప్రాంక్ కాల్ గా తీసుకోమని చెప్తారు. అది మాత్రం నిజం.

ఏం చెయ్యాలో తోచలేదు కుసుమకు. కర్తవ్యం ఏమిటో బోధపడలేదు. బొమ్మలా కూర్చుండిపోయింది. ఎంతసేపు కూర్చుందో తెలియదు. ఆలోచనలతో బుర్ర వేడెక్కిపోయింది. రిఫ్రెష్ రూమ్ లోకి వెళ్ళింది. వాష్ బేసిన్ పైప్ తెరిచింది. మొహం శుభ్రంగా కడుక్కుంది. తువ్వాలుతో తుడుచుకుంటు అద్దంవైపు చూసింది.

అంతే ఆమె శరీరం చల్లబడింది. మంచులో కూరుకుపోతున్నట్టు అనుభూతి చెందింది.

అద్దం మీద నీలంరంగు స్కెచ్ పెన్ తో ఒకే ఒక వాక్యం రాసుంది.”అవినాష్ కు ప్రమాధం తప్పదు.”

★★★

“మీకోసం ఎవరో వచ్చారు మేడం”అన్నాడు అటెండర్.

“ఎవరు? అంది మాములుగా ప్రభ.

“ఆమె పేరు కుసుమ. మిమ్మల్ని అర్జంటుగా చూడాలని చెప్పింది.”

ఒక్కసారిగా నిటారు అయింది ప్రభ. చూస్తున్న ఫైలు మూసింది. దాన్ని జాగ్రర్తగా డ్రాయర్ లో పెట్టి తాళం వేసింది.

మెల్లగా గదిలోంచి బయటకు వచ్చింది. ఎదురుగా విజిటర్స్ హాలు ఉంది. ఎవరైన గెస్ట్ లు వస్తే అక్కడే కూర్చుంటారు. ఒక కుర్చీ మీద కుసుమ కూర్చుని ఉంది.

“కుసుమ నువ్వా”అంది ప్రభ ఆశ్చర్యంగా.

“నీతో ముఖ్యమైన విషయం మాట్లాడాలి. ఎక్కడ కూర్చుందాం.”

“ఆ విషయం ఇక్కడ చెప్పకూడదా.”

“నేను చెప్పబోయేది నా వ్యక్తిగత విషయం. అందుకే ప్రైవేసి కావాలంటున్నాను”అంది కుసుమ.

“అయితే నా చాంబర్ లో కూర్చుందాం. అక్కడ ఎవరు రారు పద”అంది.

ఇద్దరు ప్రభ చాంబర్స్ లో

కొత్త
క్రైం
సీరియల్

# డెత్ మెసేజ్

కూర్చున్నారు. తలుపులు లోపలనుంచి లాక్ చేసింది. ఎవరైన వస్తున్నా అద్దం నుంచి కనిపిస్తుంది.

"ఇప్పుడు చెప్పు ఏమిటి సంగతి? అంది ప్రభ.

"అవినాష్ కు నాకు పెళ్ళి కుదరిందని నీకు తెలుసు కదా"అంది కుసుమ.

"ఈ విషయం ఆ రోజే చెప్పావు కదా. ఇప్పుడు ఏమైంది."

"ఈ పెళ్ళి జరిగేలా లేదు."

"ఏమైంది. అవినాష్ తండ్రి వద్దని చెప్పాడా."

"ఆయనకు నేనంటే చాల ఇష్టం. ఎప్పుడు నన్ను కోడలు పిల్ల అని సంభోదిస్తాడు."

"మరి ఏమిటి విషయం."

"మా పెళ్ళి మా రెండు కుటుంబాల ఇష్టంతో జరుగబోతుంది. కాని మూడో వ్యక్తికి ఈ పెళ్ళి ఇష్టం లేనట్టుగా ఉంది. అందుకే తన అభ్యంతరాన్ని కాల్ చేసి మరిచెప్పాడు."

"నీ మాటలు నాకు అర్ధంకావటంలేదు. మూడో వ్యక్తి అంటున్నావు. ఎవరా మూడో వ్యక్తి."అంది ప్రభ కించిత్ చిరాకుగా.

"అతను ఎవరో నాకు తెలియదు. కాని నా గురించి అవినాష్ గురించి అతనికి బాగా తెలుసు. అందుకే నిన్నరాత్రి కాల్ చేసి మా పెళ్ళి జరగదని హెచ్చరించాడు. అంతే కాదు అవినాష్ ను చంపుతానని కూడా అన్నాడు."

"ఈ కాల్ నిజమని నువ్వు నమ్ముతున్నావా.?

"అతని గొంతులో కసికోపం స్పష్టంగా కనిపించాయి. పైగా పోలీసులకు రిపోర్ట్ కూడా చెయ్యవచ్చని అన్నాడు. అదే నాకు భయం వేస్తుంది."

"నువ్వు అనవసరంగా భయపడుతున్నావు అనిపిస్తుంది. అది ప్రాంక్ కాల్ కావచ్చు. సీరియస్ గా తీసుకోకు"అంది ప్రభ.

"ప్రాంక్ కాల్ కు నిజమైన కాల్ కు తేడా గర్తించగలను. అతని గొంతు చాల స్థిరంగా ఉంది. ఎక్కడ తడబాటు భయం కనిపించలేదు. తను ఏంఅనుకుంటున్నాడో అదే మాటలతో చెప్పాడు. పైగా పోలీసులకు రిపోర్ట్ కూడా చెయ్యమని అన్నాడు. నిజంగా ప్రాంక్ కాల్ చేసేవాడు అయితే పోలీసుల ఊసు ఎత్తడు. పోని ఆ కాల్ సరదాకు చేశాడనుకుందాం. కాని అద్దం మీద రాసిన మాటలకు అర్ధం ఏమిటి? అవినాష్ కు ప్రమాధం తప్పదు"అని ఉంది.

"మైగాడ్ ఇది సీరియస్ విషయమే. అవినాష్ కు చెప్పావా? అడిగింది కంగారుగా ప్రభ.

"ఇంకా లేదు. నీతో ముందు చర్చించాలని వచ్చాను. నువ్వు సరే అంటే చెప్తాను."అంది కుసుమ.

"ఆలస్యంచెయ్యకు. వెంటనే చెప్పు. జాగ్రర్తపడతాడు".

"అంటే నిజంగానే అవినాష్ కు ప్రమాధం తలపెడతాడా"బేలగా అంది కుసుమ.

"ఛ నా ఉద్దేశం అది కాదు. ముందు రిలాక్స్ అవ్వు. ధైర్యంగా ఉండు. ముందు వేడివేడి కాఫీ తాగు. తరువాత ఏం చెయ్యాలో ఆలోచిద్దాం"అని టేబుల్ మీద ఉన్న ఫ్లాస్క్ అందుకుంది ప్రభ.

రెండు గ్లాసులలో కాఫీ పోసింది. ఇద్దరు తాగుతూ మౌనంగా ఉండిపోయారు. అరగంట తరువాత కుసుమ బయలుదేరింది.

(ఇంకా ఉంది )

ఈ వారం
కవితలు

# అమృత భారతికి  వందనం..!!"



## సాధారణ ప్రచురణకు ఎన్నికైన కవిత

ఉరికంబాలను ముద్దాడిన షహీద్ బిడ్డల ఖుర్బానీలతో
తడిసిన త్యాగభరితా!అమృతభారతీ! నీ వడిగావు..
దేశాభిమానమంటే జనులమీదా?జన్మభూమి మీదా?
నేనంటాను మట్టికాళ్ల మనిషి మీద.
ఎక్కడ మట్టి మనిషి గుడిసె గుండె మీద ఆత్మగౌరవ కేతనమై..
ముువ్వన్నెల జెండా తలెత్తి రెపరెపలాడుతుందో..
అక్కడ మట్టి తిలకాన్ని దిద్దుకొని "మా తుఝే సలామంటూ"
జాతి యావత్తూ "మిలే సుర్ మేరా తుమ్హారా!"బృందగానాన్ని ఆలాపిస్తుంది..
నే కలగంటున్న అఖండ ఆర్యావర్తనమా!అమృతకాల ఫలితమా!
దేశభక్తంటే జెండా రోజటి స్టేటస్ లు,సభలూ కావు..
మూతులు బిగియకట్టినా.. ప్రశ్నిస్తూ..ఆలోచిస్తూ..నవభారత నిర్మాణంలో
జాతికి ఊతమై నిన్ను నీవు జెండా కర్రగా ఎగరేసుకోవడం..!
దేశాభిమానమంటే హర్ ఘర్ తిరంగానే కాదు..
పొరిగిల్లూ నీ యిల్లూ ఒక్కటైన గుల్ దస్తా..
అరమరికలు లేని ఆత్మీయాలింగనాల మెహఫిల్!
చిహ్నాలూ గుర్తులకు లోబడని జష్న్!
పిడికెడు ముద్ద కోసం స్వాభిమానంతో చిందించే చెమటచుక్క కోసం
నిజాయితీగా పనిచేసే ఆ అలుపెరుగని హస్తాల వైపే
నా పయనమన్న టాగోర్! నా దేశాన్ని ఆ వైపుగా మేల్కొలుపు..!
యే మేరే వతన్ కీ లోగో.. జైహింద్ నినాదానాలతో
నేడు నా పుణ్యభూమి పులకించిపోగా..
మువ్వన్నెల జెండా అఖండ హిమవన్నగమంత రెపరెపలాడగా..
సుజలాం.. సుఫలాం..జననీ జన్మభూమి..
పావన సంజాతా!తల్లీ భారతీ! పుణ్యచరితా!నీకు వందనం..!!

బి.కళాగోపాల్

విన్నాల్సిన పాట



## ఆ పాత మధురాలు

# "హాయి హాయిగా ఆమని సాగే..."



దీకొండ చంద్రకళ

సంగీతం :ఆదినారాయణ ర
సాహిత్యం: సముద్రాల
పాడిన వాళ్ళు: ఘంటసాల ,జిక్కి
దర్శకత్వం :వేదాంతం రాఘవయ్య

మధురానుభూతులలో ఓలలాడించే లలిత శృంగార గీతిక హాయిని కలిగించే ఆమని సంగీత సుమసౌరభాల తోట ఎన్నిమార్లు విన్నా,ఎన్నేళ్ళు విన్నా... విసుగు కలుగనీయక, విన్నంతసేపూ మదికి సాంత్వన కలిగించే ఆనందాహ్లాదాల ఊట– ఆపాతమధురమైన ఈ పాట!

చక్కని సంగీత సాహిత్యాలకు అగ్రపీఠమేసిన చలనచిత్ర స్వర్ణయుగంలో 1957 లో విడుదలైన సువర్ణసుందరి చిత్రంలో వేదాంతం రాఘవయ్య గారి దర్శకత్వంలో సముద్రాల రాఘవాచారి గారి మేలిమి సాహిత్యం, ఆదినారాయణ రావు గారిని ఉత్తమ సంగీత దర్శకునిగా నిలిపిన హాయి గొలిపే బాణీ జతగూడగా అక్కినేని,అంజలీదేవిల అభినయ తావి అబ్బగా,కళాదర్శకులు వాలి చేతిలో రూపుదిద్దుకున్న అమృత రాగమాలిక ఇది.

హంసనాదం,కానడ,జోన్ పురీ,యమన్ కల్యాణి రాగాలలో ఘంటసాల,జిక్కిల యుగళ గళమాధుర్యంలో సాగిందిలా...

"హాయి హాయిగా ఆమని సాగే
హాయి హాయిగా ఆమని సాగే
సోయగాల గన ఓయీ సఖా
ఆ ఆ...హాయీ సఖా...
ఆ...ఆ...ఆ...
లీలగా పువులు గాలికి ఊగ
సనిద మదనిస
గమగమదనిస
రిసని దని సరి సని సరిసని
దనిని దనిని దని
మదద మదద మద
గరిగమదని
లీలగా పువులు గాలికి ఊగ
కలిగిన తలపుల వలపులు రేగ
ఊగిపోవు మది ఉయ్యాలగా...
జంపాలగా... ఆ...ఆ...ఆ..."

అంటూ మనను ఆమని సుమసౌరభాలలో తేలియాడించి,మదిని ఉయ్యాల జంపాలలూగిస్తుంది. స్వర మాధురిలో మునకలేయిస్తుంది.

ఏమో తటిల్లతిక మేమెరుపు మైమరుపేమో... మొయిలురాజు దరి మురిసినదేమో అంటూ తటిల్లతక మొయిలురాజును మోహించిందంటూ కవితాత్మకంగా...



వినాల్సిన పాట

# ఆ పాత మధురాలు

మేమెరుపు,మైమరుపు అంటూ
అందమైన పదాల పోహళింపుతో
వర్షఋతువును వర్ణిస్తూ
వలపుకౌగిలుల వాలి సోలి న
లలిత శృంగారాన్ని దృశ్యమానం
చేస్తూ...మదిని మధురానుభూతుల
ఊయలలూగిస్తారు.

పాత సినిమా పాటల్లో
చందమామ ప్రస్తావన లేని పాటలు
అరుదు.ఆకాశంలో చందమామ
పాటలో కనువిందు చేయాల్సిందే-
ప్రేయసీ ప్రియుల నడుమ వారధి
కావాల్సిందే-
ప్రేక్షకుల మనసులను
రంజింపజేయాల్సిందే!

చూడుమా చందమామ
అటు చూడుమా చందమామ
కనుమా వయారి శారద
యామిని కవ్వించే ప్రేమ,
అంటూ శరదృతు వర్ణనను చేస్తూ

"వగలా తూలే విరహిణిలా
మనసున మోహము రేపు
నగవులా"
అంటూ విరహమూ,మోహమూ
కలిగించే ప్రేరకాలను ఏకరువు
పెట్టి మదిని ఉయ్యాల
జంపాలలూగిస్తారు.
"కనుగవా తనియగా ప్రియతమా
కలువలు విరిసెనుగా
చెలువము కనుగొన మనసానంద
నాట్యాలుచేయునోయి"
అంటూ కలువబాలల అందాన్ని
కళ్లముందుంచుతారు.
పరవశింపజేసే అందమైన
ప్రకృతిలో ప్రణయజీవుల
తన్మయత్వాన్ని

"నిరిగమదనిస దనిస
సనిసగరిగ సరినిస దని మదనిస
నిరినిరి దనిదని మదమద
గమ గమగమ
దనిస గమ దనిస
దనిసా"
అంటూ సంగీత స్వరాలతో
ముక్తాయింపునిస్తారు.

ఇదే పాట హిందీలో
కుహూ-కుహూ-బోలే
కోయలియా అంటూ రఫీ, లతల
యుగళంలో వినవచ్చు.

kuhu-kuhu bole koyali-
ya, kuhu-kuhu bole koy-
aliya kunj-kunj me bha-
vare dole, gun-gun bole

kuhu-kuhu bole koyaliya

sajh singar ritu aayi ba-
sati

sajh singar ritu aayi ba-
sati

jaise naar koi ho rasvanti
da ni ni da ni ni da ni, ma
da da ma da da ma da

sa ni da ma da ni sa, ga ma
ga ma da ni sa re sa ni da
ni sa re sa ni sa re sa ni

sa re ga ma da na




sajh singar ritu aayi
basati jaise naar koi ho
rasvanti

daali daali kaliyo ko ti-
taliya chume

phul phul pakhadiya
khole, amrit ghole

kuhu-kuhu bole koyaliya

et www.hindign

kahe kahe ghata me biju-
ri chamaki

kahe kahe ghata me biju-
ri chamaki

ho sakta hai meghraaj ne
badriya ka shyam-shyam
mukh chum liya ho

ho sakta hai meghraaj ne
badriya ka

shyam-shyam mukh
chum liya ho

chori-chori man pachi
ude, naina jude aa

kuhu-kuhu bole koyaliya



# “వండర్”

నవల





పద్మావతి రాంభక్త

ఆర్.జె. పెలాషియో అనే అమెరికన్ రచయిత్రి రాసిన పిల్లల నవల “వండర్”. ఈ నవల ఎన్నో అవార్డులు గెలుచుకోవడమే కాక జూలియా రాబర్ట్స్ నటించిన సినిమాగా 2017లో నిర్మించబడింది. ఈ నవల ఎన్నో వేల ప్రతులు అమ్ముడుపోయి సంచలనం సృష్టించింది.

రచయిత్రి నవల రాయడానికి ముందు తన పిల్లలతో ఐస్ క్రీమ్ పార్లర్ కు వెళ్ళినపుడు ఒక అమ్మాయిని గమనించింది. ఆ అమ్మాయి ముఖంలో కళ్ళు, ముక్కు ఏదీ సక్రమంగా లేకపోవడంతో పాటు అదొక మాదిరిగా ఉండడం చూసింది. చిన్నపిల్లలు ఆ ముఖం చూసి గుక్కపెట్టి ఏడవడం కూడా రచయిత్రికి అనుభవమైంది. ఆ అనుభవం తాలుకు ఆలోచన వెంటాడడంతో ఆమె దానిని ఎంతో చైతన్యవంతమైన నవలగా మలిచింది.

నవలలోని కథలోకి వస్తే ఆగస్ట్ అనే పసివాడు ఒక వింత ముఖంతో పుడతాడు. అతడి కళ్ళు దాదాపు బుగ్గలపైకి జరిగిపోయి, చెవులు ఉన్నాయో లేవో అన్నట్టు ఉంటాయి. తల్లిదండ్రులు అతడిని ఎంతో ప్రేమగా పెంచుకుంటారు కానీ ఎప్పుడైనా బయటకు వెళ్ళినపుడు ఆ అబ్బాయిని అందరూ వింత జంతువును చూసినట్టు చూడడం కుటుంబసభ్యులను బాధిస్తుంది. ఆ పిల్లాడి అక్క ఒలీవియా కూడా తమ్ముడంటే ప్రాణం పెడుతుంది. సమాజపు వింత చూపుల నుండి కాపాడడానికి తల్లి ఆగస్ట్ బడికి పంపకుండా ఇంట్లోనే విద్యను బోధిస్తూ ఉంటుంది. కానీ కొన్నాళ్ళకు అతడికి బోధించడానికి ఆమెకు వీలుకాకపోవడంతో తల్లిదండ్రులిద్దరూ ఆగస్ట్ ను బడిలో చేర్చాలనే ఆలోచన చేస్తారు. బడికి వెడితే అందరూ తన ముఖం చూసి అసహ్యించుకుంటారని భయపడి ఆగస్ట్ బడికి వెళ్ళనని మారాం చేస్తాడు. చివరికి అతడిని ఒప్పించి తల్లిదండ్రులు బడిలో చేర్పిస్తారు.

బడికి వెళ్ళడం మొదలుపెట్టిన దగ్గర నుండి ఆ పసివాడికి కష్టాలు మొదలవుతాయి. అతడి గురించి గుసగుసగా మాట్లాడుకోవడం, చూడగానే ముఖంలో రకరకాల భావాలు వ్యక్తం చేయడం, చివరికి అతడి స్పర్శకు సైతం దూరంగా ఉండడం ఆగస్ట్ ను ఎంతో బాధపెడతాయి. మొదట అతడిని మామూలు పిల్లవాడిగా పరిగణించడానికి, బడిలో చేర్చుకోవడానికి స్కూల్ యజమాన్యం ఆలోచిస్తుంది. కానీ అతడికి బుద్ధిమాంద్యం లేదని ఇంటర్వ్యూ చేసి గమనించాక ఆగస్ట్ ను అనుమతిస్తుంది.

బడిలో అతడు అనుభవించిన ఒంటరితనం, అతడికి గుచ్చుకున్న చులకన చూపుల గురించి పిల్లవాడి ద్వారానే కథగా చెప్పిస్తుంది రచయిత్రి. ఆ తరువాత అతడితో

## చదవాల్సిన పుస్తకం





స్నేహం చేసిన సమ్మర్ అనే అమ్మాయి గురించి చెప్తుంది. తనను రకరకాలుగా ఆట పట్టించి అవమానించిన పిల్లల నుండి తప్పించుకున్న ఆగస్ట్ ఇల్లు చేరాక తనలో తనే కుమిలిపోతాడు. ఆ క్రమంలో అతడికి తల్లిదండ్రులతో పాటు వియా అనే ముద్దుపేరుతో పిలవబడే ఒలీవియా అండగా నిలిచి ఊరడించి ధైర్యం చెబుతారు.

కొన్నాళ్ళకు ఆగస్ట్ తో మరి కొందరు స్నేహం చేస్తారు. అతడితో పాటు బడిలో ఒకే టేబుల్ పై కలిసి కూర్చుని భోజనం చేస్తారు. ఈ పరిణామాలతో ఆగస్ట్ కాస్త తెప్పరిల్లుతాడు. తనను అవమానిస్తూ మాటలాడే వారి మాటలను తేలికగా తీసుకుని చిరునవ్వుతో జయించడం నేర్చుకుంటాడు.

ఆగస్ట్ దృష్టి కోణం నుండే కాకుండా, అతడి పరిచయస్తుల కోణం నుండి కూడా రచయిత్రి కథ చెబుతుంది.

నవలలోని కథను చిన్న చిన్న ఉప కథలుగా విడగొట్టి రాయడంతో, కథలోకి పాఠకులు సులభంగా వెడతారు.


స్కూల్ వారు పిల్లలు అందరినీ విహారయాత్రకు తీసుకెళ్ళినపుడు కొందరు దుండగుల వంటి పెద్ద తరగతుల పిల్లల నుండి ఆగస్ట్ ను అతడి స్నేహితులు ఎలా రక్షించారన్నది రచయిత్రి ఎంతో సమర్ధవంతంగా రాసి పాఠకులలో ఉత్సుకతను రేకెత్తిస్తారు. చివరకు నవల ముగింపులో "వండర్" అనే శీర్షికకు న్యాయం జరుగుతుంది.

ఈ నవలలో సమాజంలోని వికృతపు కోణాలు రచయిత్రి చూపిస్తారు. పిల్లల సంగతి సరే, పెద్దలు సైతం పసివారి పట్ల ప్రేమ చూపకుండా ఎంత నిర్దయంగా ఉంటున్నారని చదివి తెలుసుకున్నాక మనకు గుండె బరువెక్కుతుంది. స్కూల్లో టీచర్ కొన్ని మంచి వాక్యాలను పిల్లలకు పరిచయం చెయ్యడం ఎంతో బాగుంది.

ఈ క్రింది వాక్యాలను చూడండి

"When given the choice between being right or being kind, choose kind" –Dr. Wayne W. Dyer

"Kind words do not cost much. Yet they accomplish much"–Blaise Pascal




"Your deeds are your monuments "

ఇటువంటివే మరిన్ని అర్థవంతమైన వాక్యాలుంటాయి
ఇవి కదా పసివారికి బోధించి వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దవలసినది.
ఇటువంటి మంచి నవల ప్రపంచానికి అందించినందుకు రచయిత్రిని అభినందించాల్సిందే కదా!!!

★★★

SUMATHI TV Channel సుమతి

చూడాల్సిన సినిమా

ఆణిముత్యాలు

# ఓపెన్ హైమర్



ఈదర శ్రీవిద్య



ఇటీవల విడుదలైన ఆంగ్ల చిత్రం ఓపెన్ హైమర్ అత్యంత వివాదాస్పదమైంది. ఈ చిత్రం అణుబాంబును కని పెట్టిన ఒక శాస్త్రవేత్త ఆత్మకథ. రెండవ ప్రపంచయుద్ధ సమయంలో లెఫ్టినెంట్ జనరల్ లెస్లీ గ్రోవ్స్, రాబర్ట్ ఓప్పెన్ హోమర్ అనే భౌతిక శాస్త్రవేత్తను 'మాన్ హట్టాన్' ప్రాజక్టు కోసం నియమిస్తాడు. అత్యంత రహస్యంగా కొనసాగే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశ్యం అణుబాంబును తయారు చెయ్యడమే.

ఈ చిత్రాన్ని పులిట్జర్ బహుమతి పొందిన 'అమెరికన్ ప్రామితీస్'', " మేకింగ్ ఆఫ్ ఆటంబాంబ్ పుస్తకాల ఆధారంగా నిర్మించారు. అప్పటికే ఓపెన్ హైమర్ పైన బిబిసి ఏడువారాల సీరియలు ప్రసారం చేసివుంది .

1945 జులై 16న, ప్రాజెక్టు పూర్తి అవ్వటంతో అణు బాంబు అమెరికా ఆయుధాల అంబుదిలో చేరుతుంది. తదనంతరం అ అణుబాంబును జపానులోని హిరోషిమా, నాగసాకి అనే పట్టణాలపై ప్రయోగించటంతో కొన్ని లక్షల మంది ప్రాణాలు కోల్పోవటమే కాక, జర్మనీ, జపాన్ లు లొంగి పోవడంతో రెండవ ప్రపంచ యుద్ధం ముగుస్తుంది.

ఈ విజయాని కంతటికీ కారకుడైన ఓపెన్ హైమర్ ఒక్కసారిగా దేశ ప్రజలకు పెద్ద హీరోగా అనిపిస్తాడు. కాని కొద్ది కాలానికే అతనికి కమ్యునిష్టుదేశాలతో సంబంధాలున్నాయనే అభియోగంతో అత్యంత ప్రమాదకర వ్యక్తిగా ప్రభుత్వం ప్రకటిస్తుంది. అక్కడితో ఓపెన్ హైమర్ భవిష్యత్తు అంధకారంలోకి కూరుకు పోవటమే కాక, విజ్ఞాన శాస్త్ర) వర్గానికి బలిపశువుగా మారతాడు.

జపాన్ పైన అణుబాంబు ప్రయోగం కేవలం ఒక శాస్త్ర ప్రయోగం సరిగ్గా పని చేస్తుందా లేదా అనే పరీక్ష మాత్రమే అని అమెరికా ప్రభుత్వం ప్రకటిస్తుంది. ఈ ప్రయోగం వల్ల పసిఫిక్ మహా సముద్రం ప్రాంతంలోని కొన్నిలక్షల మంది ప్రాణాలు కాపాడిన ఘనత ఈ ప్రయోగానిది , లేదంటే యుద్ధం వల్ల వీరందరూ ప్రాణాలు కోల్పొయేవారు అని తన చర్యను సమర్థించుకుంది అమెరికా.

కాని ఆల్బర్ట్ ఐన్స్టీన్ వంటి గొప్ప భౌతిక శాస్త్రవేత్త కూడా

చూడాల్సిన
సినిమా

# ఓపెన్ హైమర్





అప్పటికే ఓటమితో తల వంచిన జపాన్ పై అణు బాంబు ప్రయోగించటాన్ని క్షమించరాని నేరంగా పరిగణించాడు. అణుబాంబు వల్ల ఎంత వినాశనం చేకూరుతుందో చెప్పటానికే దాన్ని తయారు చేశానని, ఓపెన్ హైమర్ సమర్థించుకున్నా, ప్రత్యర్థుల చేతుల్లోకి, అణుబాంబు వెళితే దేశం ఎంత వినాశనాన్ని ఎదుర్కోవలసి వస్తుందో ఊహించ లేకపోయాడని అప్పటి అమెరికా ప్రధాని ట్రూమాన్,ఓపెన్ హైమర్ ను తప్పుపడతాడు.

నిజానికి ఓపెన్ హైమర్ ప్రపంచానికే ఓ గొప్ప గుణపాఠం నేర్పాడు. అతను సృష్టించిన అణుబాంబు ప్రపంచాన్ని ఎవ్వరూ మార్చనంతగా మార్చి వేసింది. అతను ప్రపంచానికి తనని తానే నాశనం చేస్తుకునే శక్తిని అందించాడు. బహుశా ఇది అతని ఒక్కడికే సాధ్యమైయ్యింది. ముందు ముందు కూడా మరెవ్వరికీ సాధ్యం కాదేమో? అణుబాంబు తయారు చేసి నందుకు అందరూ అతన్ని నిందిస్తున్నారు కాని, ఈ అణు బాంబు వల్లె, మళ్ళీ 1945 తరువాత ప్రపంచయుద్ధాలు తలెత్త లేదన్నది వాస్తవం. ఒక రకంగా ఇది ఓపెన్ హైమర్ సాధించిన విజయమే.

తదనంతర కాలంలో అమెరికా ప్రకటించినది ఏమాత్రం ప్రయోగం కాదని, ప్రపంచాన్ని గుప్పిట్ల పెట్టు కోవటానికి అమెరికా పన్నిన కుట ) అని వెలుగులోకి వస్తుంది. ఓపెన్ హైమర్ ను కూడా నమ్మించి మోసగిస్తుంది అమెరికా ప్రభుత్వం . అవసరం తీరిని తరువాత, అతని మీద నిరాధార ఆరోపణలు మోపి పదవుల నుండి తొలగిస్తారు. కాని దేశం పట్ల అతని చిత్త శుద్ధి, ప్రేమ, అభిమానం తెలిసిన ఆ దేశ ప్రజలు అతన్ని మెచ్చుకోకుండా ఎలా వుండగలరు.

మన దేశంలో ఈ చిత్రం విడుదలయిన తరువాత, అత్యంత వివాదాలకు నెలవయింది. దీనికి కారణం మన దేశ ప్రజలు అత్యంత పవిత్రంగా భావించే. భగవద్గీత పట్ల అనుచితంగా ప్రవర్తించటమే.

చిత్రంలోని హీరో, హీరోయిన్లు పడకగదిలో శృంగారంలో పాల్గొంటూ భగవద్గీత గురించి ప్రస్తావిస్తారు. శృంగారంలో పాల్గొంటూ ఓపెన్ హైమర్ భగవద్గీతలోని "నేనే మృత్యువును, నేనే ఈ ప్రపంచాన్ని నాశనం చేసేది, నీవు కేవలం నిమిత్త మాత్రుడవు" అని శ్రీ కృష్ణుడు అర్జునునికి చెప్పిన సందేశాన్ని హీరోయినుకు వినిపిస్తాడు. ఇటువంటి వివాదస్పదమైన అంశాల వల్ల చిత్రం యొక్క



ఆత్మ నశిస్తుంది.ఇప్పటికే దీని పట్ల మనదేశం లోని హిందూ సంఘాలు షరా మాములుగా ఆందోళనలు చేపట్టాయి .

ప్రపంచానికి అతను మృత్యువును పరిచయం చేసినా, అతని మేధస్సు, విజ్ఞానం, నిజాయితీ అతన్ని వేయి సూర్యుళ్ళు ఇచ్చే వెలుగును నింపాయి. ఈ చిత్రంలో వ్యవస్థలను రాజకీయనాయకులు, ఏ విధంగా నాశనం చేస్తున్నారో ఓపెన్ హైమర్ జీవిత చరిత్ర ద్వారా కళ్ళకు కట్టి నట్లు చూపింది.

అమెరికాలోనే కాదు మన దేశంలో కూడా రాజకీయ నేతలు వ్యవస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుని, తమకు నచ్చని వారిపై వాటిని ఉసిగొల్పుతూ, వాటి నిబద్ధతను, విలువలను దిగజారు స్తున్నారు. తద్వారా క్రమేణ వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం పోయిన రోజు సమాజంలో అరాచకం బయల్దేరుతుంది .★★★

# పరుగులు తీసే నీ పయసునకు ..!



యలమర్తి అనూరాధ

"వదినా " అంటూ వచ్చింది.

ఎదురింటి విశారద

ఆ మాట వినిగానే చేతులు తుడుచుకుంటూ వనిటింట్లో నుండి వచ్చింది మధురిమ

"రావదినా! వారం రోజుల నుంచి కనిపించ లేదు. నేనే వద్దామని అనుకుంటున్నాను ".

ఏమీ రావటం మధు ఇల్లంతా ఏడుపులు, మనసు మనసులో లేదు"

ఆమె గొంతు గార్ధవం అవటం తెలుస్తునే ఉంది.

" దా! ఇలా కూర్చో " అని డైనింగ్ టేబుల్ కుర్చీలో కూర్చో పెట్టిందావిడును .

"అసలు ఏమైంది? నిదానంగా చెప్పు "

"ఏముంది? ఈ కాలం పిల్లలు తెలింసిదే గా కొంపమీదకు ఏ ప్రేమ వ్యవహారం తెచ్చిపెడతారో ఎవరికీ తెలియదుగా",

"ఏం? సంతోష్ ఏమయినా చేసాడా ఏమిటి?"

"అలా నెమ్మదిగా అడుగుతా వేమిటి మధు , బ్రాహ్మణ కులంలో పుట్టి సత్ సంప్రదాయంలో పెరిగిన వీడు మేము ఒప్పుకో మని ,ముస్లిములు అమ్మాయిని ఏకంగా పెళ్ళి చేసుకుని తెచ్చేసాడు.

ఇప్పుడు చెప్పు"నేను బాధ పడాలా వద్దా?"

" ప్రేమిస్తే, అంటే వదినా కులాలు, మతాలు అడ్డుగోడలు వాళ్ళకు కనిపించావు,చేధించుకుని దూసుకు పోతారు"

"ఈయనయితే వారం నుంచి బయటకు వెళ్ళ లేదు. ఈ విషయం బయటకు పొక్కితే పరువు పోతుందని .మా కులం వాళ్ళంతా వెలి వేసినట్లు చూస్తారని"

" ఓదినా ! మీరు మరీ ఎక్కువుగా అలుచించ కండి. ముందు మనమే అలా అలోచిస్తే ఇక బయటి వారికి ఏం సమాధానం చెబుతాము ?"

"బయటి వారి సంగతి తర్వాత , మడి, గిడి అని వేరే కులపు వాళ్ళని ఇంట్లోకే రానివ్వం. అలాంటిది ఇప్పుడు ఈ అమ్మాయి ఇంట్లోనే ఉంటుంది అంటే ఒంటి మీద తేళ్ళు , జెర్రులు పాకినట్లు ఉంది".

"వదినా! ఆ అమ్మాయి ముఖం మీద కులం ఏమిటని రాయలేదుగా, మనసుకు సర్ది చెప్పుకోండి. పెళ్ళి కాకముందు అయితే నచ్చ చెప్పగలం. ఆ అవకాశం కూడా వాళ్లు ఇవ్వ లేదుగా"

నీకు ఏ బాధ లేదు. పిల్లలు ఇద్దరూ బుద్ధి మంతులు, మీరు చెప్పిన వాళ్ళనే చేసుకున్నారు. అందరూ అలా ఉండరుగా . అదృష్టం మీకే దక్కింది"

" ఏమో! వదినా! ఏదీ మన చేతుల్లో లేదు. అన్నిటికీ మనం సిద్ధప డి ఉండాలి అన్నదే నా అభిమతం"

"ఎంత సర్దుకు పోదామన్నా కుదరటం లేదు మధు వాళ్ళు. నాన్ వెజ్, మేము వెజ్."

దానికి సమాధానం చెప్ప లేనట్లు కాసేపు మౌనం వహించింది.

"ఇవన్నీ ఎలాగో భరిద్దాం అనుకుంటే వేరే కాపురం పెట్టుకుంటామని వెళ్ళిపోతామని మరో రగడ.

" అవునాఁ ? "

సీరియల్

# పరుగులు తీసే నీ వయసునకు ..!

**జరిగిన కథ**

ధృతి ఇంజనీరింగ్ కాలేజిలో చేరుతుంది. కాలేజిలో రాగ్గింగ్ గురుంచి ఆందోళన చెందుతుంది .కాలేజిలో తన మొదటి రోజు అనుభవాలాను తన తల్లి, అన్నలతో పంచుకుంటుంది ధృతి. కాలేజిలో ధృతి కి ప్రవాహ పరిచయం అవుతుంది.పక్కింటి ప్రభాకర్ కూతురు సరసు కనిపించకుండా పోతుంది. ధృతి వెతకటానికి బయలుదేరుతుంది .సరసు ఒక ఆటో డ్రైవర్ తొ వెళ్లిందని తెలిసి ప్రభాకర్ దంపతులు బాధపడతారు . తిరిగి వచ్చిన సరసును ఆమె బావ బర్ధవ్ కిచ్చి పెళ్లిచేస్తారు . ధృతి కి సామ్రాట్ , కృపాల్ , బాంధవ్ స్నేహితులవుతారు .ధృతి , సామ్రాట్ సి .ఆర్ లు గా ఎన్నుకోబడతారు . వారి ఆరుగురి స్నేహం మరింత బలపడుతుంది .

**ఇక చదవండి**

“ఆఁ! పిల్లాడిని చూడకుండా నేను ఉండగలనా? ఇందుకేనా మనం పిల్లల్ని పెంచి పెద్ద చేసింది. చివరకు మిగిలేది ఈ కడుపుకోతేనా? “

ఆవిడ అడిగే ఏ ప్రశ్నకు తల్లిగా తన దగ్గర సమాధానం లేదు. అనుభవించటం తప్ప మరో దారి లేదు. అది ఎలా చెప్పాలి?

“ఆనంద్ విహార్ కాలనీ” అని స్నేహితుల మంతా కలిసి సంతోషంగా ఉండాలని అందరం డ్యూప్లెక్సు లు కలసి కట్టుకున్నాము . ఇప్పుడు ఈ ఆనందమే మన ఇంట్లో ఉండదని వెళ్ళి పోతుంటే బాధగా ఉంది మధు .

“బాధపడకు కష్టాలు ఎల్లకాలం మనతో ఉంటాయా ?కాలం గడిస్తే అన్నిటికి పరిష్కారం లభిస్తుంది “

“ఏమో! అదేమో నాకు కనుచూపు మేరలలో కనిపించటం లేదు. ‘ఉన్నదంతా ఇంటికి పెట్టేశాం. అమ్మాయి పెళ్ళికి ఎదిగింది . రేపు. దాని పెళ్లి చేయాలంటే ఈ ఇల్లు అమ్మాల్సిందే. వేరే దారి లేదు “?

“వేరే కాపురం పెట్టినంత మాత్రాన ఆ బాధ్యతలకి దూరంగా వెళతాడు సతీష్ అని ఎందుకు అనుకుంటున్నావు ?”

“ఏమో? ఎవరు చెప్పగలరు? పెళ్ళి అయ్యాక పెళ్ళాం బెల్లం,అమ్మ అల్లం అన్నారుగా పెద్దలు. పెళ్ళిళ్ల ముందు పిల్లలు వేరు , పెళ్ళి అయ్యాక వేరు ఎన్ని కుటుంబాలు చూడటంలేదు .

సతీష్ అన్నీ తెలిసిన వాడు. ప్రేమ విషయంలో అలా చేసి ఉండవచ్చు. బాధ్యతలు మరిచి పోడు .. నువ్వేం బెంగ పడకు.”

“అదే ఉండలేక పోతున్నాను”

“”ఆపద వచ్చాక ఎలాగూ తప్పదు. రాక ముందే అది వస్తుందని ఊహించు కొని ఇప్పటి నుంచీ బాధ పడటం ఎందుకు అదే జరిగితే మేమం లేమా? బుద్ధి చెప్పటానికి”

“ సరే వెళతాను. ఆంతా ఆ శ్రీరాముడే చూసుకోవాలి...

“ వద్దు. ఏమీ తినాలని లేదు. నాకొడుకు చేసే పనులు అరాయిన్చుకోవాలిగా ?”

ఆమె మాటల్లో నిర్లిప్తిత మధురమను కలచి వేసింది. ఈ ప్రేమ వివాహాలు మంచివా ? చెడ్డవా? మదిలో ప్రశ్న మార్కు చిన్ని దల్లా భూతంలా పెద్దదై ఆమె మెదడునంతా ఆక్రమించింది.

రోజూ పదకొండున్నర సమయంలో అలా వచ్చి కూర్చుని ఆ కబురూ,ఈ కబురూ మాట్లాడి తను పెట్టిన టిఫిన్ అని వెళ్ళేది. ఈ మధ్య రావటం లేదేమిటా అన్న నానికి సమాధానం దొరికింది.

కానీ అది కలతనే మిగిల్చింది.

★★★

సాయంత్రం టీ తాగినప్పుడు భర్తతో జరిగిన విషయం అంతా చెప్పింది .

అయ్యో! అలా జరిగిందా ? అని బాధ పడ్డాడు,ధర్మతేజ

“ప్రేమ వివాహాలు ఎక్కువైపోయాయి. ప్రేమించకపోతే తప్పు చేసిన వాళ్ళము అన్నట్లుంది.

సీరియల్

# పరుగులు తీసే నీ వయసునకు ..!

వ్యవహారం. వయసుతో సంబంధం లేదు. మరీ చోద్యంగా ఎల్. కే .జీ నుంచి ప్రారంభమవుతున్నాయి అంటే ఏం చెప్పాలి?"

"రోజులు ఒకేలా ఉండవు ?"

"అవుననుకోండి కానీ ,ఈ సినిమాలు కూడా సగం చెడగొడుతున్నాయి . పిల్లలను రోడ్డు మీద జులాయిగా తిరిగే వాళ్ళను హీరోలుగా చూపెడుతున్నారు. దానితో అడపిల్లలు ఉద్యోగం ఉందా? లేదా? తనను పోషించ గలడా? అని ఏమి పట్టించుకోకుండా ప్రేమలో పడి పోతున్నారు."

తనలో తనే అనుకుంటున్నట్లుగా మాట్లాడింది మధురిమ ,కానీ కాస్తయినా ఆ విషయం ఆలోచించాలని లేదు .రేపు ప్రొద్దున ఎలా గడుపుతారు అన్నది చూసుకోవాలిగా. సంతోష్ సాఫ్ట్ వేర్ కాబట్టి అమ్మాయికి ఆ సమస్య రాదు' నేను అందరి గురించే మాట్లాడు తున్నాను"

"రేపు మన ధృతి సంగతి ఏమిటి ?"

"మధూ! అలాంటి ఆలోచనకే రానివ్వకు."

"ఏమో "

"అదే వద్దంటున్నాను "

"నాకేమైనా ఇష్టమా ఇలాంటివి ఆలోచించటం?"

"ఈ మధ్య "కృపాల్ పేరు దాని నోటి వెంట బాగా వినిపిస్తోంది. "

"కాలేజీలో ఇలాంటి స్నేహాలు మామూలే. ఈ విషయం గురించి పెద్దగా ఆలోచించి నీ మనసు పాడు చేసుకోకు. నువ్వు మూలనపడ్డావంటే మన కుటుంబమే పడిపోతుంది"

"అదేం లేదు లేండి" అని తాగిన టీ కప్పులను లో పలకి తీసుకు వెళ్ళిపోయింది , మధురిమ

. ఆలోచనల్లో పడ్డాడు ధర్మ తేజ కూడా!.

★★★

సాయంత్రం కేలేజి నుంచి వచ్చిన ధృతికి ఈ విషయం చెప్పేదాకా మనసు మనసులో లేదు,మధురిమకు

అంతా విన్న ధృతి ఏమీ మాట్లాడ లేక పోయింది.

పరువు – ప్రతిష్ట అని పెద్దలూ, అవి ఏమి అక్కర్లేదు, మనసులు కలవలమే చాలు అనే యువతరం మధ్య ఈ సంఘర్షణ ఈ మధ్య మామూలు విషయం అయిపోయింది.

ధృతి మౌనాన్ని వేరేగా అర్ధం చేసుకున్న మధురిమ

"నువ్వు మాత్రం ఏం చెబుతావ్ ? మీరంతా ఒకటేగా ఒకే వయసు

"అలా ఎందుకు అనుకుంటా వమ్మ అందరూ ఒకలా ఎలా ఉంటారు ?"

"నీకు రవితేజా తెలుసుగా. అతను కాలేజీలో ఓ అమ్మాయి స్నేహం చేసాడు. దాదాపుగా పెళ్లి చేసుకుందాం అనేన్త దాక వెళ్ళారు .కానీ వాళ్ళ అమ్మ ఇష్టపడలేదు .తను రెండవ తరగతి లోనే తండ్రి చని పోతే తనను అంత వాడ్ని చేసిన తల్లిని బాధపెట్టలేక వాళ్ళిద్దరూ విడిపోయారు. మరి దీన్ని ఏమంటావు" అమ్మా!"

"అలా అయినా నాకు బాధేనే. తల్లి మాట నిలబెట్టాడు. కానీజీవితంలో అతనికి ప్రేమ దక్కించుకో లేక పోయానన్న విషయం బాధిస్తూనే ఉటుందిగా. పెద్ద వాళ్ళ పరువు– ప్రతిష్ట గెలిస్తే ప్రేమ ఓడి పోతుంది. ప్రేమ గెలుస్తే వారి గౌరవం పోతుంది.ఏమిటో ఈ సమస్యలు ?"

"అమ్మా!!!! అందరి సమస్యలూ నీవే వన్నట్లు ఎందుకు బాధ పడతావు? ఎక్కడివి అక్కడ వదిలెయ్యి అమ్మ . నువ్వు మంచిగ ఉండాలి. అదే మాకు కావల్సింది అంది అమ్మ కళ్ళలోకి ప్రేమగా చూస్తూ

"అంతేలే ఎవరి గురించాయినా ఆలోచించగలం కానీ ఆ బాధను

## సీరియల్

ఎత్తుకోలేంగా. కానీ మనిషన్నాక మానవత్వం ఉండాలి. తన గురించే కాక అందరి గురించి ఆలోచించాలి.చేతనైనంత సాయం చెయ్యాలి "

"అమ్మా!ఆకలేస్తోంది అన్నం పెట్టు ' ఆమె ఆలోచనలను దారి మళ్ళించటానికి .

"అయ్యో, నేనా విషయమే మరిచిపోయాను , తెస్తాను ఉండు" అంటూ లోపలి వెళ్ళింది మధురిమ.

అమ్మయ్య అనుకుంది ధృతి

★★★

కాలం ఎవరి కోసం ఆగదు అన్నట్లు ,మొదటి సంవత్సరం అయిపోయి రెండవ సంవత్సరం లోకి అప్పుడే వచ్చేసామా అనుకునే లోపే రెండవ సంవత్సరం చివరకు వచ్చేసారుస్నేహితులంతా . ఒకరికి ఒకరుగా బాగా కలిసి పోయారు.

ధృతి మాత్రం కృపాల్ కు మరింత చేరువయ్యింది.

కాకపోతే ఎవరైనా తాము గీసుకున్న లక్షణ రేఖ బయేటే.

కాలేజీ చదువులు కంటే ప్రేమలు ఎక్కువైపోయాయి . ఇప్పటి విద్యార్థులలో అసలు ప్రేమించని వాళ్ళు, కాలేజీలో లేరేమో అన్నట్లుంది వ్యవహారం .

సామ్రాట్ వన్ సైడ్ లవర్ గా మిగిలిపో యాడు.

ఇక బాంధవ్ కి చిన్నతనం నుంచి నాలిగిళ్ళ అవతల ఉన్న అనన్య అంటే ఎనలేని ప్రేమ.

కోపాలు, తాపాలు, అలకలు వాళ్ళకు మామూలే. కొట్టుకుంటు ఉంటారు.. కొన్నాళ్ళు మాట్లాడుకోరు, మళ్ళీ దగ్గరవుతూ ఉంటారు.

మాధురికి జీవితం లో ఈ ప్రేమ గురించి ఆలోచించేంత తీరిక లేదు.

ఇక ప్రవాహకి అందరూ దగ్గర వారే కానీ తన మనసుకు ఎవరూ చేరువ కాలేదు.

నెలాఖరు లో 'ఫెస్ట్' ఉండటం వలన వాళ్ళందరూ కలిసి స్క్రిప్ట్ తయారు చేసుకున్నారు. స్క్రిప్ట్ ధృతి, కృపాల్ కలిసి రాసారు. డైరెక్షన్ బాంధవే సలహాలు అందరివి .

'హీరో' 'రాకేష్' ని , గాయని 'విచిత్ర' ను ఆహ్వానిం చారు ఫెస్టికి

ఇక వారి అభిమానులకు ఇదంతా పండగ లానే ఉంది. ఇది తెలిసినప్పటి నుంచీ అందరూ ఆ రోజు కోసం ఎదుకు చూస్తున్నా రు.

చివరకు ఆ రోజు రానే వచ్చింది .

అంతా హడావిడే .

(ఇంకా ఉంది )

### మధ్యతరగతి కుటుంబాలు

బుర్ర నిండా ఆలోచనలు

మనసుకు తగిలే గాయాలు

కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని

కటిక దరిద్ర మధ్య తరగతిలో

నిరుద్యోగ నిర్భాగ్యుడను

ఏదో సాధించాలనే ఆశయం

సాధించేందుకు లేని అవకాశం

మనస్సును చంపుకుని

ముఖంలో చిరునవ్వు నింపుకుని

సమాజంలో సంతోషంగా కదులుతూ

అడుగులు తడపడి క్రింద పడి

భారం అవుతున్నా

నమ్ముకున్న వారి చేయి విడువక

కష్టాన్ని నమ్ముకుని

కంటికి కునుకు లేక

కార్యాలను సాధిస్తూ

నా అని కాకుండా

మా అనే పదం కోసం పాటు పడటమే మధ్యతరగతి కుటుంబం

ఆనందం ఆమడ దూరం

అవసరాలు వెన్నంటి నీడై కదిలే

కాటికి కదిలే తరుణంలో

కాటిలో కాలే కట్టెల వలే

లెక్కలేష్కు చేసే ఖర్చులు మా మధ్యతరగతి కుటుంబాలు....!!!!

–కిడాల శివకృష్ణ

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ



# సెకండ్ ఇన్నింగ్స్

**శింగరాజు శ్రీనివాసరావు**

పూజ పూర్తి చేసుకుని వచ్చి హాలులో కూర్చున్న మనోహరరావుకు టిఫిను తెచ్చి చేతికి ఇచ్చింది భార్య వసంత.

"వసంతా..పిల్లలు రేపే వస్తున్నారు. మరి అంతమందికి నువ్వొక్కదానివే చెయ్యలేవు గానీ ఎవరైనా వంటమనిషిని మాట్లాడు"

"ఎందుకండీ ఈ పదిమందికి వంటమనిషి. నేనే చేస్తానులెండి. ఆమాత్రం ఓపికను ఇచ్చాడులే ఆ భగవంతుడు"

"చేసినన్నాళ్ళూ చేసింది చాలు. ఈ ఓపిక ఇంకో పదేళ్ళపాటు ఉండాలంటే కాస్త విశ్రాంతి కావాలి మరి"

"అంతగా ఏం విరగబడి పోనులెండి. అయినా కోడలు, కూతురు ఇద్దరూ వస్తున్నారుగా, ఆమాత్రం అతుకు అతకరా ఏమిటి"

"ఓసి పిచ్చిదానా..ఇంకా వాళ్ళ సంగతి నీకు అర్థంకాలేదా.. వాళ్ళ పెళ్ళిళ్ళయి పదేళ్ళు దాటిపోయింది. ఎన్నిసార్లు వచ్చి ఉంటారు. ఏనాడయినా నీకు సహాయపడ్డారా చెప్పు. వాళ్ళు మొగ్గినా నువ్వు ఒప్పుకోవుగా. నా మాట విని వాళ్ళమీద ఆశలు పెట్టుకోక వంటమనిషిని మాట్లాడుకో"

"సరే చూద్దాంలెండి. ముందు మీరు టిఫిను చేయండి చల్లారిపోతుంది. మెడ మెరవక పోయినా, నా మీద ప్రేమ మాత్రం తెగ మెరిపిస్తారు" అని వెళ్ళిపోయింది వసంత.

ఆమె వేసింది చురకే అయినా, వాస్తవం కూడ అదే. పెళ్ళయిన దగ్గర నుంచి ఇంతవరకూ ఒక్క కాసు బంగారం కూడ చేయించలేదు మనోహరరావు. తల్లిదండ్రుల బాధ్యత ఒకవైపు, పిల్లల చదువులు, పెళ్ళిళ్ళు మరోవైపు, ముప్పై సంవత్సరాల సర్వీసు మొత్తం అప్పులు చేయడం, తీర్చుకోవడంతో సరిపోయింది. ఒక్క చేతి సంపాదన కావడం, అటు, ఇటు ఏ ఆస్తిపాస్తులు లేకపోవడంతో బొటాబొటి జీవితం కొనసాగించాడు. ఈ ఖర్చులలో పడి కొట్టుమిట్టాడుతున్న భర్తను నగలు చేయించమని అడగడానికి నోరు రాక ఆగిపోయింది వసంత.

ఇంతలో సెల్ ఫోను మ్రోగడంతో ఆలోచనలను పక్కనబెట్టి చూశాడు. తన మిత్రుడు సుభాకర్ నుంచి వచ్చిన ఫోను అది.

"ఏరా సుభాకర్ గుడికి బయలుదేరావా"

"అదేరా..బయలుదేరబోతూ నీకు ఫోను చేశాను. వస్తున్నావా"

"ఆ..వస్తానురా. టిఫిన్ చేస్తున్నాను. ఓ పది నిముషాలలో బయలుదేరుతాను" అని ఫోను పెట్టేశాడు మనోహరరావు.

★★★★

మనోహరరావు బ్యాంకులో మేనేజరుగా పనిచేసి ఈ మధ్యనే పదవీ విరమణ చేశారు. తండ్రి పదవీవిరమణ సమయంలో పిల్లల పరీక్షల మూలంగా రాలేకపోయిన కొడుకు ధనుంజయ, కూతురు విజ్ఞజ రేపే బయలుదేరి వస్తున్నారు. ధనుంజయ బెంగుళూరులో సాఫ్టువేరు ఇంజనీరుగా పనిచేస్తున్నాడు. అతని భార్య మనోజ కూడ సాఫ్టువేరు ఉద్యోగస్తురాలే. వాళ్ళకి ఒక కొడుకు శ్రీహాస్. ఏడవ తరగతి చదువుతున్నాడు. ఇక కూతురు విజ్ఞజ, ఆమె, భర్త నవీన్ కూడ చెన్నైలో బ్యాంకు ఉద్యోగస్తులే. వాళ్ళకు

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ



# సెకండ్ ఇన్నింగ్స్

ఒక అమ్మాయి. పేరు ధన్వంతి. అయిదవ తరగతి చదువుతున్నది. ఆర్థికపరంగా ఎవరికీ ఏ ఇబ్బందులూ లేవు. అందరికీ సొంత ఇళ్ళే ఉన్నాయి. పదవీ విరమణ అనంతరం రావలసిన సొమ్మంతా వచ్చేసింది మనోహరరావుకు. పిల్లల చదువుల కోసం తీసుకున్న ఋణం, ఇంటి ఋణం అన్నీ పోగా అతనికి ముప్పై లక్షల వరకూ చేతికి వచ్చింది. దాన్ని ఏం చెయ్యాలో పిల్లలతో, భార్యతో చర్చించిన తరువాత నిర్ణయం తీసుకోవచ్చని తలచి ప్రస్తుతానికి ఆ సొమ్మును బ్యాంకులోనే ఉంచాడు మనోహరరావు. ఆయనకు తెలుసు పిల్లలు వచ్చేది ఆ సొమ్ములో వాటాల గురించేనని. వారు అడిగితే ఏం చెప్పాలో తను ఒక నిర్ణయానికి వచ్చాడు. ఆ విషయం గురించి తనకంటే ముందే రిటైరయిన సుభాకర్ సలహా తీసుకోవాలని నిర్ణయించుకున్నాడు. అందుకే ఉదయాన్నే కలుద్దామని చెప్పాడు. ఈ విషయాన్ని వసంతతో కూడ చర్చించలేదు. ఎందుకంటే తల్లిమనసు మెతకతనం తనకు తెలుసు కనుక. చిన్ననాటి స్నేహితుడే కాక తనతో పాటు బ్యాంకులో పనిచేసిన సుభాకర్ అయితే తనను సరిగ్గా గైడ్ చేయగలడనే నమ్మకంతో గుడివద్ద కలుస్తానని చెప్పాడు.

★★★★★★

దేవాలయంలో దైవదర్శనం ముగించుకుని కాఫీ హోటలుకు చేరారు సుభాకర్, మనోహరరావులు. కాఫీకి ఆర్డరు చేసి మాటల్లోకి దిగారు.

"రేపేనటరా పిల్లలు వచ్చేది" మొదలుపెట్టాడు సుభాకర్.

"అవునురా. నా రిటైర్మెంటు ఫంక్షనుకు రాను వీలుపడలేదని అందరూ కలసి రేపు వస్తున్నారు. ఇది అభినందించడానికో, ఆస్తుల పంపకాలు తేల్చుకోవడానికో అర్థం కావడం లేదు" బదులిచ్చాడు మనోహరరావు.

"ఇందులో అర్థం కాకపోవడానికేముందిరా. ఎన్ని కథలలో చదవలేదు, ఎంతమంది మనబోటి వాళ్ళ జీవితాలు చూడలేదు. అంతెందుకురా మొన్నటికి మొన్న నేను రిటైరయిన రోజు నా ఒక్కగానొక్క కొడుకు అడిగాడుగా 'ఓ యాభై లక్షలు ఉంటే ఇవ్వు నాన్నా..నేను ఇంకో యాభై లక్షలు లోను తీసుకుని హైదరాబాదులో నాలుగు పడక గదుల ఇల్లు కొంటాను. మీరూ మాతో పాటు ఉండమని'. ఇంట్లో మా ఆవిడ సంబరపడిపోయి ఇచ్చేద్దామని పోరు పెట్టింది. నా ముందు వాళ్ళ పరిస్థితి చూశాను కనుక ఇవ్వనని చెప్పేశాను. అంతే.. వాడు పలకడం మానేశాడు. మొన్న మా ఆవిడకు బాగులేనప్పుడు వచ్చి నాలుగు పొడిమాటలు మాట్లాడి వెళ్ళిపోయాడు. అలా ఉంటుందిరా పిల్లల ప్రవర్తన"

"నాకూ అనుమానంగానే వుంది. వీళ్ళు కూడ వాటాల విషయం తేల్చుకుందామనే వస్తున్నారేమో. నీకంటే ఒక్కడే కొడుకు కాబట్టి నువ్వు ఇవ్వకపోయినా వాడు పలకడం మాత్రమే మానేశాడు. ఎలాగు తరువాత వాడికి వచ్చే ఆస్తే కనుక సర్దుకుని ఉంటాడు. ఇక్కడ నా పరిస్థితి అదికాదుగా. కొడుకుకు ఎక్కువ ఇస్తే కూతురు ఊరుకోదు. సమానంగా ఇద్దామంటే కొడుకు తలకొరివి పెట్టనంటాడేమో. అసలు ఇవ్వడం మానేస్తే కనీసం మన ముఖం కూడ చూడరేమో"

"ఇచ్చినా చూడరు.. ఇవ్వకపోయినా చూడరు. వాళ్ళు చూస్తారనుకోవడం ఒక భ్రమ అంతే. ఎందుకైనా మంచిది ఇవ్వననే చెప్పరా. లేకపోతే ఎంతో కొంత మనవడికి, మనవరాలికి ఇచ్చి, ఇంతే ప్రస్తుతానికి అని చెప్పు"

"అంతేనంటావా. పాపం నన్ను చూడడానికి పని కట్టుకుని మరీ వస్తున్నారురా. వాళ్ళను బాధపెట్టడం బాగుండదేమోరా"

"లేకుంటే తరువాత నువ్వు బాధపడాల్సి వస్తుంది. నీ ఇష్టం"

"సరేరా..నువ్వు చెప్పినట్లే చేస్తాను" అన్నాడు మనోహరరావు. ఇంతలో కాఫీ రావడంతో తాగేసి ఇళ్ళకు బయలుదేరారు ఇద్దరూ.

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ



# సెకండ్ ఇన్నింగ్స్

★★★★★

అనుకున్నట్లుగానే వచ్చారు కొడుకు, కోడలు, కూతురు, అల్లుడు పిల్లలతో సహా. అందరికీ కొసరి కొసరి వడ్డించింది వసంత. వంటపనిలో వద్దంటున్నా వినకుండా చేరో చెయ్యివేసి వసంతకు పని తగ్గించారు కూతురు, కోడలు. పిల్లలతో సరదాగా గడుపుతూ అందరితో కలిసి భోజనం చేస్తున్న మనోహరరావుకు మాత్రం వీళ్ళ ప్రవర్తనలో కృత్రిమత్వం తప్ప ప్రేమ కనపడలేదు. అది నిజమో, తన ఊహో తెలియదు గానీ, వాళ్ళ ఆప్యాయతను పూర్తిగా మనసుకు ఎక్కించుకోలేక పోయాడు. కానీ వసంత మాత్రం ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయి పోయింది. అందరూ తిన్న తరువాత ఆడవాళ్ళు ముగ్గురూ భోజనాలు చేశారు. అలవాటు ప్రకారం భోజనం చేసిన తరువాత కాసేపు నడుం వాలుద్దామనుకుంటే వసంత ఒప్పుకోలేదు.

" ఇదిగో మీ నిద్ర పాడుగాను ఎప్పుడూ ఉండే సంతేగా అది. రాకరాక పిల్లలు వచ్చారు. మీరు ఆ నిద్రాదేవిని రాత్రికి రమ్మని చెప్పి ఇటువచ్చి కూర్చోండి" అని దబాయించింది.

పదవీ విరమణ తరువాత మొగుడికి పవరేముంటుంది, అందుకే బద్ధకంగా ఉన్నా వచ్చి కూర్చున్నాడు మనోహరరరావు. చిన్నపిల్లలు వెళ్ళి వరండాలో ఆడుకుంటున్నారు. మామూలుగా మొదలయిన మాటలు తిన్నగా వెళ్ళి రిటైరుమెంటు తరువాత వచ్చిన సొమ్ము దగ్గరకు చేరుకున్నాయి.

"మీ నాన్నకు రావడానికి యాభైలక్షలు వచ్చాయిరా. కానీ తీసుకున్న ఋణాలు పోను, చేతికి ఒక ముప్పై లక్షల దాక వచ్చాయి. చెప్పరేమిటెండి. మీరలా బెల్లం కొట్టిన రాయిలా వుంటే ఎలా? కాస్త మనసు విప్పి మాట్లాడండి" భర్తను గిరింది వసంత.

"నువ్వు చెబుతున్నావు గదే. ఎవరు చెబితే ఏముంది. అదేరా వచ్చిన ముప్పైని ఏం చెయ్యాలో అర్థంగాక అలా బ్యాంకులో వేసిపెట్టాను. మీరొచ్చాక మాట్లాడి ఏదో ఒక నిర్ణయం తీసుకుందామని" చెప్పాడు మనోహరరావు.

"ఇంతకూ మీరు ఏంచేద్దామనుకుంటున్నారు" అడిగాడు ధనుంజయ్.

"ఆ నిర్ణయం తీసుకోలేకనే మీరొచ్చే వరకు ఆగింది"

"అంటే ఆస్తి పంపకాలపై ఇప్పుడే నిర్ణయం తీసుకుందామనా" అందుకుంది కూతురు విజ్ఞజ.

"పంపకాలని కాదులేవే. ఏదో ఒక మాట అనుకుంటే వాటిని మీ పేరుతో బ్యాంకులో వేద్దామని" చెప్పింది వసంత.

"అది మీ అమ్మ ఆలోచన. కానీ నాకు మాత్రం ఇప్పుడే ఇవ్వాలని లేదు" అడ్డం వేశాడు మనోహరరావు.

"అంటే ఎప్పుడు పంచుదామని మీ ఉద్దేశ్యం. మాకు మీ వయసు వచ్చాకనా" ధనుంజయ్ ప్రశ్న.

"ఏదో ఒకటి తేల్చకుండా పోతే తరువాత మేమిద్దరం కొట్టుకు చావాలి" విజ్ఞజ ఆరోపణ.

"ఉన్న నాలుగు డబ్బులు మీకు ఇచ్చి మేము ఆశ్రమాలకు పోవాలా?" మనోహరరావు ఉక్రోషం.

"మీకు తిండి జరగడానికి పెన్షను వస్తుంది. జబ్బు చేస్తే పది లక్షల వరకు భీమా సదుపాయం ఉంది. ఇక మీకు డబ్బులతో పనేముంది నాన్నా" అన్నాడు ధనుంజయ్.

"అంటే మాకంటూ వేరే అవసరాలు ఉండవా. వచ్చిన మొత్తం మీ దోసిట్లో పోసి చల్ల కదుక్కోమంటావా" మనోహరరావు గొంతులో కోపపు జీర.

"రిటైరయిన తరువాత ఏ అవసరాలు ఉంటాయి నాన్నా. మహా అయితే తీర్థయాత్రలకు తిరగాలనుకుంటారు. అంతేగా.

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ



# సెకండ్ ఇన్నింగ్స్

దానికి మీ పెన్షనులో మిగిలే డబ్బు సరిపోతుందిగా. ఆ ముప్పై లక్షలతో పనేముంది" సోదరుడి మాటలకు తాళింపు వేసింది కూతురు విజ్ఞజ.

"అంటే మొత్తం డబ్బు మీకు ధారాదత్తం చేసి, రేపు మా ఖర్మం చాలకపోతే మీ ముందు నేను ముష్టెత్తుకోవాలా" కోపం తారాస్థాయికి చేరింది మనోహరరావుకు.

"మీరు ఆవేశపడకండి. అసలే మీకు రక్తపోటు ఉన్నది. కోపం తగ్గించుకుని పిల్లలు చెప్పింది కూడ ఆలోచించండి" వసంత వేడికోలు.

"ఏమిటే వీళ్ళు చెప్పేది, నేను వినేది. ఇప్పటికి అర్థమయిందే నాకు. వీళ్ళు ఇద్దరూ కలిసికట్టుగా వచ్చింది నా మీద ప్రేమతో కాదు. వచ్చిన డబ్బును అప్పనంగా లాక్కుని పోదామని. ఎన్ని కష్టాలను భరించి పెంచానే వీళ్ళని. నాకంటూ ఏదీ కోరుకోకుండా, నీకు వీసమెత్తు బంగారం చేయించకుండా, ప్రతి పైసా వీళ్ళకోసం ఖర్చు చేశాను. చదువులకు, పెళ్ళిళ్ళకు అన్నింటికి అయిన ఖర్చును ఈ ఒక్క చేతితో భరించాను. ఇప్పుడు వీళ్ళు ఎలా తయారయ్యారో చూడు" మనోహరరావు గొంతులో ఆవేదన.

"దయచేసి మీరు ఆవేశాన్ని అణచుకోండి మామయ్య గారూ.." ఏదో చెప్పబోయాడు అల్లుడు నవీన్.

"మీరుండండి శ్రీవారూ..ఇది మా తండ్రికి, మాకు మధ్య సంవాదం. మీరెందుకు మధ్యలో అడ్డు తగులుతారు" భర్తను ఆపింది విజ్ఞజ.

"అవును బావగారు. మీరు కొంచెం ఓపికపట్టండి. మా నాన్న మనసు తెలుసుకోనివ్వండి. పిల్లలకు కాకుండా ఆ డబ్బు ఎవరికి ఇస్తారో తెలియాలిగా" అడ్డు తగిలాడు ధనుంజయ్.

"నాకు తెలుసురా..మా సుభాకర్ చెబుతూనే ఉన్నాడు. పిల్లలు వస్తున్నది నీ మీద ప్రేమతోనా లేక డబ్బుకోసమా..కాస్త ఆలోచించు అని. మీరు ఇంతకాలం మా మీద చూపిన ప్రేమ దృతరాష్ట్ర ప్రేమని అర్థమయిందిరా. ఎంత మారిపోయారురా. మమ్మల్ని మీరు చూస్తారనే ఆలోచన కూడ భ్రమ అనే ఇప్పుడు తేలింది. మీకు కావలసింది డబ్బు, మేము కాదు. వసంతా.. పిల్లలు, పిల్లలు అని కలవరించిపోతావు కదే. చూడు ఎలా పెంచావో నువ్వు, ఎలా తయారయ్యారో చూడు. నా బిడ్డలు బంగారాలని పొంగి పోయే దానివి. ఇప్పటికైనా అర్థమయిందా" ఆవేదనతో నిండిపోయింది మనోహరరావు మనసు.

"పోనీలెండి. మనకు వయసు అయిపోయింది కదా. మనం మాత్రం ఆ డబ్బు ఏంచేసుకుంటాం. పిల్లలకంటే మనకేదీ ఎక్కువ కాదుగా. అవసరమొస్తే వాళ్ళు మాత్రం మనల్ని గాలికి వదిలేయరుగా. మీరు కాస్త నెమ్మదించి వాళ్ళు చెప్పినట్లు చెయ్యండి" చాలా తాపీగా చెప్పింది వసంత.

తన భార్య అమాయకత్వానికీ, పిల్లల మీద ప్రేమకు జాలిపడ్డాడు మనోహరరావు. తనకేదైనా అయితే ఈ అమాయకురాలి బ్రతుకు ఏమవుతుందో అనే ఆలోచనలో పడ్డాడు. పిల్లలంటే ఒక రకమైన ఏవగింపు కలిగింది అతనికి.

వీల్లేదు..ఒక్క పైసా కూడ వీళ్ళకు దక్కనివ్వను. మా మరణం వరకు ఈ డబ్బు మాతోనే ఉండాలి. ఉంటుంది..ఉండి తీరుతుంది.

★★★★★★

"నాన్నా..నాన్నా.. ఏమయింది. ఏమిటలా అరుస్తున్నారు" అని తట్టిలేపింది విజ్ఞజ.

"మీరెప్పుడొచ్చారే" ఉలిక్కిపడి లేచి అడిగాడు మనోహరరావు.

"వచ్చి గంట దాటింది. మీరు నిద్రపోతున్నారని అమ్మ లేపొద్దన్నది" అని చెప్పింది విజ్ఞజ. అంటే ఇప్పుడు జరిగినదంతా కలా.. తల విదిలించుకున్నాడు మనోహరరావు.

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ



# సెకండ్ ఇన్నింగ్స్

ఇంతలో పిల్లలు వచ్చి "తాతయ్యా" అని చుట్టేసుకున్నారు. కొడుకును, కోడలిని, అల్లుడిని పలకరించాడు. ముచ్చట్లు పూర్తయ్యాక అందరికీ భోజనం వడ్డించారు విజ్ఞజ, మనోజ. తరువాత ఆడవాళ్ళు కూడ భోజనం చేసి వచ్చి హాలులోకి వచ్చారు.

"ఏమండీ..పిల్లలు వచ్చారు కదా.. ఆ బ్యాంకులో వేసిన డబ్బు గురించి చెప్పి వాళ్ళ నిర్ణయమేమిటో కనుక్కోండి" గుర్తు చేసింది వసంత.

"అది..అదేరా..నా పదవీవిరమణ అనంతరం ఋణాలు తీర్చను పోగా మిగిలిన ముప్పై లక్షలను బ్యాంకులో వేసి ఉంచాను. వాటిని ఇప్పుడు..."

"మాకు పంపకాలు చేస్తారా? నాన్నా..మేము వచ్చింది పంపకాలు తేల్చుకోను కాదు. మిమ్మల్ని చూసి పలకరించి పోదామని" అంటూ ఇద్దరూ లేచి వచ్చి తండ్రికి చెరోపక్క కూర్చుని అతని భుజంపై తలలు ఆనించి, అతని చేతిని తమ చేతులలోకి తీసుకున్నారు.

"నీకు వచ్చిన డబ్బు మీద మాకు ఎలాంటి ఆశా లేదు నాన్నా. మమ్మల్ని బాగా చదివించారు. మంచి ఉద్యోగాలు వచ్చాయి. మాకు డబ్బులకు కొదువేలేదు. నిజానికి మేము వచ్చింది మీరు ఎక్కడ అమ్మ మాట విని, ఉన్న డబ్బులతో మాకు ఏదయినా చేయిస్తారేమోనని భయపడి. నాన్నా.. మాకోసం అమ్మ తన కోరికలను ఎన్నింటినో చంపుకుంది. తోటివారు ఎన్ని చీరలు, నగలు కొనుక్కుంటున్నా, తనకు వాటి మీద వ్యామోహం లేనట్టు నటించేది. మిమ్మల్ని ఏనాడూ ఇబ్బంది పెట్టి ఎరుగదు. మీరు కూడ అంతేగా నాన్నా. అందుకే మీకు వచ్చిన డబ్బులో సగం డబ్బుతో అమ్మకు చీరలు, నగలు కొనిపెట్టండి. మిగిలిన డబ్బులో ఒక్క అయిదు లక్షలు పక్కనబెట్టి, మిగిలిన వాటితో మీకు కావలసినవి కొనుక్కోండి. ఇంటికి కొత్త ఫర్నిచర్ తెచ్చుకోండి. నా కారును ఇక్కడే వదిలేసి వెళుతున్నాను. ఎక్కడికి వెళ్ళాలనుకున్నా డ్రైవరును మాట్లాడుకుని హాయిగా వెళ్ళిరండి. ఇప్పటిదాక ఎలావున్నా ఇకనుంచి దర్జాగ ఉండండి. ఇది మీకు సెకండ్ ఇన్నింగ్స్. ఏ ఆలోచనలు లేకుండా హాయిగా గడపండి. మీకు మేము ఉన్నాం. ఎప్పుడు రావాలనిపిస్తే అప్పుడు మా దగ్గరికి వచ్చి కొంతకాలం ఉండి వెళ్ళండి. మీకు ఓపిక ఉన్నంతకాలం ఇక్కడి మీ స్నేహితులతో గడపండి. ఆ తరువాత చెట్టంత పిల్లలం మేము ఉండనే ఉన్నాం. సమాజంలో పెద్దల డబ్బుకోసం పీడించే పిల్లలు ఉండవచ్చు. కానీ మీ పిల్లలను మీరలా పెంచలేదు నాన్నా. బాధ్యత తెలిసేలా పెంచారు. మీరు మాకు బరువు కాదు నాన్నా బాధ్యత. అందరూ అనే మాట ఏమిటో తెలుసా. "పిల్లలు తల్లిదండ్రులకు బాధ్యత, పెద్దలు పిల్లలకు బరువు" అని. అది తప్పు నాన్నా.. అందరిదీ బాధ్యతే. ఇదే మీ పెంపకంలో మేము నేర్చుకున్న నిజం" ధనుంజయ్ మాటలలో ఆప్యాయత ధ్వనించింది.

"అమ్మా..ఇదిగో మేము మీ ఇద్దరికీ చెరొక వెండి కంచం చేయించి తీసుకొచ్చాం. ఇకనుంచి మీరిద్దరూ వీటిలోనే భోజనం చెయ్యాలి" అని కంచాలను తల్లి చేతికిచ్చింది విజ్ఞజ.

"ఇప్పుడెందుకే ఇవన్నీ" అంటూ మొహమాటానికి పోయింది వసంత.

"అమ్మా..మా చిన్నతనంలో మాకు మీరేదైనా కొనిస్తే మేము ఇదెందుకు అని అడిగామా. ఇది మా నాన్న రిటైరయిన సందర్భంగా మేమిస్తున్న బహుమతి"

మనోహరరావు తనలో తనే సిగ్గుపడ్డాడు. ఎంత తప్పుగా ఊహించుకున్నాడు పిల్లల గురించి. అతని కళ్ళల్లో ఆనందబాష్పాలు. అవును. అందరు పిల్లలూ ఒకేలా ఉండరు. నేను చాలా అదృష్టవంతుడిని. బంగారమంటి పిల్లలు నాకు కలిగారు.

ఇద్దరు బిడ్డలనూ దగ్గరకు తీసుకున్నాడు. "నిజమేరా..అమ్మ కోసం నేనుగా ఏమీ చేయించలేదు.

**సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ**

పాపం పిచ్చిది. మనకోసం తన జీవితాన్నే త్యాగం చేసింది. మీరు చెప్పినట్లే చేస్తాను. కానీ ఒరేయ్ ధనుంజయ నా మనవడికి, మనవరాలికి మాత్రం చెరొక లక్ష ఇస్తాను. వాళ్ళు ఏది కోరితే అది కొనివ్వండి. ఈ ఒక్కటి కాదనకండి" అన్నాడు మనోహరరావు.

"సరే..మీ ఇష్టం నాన్నా" అన్నారు ధనుంజయ్, విజ్ఞజ.

"మామయ్య గారు. మీకు ఇంకో కొడుకు, కూతురు కూడ ఉన్నారని మర్చిపోకండి. మీకు ఏ అవసరమొచ్చినా మమ్మల్ని కూడ గుర్తుంచుకోండి" అని నవీన్, మనోజ అనడంతో అక్కడ అందరి ముఖాలలో నవ్వుల పువ్వులు విరిశాయి. బంధం విలువ తెలిసిన బిడ్డలు ఉండడం కంటే అదృష్టం ఇంకేముంటుంది కన్నవారికి.

(అయిపోయింది)

# మంచు దుప్పటి కింద

మంచు దుప్పటి కింద
మరణానికి ఎదురురీదే పాదాలు
తన బృందావనాన్ని వీడి
సరిహద్దు కంచెకు పహరా కాస్తున్నాయి

పిడికెడు గుండె నిండా
పొద్దున సూరీడులా
ఉదయిస్తున్న దేశభక్తి
పచ్చబొట్టులా మెరుస్తున్నది

మూడు రంగుల జెండాను
గుప్పిట బిగించిన చేతులు
దేశఖ్యాతిని నలువైపులా చాటాలని
ఆకాశం వైపుకు కదులుతున్నాయి

కోరలు చాస్తున్న వైరి హస్తాలను
కత్తిరించాలని కవాతు చేస్తున్నాడతను
పుట్టిన దేశం మీద మమకారం
వైఫైలా అతని చుట్టూ తిరుగుతున్నది

మనకోసం పణమైన ఆ చేతులకు
మన చేతులు ప్రత్యామ్నాయం కావాలి
ఎద ఎదలో దేశభక్తి ముప్పిరిగొని
ఇంటికొక్క సిపాయి ఉదయించాలి

తనకోసం తరలివస్తున్న బిడ్డల చూచి
భరతమాత ఆనందబాష్పాలు రాల్చాలి

శింగరాజు శ్రీనివాసరావు

వాస్తవ
కథ

# గుడ్డి లోకం



ఈదరశ్రీనివాస రెడ్డి

"నా హృదయంలో నిదురించే చెలీ.. కలలోనా కవ్వించే సఖీ..." ఘంటసాల గారి గంధర్వగానం చెవులను తాకింది.

ఎన్ని సార్లు విన్నా మళ్ళీ మళ్ళీ వినాలనిపించే పాట, అందుకే ఆయన అమర గాయకుడయ్యాడు.

అప్పటి దాకా వేడి వేడి 'ఇరానీ ఛాయ్' ని ఆస్వాదిస్తున్న నేను "ఏం ఖరీమ్ భాయ్, నీకు కూడా ఘంటసాల గారి పాటలంటే ఇష్టమా?" ఎదురుగా వున్న టీ దుకాణం ఓనరు ఖరీం భాయని అడిగాను.

ఖరీం భాయ్ తో పరిచయం ఇప్పటిది కాదు. దాదాపు పదేళ్ల క్రితం మా ఆఫీసు, ఖరీం భాయ్ టీ దుకాణం దగ్గరకు మారినప్పటి నుండి పరిచయం.

ఉదయం ఆఫీసు కెళ్ళేటప్పుడు,సాయంతం ఆఫీసునుండి ఇంటికెళ్ళే టప్పుడు ఖరీం భాయి దగ్గర ఛాయ్ తాగటం అనేది నా దిన చర్యలో భాగంగా మారిపోయింది.

పొద్దున్నే తోపుడు బండి మీద సామాన్లన్నీ పెట్టుకుని వచ్చి, రోడ్డు పక్కనే దుకాణం తెరు స్తాడు ఖరీం భాయి . తనకు సహాయంగా, టీ కాయటానికి ఒక కుర్రాడిని పెట్టుకున్నాడు. తను బండి పక్కనే ఒక్క బల్ల వేసుకుని, రేడియోలో పాటలు వింటూ, కిళ్ళీలు,సిగిరెట్లు అమ్ముతూ వుంటాడు,

ఉదయం పూట ఆఫీసు పనుల వల్ల ఖరీం భాయితొ మాట కలిపేది తక్కువ . సాయంత్రం వేళ మాత్రం ప్రశాంతంగా ఓ ఛాయ్ తాగుతూ ఖరీం భాయ్తొ కాసేపు ముచ్చటించి కాని ఇంటికి వెళ్ళను.

ఆ రోజు కూడా ఇంటికెళుతూ ఛాయ్ కోసం అక్కడు అగాను.

"అరే భాయ్ ఆపాట మాది కాదు" కిళ్ళి కడుతున్న ఖరీంభాయ్ జవాబిచ్చాడు తలపైకిత్తకుండానే .

దానర్థం, ఆపాట తన రేడియోలోది కాదని.

మరి ఆపాట ఎక్కడ నుంచి వస్తోందా అని ఒకసారి రోడ్డు పైకి నా దృష్టి సారించా

ఖరం భాయ్ దుకాణానికి పదడుగుల దూరంలో రోడ్డు మీద ఎవరో మైకు పట్టుకుని పాడుతున్నారు

"మయూరివై..వయ్యారివై నేడే ... నటనమాడి నావే నన్ను దోచినావే.."

అప్రయత్నంగా తాగుతున్న టీ గ్లాసుతోనే నన్ను అటుగా నడిపించింది ఆపాట

రోడ్డు పక్కగా " అమ్మ ఆంధుల ఆశ్రమం" వెలిసిపోయి చిరుగులు పట్టిన బ్యానర్ కట్టివుంది.

దాని ముందు ఇద్దరు అంధులు, ఒక ఆడ ,ఒక మగ పాటలు పాడుతున్నారు. వాళ్ళ పక్కనే ఇంకో అంధుడు కింద కూర్చుని ఎదురుగ హుండీ లాంటి డబ్బా పెట్టుకున్నాడు.

డబ్బా మీద "అమ్మ అంధుల ఆశ్రమం, దయ వుంచి దానం చెయ్యండని" రాసి వుంది.

అంధ గాయకులిద్దరూ చాలా చక్కగా పాడు తున్నారు, వాళ్ళ పాట వింటూ అక్కడె చాలా సేపు నిలబడి పోయాను.

ఇంతలో సన్నగా వాన జల్లులు మొదలవటంతో, వాళ్ళు పాటలు పాడటం ఆపేసి, సామాన్లు సర్దుకోవటం మొదలుపెట్టారు.

కింద కూర్చున్నతను పైకి లేస్తూ, "పాడు వర్షం. ఇప్పుడే రావాలా. కనీసం బోణి కూడా కాలేదు' అంటుంటే

మిగిలిన ఇద్దరూ" ఆ దేవుడికెందుకో మన మీద అంత కోపం, ఏం పాపం చేసామో ఏమో' అని గొణుక్కుంటున్నారు

వాస్తవ
కథ



# గుడ్డి లోకం

వాళ్ళను చూసి నాకు జాలేసింది, నిజంగానే ఆ దేవుడికి వీళ్ళ మీద అంత కక్ష ఎందుకో అనిపించింది.

రెండడుగులు ముందుకేసి జేబులో నుంచి పర్సు తీసి అందులోని ఒక వంద నోటు తీసి హుండిలో వెయ బోయాను ,

నా చేయి తగలటంతో, అతను భయంతో"ఎవరు?" అన్నాడు

"నాపేరు శ్రీధర్, హుండిలో ఉబ్బులు వేస్తున్నా " అంటూ బదులిచ్చాను.

"థాంక్యు సార్ ' అంటూ తన రెండు చెతుల్లోని హుండీని నాముందుకు జరిపాడు

హుండీలో డబ్బులేస్తూ "రోజూ ఏమాత్రం వస్తాయి" అడక్కూడదనుకుంటూనే అడిగాను.

'ఎంతొస్తాయి సార్, మహా అయితే మూడు, నాలుగు వందలు వస్తే గొప్ప ,అదీ ఏ పండగకో పబ్బానికో గాని రావు . వీటితోనే మా ఆశ్రమం నడవాలి సార్ " అన్నాడు.

"ఎంత మంది వుంటారు.. " కుతూహలంతో అడిగాను .

" ఇరవై మందిమి సార్" అతని మాటలలో ఎంత దైన్యత వుందో అర్థమయ్యింది. నాకు

"ఏంటి, అప్పుడే సర్దేశారు " ప్రశ్నించాడు అటుగా వచ్చిన అక్కడి ట్రాఫిక్ కానిస్టేబుల్ బండి దిగకుండానే .

గొంతు గుర్తు పట్టిన వాడిలా " వాన పడుతుంది కదా సార్ "జవాబిచ్చాడు, తన చేతుల్లోని హుండీని గట్టిగా పట్టుకుంటూ

" ఇంత చిన్న వానకే బిచాణా సర్దేస్తే, వ్యాపారం ఎలా సాగుద్ది.. అయినా మీరు ఎప్పుడు వెళితే నాకెందుకులే గాని, నా మాములు ఇవ్వండి "అంటూ బండి దిగాడు.

"సార్ ఈ రోజు బోణి కుడా కాలేదు " అంటూ బతిమిలాడారు ముగ్గురు ముక్తకంఠంతో

" అబద్దాలు చెపుతారా గుడ్డి నాయాల్లార, నేను చుడలేదనుకున్నారా , ఇప్పుడేగా వంద నోటు వేసాడు ఇతను " అంటూ నావంక చూస్తూ వాళ్ళను తిట్ట సాగాడు .

ఇక చేసేదేమీ లేనట్లు , హుండీ లోని వంద నోటు తీసి కానిస్టేబులు కి ఇచ్చారు వాళ్ళు .

" ఇంకోసారి అబద్దాలు ఆడారంటే,ఎక్కడా మీ దుకాణం పెట్టలేరు అంటూ వాళ్ళ మీదకు లాఠ ఎత్త బోయాడు

' పోని లెండి గుడ్డి వాళ్ళు " అంటూ అతన్ని వారించబోయాను

"ఈళ్ళు గుడ్డివాళ్ళు ఏంటండి బాబు . మీరు చాలా అమాయకుల్లా ఉన్నారే , వీళ్ళకి అవకాశం ఇస్తే దేశాన్నే దోచేస్తారు . ప్రభుత్వం దగ్గర నుండి పెన్షన్లు కొట్టేస్తారు , ఇట్టా రోడ్డు మీద పడి మీబోటి వాళ్ళ జేబులు ఖాళీ చేస్తారు , భలే వల్లే మీరు " అంటూ తను వచ్చిన పని అయిపోయినట్లు అక్కడనుంచి నుంచి ముందుకు కదిలాడు .

"ఏమిటి ఇతని వాలకం , వల్లకోచ్చిన ఐ దు ,పది దోచుకుపోవతెం కాక , పైగా వాళ్ళను నేరస్తులుగా చిత్రకరిస్తున్నాడు ,ఏమి మనుషులో ఏమో " అని నాలో నేనే అనుకుంటూ ఖరీంభాయి టీ దుకాణం వైపు నడిచాను , చేతిలోని గ్లాసు అక్కడ పెట్టి పోదామని .

" ఏం , సార్ ఆ పోలీసోడు వాళ్ళ దగ్గర డబ్బులు కొట్టేసాడా? " నన్ను చూసి అడిగాడు ఖరీం , బహుసా దూరం నుంచి జరిగన దంతా గమనించాడో ఏమో .

" అవును భాయి , రోజు ఇంతేనా ?" సందేహం వచ్చి అడిగాను

" అవును సార్ , వాళ్ళేదో పాపం , పదో , పరకో పూట గడవటానికి సంపాదిస్తే , వాడు వీళ్ళ దగ్గర ఆ పది కాస్త కొట్టేస్తాడు .అదేమంటే ట్రాఫ్ఫిక్ కి ఇబ్బంది అంటాడు .వాడు ముష్టి వాళ్ల కే ముష్టి వాడు సార్ " అంటూ చెప్పుకొచ్చాడు .

వాస్తవ కథ



# గుడ్డి లోకం

" అయినా వీళ్ళు కుడా ఇలా రోడ్డు మీద అడుక్కోకపోతే ఎక్కడన్నా కాలనీల్లో కాని , అపార్టుమెంట్ల ద్దగ్గర కాని అడుక్కోవచ్చు కదా ?" అన్నాను ఏదో ఆలోచన వచ్చినవాడిలా

"ఎవరు ఒప్పుకుంటారు సార్? అయినా ఇదీ ఒకరోజుతో పోయేది కాదు గాదా ?" అంటూ ముగించాడు .

అప్పటికే చాలా ఆలస్యం అవటంతో ఇంటిదారి పట్టాను .ఇంటి వైపు అడుగులు వేస్తున్నాను అన్నమాటే కాని , ఆలోచనలన్నీ గుడ్డి వాళ్ళ గురించే ముసురుకుంటున్నాయి .వాళ్ళకు ఏదన్నా సహాయం చెయ్యమని అంతరాత్మ చెపుతోంది .

★★★

నేను ఉండేది గేటెడ్ కమ్యూనిటీ లోనే .అందులో రెండు వందల పైనే అపార్ట్మెంట్లు ఉంటాయి . నెల కోసారి వీళ్ళ చేత ప్రోగ్రాం చేయిస్తే కాస్తయిన సహాయం చేసిన వాణ్ని అవుతాను అనిపించింది. ఆ ఆలోచన వచ్చిందే మొదలు , అపార్టుమెంటు చేరుకోగానే , నేరుగా అపార్టుమెంట్ ఆఫీసుకు వెళ్ళాను, ఈ విషయము అపార్టుమెంటు సెక్రటరీ తో మాట్లాడాటానికి .

ఆఫీసు బయటే కుర్చీని లెక్కలు చుస్కున్తున్నాడు సెక్రటరీ రాఘవరావు .

నన్ను చూడగానే ," ఏంసార్ బాగున్నారా ? ఎమిటీ ఎదన్నా ప్రాబ్లమా ?" అంటూ పలకరించాడు

"అబ్బే , మీరు సెక్రటరీగా ఉండగా మాకేమి ప్రాబ్లమ్స్ ఉంటాయండి . చిన్న పని ఉంది వచ్చాను " అంటూ జవాబిచ్చాను .

" కూర్చోండి ముందు " అంటూ ఎదురుగా ఉన్న కుర్చీ చూపిస్తూ

"కాఫీ తాగుతారా ? , టీ తాగుతారా ?అన్నాడు

"అబ్బే అవేమి వద్దండి ఇప్పుడే టీ తాగి వస్తున్నా ." అన్నాను అతని సంగతి తెలిసే

పలకరింపులు , అతిధి మర్యాదలు బాగా చేస్తాడుకాని ,అసులు పనులు మాత్రం ఎన్ని సార్లు తిరిగినా ఉపయోగం ఉండదు , ఫక్తు రాజకీయనాయడి లా ఉంటాయి మాటలు .

"చెప్పండి , ఎమిటి పని " ఉండబట్టలేక అడిగాడు

ఆ రోజు జరిగిందంతా పుస గుచ్చినట్లు చెప్పను .

" మీరు చెప్పిందంతా ఒకే గాని సార్ , ఇక్కడ అంతా క్లాస్ పీపుల్ ఉంటారు వల్ల పాటలు ఎవరు వింటారు సార్ "అంటూ ఒక్క ముక్క లో తేల్చేసాడు

" వాళ్ళు పాడేది కూడా క్లాస్ సొంగ్సే నండి "పట్టువదలని విక్రమార్కుడిలా అడిగాను

" అవునను కోండి,ఇలాంటి వాళ్ళని అపార్ట్ మెంటుల్లోకి రానిస్తే , ఆనుపానులన్ని తెలుసుకుని దొంగతనాలు కుడా చేస్తారు "మరో అడ్డుపుల్ల వేయబోయాడు

" వాళ్ళు అటువంటి వాళ్ళు కాదండి " అన్నాను

"మీకేమి తెలుసు సార్, మీరో అమాయకులు .ఈ రోజుల్లో ఎవర్ని నమ్మటానికి లేదు "తన అయిష్టతను మరోసారి బయట పెట్టాడు

ఇంక అక్కడ ఉండి ఉపయోగం లేదనిపించింది .కాని , గుడ్డి వాళ్ళకేదన్న సహాయం చేస్తానని అంతరాత్మకు మాటిచ్చాను .ఆ మాట నిలుపుకోవటానికి చివరి ప్రయత్నం చేద్దామనుకుని ,

" సార్ వాళ్ళ వల్ల ఏ ప్రాబ్లం వచ్చినా నేనే బాధ్యత తీసుకుంటాను , నాకోసం ఒక్కాసారి ఒప్పుకొండి " అని ప్రాధేయపడ్డాను .

నిజానికి , అపార్టుమెంటు లోకి వచ్చిన దగ్గరనుంచి ఏ రోజు అతన్నిఏ అవసరం గురించి అడగలేదు .ఎందుకంటే నేను ఉద్యోగంలో మంచి పొజిషన్లో

వాస్తవ
కథ

# గుడ్డి లోకం

ఉండటం వల్ల , అతనే నాకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా వెంటనే తీర్చేవాడు .

కాని గుడ్డి వాళ్ళ కోసం ఆరోజు అతని ముందు ఒక మెట్టు దిగాల్సి వచ్చింది .వాళ్లకు ఏదన్న మేలు చేద్దాము అనే నా ఆలోచన ముందు నా అహంకారం, అభిజాత్యం తల దించుకున్నాయి .

"సరే సార్ , మీరు ఇంతగా ప్రాధేయ పడుతున్నారు కాబట్టి ఒప్పుకుంటున్నా . తరువాత ఎమన్నా సమస్యలు వస్తే మీదే బాధ్యత " అంటూ అతికష్టం మీద ఒప్పుకున్నాడు .

ఎలాగైతేనే అతన్ని ఒప్పించాగాలిగాననే సంతోషంతో ఇంట్లోకి నడిచాను

★★★

జరిగింది మొత్తం శ్రీమతికి చెప్పాను

దానికి ఆవిడ ఒక నిట్టూర్పు విడిచి ,"అయినా మీకెందుకండి వాళ్ళ గోల. మీకంతగా సహాయం చెయ్యాలనిపిస్తే నెలకు ఇంతని ఆశ్రమానికి ఇవ్వండి , లేదా ఏ ఉప్పో ,పప్పో ఓ బస్తా ఇచ్చిరండి .అంతేగాని ఇక్కడకి వాళ్ళను తీసుకురావటం,తలా ఒక మాట అనటం అవసరమా "అన్నది

" కాదోయ్ రోడ్లమీద పాపం వాళ్ళు పాడుతుంటే ట్రాఫిక్ పోలీసులు వాళ్ళను దోచేస్తున్నారు . ఇలా నెలకు నాలుగు అపార్టుమెంట్ల లో కచేరీలు చేస్తే పాపం వాళ్లకి వేళకిఅంత అన్నం దొరుకుతుంది " జాలిగా చెప్పను

" మీ ఉదేశ్యం మంచిదే నండి కాని ఎంత మంది అలా ఆలోచిస్తున్నారు . మీకు తెలుసు కదా మొన్న మధ్య మన చంటోడు ఆడుకుంటూ స్విమ్మింగ్ పూల్లోపడ్డాడు . అక్కడున్న అందరూ ఫోత్చ్యం చూస్తున్నారు తప్ప ఒక్కరుకూడా వాడిని బయటకు తీద్దాం అనే ఆలోచనే చేయలేదు . అదృష్టం బాగుంది వాచ్ మెన్ చూసాడు కాబట్టి సరిపోయింది. లేకపోతే వాడి ప్రాణం ఎప్పుడో గాలిలో కల్సిపోయేది" జరిగింది తలుచుకుని సన్నని భయంతో వాణక సాగింది .

భార్య భుజం మీద చెయ్యి వేసి, ధైర్యం చెపుతూ," చూసావా ఆ దేవుడు వాచ్ మెన్ రూపంలో వచ్చి మనవాడని రక్షించాడు . మనం నలుగురికి సహాయం చేస్తే ఆ భగవంతుడే మనకు సహాయం చేస్తాడు " అంటూ సర్దిచెప్పాను.

నా సంగతి మొదటినుండి తెలుసు కనుక , ఇంకో మాట మాట్లాడకుండా వంటిట్లోకి వెళ్లి పోయింది ఎదో పని ఉన్నట్టు .

★★★

గుడ్డి వాళ్ళ ప్రోగ్రాం కోసం అపార్టుమెంటు మొత్తం తిరిగి , అందరిని పేరు పేరునా ఆహ్వానించాను , కొంతమంది సరేనన్నట్లు తలలు ఆడిస్తే, మరికొంత మంది మౌనంగా ఉండి పోయారు.

ఆరోజు రానే వచ్చింది , అపార్టుమెంటు కింద కామన్ ఏరియా లో వాళ్ళ ప్రోగ్రాం ఏర్పాటు చేసాడు సెక్రటరీ . అందరికి కనబడేటట్లు ఓ పెద్ద బ్యానర్ కుడా ఏర్పాటు చేసాడు పాపం అతను . కనీసం ఓ గంట సేపన్న కార్యక్రమం జరుగుతుంది కాబట్టి అందరికి మంచి నీళ్ళు కూడా ఏర్పాటు చేసాడు .

అతను చేసిన ఏర్పాట్లు చూసి థాంక్స్ చెప్పకుండా ఉండలేక పోయాను .

" మనలో మనకి థాంక్స్ ఎందుకండీ , ప్రోగ్రాం బాగా జరిగి వాళ్ళకి నలుగు డబ్బులోస్తే అదే పుణ్యం " అంటూ జవాబిచ్చాడు .

అనుకున్న సమయానికే , అంధుల ఆశ్రమం నుంచి పాడె వాళ్ళు వచ్చారు .ప్రోగ్రాం మొదలవుతుందని మరోసారి అన్నీ అపార్టుమెంటులు తిరిగి చెప్పి వచ్చాను .

కాని ఒక్కరు కుడా అక్కడికి రాక

వాస్తవ
కథ

# గుడ్డి లోకం



పోవటంతో , నిరాశగా నా శ్రీమతి వంక చూసాను .

“పాటలు మొదలు పెట్ట మనండి, అవి వినన్న వస్తారేమో” సలహా ఇచ్చింది ఆవిడ

సెక్రటరీ కుడా అదేమాట అనటంతో ,పాటలు మొదలు పెట్టమన్నాను వాళ్ళని

“నా హృదయం లో నివసించే చెలి ...కలల లోన కవ్వించే సఖి ..” పడటం మొదలు పెట్టారు .

అలా మొదలు పెట్టి ఓ పది పాటలు పాడినా కుడా ఎవ్వరు రాలేదు .

పైపెచ్చు పై అంతస్తులనుంచి ఒకళ్ళు,” ఏమండి కాస్త వాల్యూం తగ్గించి పాడమనండి, మా చంటిది నిద్ర పోవట్లేదు “,

మరొకళ్ళు “ ఏమిటండీ ఈ గోల , మీకు అంతగా ఇష్టమయితే మీ ఇంట్లోకి తీసుకు వెళ్ళి పాడించుకోండి,అంతేగాని ఇలా అందర్నీ ఇబ్బంది పెట్టటం ఏమి బాలేదు “ పెద్దగా కేకలు పెట్టారు .

“ చూసారా సార్ నేను చెప్పానా , రేపు వీళ్ళందరూ నామీద యుద్దానికి వస్తారు “ అంటూ నావంక భయంగా చూసాడు సెక్రటరీ .

వాళ్ళతో గోడవ ఎందుకని , కాస్త వాల్యూం తగ్గించి వాళ్ళ చేత పాడించటం మొదలు పెట్టాను .

పనులన్నీ అయిపోయాయోమే , అపార్టుమెంటులో పనిచేసే వాచ్మెన్ , అతని భార్యా , బట్టలు ఉతికి ఇస్త్రీ చేసే అతను అతని భార్య ఇలా ఓ నలుగురు పోగయ్యారు .

ఓ గంట పాటు పాడినతరువాత , వాళ్ళు హుండీ బయటకు తీసారు.

నేను నా భార్యా , సెక్రటరీ తలా ఒక వంద వేసాము హుండీ లో . అపార్టుమెంటులో పనిచేసే వాళ్ళు కుడా తలా ఓ పది రూపాయలు వాళ్ళ స్తోమతకు తగ్గట్టు వేసార్.

మొత్తం మీద ఓ నాలుగు వందలు వచ్చి వుంటాయి వాళ్లకు . నాకు వాళ్ళను అనవసరంగా పిలిపించానేమో అనిపించింది . ఎలాగైనా వాళ్ళకు ఓ పెద్ద మొత్తం అందించాలని , వాళ్ళను అక్కడే కూర్చోమని , వాచ్ మెన్ కి హుండీ ఇచ్చి అన్నీ అపార్టుమెంట్లు తిరిగి రమ్మన్నాను .

ఓ పదినిమిషాల తరువాత వాచ్ మెన్ తిరిగి వచ్చాడు నీరసంగా .

“ఏమిటన్నట్టు “ అతని వంక చూసాను

అతను తల అడ్డంగా ఉపుతూ “ ఎవ్వరు వెయ్యలేదు సార్ . పైపెచ్చు ఇలాంటి వాళ్ళను ఇక్కడికి తీసుకొస్తున్నారు.రేపు ఏదన్న జరగరానిది జరిగితే ఎవరు బాద్యులు. ఇలాంటి దొంగ వెధవల్ని ఎందుకు లోపలి రానిచ్చారు ”అని నన్ను నిలదీశారు సార్ అంటూ చెప్పు కొచ్చాడు .

వాచ్ మెన్ కి ఏమి జవాబు చెప్పాలో తెలియక మౌనంగా ఉండి పోయాను .

“ చూసారా సార్ , నే చెప్పలేదు . ఈ రోజుల్లో ఇలాంటివి అన్నీ ఎవరికి పట్టింది సార్ . ఎవడి గొడవ వాడిదే “ ఇంక లేద్దాం అన్నట్టు సెక్రటరీ అక్కడనుంచి నిష్క్రమించాడు .

“పోనీ లెండి సార్ ,వాళ్ళెవ్వరు ఇవ్వకపోతే పోయారు నేను ఇస్తాను. పాపం వీళ్ళు ఎదో ఆశపడి వచ్చారు ఇక్కడికి” , అంటూ తన జేబులో ఉన్న రెండు వందలు తీసి హుండీ లో వెయ్య బోయాడు వాచ్ మెన్

వాచ్ మెన్ ని వారిస్తూ ,నేనే ఇక చేసేదేమీ లేక పర్సులోనుంచి ఒక వెయ్యి రూపాయలు తిసి వాళ్ళ చేతిలో పెట్టాను .

నే ముందే చెప్పానుగా అన్నట్టు నావంక చూస్తోంది శ్రీమతి .

వాళ్ళు నాకు కృతజ్ఞతలు చెప్పి అక్కడనుంచి నిష్క్రమించారు .

వాస్తవ
కథ

# గుడ్డి లోకం



★★★

అ రాత్రి పడుకున్నాను అన్నేమాటే గాని , అసలు నిద్రపట్టి చావలేదు .

లేచి కుర్చుని జరిగిన పరిణామాలన్నీ ఒక్కొక్కటిగా ఆలోచించ సాగాను .

" ఏమిటి ఆలోచిస్తున్నారు " నేను లేచిన అలికిడి విని లేచిందో ఏమో మా ఆవిడా అడిగింది నన్ను .

" ఏమి లేదు ఎందుకు మనుషులు ఇలా మారిపోతున్నారు . పక్కవాడికి సహాయం చేయాలనే స్పృహ కూడా లేకుండా బతుకుతున్నారు . ఆ పోలీసును చూస్తే గుడ్డి వాళ్ళని తెలిసి వాళ్ళను దోచుకుంటున్నాడు .పైపెచ్చు వాడి దోపిడీ ఎక్కడ బయట పడుతుందో అని వాళ్ళను దొంగలుగా చిత్రీకరిస్తున్నాడు .ఇక్కడ చూస్తే కనీసం ఒక్కళ్ళు కుడా వాళ్ళకు సహయం చెయ్యటానికి ముందుకు రాలేదు .పైపెచ్చు వాళ్ళ వల్ల ఎదో అనర్థం జరిగిపోతుందని అందరు దుర్భాషలాడారు . అసలు వీళ్ళందరూ మనుషులేనా, వీళ్ళలో మానవత్వం లేదా ?" అంటూ ప్రశ్నించాను

" మనుషుల్లో స్వార్థం నానాటికి పెరిగి పోతుందండి . ఆ స్వార్థం పక్క మనిషిని అర్థం చేసుకోనివ్వకుండా కళ్ళకు గంతలు కడుతోంది . ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవి . అందరూ కలిసి కలో గంజో తాగి బతికేవాళ్ళు . కాని రాను రాను నా భార్య , నా పిల్లు అనే స్వార్థం పెరిగి పోవటంతో , ఎవరికీ వాళ్ళు ఏకాకుల్లా అపార్టుమెంటు గూళ్ళలో బతకటం నేర్చుకున్నారు . ఇలాంటివాళ్ళు పక్క మనిషికి ఏమి సహాయం చేస్తారు , వాళ్లకు వాళ్ళు బతికితే చాలు .ఒక్కసారి ఆలోచించండి ,ఆస్తుల కోసం , కట్నాల కోసం , కానుకల కోసం డబ్బు కోసం ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో రోజు మనం టివిలలో, పేపర్లలో చూడట్లేదా " అంటూ చెప్పుకొచ్చింది శ్రీమతి నా ప్రశ్నకు సమాధానం గా

" అంతే నంటావా , ఇంక మనిషనేవాడు మనకు ముందు ముందు కనబడడా ?" అన్నాను కాస్తంత బాధతో

"ఎందుకు కనబడండి, మీరు లేరా , మన వాచ్ మెన్ లేడా?మనిషనేవాడు ఎప్పుడు ఉంటూనే ఉంటాడు .కాకపోతే కాస్తంత విశాల హృదయంతో మీకు లాగా పక్కవాళ్ళను గురించి కుడా కాస్త ఆలోచిస్తే మహాత్ముడౌతాడు " అంది ఇంక ఆలోచించటం మాని నిద్రపోమ్మన్నట్టు , తను మళ్ళి నిద్రలోకి జారుకుంది .

"నిజమే ఎవ్వరూ ముందుకు రాక పోయినా , వాచ్ మెన్ ముందుకు వచ్చి తన జేబులోని రెండు వందలు ఇవ్వబోయాడు . అ మొత్తం అతనికి ఎక్కువే .నిజంగా అతని లో మానవత్వం ఇంకా మిగిలే ఉంది .

తోటి మనిషి కష్టాల్లో ఉంటె సహాయం చెయ్యక పోగా నానా రకాలుగా మాట్లాడి , ఉన్నవి లేనివి ఉహించుకునే వీళ్ళే నిజమైనా గుడ్డి వాళ్ళు . తమ తోటి వాళ్ళ కష్టాన్ని తన మనో నేత్రంతో చూస్తూ ఎంతో కొంత సహాయం చెయ్యాలనుకు ఆ ముగ్గురు గుడ్డి వాళ్ళు ,అంధులు కాదు , వాళ్ళను అనుమానంతో చూసే వీళ్ళే నిజమైన గుడ్డి వాళ్ళు . "అనుకుంటూ నిద్ర లోకి జారుకున్నాను .

★★★★★

SUMATHI TV Channel సుమతి

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ



# " తేనెటీగ "

## శరత్ చంద్ర

అరవింద్ యాభైలో పడ్డాడు. యావరేజ్ గా వుంటాడు గానీ నిజంగానే అరవింద్ స్వామిలా ఫీల్ అవుతూ వుంటాడు.అతడి భార్య జగదాంబ అందగత్తె కాదు కానీ అనాకారి మాత్రం కాదు. భర్త అంటే ఇష్టమే కానీ అతడి ఓవర్ యాక్షన్ నచ్చదు. "నా పర్సనాలిటీకి కనీసం కేరళ యాక్టర్ అను సితారా లాంటి అమ్మాయి రావల్సింది." అంటుంటాడు. "పెద్ద పిల్ల ఇంటర్, చిన్నోడు పదో తరగతి చదువుతున్నాడు ఇంకా ఈ కుర్ర చేష్టాలు ఏంటి? ఏజ్ ని యాక్సెప్ట్ చేయాలి. నేచురల్ గా వుండండి.." అంటుంది జగదాంబ తల్లో ఎక్కడ ఒకతెల్ల వెంట్రుక వున్నా.. వెంటనే దాన్ని పీకడమో.. లేక రంగు వేసి కవర్ చేయడమో చేస్తుంటాడు. అరవింద్. మీసాలు తెల్లబడితే రంగు వేసుకోవడం రోజూ సమస్య అవుతుందని అసలు పీకేశాడు. రోజూ క్లీన్ షేవ్ చేసుకుంటూ వుంటాడు. చెవులు దగ్గర రోజూ చేసుకొనే పేస్ వాష్ వల్ల రంగుపోతుందని బ్యూటీ

పార్లర్ అమ్మాయి వేసుకున్నట్టు తలకి ప్లాస్టిక్ క్యాప్ వేసుకొని మొఖం కడుగుతుంటాడు. అంతా బానే వుంది కానీ ఆ రోజు ఆఫీస్ లంచ్ అవర్లో హంసానందిని వేసిన ప్రశ్నకు అతడి తల తిరిగిపోయింది. అందరూ "హంసా నీ పెళ్లెప్పుడూ .." అని అడుగుతుంటే..

"అందరూ నన్ను అడుగుతారు. అరవింద్ సార్ని అడగరా.." అంది.

"సార్ కి పెళ్లా.." అంది కోమలి తినే అన్నం పొలమారి

"ఎందుకు అంత ఆశ్చర్యపోతున్నారు.." అడిగింది హంస. "సంతూర్ యాడ్ గుర్తుందా..?దాన్ని గుర్తు తెచ్చుకోండి.." చెప్పాడు ఏకాంబరం.

"చాల్లేవో.." అన్నట్టు చూసాడు అరవింద్. "సార్కి పెళ్ళయ్యిందా?"మరింత ఆశ్చర్యపోతూ అడిగింది హంస. "ఏంటి సార్ బాలాకుమారుడు అనుకుంటున్నారా ఏంటి?" అన్నాడు పళ్ళు బైటపెట్టి నవ్వుతూ ఏకాంబరం.

"ఏకా.." అన్నాడు కోపంగా ఏకాంబరని చూస్తూ అరవింద్.

"కన్ఫ్యూజ్ ఎందుకని క్లారిటీ ఇస్తున్నా సార్." అన్నాడు ఏకాంబరం. "ఏడ్చావులే " అన్నట్టు చూశాడు అరవింద్. "నిజం చెప్పండి సార్ నిజంగా మీరు మ్యారీడా.." రెట్టించి అడిగింది హంసానందిని. "కొంప ముంచి సార్ ని లవ్ చేస్తున్నావా? ఏంటి..?" ఎగతాళి చేసింది కోమలి.

"ఎగ్జాట్లీ మీరు చెప్పకపోతే పీకల్లోతు ప్రేమలో కూరుకు పొయ్యేదానిని.." అంది హంస డిజప్పాయింట్గా అరవిందని చూస్తూ.అరవింద్ పరిస్థితి కూడా అలాగే వుంది.

"అయినా ప్రేమకు వయసుతో పనేం వుంది లేండి.." అన్నాడు ఏకాంబరం వ్యంగ్యంగా. "సార్ కి ఇంటర్ చదివే కూతురు వుంది.." చెప్పింది కోమలి.

"ఐ.. హ.. నాకు అన్నం తినాలని అనిపించడం లేదు.." అంది హంస. అరవింద్ ప్రాణం ఉస్సూరుమంది.

**సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ**



"పెళ్లి చేసుకొని ఎంత తప్పు చేశాడు తాను..?" తనలో తానే తీవ్రంగా తిట్టుకున్నాడు.

"మాకు లంచ్ అయిపోయింది స్వామీ.. కాస్త మేడమ్ని ఓదార్చు" అన్నాడు ఏకాంబరం బయటకు నడుస్తూ "ఏకాంబరం గారూ నాకూ అయిపోయింది వస్తున్నా.." అంది కోమలి. లంచ్ రూమ్లో ఇద్దరే మిగిలారు. అరవింద్ కి ఏం మాట్లాడాలో అర్థం కాలేదు. "సారీ.." అన్నాడు. చేతిలో వుండే టిష్యూ పేపర్ని అతడి మీదకు విసిరింది.

"ఎందుకు నా కంటే ముందు పుట్టారు.. పుట్టినా ఎందుకు పెళ్లి చేసుకొన్నారు. మీది చైల్డ్ మ్యారేజా? అయినా మీకు ఇంటర్ చదివే కూతురంటి. ప్రశ్నల వర్షం కురిపించింది . ఏం చెప్పాలో అర్థం కాలేదు అరవిందికి. మళ్ళీ "సారీ.." చెప్పాడు.

"మీ బోడి సారీలు ఎవరికి కావాలి? నన్ను చాలా డిజప్పాయింట్ చేశారు. "అంది బుంగమూతి పెట్టి. చప్పున లేచి వచ్చి..అతడి తలని తడిమి. "ఇవి వర్జినల్ హెయిర్సేనా.." అడిగింది. "నూటికి నూరు శాతం.." అన్నాడు గర్వంగా. "రంగేస్తారా.." అడిగింది. గతుక్కుమని

"ఎప్పుడన్నా ఒకసారి.." 'చెప్పాడు. "అయినా ఇంత అందంతో ఎలా పుట్టారు స్వామీ.." అంది. "అందం పేరెంట్స్ ఇచ్చిన గిఫ్ట్.." అన్నాడు. "అందరూ ఆఫీసులో మిమ్మల్ని స్వామీ.. స్వామీ.. అంటూ వుంటే. .మీ పేరు కూడా అరవింద్ స్వామి అనుకొన్నా.మీ పేరుకి అందరూ ఇష్టంగా స్వామిని తగిలించారు.

అయినా ఆయనకి ఏమీ మీరు తీసిపోలేదులే.. పేరు యాప్ట్ " అంది. సిగ్గుపడ్డాడు అరవింద్. "ఆఫీస్ లో చేరేప్పుడు యం.డీ గారు మిమ్మల్ని అరవింద్ గైడ్ చేస్తాడు అన్నప్పుడు ప్రాణం లేచి వచ్చింది. తెలుసా." అంది. "తెలీదు.." అన్నాడు. "మౌస్ సరిగ్గా వాడడం దగ్గర్నుండీ.. కోడింగ్ కూడా నేర్పిస్తూ.. తరచూ మీరు నాకు దగ్గరగా వస్తుంటే ఊపిరిపోయినట్టు వుండేది తెలుసా.." అంది. "ఐ యామ్ వెరీ సారీ నాకు పెళ్ళయిపోయిందిగా. మిమ్మల్ని డిస్టర్బ్ చేసి వుంటే మన్నించండి.." అన్నాడు. "పెళ్ళయి పోతే ప్రేమించ కూడదని ఎవరు చెప్పారు? సల్మాన్ ఖాన్ని, పవన్ కళ్యాన్ సర్ని ఎవరూ లవ్ చేయడం లేదా?" అంది లాజికల్గా. "వాళ్లు సినిమా స్టార్లు." అన్నాడు గొణుగుతూ. "నాకు మీరే స్టార్.." అంది. అరవింద్ కి ఛాతీ పొంగి చొక్కా పిగిలినట్టయింది. "నాకు మీతో ఫ్రెండ్షిప్ బ్రేక్ చేసుకోవడం ఇష్టం లేదు. స్టిల్ ఐ లవ్ యూ.." అంది. అరవిందక్కు ఏం మాట్లాడాలో అర్థం

"మీరు కూడా ఐ లవ్ యూ చెప్పండి." ఒత్తిడి చేసింది. లేచివచ్చి హగ్ చేసుకొని "చెప్పు స్వామీ" అంది. పొడిపొడిగా "ఐ లవ్ యూ" చెప్పాడు. "నాకిదేం తెలీదు. నాకు పెళ్లయ్యేవరకూ మీరే నా బాయ్ ఫ్రెండ్ నన్ను పార్కులకూ, షాపింగ్లకు మీరే తిప్పాలి" అంది. "నేనా?.." అని నోరు తెరిచాడు. "ఎస్.. మీరే. నన్ను డిజప్పాయింట్ చేసినందుకు అదే నేను మీకిచ్చే పనిష్మెంట్." అంది. పక్కరోజు తొమ్మిది గంటలకు ఫోన్ చేసింది. "స్వామీ మా ఫ్రెండ్ మార్గరేట్ ఢిల్లీ నుండి వస్తుంది. కాస్త మీరు వస్తే ఎయిర్ పోర్ట్కి వెళ్లాం" అంది. "నేనా.. పదింటికి ఆఫీస్ వుంది కదా" అన్నాడు. "అయ్యా.. ప్రాజెక్ట్ హెడ్ మీరే కదా బాస్. వర్క్ ఫ్రమ్ హెూమ్ చేస్తున్నాం అని యం.డి గారికి చెప్పండి.." అంది. కాదన లేక పోయాడు అరవింద్. షార్పుగా తొమ్మిందింటికి హంస అపార్ట్మెంట్ ముందున్నాడు. ఎయిర్ పోర్ట్నుండి రిసీవ్ చేసుకొని అపార్ట్మెంట్ దగ్గరకి వచ్చాక మార్గరేట్ "హంసా ఐమాక్స్లో శేఖర్ కమలా 'లవ్ స్టోరీ' ఫిల్మ్ ఉందట కదా వెళ్దాం" అంది. "బట్ నా ఫ్రెండ్ కూడా వస్తాడు.." అంది అరవిందన్ని చూపిస్తూ.. అరవిందన్ని చూస్తూ "ఓ.. కే.." అంది మార్గరేట్. "ఫిల్మ్కి నేనా?."

**సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ**



అన్నాడు నీళ్లు నములుతూ.

నెలనుండి ఇంట్లో జగదాంబా, పిల్లలూ ఫిల్మ్ కి తీసుకెళ్లమంటే థియేటర్లకి వెళ్లి కరోనా తెచ్చుకోవడ మెందుకు ఇంట్లో ఆహానో, ఓ హెూనో యాప్లు వున్నాయి కదా చూసుకోండి అనేవాడు తాను. ఇప్పుడు హంస మాట కాదనలేక సినిమా థియేటర్ కి బయలు దేరారు. "వర్క్. పెండింగ్ పడుతుంది" అని అరవింద్ గొణుగుతుంటే "ఆ ముసలి నక్క ఏకాంబరం ఉన్నాడుగా. వాడికి ఆపిల్లి కళ్ల కోమలికి అప్పగించండి " అంది డామినేటివ్. మళ్లీ అరవిండ్కి మాట్లాడే అవకాశం రాలేదు. ఇంటర్వెల్లో పాప్ కార్న్ కూల్డ్రింక్ మోసుకు రాక తప్పలేదు. జగదాంబ, పిల్లలతో ఫిల్మ్ కి వెళ్లినప్పుడు "పైసలు ఇస్తాను ఎవరికి కావాల్సింది వాళ్లు తెచ్చుకోండి.." అనేవాడు.

ఇప్పుడు కుక్కిన పేనులా బయటకీ లోపలికి తిరుగుతున్నాడు. ఇంటర్వెల్లో హంస చెవిలో ఏదో అంటుంది. మార్గరేట్. వద్దనుకున్నా అతడికి విన్పిస్తుంది. "అతగాడి చెవుల దగ్గర చూశావా తెల్ల వెంట్రుకలు కన్పిసున్నాయ్. ఇతడు నీ బాయ్ ఫ్రెండ్ ఏంటే" అంది. "అది బాలనర్సు లేవే. హి ఈజ్ స్టిల్ యంగ్." అంది. "ఏమో.. అసలే నీకు చాదస్తం ఎక్కువ" అంది మార్గరేట్. "కాలేజీలో అవినాష్ గాడూ అనిరుధ్ గాడు వెంట పడితే శ్లేష్మంలో ఈగలా తీసి పడేశావ్. ఇతడితో ఫ్రెన్షిప్ ఏంటి?" అంది మార్గరేట్.

"వాగకు.. హి ఈజ్ మై సోల్మేట్. ఇతడ్ని చూసాకే నా గుండెల్లో గంటలు మోగాయ్." అంది. "అవి చర్చి లో కొట్టే చావు గంటలు కాదు కదా." అంది. "జస్ట్ షటప్.." అంది హంస. హంసకి తనమీద వున్న కన్సర్న్ అతడు ఉబ్బి తబ్బియ్యాడు. మార్గరేట్ వున్న మూడు రోజులూ, షాపింగ్ అని గోకుల్ చాట్ అనీ,జలదృశ్యం అని తిప్పింది. అరవింద్ సేవింగ్స్ అన్నీ కరిగిపోయ్యాయి. ఎమ్. డి వకుళాభరణం పిలిచి వర్క్ డల్ అయిందని ముక్క చీవాట్లు పెట్టాడు. మాట్లాడకుండా బెల్లం కొట్టిన రాయిలా అయిపోయాడు అరవింద్. "టీమ్ పనిచేయించాల్సిన వాడివి నువ్వే షాపింగ్లూ, షికార్లు అని తిరిగితే టీమ్ లో ఇతర మెంబర్సు ఎలా పని చేస్తారు?" అని కేకలేశాడు. "సారీ సర్." "సారీ ఎవరికి కావాలయ్యా.. నాకు పని కావాలి." అన్నాడు. ముఖం నల్లగా పెట్టుకొని వచ్చిన అరవిందన్ను చూసి "ఏమన్నాడు ఓల్డ్ ఫాక్స్.. షాపింగ్ కాంప్లెక్స్ లో నిన్న వకుళాభరణం కనపడినప్పుడే అనుకున్నా మీకు శంకరాభరణం విన్పిస్తాడని" అంది. యం.డీని ఓల్డ్ ఫాక్స్ అని హంస అంటుంటే తనని అంటున్నట్టే అన్పించింది.

నిజానికి యం.డి వకుళాభర ణానికి తనకి రెండు మూడేళ్లే తేడా. "సర్లే.. షాపింగ్ లూ షికార్లు లేకుండా రెండ్రోజులు వర్క్ మీద కాన్సన్ షన్ చేద్దాం" అన్నాడు. "చేయడానికి నాకు అభ్యంతరం లేదు కానీ రేపు ఒక్కరోజు మనం సెలబ్రేట్ చేసుకుందాం"అంది. "సెలబ్రేటా..?" అన్నాడు ఆశ్చర్యంగా. "ఎస్.. మీరూ నేనూ.. ఏకాంతంగా.." అంది ఊరిస్తూ.అతడిలో లేని పోని ఆశలు చెలరేగాయ్. తిరిగి కారులో డ్రాప్ చేయడానికి హంస అపార్ట్మెంట్కి వచ్చేప్పుడు "కోమలికి రేపు నా భర్త్ డే అని తెలుసు.. రేపు మాకేం పార్టీ లేదా ?" అని అడిగింది. "మా బాయ్ ఫ్రెండ్తో డేటింగ్ వెళ్తున్నా." అని చెప్పా. "నాకు తెలియని నీ బాయ్ ఫ్రెండ్ ఎవరు?" అని ఆశ్చర్యంగా చూసింది. "సస్పెన్స్" అని చెప్పాను. "అయితే నీ బాయ్ ఫ్రెండ్ నీకు సర్ప్రైజ్ గిఫ్ట్ ఇస్తాడన్న మాట." అంది. "ఎస్..నా బాయ్ ఫ్రెండ్ రిచ్. కనీసం ఐదులక్షల కంటే తగ్గని గిఫ్ట్ రేపు నీకు చూపిస్తాను చూడు" అన్నాను. "కోతలు కొయ్ కొయ్."అంది. "రేపు నిజంగా ఆ పిల్లి కళ్ల దానికి షాకింగ్ ఇవ్వాల్సిందే" అంది. అరవింద్ గుండెల్లో రైళ్లు పరుగెత్తాయ్. "ఐదు లక్షల గిఫ్ట్."గొంతు తడారి పోయింది. దగ్గాడు. "ఇదిగో.. నీళ్లు తాగు" అని వాటర్ బాటిల్ మూత తీసిచ్చింది. "ఏంటి పొర యిందా? ఇంట్లో

**సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ**



మీ ఆవిడ తల్చుకుంటుందేమో” అంది. “అవునూ కాదు” అన్నట్టు చూశాడు. “నాకు మీ వైఫ్ని తల్చుకుంటే చాలా జెలసీగా వుంది అరవింద్.. ఎంచక్కా నీ గుండెలపై తల పెట్టుకొని పడుకుంటుంది. వర్షం కురిసిన రాత్రి మూడ్ వస్తే చేసుకుంటుంది. ‘ప్’ నాకు అంత అదృష్టం లేదు” దీనితో తెరువు అంది దిగాలుగా మొఖం పెట్టి. “పెళ్లి చేసుకో అన్నీ తీరుతాయి” అన్నాడు అరవింద్.

“ఎవరంటే ఇష్టమో వాళ్లతోనే మన ఫాంటసీలన్నీ తీరాలి.. “ అంది శ్లేషగా. “ఎవరంటే ఇష్టమేంటి?” అన్నాడు. “నీకు తెలీదా?” అంది. “నీ నోటితో వినాలని.” అన్నాడు.

“ అరవింద్.. రేపు నాకు నువ్వు తెచ్చిచ్చే ఫైవ్ లాక్స్ ప్లాటినం దండకంటే విలువైంది ఇవ్వాలి..” అంది. “ఏంటది?” అడిగాడు. “రేపు రాత్రి నాకు తియ్యటి అనుభూతి ఇవ్వాలి. దాన్ని జీవితమంతా నేను నెమరేసు కోవాలి..” అంది. “ఎలా సాధ్యం” అన్నాడు.

“రేపు ఊరి చివరలో వున్న ఫామ్ హౌస్ లో ఒక కాటేజ్ ఆన్లైన్లో బుక్ చేస్తాను. రాత్రంతా గడుపుదాం. మీరు నేనూ ఎవరూ లేని ఏకాంత సౌధంలో కాలాన్ని కరిగిద్దాం. అలిసి సొలసి పొయ్యాక మీ గుండెలమీద వాలి నేను నిద్రపోవాలి..” అంది.

హెల్యూస్నేషన్ లోకి వెళ్లాడు అరవింద్. అతడు ఊహలో ఉండగానే ప్లాట్ వచ్చింది. అదే చెప్పింది. ఆ రాత్రి జగదాంబని దగ్గరకు తీసుకొని

“జగ్గూ నీ నగలు కావాలి..” అన్నాడు. “ఎందుకు ?” అడిగింది ఆశ్చర్యంగా. “మా ఫ్రెండ్ డాటర్ పెళ్లి వుంది.” చెప్పాడు. “ఒకరు వాడిన నగలు మరొకరు వాడడం ఏం బాగుంటుంది” అంది. “పర్వాలేదులే వాడికదే మహా ప్రసాదం” అన్నాడు.

“ఊహించా.. నన్ను దగ్గరకు తీసుకున్నప్పుడే ఇలాంటి స్కీమ్లేవో వేసి వుంటావని. ఊరకనే మేకప్ వేసుకొని బయట అందంగా ఉన్నానని చూపిస్తూ తిరగడం కాదు. భార్యకి కూడా ముద్దూ మురిపెం తీర్చాలని వుండాలి.” అంది నిరసనగా. “నాకు నువ్వు తప్పా ఎవరున్నారు జగ్గూ” అన్నాడు.

“ఎవరున్నారో పట్టుబడ్డప్పుడేగా తెలిసేది. ఈ మధ్య అయ్యగారు ఫేషియల్స్ చేసుకోవడం, హెయిల్ స్టైల్స్ కుర్రాళ్ళలా మార్చడం గమనిస్తూనే వున్నా. పిల్ల దానికి రెండు డ్రస్లు తీసివయ్యా అంటే కుదిరి చావదు కానీ అమెజాన్ లో అబ్బాయిగారు డ్రస్ల మీద డ్రస్లు ఆర్డరిచ్చి తెప్పిస్తున్నారు. ఏదో జరుగుతున్నట్టని పిస్తుంది” అంది. “నీ మీద ఒట్టు జగ్గూ.. ఏం జరుగడం లేదు.” అన్నాడు. “ఇలాంటి దొంగ ఓట్లు ఎన్నైనా వేస్తారు. మీ మగాళ్లకి అదో అలవాటేగా.” అంది.

“నన్ను అపార్థం చేసుకోకు జగ్గూ..” అని గడ్డం పట్టుకున్నాడు. అతడి ఇరవై ఏళ్ల వైవాహిక జీవితంలో భార్య కి గిఫ్ట్ గా తులం బంగారం కూడా గిఫ్ట్ గా కొనివ్వలేదు. పుట్టింటి నుండి తెచ్చుకున్న బంగారమే ఫంక్షన్లకి వాడుతుంది. అరవింద్ ఏడుపు మొఖం చూడలేక నగలు పెట్టె ఇచ్చింది జగదాంబ.

తొమ్మిది గంటలకలా తనకి తెలిసిన బంగారు కొట్టుకెళ్లాడు. “ఫ్రెండ్కి సీరియస్గా వుంది. లిక్విడ్ క్యాష్ కావాలి సేటీ.” అన్నాడు. పదకొండు తర్వాతే మీకు క్యాష్ ఇస్తాం.” అన్నాడు బంగారు కొట్టువాడు. “కాస్త ముందుగా ఇవ్వండీ సేటీ..” అన్నాడు. “ఇంకా ముందుగా ఇవ్వాలని మాకూ ఉంటుంది. కానీ బ్యాంక్ వాళ్లు తెరిచేది అప్పుడే కదా.” అన్నాడు. సరిగ్గా పదకొండు గంటలకు షాప్ దగ్గరకి మళ్లీ వచ్చాడు. ఈ లోపు హంస రెండుమూడు సార్లు కాల్ చేసింది. “కాసేపు ఎదురు చూడు డియర్.. సర్ప్రైజ్ చేస్తూ నీ ముందు ఉంటా..” మెసేజ్ పెట్టాడు. “రాత్రి పన్నెండు గంటలకి నీ నుండి కాల్ వస్తుందని ఎదురు చూశా..” మళ్ళీ మెసేజ్ పెట్టింది. గ్రీటింగ్స్ కోసం హంస కాల్ చేస్తుందేమోనని

**సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ**



అరవింద్ ఫోన్ స్విచ్ ఆఫ్చేసి పెట్టాడు. అసలే భార్యని బ్రతిమాలి నగలు తీసుకొనేప్పుడు హంస ఫోన్ చేయడం డిస్టర్బ్ అవుతుందని ఫోన్ ఆఫ్ చేసి పెట్టుకున్నాడు. గంట తర్వాత మెసేజ్ పెట్టింది హంస. “సర్వాంగ సుందరంగా ముస్తాబై కూర్చున్నాను ప్రియా నీ రాకకోసం “ అంది.

సేట్ ఇచ్చిన డబ్బులతో ప్లాటినం చైన్ కొని వెళ్లాడు. నిజంగానే హంస ముగ్ధమనోహరంగా ముస్తాబై

కూర్చుని వుంది అరవింద్ తెచ్చిన ప్లాటినం చూసి “వ్వావ్..” అంది. “నచ్చిందా?..” అడిగాడు. “నచ్చడం ఏంటి సూపర్.. దీన్ని చూపించి కోమలి కళ్లు తిరిగిపోయేలా చేయాలి “ అంది. మెడలో దండ అలంకరించి “దీసీజ్ ఫర్ యూ” అని ఆమె పెదవుల మీద ముద్దు పెట్టుకోవడానికి ముందుకు వచ్చాడు. అంతా రాత్రికి ఫామ్ హౌస్ లోనే ” అంది హస్కీగా. హంసని తీసుకొని ఆఫీసుకెళ్లాడు. హంసా నందిని “ ప్లాటినమ్ చైన్ చూసి కోమలి కళ్లు విప్పారాయ్ “బ్యూటిఫుల్ “ అంది “నా బాయ్ ఫ్రెండ్ ఇచ్చాడు” అంది అరవిందు్న ఓరకంట చూస్తూ. “మనమంతా కలిసి హంసకి చిన్న గిఫ్ట్ ఇద్దాం సర్..” అంది. “తప్పకుండా” అన్నాడు. “తలా వెయ్యి రూపాయలు వేసుకున్నా మైక్రోఓవన్ వస్తుంది. రేపు తెచ్చి నేను ఆఫీసులో తనకి హ్యాండవర్ చేస్తా.. మీరు తర్వాత అమౌంట్ ఇవ్వండిలే..” అంది కోమలి. అరవింద్ మనసులో నవ్వుకొని హంస మెడలో మెరిసే గిఫ్ట్ నేనిచ్చిందే ‘పిచ్చిమొద్దా’ అనుకున్నాడు. ఐదు గంటల కల్లా ఫ్లాట్ దగ్గర దిగబెడుతూ “సెవెన్ కల్లా వచ్చేస్తా .. ఫ్రషప్ అయ్యి..” అన్నాడు. “ఓ ష్యూర్.. మనం కలిసే క్షణాల కోసం ఎదురు చూస్తున్నాను..” అంది. ఇంటికి రాగానే జగదాంబ “పెళ్లయిపోయిందా? నన్నూ తీసుకెళ్ళాల్సింది. నా నగలు తెచ్చారా?” అడిగింది.

“రేపు తెచ్చిస్తాలే” అన్నాడు. కాసేపట్లో అతడు బయలు దేరుతాడనంగా అరవింద్ మొబైల్కి మెసేజ్ వచ్చింది “సడన్ ఎందుకో హెల్త్ బాగలేదు అరవింద్.. మరోసారి కలుద్దాం” అరవింద్ ఫోన్ చేశాడు. స్విచ్ ఆఫ్ వచ్చింది. సడన్ గా ఎందుకు ఆరోగ్యం బావోలేకుండా పోయింది? ఏమయింది.. ? కాలుగాలిన పిల్లిలా ఇంట్లో తిరుగుతుంటే “ఏమయిందండీ..” అడిగింది జగదాంబ.

“నా ఫ్రెండ్కి ఆరోగ్యం బాగలేదని మెసేజ్ వచ్చింది..” చెప్పాడు.

ఆరోగ్యం బాగాలేకపోతే వెళ్లి పరామర్శించాలి కానీ ఇలా కాలుగాలిన పిల్లిలా తిరిగితే ఫలితం ఏముంటుంది” అంది.

“నువ్వు చెప్పింది కరెక్టే” అని కారు బయటకు తీసి హంసానందిని ప్లాట్ దగ్గరకి వెళ్లాడు. వాచ్మెన్ అప్పటికే కునుకు తీస్తున్నాడు. హంస ప్లాట్ దగ్గరకి వెళ్లి కాలింగ్ బెల్ నొక్కబోతూ లోపల నుంచి నవ్వులు వినపడుతుంటే ఆగాడు. అది మార్గరేట్ స్వరం. “మొత్తానికి ముసలాడ్ని బాగా పట్టావ్” అంది. “వాడి మొఖానికి వాడు యంగ్ స్టర్ అనుకుంటూ వుంటాడు కళ్ళ క్రింద క్యారీ బ్యాగ్లు వేసుకొని” అంది నవ్వుతూ హంస. “వాటిని కవరు చేయడానికేగా గురుడు నల్ల కళ్లద్దాలు పెడతాడు.” అంది మార్గరేట్.

“ఆఫీసులో అడుగు పెట్టేప్పుడే అందరి విషయంలో ఒక అంచనాకి వచ్చా. ఇతగాడు వయసును దాచు కోవడానికి తాపత్రయ పడుతున్నట్టు అన్పించింది. అందుకే ఒక పట్టు పట్టా. పాపం పూర్ ఫెలో” అంది హంస. “కొంపముంచి ఎయిర్ పోర్ట్క వాడ్ని పంపిస్తావేమో అనుకున్నా. నీ ప్లాన్ అర్థమై నవ్వుకున్నా” అంది మార్గరేట్. అరవింద్ అలియాస్ అరవింద్ స్వామికి కళ్లు తిరుగుతున్నట్టు అన్పించింది. అక్కడే కూలబడ్డాడు. చిన్నప్పుడు తేనె పట్టుకోసం చెయ్యి పెడితే రక్కిన తేనెటీగలు గుర్తొచ్చాయ్.

(అయి పోయింది )

# నలోపాఖ్యానం





ఆచార్య ఇరపని మాధవి

నిషేధదేశపు రాజు వీరసేనుడి కుమారుడు నలుడు. నలుడు గొప్ప తేజస్సు కలవాడు. ఎన్నో అక్షౌహిణుల సేనలకు అధినేత. అతడు తన పరాక్రమంతో రాజులందరినీ జయించి సార్వభౌముడై ప్రజానురంజకంగా రాజ్యపాలన చేసేవాడు. కానీ అతడికి జూదమంటే ఎంతో ఇష్టం.

విదర్భరాజైన భీముడికి సంతానం లేని కారణంగా తాను, తన భార్య కలిసి దమనుడనే గొప్ప ఋషిని ఆరాధించారు. వారికి దమయంతి అనే కూతురు, దముడు, దాంతుడు, దమనుడు అనే ముగ్గురు కుమారులు కలిగారు. సద్వంశంలో పుట్టిన కీర్తి ఇనుమడింపజేసే విధంగా కన్య అయిన దమయంతి సద్గుణాలతో, విశేషరూపలావణ్యాలతో విరాజిల్లుతూ ఉంది. దేవతాకన్యలతో సమానమైన నూరుగురు చెలికత్తెలు ఆమెను సేవించేవారు.

నలుడి సద్గుణాలను దమయంతికి, దమయంతి గుణగణాలను నలుడికి ప్రజలు అభివర్ణించి చెప్పటంచేత వారిద్దరిలో ఒకరిపట్ల ఒకరికి అనురాగం కలిగింది. ఒకరోజు దమయంతి మంచిగుణాలచేత ఆకర్షింపబడిన మనసుకలవాడైన నలుడు మదనతాపం తాళలేక ఉద్యానవనంలో విహరిస్తున్నాడు. అప్పుడు హంసలగుంపులు ఆకాశం నుండి నేలపైన వాలాయి. ఆ హంసల నడకల సొగసును చూస్తూ మురిసిపోయి లోలోపల నవ్వుకుంటూ వాటిని తరిమితరిమి వాటిలో ఒక హంస ఎగిరిపోకుండా ఉంటే దానిని వేగంగా పట్టుకున్నాడు. నలుడికి చిక్కిన హంసను విడిచిపోలేక మిగిలిన హంసలు ఆకాశంలో తిరుగుతున్నాయి. నలుడి చేతిలో చిక్కిన హంస అతడు తనకు హాని చేస్తాడేమో అనే భయంతో మానవభాషలో "మహానుభావా! నేను నీకు ప్రియమైన ఉపకారం చేస్తాను. నీ హృదయేశ్వరి అయిన దమయంతి దగ్గరకు వెళ్ళి నీ గుణగణాలు తెలియజేసి ఆమె నీపైనే మనసు నిలిపి నిన్ను ప్రేమించేటట్లు చేస్తాను" అని చెప్పింది. ఆ మాటలకు సంతోషించిన నలుడు ఆ హంసను విడిచిపెట్టాడు.

హంసలగుంపుతో కలిసి ఆ హంస విదర్భ రాజధానికి ఎగిరివెళ్ళి అక్కడ ఉద్యానవనంలో చెలికత్తెలతో కలిసి విహరిస్తున్న దమయంతి సమీపాన వచ్చి తిరుగుతూ ఉంది. దమయంతి ఆ హంసలను చూచి చాలా సంతోషించింది. ఆ చెలికత్తెలందరూ ఒక్కొక్కరూ

మన పురాణాలు

# మహాభారతంలో ఉపాఖ్యానాలు

ఒక్కొక్క రాజహంసను పట్టుకున్నారు. నలుడి చేత విడువబడిన హంస దమయంతి చేతనే పట్టుపడింది. దమయంతికి నలుడికి సంయోగం సమకూర్చటానికై విధిచే నిర్ణయించబడిన దూత అయిన ఆ రాజహంస మనోహరంగా మనుజభాషలో దమయంతి సంతోషం పెరిగే విధంగా ఈ విధంగా అంది. "నేను నీ హృదయేశ్వరుడైన నలుడి దగ్గర నుంచి వచ్చాను. అంతంలేని సముద్రం వరకూ విస్తరించి ఉన్న ఈ భూమండలంలో రాజులెవ్వరూ సౌందర్య సౌశీల్యాలలో నలుడికి సాటిరారు. నీవు ఆ నలుడికి రాణివైతే తప్ప నీ గొప్ప లక్షణాలు అయిన సౌందర్యం, లావణ్యం, ఐశ్వర్యం, నిత్య సౌభాగ్యం, అదృష్టం, వంశగౌరవం అనేవి రాణించవు. నీవు వధువులలో రత్నానివి, ఆ నలుడు నరులలో గొప్పవాడు. మీ ఇద్దరి సంయోగం ఒకరికి ఇంకొకరు శోభ చేకూర్చేటట్లు ఉంటుంది" అని అన్న హంస మాటలకు దమయంతి ఎంతో సంతోషించింది. "ఆ నలమహారాజు గుణాలను గురించి నాకెలా చెప్పావో అలాగే నా గురించి ఆ నలుడికి దయతో తెలియజేయి" అన్న దమయంతి మాటలకు అంగీకరించి ఆ హంస నలమహారాజు దగ్గరకు వెళ్ళి దమయంతి గుణరూపవైభవాలను తెలియజేసింది.

నలదమయంతులు ఇద్దరూ ఒకరి గురించి ఒకరు వినటం చేత ఒకరిపై ఒకరు ప్రేమ కలిగి విరహతాపంతో ఉన్నారు. దమయంతి లోలోపల బాధపడటం చూసి భయపడిన చెలికత్తెలు భీమరాజుకు దమయంతిగురించి " దమయంతి ఆ రాజహంస వెళ్ళినవైపే చూస్తూ ఉంటుంది. రాజహంస చెప్పిన మాటలనే వల్లెవేస్తూ ఉంటుంది. ఆమె చెలికత్తెలతో మాట్లాడటం మానివేసింది. ఏ పని చేయకుండానే ఊరకనే అలసిపోతుంది. ప్రతిరోజు ఎలాంటి సుఖాలను కోరదు, అందమైన ఆభరణాలపై, ఆహారవిహారాలపై ఆమెకు కోరిక లేదు. శ్రీ శయనించటానికి మంచిపరుపు, కూర్చోవటానికి మెత్తని పీఠం కావాలని అడగదు. అసలు నిద్రలేకుండా ఎన్నో రాత్రులు పగళ్ళు గడిపింది. ఎప్పుడూ నలుడినే స్మరిస్తూ మన్మథతాపంతో క్రుంగికృశిస్తున్నది. ఓ మహారాజా! ఇతర రాజులు ఎంత గొప్పవారైనా వారి గురించి వినటానికి ఏమాత్రం ఇష్టపడదు" అని చెప్పారు. చెలికత్తెల మాటలు విని భీమరాజు ' ఏమి చేయగలను, ఏ ఉపాయంతో ఆ నలమహారాజును ఇక్కడికి రప్పించగలను అనుకుంటూ యుక్తవయస్సు వచ్చిన కుమార్తెను చూచి సమస్త భూమండలంలో ఉన్న రాజులందరినీ దమయంతీ స్వయంవరం అనే మిషతో రప్పించాడు. రాజులందరూ ఉత్సాహంతో స్వయంవరానికి వచ్చారు.

ఆ సమయంలో పర్వతుడు, నారదుడు అనే ఋషులు భూమండలమంతా తిరిగి స్వర్గలోకానికి వెళ్ళారు. ఇంద్రుడు వారిని పూజించి భూలోకాన్ని గురించి అడిగాడు. " దమయంతి జగదేక సుందరి. నరులలో, సిద్ధులలో, సాధ్యులలో, విద్యాధరులలో, దేవతలలో అటువంటి సౌందర్యవతి లేదు. ఆమె స్వయంవర మహోత్సవం ఇప్పుడు భూలోకంలో అసాధారణ వైభవంతో జరుగుతుంది. రాకుమారులందరూ ఆ స్వయంవరంలో పాల్గొంటున్నారు " అని నారదుడు చెప్పాడు. దానితో ఇంద్రుడు, దిక్పాలకులు దమయంతి స్వయంవరానికి బంగారపు విమానాలలో బయలుదేరారు. దారిలో భూమిపై స్వయంవరానికి వెళుతూ అపర మన్మథుడిలాగా నలుడు కనిపించగా వారు భూమిపైకి దిగి వచ్చారు. నలుడితో వారు " ఎల్లప్పుడూ సత్యవ్రతాన్ని దీక్షతో పాటించే రాజా నీవు మాకు దూతగా ఉండి మా కోరిక నెరవేర్చాలని కోరుతున్నాం" అన్నారు. దానికి నలుడు మీరెవరు, ఏ కార్యం నేను మీ ప్రతినిధిగా నెరవేర్చాలో

# మహాభారతంలో ఉపాఖ్యానాలు



చెప్పమన్నాడు. దానికి ఇంద్రుడు " నేను దేవేంద్రుడిని, వీరు దిక్పాలకులు, దమయంతి స్వయంవరానికి వెళుతున్నాం. నీవు మా దూతగా వెళ్ళి ఆమెకు మా గురించి ప్రశంసిస్తూ చెప్పు. నీవు అలా దౌత్యం చేస్తే ఆమె మాలో ఎవరో ఒకరిని తనకు ఇష్టమైన వారిని వరిస్తుంది " అన్నాడు. నలుడు నేనూ అదే పని మీద వెళుతున్నాను కనుక ఈ పనికి నన్ను నియోగించటం న్యాయమా " అన్నాడు. నువ్వు చేస్తానని మాట ఇచ్చావు. సత్యసంధుడివి కదా, నీ శక్తిసామర్థ్యాలు మాకు తెలుసు, దేవతల మేలు కోసం నీవు చేయవలసిందే. అంతఃపురంలోకి వెళ్ళాలంటే కాపలా భటులు అడ్డగిస్తారని సందేహించవద్దు, నీవు వెళుతుంటే వారెవరు నిన్ను ఆపరు" అని ఇంద్రుడు అన్నాడు. నలుడు అలాగేనని దమయంతి ఇంట్లో ప్రవేశించాడు.

మొదటిసారిగా దమయంతిని చూచిన నలుడికి హంస చెప్పినదానికంటే ఆమె ఎక్కువ సౌందర్యవతి అనిపించింది. నలుడిని చూచి చెలికత్తెలు ఎలా వచ్చాడా అని ఆశ్చర్యపోయి నిలబడ్డారు. దమయంతి సుందరుడైన నలుడిని చూచి అతడితో " నీవు మహానుభావుడిలాగా కనిపిస్తున్నావు. ఎవరివి, ఎందుకు, ఎక్కడి నుండి వచ్చావు? ఈ సురక్షితమైన అంతఃపురంలోకి ఎవరికీ కనిపించకుండా ఎలా వచ్చావు? నీ వివరాలు తెలుపు" అని అడిగింది. దానికి నలుడు " నేను దేవతల దూతను, నా పేరు నలుడు, ఇంద్రాగ్నియమవరుణులలో ఎవరో ఒకరిని భర్తగా ఎన్నుకోమని నిన్ను ప్రార్థించటానికి నన్ను దూతగా నీ దగ్గరకు పంపారు, దేవతల దయ వలన ఎవరికి కనబడకుండా ఈ అంతఃపురంలో ప్రవేశించగలిగాను. నీవు వారి ఇష్టాన్ని తీర్చు" అని చెప్పాడు. దమయంతి అతడిని మొదటిసారిగా చూచింది. అతడి మాటలకు దుఃఖిస్తూ " మానవమాత్రురాలనైన నేనెక్కడ? ఇంద్రాదులు ఎక్కడ? వారిని నేను సదా అర్చిస్తాను అంతే. నేను నీ సొత్తును. నీ గుణాలు హంస చెప్పింది మొదలు నిన్నే నా మనసులో ధ్యానిస్తున్నాను. నీ రాకకోసమే ఈ రాజులందరినీ ఆహ్వానించవలసి వచ్చింది. నీవు నాకు భర్తగా ఉండటానికి అంగీకరించమని నా ప్రార్థన, నీవు దానికి అంగీకరించకపోతే ఉరిపోసుకొనో, విషం త్రాగో, నిప్పులో దూకో, నీటిలో పడో ప్రాణాలు విడుస్తాను" అని చెప్పింది. దానికి నలుడు " గొప్ప శక్తి కలవారు, సకల లోకపాలకులు, ఐశ్వర్యవంతులు, దేవతలు నిన్ను వరిస్తుంటే వారి పాదధూళితో కూడా సాటిరాని నన్ను మానవమాత్రుడిని కోరటం తగునా? భూలోకంలో దేవతలకు అప్రియాలు చేసినవారు అష్టకష్టాలపాలు అవుతారు, వారి ఇష్టాన్ని పాటించి నన్ను రక్షించు " అన్నాడు. దానికి దమయంతి దుఃఖిస్తూ ఆలోచించి నలుడితో " నీ అభిప్రాయానికి కీడు లేని ఒక ఉపాయం తట్టింది, ఆ దేవతలు నా స్వయంవరానికి వస్తే వారి సమక్షంలోనే నిన్ను భర్తగా ఎన్నుకుంటాను, అప్పుడు నీపై తప్పు ఏమీ ఉండదు కదా" అని చెప్పింది. నలుడు దిక్పాలకుల దగ్గరకు వెళ్ళి అదే విషయం వివరించాడు.

ఒక శుభముహూర్తంలో తిథినక్షత్ర బలంగల లగ్నంలో దమయంతీ స్వయంవరం జరిగింది. నలుడిని తప్ప ఎవరినీ వరించదా, చూస్తామని ఇంద్రాదులు నలుడి రూపం ధరించి స్వయంవరానికి వచ్చారు. అప్పుడు ఒకే వరుసలో ఐదుగురు నలమహారాజులను చూసిన దమయంతి మనసులో " ఓ దేవతలారా! నాకు నలుడిని ఎన్నుకొనే పరిజ్ఞానం కలుగజేయండి, మీ నిజస్వరూపాలు ధరించండి" అని ప్రార్థించింది. అప్పుడు దేవతలు ఆమెను కరుణించి రెప్పలుపడని కన్నులతో, చెమటపట్టని దేహాలతో, నేలను తాకకుండా ఉన్నారు. దమయంతి అందరూ చూస్తుండగా నలుడిని వరించింది. నలుడు దమయంతిని ఎంతో

# మన పురాణాలు



వైభవంగా వివాహం చేసుకున్నాడు. నలుడు చేసే యజ్ఞాలలో స్వయంగా పాల్గొంటానని ఇంద్రుడు, నలుడు కోరినచోట నీరు, నిప్పు వస్తాయని వరుణుడు, అగ్ని, నలుడి మనసు ఎప్పుడూ ధర్మంపైనే లగ్నమై ఉండేటట్లు యముడు వరాలు ఇచ్చి స్వర్గానికి తిరిగి వెళ్ళారు. అలా వెళుతున్న దేవతలకు ద్వాపరపురుషుడితో కలిసి వస్తున్న కలి కనిపించాడు. నీవు ఎక్కడికి వెళుతున్నావని వారు అడుగగా భూలోకంలో దమయంతీ స్వయంవరం జరుగుతుందని విన్నాను, ఆమె చేత వరించబడాలని వెళుతున్నాను అన్నాడు. దేవతలనే తిరస్కరించిన దమయంతి సౌందర్యంపై ఆశపడిన కలిని చూసి వారు నవ్వి స్వయంవరం అయిపోయింది, దమయంతి నలుడినే వరించింది అనగా వినిన కలికి నలుడిపై కోపం వచ్చింది. నలుడి రాజ్య వైభవం పోగొట్టడానికి, నలదమయంతులకు వియోగం కలిగించటానికి కలి నిశ్చయించుకున్నాడు.

నలుడు జూదప్రియుడని తెలిసి ద్వాపరుడిని పాచికలలో ప్రవేశించమన్నాడు. తాను నలుడిలో ప్రవేశించాలనుకున్నాడు కానీ చాలాకాలం అది సాధ్యపడలేదు. జపం, తపం, హోమం, దానధర్మాది పుణ్యకార్యాలు చేసే నలుడిలో ప్రవేశించలేకపోయాడు. ఒకరోజు నలుడు మూత్రవిసర్జన చేసి పాదాలు కడుక్కోకుండా సంధ్యావందనం ఆచరించగా ఆ అశౌచం ఆధారం చేసుకొని కలి నలుడిలో ప్రవేశించాడు. తర్వాత కలి పుష్కరుడనే రాజు దగ్గరకు వెళ్ళి తనను తాను పరిచయం చేసుకొని నలుడితో జూదమాడితే అతడి రాజ్యాన్ని గెలవచ్చని చెప్పాడు. కలి బ్రాహ్మణ వేషంలో పుష్కరుడితో కలిసి వచ్చి నలుడిని జూదానికి ఆహ్వానించారు. జూదమాడడానికై జూదరుల చేత పిలవబడినవాడై జూదమాడకుండటం అధర్మమని తలచి నలుడు పుష్కరుడితో జూదమాడటానికి పూనుకున్నాడు. నలుడు జూదం మొదలుపెట్టాడు. సకలసంపదలు ఓడుతున్నా, ఆప్తులు వారించినా, స్వయంగా దమయంతే వచ్చి వారించినా కలి ప్రభావానికి లోనైన నలుడు జూదం ఆపలేదు. ఓడినకొద్దీ జూదంలో ఆసక్తి, పట్టుదల పెరుగుతాయి. దమయంతి పరిస్థితి గ్రహించి నలుడి ఓటమి తప్పదని భావించి భర్త అనుమతితో వార్ష్ణేయుడు అనే సారథిని పిలిచి తన కుమారుడు ఇంద్రసేనుడిని, కుమార్తె ఇంద్రసేనను వెంటనే రథంపై విదర్భకు తన బంధువుల దగ్గర దిగబెట్టి వెంటనే తిరిగి రమ్మని ఆజ్ఞాపించింది. ఆమె చేసిన పనిని పెద్దలు, గురువులు అందరూ ఆమోదించారు. జూదంలో నలుడు రాజ్యం కోల్పోయాడు. దమయంతిని వెంటబెట్టుకొని రాజధాని వెలుపలే మూడురోజులు ఉన్నాడు. పుష్కరుడికి భయపడి, కలి ప్రభావం చేత ప్రజలెవరూ అతడిని ఆదరించలేదు. నీరు మాత్రమే ఆహారంగా తీసుకుంటున్న నలుడికి ఆకలిబాధ హెచ్చింది. వారి ముందు బంగారు రెక్కలు గల పక్షులు విహరిస్తుండగా అవి ఆహారంగా పనికొస్తాయని వాటిని పట్టుకోవటానికి తాను కట్టుకున్న వస్త్రాన్ని తీసి వాటిపై విసిరాడు. ఆ పక్షులు ఆ వస్త్రంతోపాటు ఆకాశంలోకి ఎగిరి నవ్వుతూ “ ఓ రాజా! నీ సంపద, నీ రాజ్య మోసగించి తీసుకున్న పాచికలం మేము, పక్షులరూపంలో నీవు కట్టిన వస్త్రాన్ని కూడా అపహరించటానికి వచ్చాం, అపహరించాం” అంటూ ఎగిరిపోయాయి. నలుడు నాకు ఈ దుస్థితి దాపురించటానికి ఈ పాచికలుగాక మరేం కారణముందనుకొని దమయంతి కట్టిన వస్త్రం చెరగునే తాను కూడా ధరించాడు.

(ఇంకా ఉంది )

తెలుగు తేజం

# జ్యోతి యర్రాజి




భారత అథ్లెట్ జ్యోతి యర్రాజి అరుదైన ఘనత సాధించింది. 100 మీటర్ల హర్డిల్ విభాగంలో 13 సెకండ్ల అడ్డంకిని అధిగమించింది. కేవలం 12.82 సెకండ్లలోనే పరుగును పూర్తి చేసి ఈ ఘనత సాధించిన తొలి భారత మహిళగా రికార్డు సృష్టించింది. మహిళల 100 మీటర్ల హర్డిల్స్ రేసులో తెలుగమ్మాయి జ్యోతి యర్రాజి జాతీయ ఓపెన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం సాధించింది. ఈ క్రమంలో 13 సెకన్లలోగా 100 మీటర్ల హర్డిల్ పూర్తి చేసుకున్న తొలి భారతీయ మహిళగా ఆమె రికార్డ్ క్రియేట్ చేసింది.

రైల్వేస్ తరఫున ప్రాతినిధ్యం వహించిన జ్యోతి తొలి స్థానంలో నిలవగా. జార్ఖండ్‌కు చెందిన సప్న కుమారి రెండో స్థానంలో, తెలంగాణకు చెందిన నందిని అగసర మూడో స్థానంలో నిలిచారు.

12.82 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకున్న జ్యోతి యర్రాజి.. ఈ ఏడాది ఆరంభంలో తనే నెలకొల్పిన జాతీయ రికార్డును బ్రేక్ చేసింది. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జరిగిన జాతీయ క్రీడల్లో జ్యోతి విజేతగా నిలిచింది. ఈ క్రమంలో 20 ఏళ్ల క్రితం చెన్నైలో అనురాధ బిస్వాల్ (13.38 సెకన్లు) నెలకొల్పిన రికార్డును బ్రేక్ చేసింది. ఈ ఏడాది రెండో వేగవంతమైన ఆసియా అథ్లెట్‌గా జ్యోతి నిలిచింది.

2020లో జరిగిన ఇంటర్ యూనివర్సిటీ రన్నింగ్ పోటీల్లో జ్యోతి 13.03 సెకన్లలో వంద మీటర్లు పరిగెత్తింది. జాతీయ క్రీడల్లో గాలి ప్రభావం ఎక్కువగా ఉండటంతో 12.79 సెకన్లలోనే ఆమె లక్ష్యాన్ని చేరుకుంది. కానీ దాన్ని రికార్డుగా పరిగణించలేదు. ఇంగ్లిష్ కోచ్ జేమ్స్ హిల్లయర్ శిక్షణలో ఆమె రాటు దాలేతోంది. 13 సెకన్లలోపే ఆమె లక్ష్యాన్ని పూర్తి చేయడం పట్ల కోచ్ సంతోషాన్ని వ్యక్తం చేశాడు. 12.3, 12.4 సెకన్లలో వంద మీటర్ల దూరం పరిగెత్తే సామర్థ్యం జ్యోతికి ఉంది.

ఈ ఏడాది జ్యోతి ఈ ఈవెంట్‌లో రెండో వేగవంతమైన ఆసియన్‌గా రికార్డు సృష్టించింది. అంతేకాకుండా ఆల్ టైమ్ టాప్-10 జాబితాకు సమీపంలో నిలిచింది. ఈ ఏడాది ఆమె జాతీయ రికార్డును బ్రేక్ చేయడం ఇది మూడో సారి. మే 22న లాఫ్‌బరో యూనివర్సిటీలో 13.11 సెకన్లతో 2002లో అనురాధ బిస్వాల్ రికార్డు 13.38 సెకన్లను అధిగమించింది. నాలుగు రోజుల తర్వాత నెదర్లాండ్స్‌లో జరిగిన టోర్నీలో 13.04 సెకన్లతో మరోసారి రికార్డును బ్రేక్ చేసింది. అంతకుముందు కోజీకోడ్‌లో 13.09 సెకన్లతో ఇంకో రికార్డును సొంతం చేసుకుంది.

★★★

## సదాశివ శతకం-2

కొండల్లో గుట్టల్లో వెతికేరు నిను వెర్రిజనం

గుళ్ళు గోపురాల చుట్టూ తిరిగేరు నీకోసం

రాళ్ళు రప్పలకు మొక్కేరు నీవేనని పిచ్చి జనం

గుండెల్లోనే ఉన్నావని ఏనాటికి తెలుసుకుంటారు సదాశివ

సహస్ర వ్యాస కవి

సాహితీ
శిఖరాలు

# సాహితీ శిఖరాలు



చంద్రకళ. దీకొండ

చంద్రకళ. దీకొండ గారు డిగ్రీ చదువుతున్నప్పటినుండీ కవితా రచన చేస్తున్నారు .కళాశాల తరపున వెలువడే మ్యాగజైన్ కు రచనలు అందించి ఎడిటర్ గా బాధ్యత వహించారు . పాఠశాలలో జరిగే వివిధ కార్యక్రమాల్లో పిల్లలచే చిన్న చిన్న నాటికలు వేయించడం,పేరడీ పాటలు వ్రాయడం చేస్తుంటారు . వైజ్ఞానిక ప్రదర్శనల్లో విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించి మండల స్థాయిలో,జిల్లా స్థాయిలో బహుమతులు పొందడం జరిగింది.నేషనల్ గ్రీన్ కార్ప్స సంస్థ కార్యక్రమాలలో విద్యార్థులను భాగస్వామ్యం చేయిస్తూ...2008 వ సంవత్సరం జనవరిలో విశాఖపట్నంలో జరిగిననేషనల్ సైన్స్ కాంగ్రెస్ లో వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని మంత్రులు బుద్ధప్రసాద్ మరియు దామోదర్ రాజనర్సింహ గార్లచే జ్ఞాపికను అందుకున్నారు .

దాదాపుగా మూడేళ్లనుంచీ ఎఫ్.బి.లో వివిధ సాహితీసమూహాల్లో కవితా రచన చేస్తున్నారు.

కవితాలయం మరియు సాహితీసాగరం వారి సప్తపది కవితా పోటీలలో...
తారాసుమం సాహితీ సమూహంలో జరిగే పలు కవితా ప్రక్రియ పోటీలలో పలుమార్లు ప్రథమ విజేతగా నిలిచారు.

సాహితీసాగరం సమూహంలో జరిగే వ్యాసరచన పోటీలలో రెండు సార్లు ఉత్తమ వ్యాసకర్త్రి గా ఎంపికైనారు .

శ్రీ శ్రీ కళావేదిక సాహితీ సమూహం లో మూడు సార్లు టాప్ టెన్ లో నిలిచారు.

కుంచెశ్రీ గారు నిర్వహించే గీత నాది...రాత మీది పోటీలలో రెండు సార్లు విజేతగా నిలిచాను.
కవిసాయంత్రం సమూహంలో నిర్వహించే పోటీలలోనూ విజేతగా నిలిచారు .
మహతీ సాహితీ కవిసంగమం సమూహంలో విశిష్ట కవి, ద్వితీయ ఉత్తమ కవిత,ప్రశంసా పత్రములను పొందారు .

కవనపూదోట సమూహంలో 108 ఏకపది,ద్విపద, త్రిపదలు పూర్తి చేసారు .

108 రాజశ్రీ ప్రక్రియలో కవితలు,
200★సున్నితం★ప్రక్రియలో కవితలు
165 సమ్మోహనాలు ప్రక్రియలో కవితలు
100★తొణుకులు★ ప్రక్రియలో కవితలు రచించారు .
100★ శారద చంద్రికలు★ ప్రక్రియలో కవితలు రచించారు .
ఇంకా కైతికాలు,స్వరం,శతాక్షరి ప్రక్రియలు కూడా రచించారు .

శ్రీ బుర్రా వెంకటేశం,ఐ. ఎ. ఎస్. గారిచే రూపొందించబడిన సూక్ష్మకావ్యం ప్రక్రియలో వ్రాసిన కవిత
★ అనుబంధాల పూదోట ★ సంకలనంలో చేర్చబడింది.
ఆయనే రూపొందించిన సరళ శతకం ప్రక్రియలో
అమ్మ పై పది మరియు వనిత గురించి 25 కవితలు ప్రముఖ కవయిత్రి,ఆకాశవాణి వ్యాఖ్యాత శ్రీమతి ఐనంపూడి శ్రీలక్ష్మి గారిచే నిర్వహింపబడుచున్న అక్షరయాన్ మహిళా సాహితీ సమూహం వారిచే పంచ వింశతి సంకలనంలో చేర్చబడినవి.పసిమొలకలు – రుధిరజ్వాలలుమరియు సముజ్వల భారతిసంకలనములలో నా కవితలు చేర్చబడినవి.

ముద్రితములు : భూమిక పత్రికలో రెండు కవితలు అచ్చయినాయి.
కలాలు... గళాలు
బతుకమ్మ పూల సింగిడి,
గిడుగు రామ్మూర్తి గారు "మెట్రో ఉదయం"వారి తొలి కిరణాలు
కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ వారి పాటల సంకలనం లోనూ;



మతసామరస్య కవితా
సంకలనంలోనూ...
తెలంగాణ సాహిత్య కళావేదిక
సంకలనంలోనూ;
"వైరాగ్యం ప్రభాకర్"గారి"
వ్యంజకరత్నాలు మరియు కవిత్వ
సవ్వడులుమనలో శ్రీ శ్రీ;
గోదావరి రచయితల సంఘం
వారిచే గానగంధర్వుడు బాలు
సంకలనంలోనూ;రాథోడ్ శ్రవణ్
గారి హరిత హారంకు ముత్యాల
హారం లోనూ;శ్రీదేవి సాంస్కృతిక
సాంఘిక సంక్షేమ సంఘం వారిచే
సంక్రాంతి రైతు కవితల సంపుటి
లోనూ;మహతీ సాహితీ కవి
సంగమం వారి ఉగాది,
శ్రీరామ నవమి ★అంతర్జాతీయ
సంకలనాలలో నూ"గజల్"
అంతర్జాల సంకలనంలోనూ
"ప్రకృతి పర్వం" బతుకమ్మ
పండుగ కవితల సంకలనంలోనూ
బాలల దినోత్సవ సందర్భంగా
"బాలభారతం"కవితల
సంకలనంలోనూ;రావుల
రాజేశం గారి సంపాదకత్వంలో
వెలువడిన ప్లవ నామ వాసంతి
సంకలనంలోనూ;అబ్దుల్ కలాం
కవితా సంకలనాలలో నా కవితలు
చోటుచేసుకున్నాయి.

వి హంగ, తెలంగాణ మానవి ,
భూమిక నవ తెలంగాణ నేటి నిజం
మెట్రో డైలీ, మెట్రో ఉదయం
కళాతపస్వి, తరణం, మనం, గణేష్
వంటి వార ,మాసపత్రికలలోనూ...
ఏసియా నెట్ న్యూస్లో "నిరంతర
వ్యూహాలు",
"నీ ధైర్యమే దైవం" "హక్కు లేని
కౌలుదారు"తరుణి అంతర్జాల
పత్రికలో విజాతి ధృవాలు
అను కవితలు మొలక న్యూస్,
సాహితీ గోదావరి
పరిమళం, జనదీపిక
ఎ. కె.తెలుగు మీడియా,
ప్రవాహిని, షార్ వాణి విజయానికి
అభయం ,తపస్వి మనోహరం,
దిక్సూచి(ఆన్లైన్ లో బాంబే నుండి
వెలువడుతున్న పత్రిక),జాబిలి
మాస పత్రిక(జులై,2022)లో
వద్దు,కాదు,లేదు అను కవిత;
అక్షరాంజలి
మాసపత్రిక(జులై,2022)లో
జబ్బులు తెచ్చే జీవనశైలి కవిత
మరియుఅంతర్జాల పత్రికలలోనూ
వీరి కవితలు ప్రచురితమైనాయి.
వద్దు,కాదు,లేదుపోగాకు
వాడకానికి వ్యతిరేకంగా వ్రాసిన
కవిత జాబిలి మాస పత్రికలో
ప్రచురితమైనది.
సైబర్ మోసాలపై జాగరూకత
గురించి వ్రాసిన
జర్ర పైలం అను కవిత నమస్తే
తెలంగాణ సండే మ్యాగజైన్
లో 18/9/2022 న
ప్రచురితమైనది.
జనప్రతిధ్వని పత్రికలో
వ్యాసాలు,కవితలు
ప్రచురితమైనవి.
తరుణి,తెలంగాణ
మానవి,బహుళ,మనోహరి వంటి
మహిళలకు సంబంధించిన
అంతర్జాల పత్రికలలో వీరి
కవితలు ప్రచురితమైనవి.
మయూఖ పత్రికలో సాహిత్య
వ్యాసాలు “వాగ్దేవి సాహితీ
వేదిక”వారు నిర్వహించిన
కవితా పోటీలలో ఆరుద్ర
గారి త్వమేవాహం పుస్తకాన్ని
బహుమతిగా పొందాను.
వారే నిర్వహించిన
దీపావళి...2021 కవితల పోటీలో
విజేతగా డాక్టర్ తిరునగరి వారు
రచించిన ★ చెమట నా కవిత్వం★
పుస్తకాన్ని బహుమతిగా పొందాను.
ఇటీవలనే వారు నిర్వహించిన
జ్ఞాపకంఅంశంపై నానీల పోటీలో
విజేతగా నిలిచి ప్రశంసాపత్రం
అందుకున్నాను.
గజల్ పోటీలో విజేతగా నిలిచి
ప్రశంసాపత్రం అందుకున్నాను.
స్వార్థం అనే అంశంపై
నిర్వహించిన వచన కవితా
పోటీలో విజేతగా నిలిచి,ఆత్రం
మోతీరాంగారు రచించిన పుస్తకాన్ని
బహుమతిగా అందుకున్నాను.
నానీ పోటీలలో విజేతగా
నిలిచి,ప్రత్తిపాటి సుభాషిణి
గారినిశ్శబ్ద పర్జన్యాలు నానీల
సంపుటి బహుమతిగా
అందుకున్నారు .
నానీపోటీలలో విజేతగా
మరోమారు నిలిచి,
మచ్చా రాజమౌళి గారి శ్రీ సరస్వతీ
నిత్యపూజ అక్షరాభ్యాస జ్ఞాన
యజ్ఞము పుస్తకాన్ని బహుమతిగా
అందుకున్నారు.
నవ వసంతగానం అనే కవితకు
మేఘ సందేశం పుస్తకాన్ని



బహుమతిగా పొందారు .
షార్వాణి పత్రిక వారు ర్వహించిన కవితల పోటీలో మూడవ బహుమతిగా నగదు బహుమతిని స్వీకరించారు.సాహితీ గోదావరి వారు నిర్వహించే మాస కవితల పోటీలో ఉత్తమ కవిత ప్రశంసాపత్రం రెండు సార్లు పొందారు .
కలం స్నేహం సాహిత్య సమూహంలో కలం భూషణ్ ★
★కలం రత్నమరియు నేటి కవిత సమూహంలో కవితాభూషణ కవితా విభూషణఅవార్డులను సాధించాను.

ఒకసారి పుస్తక ప్రదర్శనకు వెళ్ళినప్పుడు జరుగుతున్న సాహితీ సభలో శ్రీ సి.నారాయణ రెడ్డి గారి ముందు...అప్పటికప్పుడు "పుస్తకము"అంశంపై వ్రాసిన కవితను చదివి ఆయన ప్రశంసనందుకోవడం... ఒక మరిచిపోలేని,సంతోషకరమైన జ్ఞాపకం...!

మూడేళ్ల నుంచీ అంతర్జాలంలో వివిధ సాహితీ సమూహాలలో 1000 పైగా కవితల రచన,కొన్ని వ్యాసముల రచన,
కొన్ని పాటల రచన,
పలు కవితా పోటీలలో విజేతను.
కొన్ని పోటీలలో నగదు బహుమతులు,జ్ఞాపికల స్వీకరణ...
రెండు జాతీయ స్థాయి పోటీలలో ప్రథమ, ప్రోత్సాహక బహుమతులు...
నేటి కవిత సాహితీ సమూహంలో నాలుగు సార్లు అత్యుత్తమ కవితగా నిలిచి యు ట్యూబ్ లో కవితాగానం...
పలు సంకలనాలలో కవితల చేర్పు...
వివిధ దినపత్రికలలో,మ్యాగజైన్లలో కవితల ప్రచురణ...
అంతర్జాల కవి సమ్మేళనాలలో పాల్గొన్నారు.
టోరీ రేడియో లో కవితా గానం,
తెలంగాణ సాహిత్య కళావేదిక వారు నిర్వహించిన ఉగాది కవి సమ్మేళనం లో పాల్గొన్నాను.
మల్లెతీగ, నేటి కవిత కవికులం , సాహితీ గోదావరి నానీస్ మహతి S H O A P tv, గుంటూరు వసంత కవితోత్సవం
యు ట్యూబ్ ఛానెల్స్ లో నా కవితా గానం ప్రసారం ప్రేమికుల రోజు సందర్భంగా(14.2.2023) Myindmedia లో బాలవర్ధిరాజు గారి నిర్వహణలో జరిగిన కవితాఝరి కార్యక్రమంలోప్రణాయగీతం మరియు వవసంతగానంకవితలు ప్రసారమైనవి.

సాహితీ బృందావన జాతీయ వేదిక వారు నిర్వహించిన బతుకమ్మ ఆడియో పాటల పోటీలలో టాప్ 10లో స్థానం పొందారు.తానా వారిచే ప్రశంసా పత్రం గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగానవ భారత్ నిర్మాణ సంఘం వారు 2022 లో నిర్వహించిన కవితల పోటీలో ప్రథమ విజేతగా నిలిచి,ప్రశంసా పత్రం అందుకున్నారు.

ప్రపంచ శాంతి దినోత్సవం(21/9/2022) సందర్భంగా తెలంగాణ సారస్వత పరిషత్,తిలక్ రోడ్,హైదరాబాద్లో జరిగిన కవిసమ్మేళనం లో పాల్గొని ఇతర దేశాల ప్రతినిధుల చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

**బిరుదులు**


★★★★

కవిరత్న,కవితాభూషణ,
కవితా విభూషణ,కలంభూషణ,
కలం రత్న,కవనకిరణం,
కవితా శిరోమణి,సున్నితం,
గురుబ్రహ్మ, సుధీతిలక,తెలుగు శ్రీ తొణుకులు ప్రక్రియలో శతాధిక రచనకు ఉస్మానియా రచయితల సంఘంవారిచే )
శారదాతేజం(శారద చంద్రికలు ప్రక్రియలో శతాధిక రచనకు...
కవికోకిల,మహతీ సాహితీ చక్రవర్తిణి (మార్చ్ మాసం,2022)
మహతీ సాహితీ వల్లభ(ఆగస్ట్ మాసం,2022)

★★★




# సన్మానాలు- సత్కారాలు



ప్రఖ్యాత ఫొటోగ్రాఫర్ తమ్మా శ్రీనివాసరెడ్డి గారిని మరో పురస్కారం వరించింది. అమెరికా కేంద్రంగా ఉంటూ కళని, పనిపట్ల నిబద్ధత కలిగి కృషి, పట్టుదల, ఆత్మస్థైర్యం కలిగిన వ్యక్తులని గౌరవిస్తున్న అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా (ఏ.ఎఫ్.ఏ) ఈ ఏడాది "అక్కినేని అంతర్జాతీయ ప్రత్యేక పురస్కారాన్ని" 2023వ ఏడాదికి గాను, ప్రపంచ ప్రసిద్ధ ఫొటోగ్రాఫర్ తమ్మా శ్రీనివాసరెడ్డికి ప్రకటించారు. ఆ సంస్థ నిన్న విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ విషయాన్ని (ఏ.ఎఫ్.ఏ) వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ తోటకూర ప్రసాద్ తెలియజేశారు. సెప్టెంబర్ నెల 23వ తేదీన ఆంధ్రప్రదేశ్ గుంటూరులో జరిగే "అక్కినేని శతజయంతి వేడుకల్లో భాగంగా ఈ అవార్డ్ని శ్రీనివాసరెడ్డి గారికి అందజేయనున్నారు. గత 35 సంవత్సరాలుగా ఈ ఫొటోగ్రఫీ రంగంలో కొనసాగుతూ అనేక జాతీయ, అంతర్జాతీయస్థాయిల్లో జరిగే పోటీలలో పాల్గొంటూ అత్యధిక అవార్డులు సంపాదించారు. ప్రపంచంలోని ప్రముఖ ఫొటోగ్రఫి సంస్థలు అందించే గౌరవ పురస్కారాలతోపాటు పలు అంశాలపై అనేక ఫొటో డాక్యుమెంటరీలు పంపి, పురస్కారాలు సాధించి శ్రీనివాసరెడ్డి తెలుగునేలకు, ఫొటోగ్రఫిరంగానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారు. ప్రపంచంలోనే పేరుగాంచిన బ్రిటిషు రాయల్ ఫొటోగ్రాఫిక్ సొసైటీ నుండి 2021లో ఫెలోషిప్పు సాధించారు. 2022లో అమెరికాలోని ఫొటోగ్రాఫిక్ సొసైటీ ఆఫ్ అమెరికా సంస్థ నుండి ఎక్సెలెన్సీ పురస్కారం సాధించి 2023 జనవరిలో ప్రపంచంలోనే గుర్తింపబడిన ఆరుగురిలో ఒకరుగా ఫొటోగ్రఫీ ఐకాన్ అవార్డు ఇమేజ్ కొలీగ్ సొసైటీ అమెరికా నుండి ఎంపికయ్యారు. గ్రామీణ జీవనసౌందర్యం, గిరిజనుల జీవనశైలి, పేరుగాంచిన దేవాలయాలుపై డాక్యుమెంటరీలు తీశారు. నలుపు–తెలుగు, కలర్, నేచర్, వైల్డ్ లైఫ్, ట్రావెల్, జర్నలిజం అంశాలలో ప్రపంచవ్యాప్తంగా జరిగే ఫొటోగ్రఫి పోటీలలో పాల్గొంటూ రెండు దశాబ్దాలుగా మొదటి పదిమందిలో ఒకరుగా నిలిచారు. 2012లో ఒకే ఏడాది ఐదు అంతర్జాతీయ పురస్కారాలు సాధించి గ్రాండ్ మాస్టర్ అవార్డ్ని కైవశం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ఫొటోగ్రఫి అకాడమికి గడచిన ఆరుసంవత్సరాలుగా ప్రధానకార్యదర్శిగా సేవలందించి ఎంతోమంది ఔత్సాహికులను ఈ రంగంలో రాణించేందుకు తనవంతు కృషిచేశారు. జర్నలిజంలో రామ్నాధ్ గోయంకా మెమోరియల్ అవార్డ్ తో పాటు, జర్నలిజంలో అత్యున్నతమైన ఎం.ఎ.రహీమ్ జీవిత సాఫల్య పురస్కారాన్ని 2010లో సాధించారు. 2016లో రాష్ట్రప్రభుత్వం కళారత్న హంస పురస్కారంతో సత్కరించింది.

పెనుగొండకు చెందిన ప్రముఖ కవి, కథా రచయిత ఎమ్.ఆర్. వి సత్యనారాయణ మూర్తికి, గుర్రం జాషువా స్మారక కళా పరిషత్, దుగ్గిరాల వారు సోమవారం నాడు గుర్రం జాషువా 52వ వర్ధంతి సందర్భంగా, గుర్రం జాషువా పుర స్కారం అందజేసారు.మంగళవారం ఉదయం మూర్తి విలేకరులతో మాట్లాడుతూ, సోమవారం సాయంత్రం, తెనాలి కవిరాజు పార్కు లోని, సీనియర్ సిటిజన్స్ సమావేశ మందిరంలో జరిగిన సభలో తనకు, గుర్రం జాషువా పురస్కారం అందజేసారు అని తెలిపారు. గుర్రం జాషువాగారి మనుమడు డాక్టర్ బి. ఆర్. సుశీల్ కుమార్, అధికార భాషా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు, తెలుగు లోగిలి సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ నూనె అంకమ్మ రావు, కళా పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ పి. యోహాన్, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కె. రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు. అని మూర్తి తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కవులు కవితా గానం చేసారని, పలువురు కళాకారులు జాషువా పద్యాలు పాడి వినిపించారని మూర్తి తెలిపారు. ఎన్నో అవార్డులు పొందిన సత్యనారాయణ మూర్తికి, గుర్రం జాషువా పురస్కారం లభించడం పట్ల స్థానిక ప్రముఖులు అభినందనలు తెలిపారు.


184వ ప్రపంచ
ఫోటోగ్రఫి దినోత్సవ
శుభాకాంక్షలు
PLEASE STEP IN
FOR LIFE-LONG
MEMORABLE PHOTOS
T.S.REDDY
PHOTO INDIA
SINCE- 1984
photoindiabza
+91 (0) 98480 74688
0866-2437338
www.tsreddy.in
www.photoindia.in
Museum Road, 29-36-33, VIJAYAWADA - 520002 A.P,INDIA


పుస్తక పరిచేయం

# కొత్త పుస్తకాలు వచ్చాయి..



ప్రముఖ రచయిత్రి అనూరాధ "గుప్పెడు మనసు" కథా సంపుటి డాక్టర్ వల్లూరిపల్లి సుబ్రహ్మణ్యేశ్వర రావు( 23/7/2023 ఆదివారం ఉదయం 11 గంటలకు )ఆవిష్కరణ. డాక్టర్ సోమసుందర్రావు,సమితి సమన్వయకర్త డిఆర్ బి. ప్రసాద్,ఉరిటి రామారావు,మోకా మాధవరావు,పి. వి. సత్యనారాయణ,వంగ శ్రీనివాస్ పాల్గొన్నారు.






బాలబంధు గద్వాల సోమన్న వ్రాసిన 39వ పుస్తకం "అమ్మ ఒడి–ప్రేమ బడి" పుస్తకావిష్కరణ సహస్రావధాని శ్రీ కడిమిళ్ళ వరప్రసాద్ గారిచే 30.07.2023(ఆదివారం) ,అల్లూరి సత్యనారాయణ రాజు సాంస్కృతిక కేంద్రం,నరసాపురం,పశ్చిమగోదావరి జిల్లాలో,శ్రీ బాబుశ్రీ(శ్రీ సత్యనారాయణ రాజు).

## సుమతి సాహితీ స్రవంతి

కవులకు ,సాహిత్య ప్రియులకు ఇక నెలనెల పండగే . ప్రతి నెల 2 వ, 4 వ ఆదివారం జూమ్ లో సాహిత్య గోష్టులు జరప తలపెట్టింది సుమతి. కవులు తమ కవితలను , కథలను , సాహితీ విమర్శలను , ఇతర సాహిత్య ప్రక్రియలను సుమతి సాహితీ స్రవంతిలో ఆన్లైన్ లో శ్రోతలకు వినిపించవచ్చు .ఒక రకంగా సుమతి రేడియో అన్నమాట .తదనంతరం . సాహితీ స్రవంతిని రికార్డు చేసి సుమతి ఛానల్ లో(యు ట్యూబ్ ) ప్రసారం చెయ్యబడును .సుమతిచందా దారులకు ముందుగా అవకాసం ఇవ్వబడును .

ఆగుస్టు 15 న మొదటి ప్రసారం , సా:5.00గల నుండి 8.00 గల వరకు

SUMATHI TV Channel సుమతి

పుస్తక పరిచేయం

# ప్రతిజ్ఞ రూపకర్త పైడిమర్రి

## పింగళి భాగ్యలక్ష్మి



ప్రతిజ్ఞ రూపకర్త పైడిమర్రి సుబ్బారావు గారి జీవితాన్ని, సాహిత్యాన్ని, వారి బహుముఖ ప్రజ్ఞ పాటవాలను పుస్తక రూపంలో తెచ్చి అందంగా ఆవిష్కరించి పైడిమర్రి వారి ప్రతిజ్ఞకు మరింత వన్నె తెచ్చారు "ప్రతిజ్ఞ రూపకర్త పైడిమర్రి" పుస్తక రచయిత రేపాక రఘునందన్. ఎప్పుడో చిన్నతనంలో పాఠశాలల్లో మనందరి చేత ప్రతినిత్యం ప్రతిజ్ఞ చెప్పించేవారు. దానిని చాలామంది ఇప్పుడు మర్చిపోయి ఉంటారు. ప్రతిజ్ఞ ఎవరు రాశారు అనే విషయం కూడా చాలా మందికి తెలియదనే చెప్పాలి. రచయిత ఇలా మరుగున పడిన 'ప్రతిజ్ఞ' రూపకర్త పైడిమర్రి వారి ప్రతిజ్ఞకు "బంగారానికి తావి అబ్బినట్లు గా" మరింత వన్నె తెచ్చారు. ఇప్పుడు వస్తున్న పాఠ్యపుస్తకాల్లో ఇటువంటి అమృతతుల్యమైన అంశాలు కనుమరుగవుతున్న తరుణంలో రఘునందన్ గారు ప్రభుత్వ సహకారంతో మళ్ళీ పాఠ్యపుస్తకాలలో ప్రతిజ్ఞ ఉండేటట్టుగా కృషి చేసి పాఠ్యపుస్తకాలకు, పైడిమర్రి వారి జీవితానికి సరికొత్త శోభను తెచ్చారు రచయిత.

ఈ పుస్తకం ద్వారా పైడిమర్రి వారి కుటుంబ సభ్యుల్ని కూడా వెలుగులోకి తెచ్చి నేటి తరానికి మార్గదర్శకులయ్యారు రచయిత. "వారసత్వ సంపద ప్రతిజ్ఞ" మొదటి అధ్యాయంలో "మీరు రక్తాన్ని ఇవ్వండి, బదులుగా స్వాతంత్ర్యాన్ని ఇస్తాను" అనే వాక్యాలను పైడిమర్రి వారు అణువణువునా దేశభక్తి నింపుకున్న తీరుని చాలా చక్కగా చెప్పారు. అలాగే పైడిమర్రి వారికున్న దేశభక్తి మహోన్నతమైన శక్తి అంటారు. అలాగే రచయిత అంటారు ఈ ప్రతిజ్ఞను పాడుకుంటూ దేశమాతని గౌరవించే విధంగా మన నడత, నడకని తీర్చిదిద్దుకోవాలి అంటారు. పైడిమర్రి వారికి కర్తవ్య నిర్వహణ, త్యాగనిరతి, దేశం పట్ల, ప్రజల పట్ల మమకారం మెండుగా ఉన్నాయి అంటారు రచయిత. భారతీయులందరిలో ఆత్మస్థైర్యం నింపే ఆయుధం, బాధ్యతలను గుర్తు చేసే మధురమైన జ్ఞాపకం ఈ ప్రతిజ్ఞ అంటూ చక్కని కితాబునిచ్చారు రఘునందన్.

"పైడిమర్రి వారి బాల్యం, విద్యాభ్యాసం" అధ్యాయంలో తరతరాలకు తరగని వారసత్వ సాహితీ నిధిని అందించిన పైడిమర్రి వారు 1916 జూన్ 10న నల్గొండ జిల్లాలోని అన్నెపర్తి గ్రామంలో వెంకట్రామయ్య, రాంబాయమ్మ పుణ్య దంపతుల ఇంట వరాల పుత్రునిగా జన్మించారు. వీరు కృషి పట్టుదల+ తల్లి సహకారంతో డిగ్రీని విజయవంతంగా పూర్తిచేశారు. వీరు తెలుగుతో పాటు సంస్కృతం, ఇంగ్లీషు, ఉర్దూ, హిందీ, భాషలలో మంచి పట్టు సాధించి బహుభాషా కోవిదులుగా వినుతికెక్కారు అంటారు రఘునందన్. "ప్రభుత్వ ఉద్యోగిగా పైడిమర్రి" అధ్యాయంలో వీరు ఖజానా శాఖలో చిరుద్యోగిగా చేరి జిల్లా ఖజానా అధికారి స్థాయికి చేరుకున్నారు అంటారు రచయిత. వీరికి చిన్న వయసులోనే వెంకటరత్నమ్మ గారితో వివాహం జరిగింది. "దేశానికి సేవ చేయడం ద్వారా స్వాతంత్ర్యాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అని నమ్మి కష్టించి పనిచేసే వారు" అంటారు రచయిత.


"కుటుంబం అధ్యాయం"లో పైడిమర్రి కుటుంబ సభ్యుల్ని అందంగా ఆవిష్కరించారు. వీరికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. సంగీతం, యోగాలో మంచి ప్రవేశం ఉండటంతో పిల్లలకి కూడా సంగీతం, యోగా నేర్పించి వాటిల్లో నిష్ణాతుల్ని చేశారు. పైడిమర్రి వారిలో ఉన్న దేశభక్తి, నిరాడంబరత, పరోపకారం, పరమత సహనం

## పుస్తక పరిచేయం

పిల్లలకి మెండుగా అబ్బాయి అంటారు. "వైద్యునిగా పైడిమర్రి" అధ్యాయంలో వీరు ఆయుర్వేదం, మూలికావైద్యం, ప్రకృతి చికిత్సా, యోగ విద్య అన్నింటా మంచి పట్టు సాధించి వైద్య సేవలను ప్రజలకు అందించేవారు. అంతేకాకుండా ఈ వైద్యాలపై పుస్తకాలు కూడా రాశారు. ఇంకా ఇతర భాషలలో ఉన్న వైద్య గ్రంథాల్ని తెలుగులోకి అనువదించి వైద్యరంగ సంపదను ప్రజలకు అందించిన ధన్యజీవి, చిరంజీవి పైడిమర్రి వారు అంటారు రఘునందన్.

"భారతీయులందరూ నా సహోదరులు" అంటూ భారతీయులందరిని ఒకే గొడుగు నీడలోకి తెచ్చారని ఎంతో గొప్పగా కొనియాడారు రచయిత. వీరు మానవ జీవిత పరమార్థాన్ని అవపోశనపట్టి విశ్వశాంతి, సోదరభావం, వసుదైక కుటుంబం, జాతీయ సమగ్రత... లాంటి మానవతా విలువలకు ప్రాధాన్యమిస్తూ ప్రతిజ్ఞను రూపొందించారు అంటారు రచయిత. దేశభక్తి పారాయణతతో రాసిన ఈ ప్రతిజ్ఞలో రూపకర్త పేరు రాయకపోవడం పట్ల ఒకింత బాధను వ్యక్తం చేశారు రచయిత. మనం ఎదుర్కొంటున్న విషమ పరిస్థితులకి మార్గదర్శి ప్రతిజ్ఞ అంటారు. "ప్రతిజ్ఞ ఎందుకు రావాల్సి వచ్చింది" అధ్యాయంలో ప్రతి మనిషి జీవితంలో ఏదో ఓ సంఘటన వారి జీవితాన్ని ఉన్నత శిఖరాలను చేరుస్తుంది. అలానే "ప్రతిజ్ఞ" పైడిమర్రి వారి జీవితాన్ని మరింత ఎదిగేలా చేసింది అంటారు రఘునందన్. 1960లో భారతదేశం చైనాతో యుద్ధం చేయాల్సి వచ్చింది. చైనా మన భారత దేశాన్ని దురాక్రమణ చేయడంతో వీరిని బాగా కలిచివేసింది. ఈ విపత్కర పరిణామాలు దేశభక్తుడైన పైడిమర్రి వారిని ఆలోచింపజేసి విద్యార్థులలో దేశ భక్తి భావనను పెంపొందించి బృహత్తరమైన 'నవరత్నాలు' లాంటి భావనలతో దేశభక్తిని ఎలుగెత్తి చాటుతూ తొమ్మిది వాక్యాలతో సమభావం, సౌభ్రాతృత్వం అంటూ అద్భుతం, అమోఘం, అమేయం అని అనిపించేంత అందగా ఈ ప్రతిజ్ఞ పైడిమర్రి వారి బంగారు కలం నుండి జాలువారిందని రఘునందన్ చెప్పారు.

"పాఠ్యపుస్తకాలలో ప్రతిజ్ఞ ముద్రణ" అధ్యాయంలో ఈ ప్రతిజ్ఞ పుస్తకాల్లో ఎలా ముద్రించాల్సి వచ్చిందో చాలా చక్కటి విశ్లేషణ చేశారు రచయిత. పైడిమర్రి వారి సన్నిహితులు, మంత్రి అయినటువంటి తెన్నేటి విశ్వనాధం గారు ప్రతిజ్ఞను చూసి అబ్బురపడి విద్యాశాఖ మంత్రికి చూపిస్తే వారు అప్పటి(1964) ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి గారి




అనుమతితో పాఠ్యపుస్తకాలలో చేర్చారు. 1964 లోనే పైడిమర్రి వారు విద్యార్థులలో దేశభక్తి బీజాలను నాటి వారిలో దేశభక్తి కాంక్షను రేకెత్తించారని రచయిత అద్భుతంగా ప్రశంసించారు. ఇంకా పైడిమర్రి వారి మిగతా రచనలు కూడా ఈ పుస్తకంలో పొందు పరచి వారి ప్రతిభను ఎలుగెత్తి చాటారు. అలాగే పైడిమర్రి వారు తన ప్రతిజ్ఞను తొలిసారి చూసుకున్న సందర్భాన్ని చాలా అద్భుతంగా చెప్పారు. ఒకరోజు వారి మనవరాలు దుర్గారాణి "భారత దేశము నా మాతృభూమి భారతీయులందరూ నా సహోదరులు..." అంటూ చదువుతుంటే విని ఎంతో ఉద్వేగానికి లోనై ఆ తర్వాత ఆ ఆనందాన్ని వ్యక్తం చేశారు పైడిమర్రి వారు.

"ప్రతిజ్ఞ వద్ద పైడిమర్రి పేరు" అధ్యాయంలో 2015-2016 విద్యాసంవత్సరం నుంచి తెలంగాణ - ఆంధ్ర పాఠ్యపుస్తకాలలో ముద్రించడం ప్రారంభించి వారి కృషికి సార్థకత చేకూర్చారని కొనియాడారు. అలాగే రఘునందన్ గారు "భారత్ మేరీ మాతృభూమి" పేరుతో హిందీలో కూడా ఈ పుస్తకాన్ని అనువదించి ప్రతిజ్ఞను విశ్వవ్యాపితం చేశారు.



# మదర్ థెరిసా

(1910 ఆగస్టు 26 -5 సెప్టెంబరు 1997)



ఎక్కడో యుగోస్లేవియాలో పుట్టి కోల్‌కత్తా మురికివాడల్లోని అభాగ్యుల జీవితాల్లో వెలుగునింపిన మహోన్నత వ్యక్తి మదర్ థెరిసా. తోటివారికి సాయం చేయడానికి తన వ్యక్తిగత జీవితాన్నే త్యాగం చేసి, కష్టాల్లో ఉన్నవారికి వెతికి మరీ సాయమందించి అమ్మగా మారింది. భారతీయులతో 'అమ్మ'అని పిలిపించుకున్న అంతటి మహొన్నత వ్యక్తి గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. 1910 ఆగష్టు 26న యుగోస్లేవియాలో జన్మించిన మదర్ థెరిసా అసలు పేరు ఆగ్నెస్ గోన్సా బొజాక్ష్యూ. మదర్ తండ్రి కూడా ఇతరులకు సేవ చేయడంలో ముందుండేవారు. అనాథల కోసం లెట్నికాలో ఆయన స్థాపించిన ఓ ఆశ్రమం ఇప్పటికీ ఎంతో మందికి అన్నం పెడుతోంది.

తండ్రి సేవాతత్వాన్ని పుణికిపుచ్చుకున్న మదర్ థెరిసా... అనారోగ్యంతో ఆయన 1919లో కన్నుమూయగా, మరణానికి ఆయన పడిన బాధ చూసి తీవ్ర ఆవేదనకు గురైంది. 12 ఏళ్ల వయస్సులోనే సేవకు అంకితమైన మదర్.. తన 18వ ఏట సిస్టర్స్ ఆఫ్ లోరెటో సంఘంలో చేరింది. ఆ సంస్థకు చెందిన కోల్‌కతాలోని స్కూల్‌కు 1937, మే 4న టీచర్‌గా వచ్చారు. కోల్‌కతాలోని మురికివాడల్లోని ప్రజల దయనీయ పరిస్థితిని చూసి చలించిపోయారు. దీంతో ఉపాధ్యాయ ఉద్యోగానికి రాజీనామా చేసి మానవ సేవకు శ్రీకారం చుట్టారు.

అనాథల కోసం మొతిజిల్ అనే పాఠశాలను ఏర్పాటు చేసి, వారి పోషణకు తగిన నిధులు లేకపోవడంతో కోల్‌కతా వీధుల్లో జోలెపట్టి కడుపు నింపారు. ఆమె సేవానిరతిని గుర్తించిన కొందరు స్వచ్ఛందంగా ముందుకొచ్చి సాయంగా నిలిచారు. ఆర్థికంగా ఆ స్కూలుకు సాయం లభించడంతో 1950లో వాటికన్ అనుమతితో 'మిషనరీస్ ఆఫ్ చారిటీ' ఏర్పాటు చేశారు.

ఈ సంస్థ ద్వారా దాదాపు 45 ఏళ్లు ఎందరో అభాగ్యులు, పేదలు, రోగులకు సేవలందించారు. అనేక అనాథ శరణాలయాలు, ధర్మశాలలు, హెచ్ఐవీ, కుష్టు వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి స్వాంతన చేకూర్చారు. మదర్ థెరిసాకు 1951లో భారత పౌరసత్వం లభించింది. 1979లో ఆమె సేవలకు గుర్తింపుగా అత్యున్నత పురస్కారం నోబెల్ శాంతి బహుమతి లభించింది.1979లో, "శాంతికి ముప్పుగా పరిణమించే పేదరికం మరియు బాధలను అధిగమించడానికి చేసిన కృషికి" ఆమెకు నోబెల్ శాంతి బహుమతి లభించింది. ఆమె ఉత్సవ విందుకు హాజరు కాలేదు కానీ $192,000 నిధిని పేదలకు ఇవ్వాలని కోరింది.

ఇక, భారత అత్యున్నత పౌర పురస్కారం 1980లో భారతరత్న ఆమెను వరించింది. తెరెసాకు 1962లో పద్మశ్రీని మరియు 1969లో భారత ప్రభుత్వం అంతర్జాతీయ అవగాహనకు జవహర్‌లాల్ నెహ్రూ అవార్డును అందజేసింది, ఇది మూడేండ్ల



క్రితం. అదనపు భారతీయ అవార్డులు 1980లో భారతరత్న (భారతదేశం యొక్క అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పౌర పురస్కారం) అందించబడ్డాయి. నవీన్ చావ్లా యొక్క తెరాస జీవిత చరిత్ర 1992లో విడుదలైంది. ఆగస్టు 28, 2010న, భారత ప్రభుత్వం ప్రత్యేక సంచికలో ఐదు నాణేలను ప్రకటించింది (థెరిసా తొలిసారిగా భారతదేశానికి వచ్చినప్పుడు అందుకున్న డబ్బు మొత్తం) ఆమె పుట్టిన 100వ వార్షికోత్సవం సందర్భంగా.

థెరీసా సేవలు కేవలం భారత్‌కే పరిమితం కాలేదు. ఆసియా, ఐరోపా, ఆఫ్రికా, రోమ్, టాంజానియా, ఆస్ట్రియాలకు సైతం తన సేవలను విస్తరించారు 1962లో దక్షిణ మరియు తూర్పు ఆసియాలో ఆమె చేసిన కృషికి గానూ 1962లో శాంతి మరియు అంతర్జాతీయ అవగాహన కొరకు రామన్ మెగసెసే అవార్డును తెరెసాకు అందించారు. 1970ల ప్రారంభం నాటికి తెరెసా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. 1969 నుండి మాల్కం ముగ్గేరిడ్జ్ యొక్క చిత్రం సమ్థింగ్ బ్యూటిఫుల్ ఫర్ గాడ్ మరియు 1971లో అదే పేరుతో అతని పుస్తకం ద్వారా తెరెసా యొక్క ప్రజాదరణను గుర్తించవచ్చు. 1982 సంవత్సరంలో ఆమెకు ఆస్ట్రేలియా జాతీయత కోసం అంకితం చేసినందుకు ఆర్డర్ ఆఫ్ ఆస్ట్రేలియా గౌరవ సహచరిని ప్రదానం చేసింది. అలాగే ప్రపంచవ్యాప్తంగా మానవత్వం" ఆస్ట్రేలియా ప్రభుత్వాలు మరియు ఇతర పౌర సంస్థలచే.

1983లో ఆర్డర్ ఆఫ్ మెరిట్ అవార్డు మరియు నవంబర్ 16, 1996న యునైటెడ్ స్టేట్స్ గౌరవ పౌరసత్వంతో యునైటెడ్ కింగ్‌డమ్ మరియు యునైటెడ్ స్టేట్స్‌తో సహా అనేక దేశాలు తెరెసాపై అనేక అవార్డులు అందించాయి. తెరెసా 1994లో తన అల్బేనియన్ మాతృభూమి ద్వారా దేశం యొక్క గోల్డెన్ ఆనర్‌గా గౌరవ హోదాను పొందింది.

జాయన్ గ్రాఫ్ క్లూకాస్ రాసిన జీవితచరిత్ర ప్రకారం 12 ఏళ్ల తర్వాత ఆమె తన జీవితాన్ని మతానికి అంకితం చేయాలని నిశ్చయించుకున్నారు. కేవలం నిరాశ్రయులకే కాకుండా వరద బాధితులకు, అంటురోగాలు సోకినవారికి, బాధితులు, శరణార్థులు, అంధులు, దివ్యాంగులు, వృద్ధులకు, మద్యపాన వ్యసనానికి బానిస అయినవారికి సైతం థెరీసా సేవలందించారు. 1982లో ఇజ్రాయిల్ – పాలస్తీనా గెరిల్లాల పోరు మధ్య చిక్కుక్కున్న 37 మంది పిల్లలను థెరీసా కాపాడారు. రెడ్ క్రాస్ కార్యకర్తలతో కలిసి ఆమె అక్కడికి వెళ్లి వైద్య సేవలు అందించారు.

1997న మార్చి 13న మిషనరీస్ ఆఫ్ చారిటీ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. అదే ఏడాది తీవ్ర అనారోగ్యంతో సెప్టెంబర్ 5న మరణించారు. అయితే, ఆమెను ఇప్పటికీ బోర్డు అధినేతగా ఎన్నుకుంటూ ఆమె తమతోనే ఉందని చారిటీ సభ్యులు చాటిచెబుతున్నారు. 'ప్రార్థించే పెదవులకన్నా సాయం చేసే చేతులు మిన్న'అన్న నినాదం తోనే విశ్వమాతగా పేరు గాంచిన మదర్ థెరీసాకు సెయింట్‌హుడ్ హోదా కూడా దక్కింది. తమ మరణం తర్వాత కూడా కొన్ని అద్భుతాలను చేసేవారికి వాటికన్ సిటీ 'సెయింట్'షూ ప్రకటిస్తుంది. ఇలా ప్రకటించాలంటే కనీసం రెండు అద్భుతాలు జరగాలి అప్పుడే వారు దేవత స్థానాన్ని పొందుతారు. ఇదే తరహాలో కడుపులో కణితితో బాధపడుతున్న ఓ బెంగాలీ గిరిజన మహిళను థెరిసా స్వస్థపరచడాన్ని ఆమె చేసిన మొదటి అద్భుతంగా 1998లో గుర్తించారు.

థెరీసాకు చేసిన ప్రార్థనల వల్లే తనకు కణితి పూర్తిగా నయమైపోయిందని ఆమె చెప్పినప్పుడు రెండో అద్భుతం కోసం చూసింది. ప్రాణాంతక మెదడు వ్యాధితో బాధపడుతున్న బ్రెజిల్‌కు చెందిన ఓ వ్యక్తిని మదర్‌థెరిసా తన దివ్యశక్తితో నయం చేయడాన్ని

## ఈ నెల స్మరణీయులు



ఆమె చేసిన రెండో అద్భుతంగా గుర్తించి మదర్ థెరీసాను సెయింట్‌గా గుర్తిస్తూ వాటికన్ సిటీ ప్రకటించింది.

ఎక్కడో విదేశాల్లో పుట్టి, సేవా మార్గంలో పయనించి, భారతదేశంలోని కోల్‌కతాలో స్థిరపడి, అనారోగ్యంతో బాధపడ్తున్నవారిని చేరదీసి, సేవలు చేసిన ‘తల్లి’ థెరీసా రాయడానికి వీల్లేనంత దయనీయ స్థితిలో రోగంతో బాధపడ్తున్నవారిని అక్కునచేర్చుకున్న ‘దేవత’. పట్టుకుంటే ఆ రోగం తమకెక్కడ అంటుకుంటుందోనని కుటుంబ సభ్యులు రోడ్డున పడేసిన అభాగ్యులు, మదర్ థెరీసా పుణ్యమా అని కోలుకున్నారు. ఇక బతికే అవకాశం లేదని తెలిసీ, చివరి రోజుల్లో మథర్ థెరీసా సపర్యలతో బాధల్ని మర్చిపోయారు కొందరు అభాగ్యులు.

అయితే, లక్షలాది మంది ప్రజలు,ప్రముఖ వ్యక్తులు, ప్రభుత్వాలు, సంస్థలు ఆమెను కీర్తించినప్పటికీ విమర్శలను కూడా ఎదుర్కొని.. వాటికి తన సేవతో సమాధానం చెప్పారు. క్రిస్టఫర్ హిచెన్స్, మిఖాయెల్ పరేంటి, అరూప్ ఛటర్జీ వంటి వక్తలు, విశ్వ హిందూ పరిషత్ వంటివి మత మార్పిడులను ప్రోత్సహిస్తున్నారని, మరణశయ్యపై ఉన్నవారికి క్రైస్తవ మతాన్ని ఇవ్వడం చేస్తున్నారని ఆరోపించాయి.

1952లో కోల్‌కతాలో ‘హోమ్ ఫర్ ది డయింగ్’ ను ప్రారంభించారు. భారత అధికారుల సహాయ సహకారాలతో పాడుబడిన హిందూ దేవాలయాన్ని పేద ప్రజల ధర్మశాలగా మార్చివేశారు. ఆమె దానికి కాళీఘాట్ పరిశుద్ధ హృదయ నిలయం ‘నిర్మల్ హృదయ్’గా పేరు పెట్టారు. ఈ నిలయానికి వచ్చేవారికి వైద్య సహాయాన్ని అందించి, వారి నమ్మకాల ప్రకారం ఆచార కర్మలను అనుసరించి గౌరవంగా చనిపోయే అవకాశం కల్పించారు.

1970వ దశకం ప్రారంభంలో మదర్ థెరిసా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. 1969లో విడుదలైన మాల్కం ముగ్గేరిడ్జ్ యొక్క ఫిల్మ్ డాక్యుమెంటరీ సమ్‌థింగ్ బ్యూటిఫుల్ ఫర్ గాడ్ మరియు అదే పేరుతో అతని పుస్తకం 1971లో విడుదలైంది, ఆమె కృషి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది.

తక్కువ వెలుతురులో చిత్రీకరించిన డాక్యుమెంటరీ ఫుటేజ్ పనికిరాదని బృందం భావించింది. వారు భారతదేశం నుండి తిరిగి వచ్చిన తర్వాత అయితే ఈ చిత్రం అనూహ్యంగా బాగా ప్రకాశించినట్లు కనుగొనబడింది. మదర్ థెరిసా, ముగ్గేరిడ్జ్ “దివ్య లైటింగ్” ఫలితంగా ఒక అద్భుతాన్ని సృష్టించారని చెప్పారు. సినిమా యొక్క భిన్నమైన ఫ్యాషన్ కారణంగా ఇది జరిగిందని సమూహంలోని కొందరు విశ్వసించారు. ముగ్గేరిడ్జ్ నిబద్ధతతో కూడిన క్యాథలిక్ అయ్యాడు.

1973లో తెరెసా టెంపుల్టన్ ప్రైజ్ గెలుచుకుంది. మరుసటి సంవత్సరం, జీన్-క్లాడ్ దువాలియర్ ఆమెకు లెజియన్ డి'హోన్నూర్‌ని ప్రదానం చేశాడు. భారతీయ పోస్టల్ స్టాంప్ వెనుక భాగంలో చేర్చబడిన ఏకైక సజీవ వ్యక్తి ఆమె. ప్రపంచ శాంతిని ఎలా ప్రోత్సహించాలి అని ఆమెను అడిగినప్పుడు, “ఇంటికి వెళ్లి మీ కుటుంబాన్ని ప్రేమించండి” అని ఆమె సమాధానమిచ్చింది.

మదర్ థెరిస్సాకు చెందిన ఇల్లు స్కోప్జేలోని సిటీ మాల్ శివారులో ఉండేది. “ఈ ప్రదేశంలో గోండ్జా బోజాడ్జిక్ —— మదర్ తెరెసా అని కూడా పిలుస్తారు.ఇప్పుడు దాన్ని ఆమె స్మారక మ్యూజియం గా మార్చారు .

★★★

# వరలక్ష్మి వ్రతం



## సర్వమాంగళ మాంగళ్యే శివే సర్వార్థసాధికే
## శరణ్యే త్రయంబకే దేవీ నారాయణి నమోస్తుతే




శ్రావణ మాసం వచ్చిందంటే తెలుగువారి లోగిళ్ళలో లక్ష్మీ కళ ఉట్టిపడుతుంది. మహిళలు మహాలక్ష్మి స్వరూపులుగా కనిపిస్తారు. పూజలు, వ్రతాలు, ఉపవాసాలతో భక్తిలోకంలో మునిగిపోతారు. అందులోనూ శ్రావణమాసం అనగానే ముందు గుర్తొచ్చేది వరలక్ష్మీ వ్రతం. హిందువులంతా అత్యంత పవిత్రంగా జరుపుకొనే వరలక్ష్మీ వ్రతం శ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు ఆచరిస్తారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో వరలక్ష్మీ వ్రతానికి ఉన్న ప్రాశస్త్యం అంతా ఇంతా కాదు. ముత్తయిదువులు అందరూ అత్యంత భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి అమ్మవారిని పూజించి, వ్రతాన్ని ఆచరించి ఈ నోమును నోచుకుంటారు. వరలక్ష్మీదేవి సకల శుభాలను చేకూర్చి, ఆయురారోగ్య, అష్టైశ్వర్య, భోగ భాగ్యాలతో తులతూగేలా తమ కుటుంబాలను చల్లగా చూస్తుందని మహిళలు చాలా ప్రగాఢంగా విశ్వసిస్తారు.

వరలక్ష్మీ వ్రతం రోజున మహిళలు తెల్లవారుజామునే లేచి, అభ్యంగన స్నానమాచరించి, ఇంటి ముందు ఈశాన్య భాగంలో ఆవుపేడతో అలికి,వాకిళ్ళు కడిగి ముగ్గులు పెట్టి, గుమ్మాలకు మంగళ తోరణాలతో అలంకరించి, గడపలను పసుపు కుంకుమ తో పూజిస్తారు. ఇల్లంతా శుద్ధి చేసుకుని ఇంట్లో తూర్పు దిక్కున మండపాన్ని ఏర్పాటు చేసుకుంటారు. ఆ మండపాన్ని అరటి పిలకలు పువ్వులు మామిడి తోరణాలతో అలంకరించి అమ్మవారి పూజకు ఏర్పాట్లు చేస్తారు.

వరలక్ష్మీ వ్రతాన్ని చేసే మహిళలు ముందుగా మండపానికి పసుపు రాసి కుంకుమ బొట్లు పెట్టాలి. మండపంలో బియ్యం పోసి అందంగా తీర్చిదిద్ది అందులో కలశాన్ని ఉంచి మర్రి, మామిడి, మేడి, జువ్వి, రావి చిగుళ్లను అందులో వేయాలి. కలశంపై కొబ్బరికాయ నుంచి దానికి పసుపు రాసి, కుంకుమ బొట్లు పెట్టి దానిని ఎరుపు రంగు జాకెట్ ముక్క తో అలంకరించాలి. ఇక అమ్మవారి ముఖాన్ని కలశం పైన అందంగా అమర్చుకోవాలి. పసుపుతోనైనా, బియ్యంపిండి, మైదా పిండితో గానీ అమ్మవారి ముఖాన్ని తయారు చేసుకోవచ్చు. ప్రస్తుతం మార్కెట్లోనూ అమ్మవారి విగ్రహాలు అందుబాటులో ఉంటున్నాయి. లేదంటే అమ్మవారి చిత్రపటాలను కూడా ఏర్పాటు చేసుకుని పూజించవచ్చు.

వరలక్ష్మీ వ్రతం నాడు లక్ష్మీదేవి అమ్మవారిని పూజించడానికి మల్లెలు, సంపెంగలు, మొగలి పువ్వులు, కలువ పువ్వులు వంటి రకరకాల పువ్వులను ఉపయోగించవచ్చు . వరలక్ష్మీ వ్రతం నాడు అమ్మవారికి నైవేద్యం పెట్టడానికి తొమ్మిది రకాల పిండివంటలు చేయాలని పెద్దలు చెప్తారు. ముఖ్యంగా చాలా మంది అమ్మవారికి పూర్ణాలు, గారెలు, బూరెలు, పరమాన్నం, పులిహోర, బొబ్బట్లు, చలిమిడి, వడపప్పు, శనగలు నైవేద్యంగా నివేదిస్తారు. తొమ్మిది రకాల వంటలు చేయలేని వాళ్ళు తమకు చేతనైనన్ని చేసుకోవచ్చని కూడా పెద్దలు చెప్తారు .అయితే అత్యంత భక్తి భావనతో అమ్మవారిని

పండుగ

# వరలక్ష్మి వ్రతం



## నమస్తేస్తు మహామాయే శ్రీ పీఠే సుర పూజితే
## శంఖచక్ర గదా హస్తే మహాలక్ష్మీ నమోస్తుతే

పూజించడమే ప్రధానమని హిందూ ధర్మ శాస్త్రాలు చెబుతున్నాయి.

వరలక్ష్మి వ్రత కథ:

పూర్వం మగధ దేశంలో కుండినమనే పట్టణంలో చారుమతి అనే మహాసాధ్వి అయినా ఓ బ్రాహ్మణ స్త్రీ ఉండేది. ఆమె సత్ప్రవర్తన కలిగి, వినయవిధేయతలతో భర్తను, అత్తమామలను సేవిస్తూ జీవనం సాగించేది. ఆమె వినయవిధేయతలకు మెచ్చి మహాలక్ష్మీదేవి ఆమెకు స్వప్నంలో సాక్షాత్కరించి ఆమెకు వరలక్ష్మి వ్రతాన్ని ఉపదేశించి శ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు వ్రతాన్ని ఆచరిస్తే సకల సౌభాగ్యాలు చేకూరుతాయని చెప్పింది. ఆ ప్రకారం చారుమతి శ్రావణ శుక్రవారం నాడు వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించి సకల సౌభాగ్యాలు పొందుతుంది. అప్పటి నుండి ముత్తయిదువులు శ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించటం ఆనవాయితీగా పెట్టుకున్నారు

శ్రావణ శుక్రవారం రోజు ఎవరైతే వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తారో వారంతా సాయంత్రం ఇరుగు పొరుగు ముత్తైదువులను పిలిచి కాళ్ళకు పసుపు రాసి, కుంకుమ బొట్టు పెట్టి వారికి పండు,తాంబూలాన్ని ఇచ్చి వారి దగ్గర నిండు నూరేళ్లు పసుపుకుంకుమలతో చల్లగా జీవించమని ఆశీర్వాదం పొందుతారు. ఈ విధంగా చేసిన వారికి సకల శుభాలు కలుగుతాయని మహిళలు ప్రగాఢంగా విశ్వసిస్తారు. అంతేకాదు శ్రావణ మాసంలో వరలక్ష్మీ వ్రతం చేసుకునే వారికి అష్ట ఐశ్వర్యాలతో పాటు ఆయురారోగ్యాలు కూడా కలుగుతాయని చెప్తారు.

శ్రావణ మాసంలో వరలక్ష్మీ వ్రతమే కాదు చేసే పూజలు , ఉండే ఉపవాసాల వల్ల ఆరోగ్యం బాగుంటుందని కూడా పెద్దలు చెప్తారు . పసుపు, కుంకుమలు శుభ ప్రదమే కాదు ఆరోగ్యదాయకం కూడా అని పెద్దలు చెబుతారు. పసుపులో క్రిమి సంహారక లక్షణాలు, ఔషధ గుణాలు ఎక్కువగా ఉంటాయని, దానివల్ల ముఖానికి, కాళ్ళకు పసుపు రాసుకోవడం వల్ల వర్షాకాలంలో వచ్చే సీజనల్

శ్రీ వరలక్ష్మి వ్రతం పూజ సామగ్రి :-

పసుపు ........ 100 grms

కుంకుమ .......100 grms

గంధం ........... 1box

విడిపూలు.......... 1/2 kg

పూల మాలలు ........... 6

తమలపాకులు............ 30

వక్కలు......... 100 grms

ఖర్జూరములు........50 grms

అగర్బత్తి ..........1 packet

కర్పూరము........50 grms

చిల్లర పైసలు Rs. 30/- ( 1Rs coins )

తెల్ల టవల్ ...........1

బ్లౌస్ పీసులు ........... 2

మామిడి ఆకులు

అరటిపండ్లు ....... 1 డజన్

ఇతర రకాల పండ్లు . ఐదు రకాలు

అమ్మవారి ఫోటో

కలశము ............. 1

కొబ్బరి కాయలు ... 3

తెల్ల దారము లేదా నోము దారము లేదా పసుపు రాసిన కంకణం

2 రకాల స్వీట్లు

బియ్యం 2 kg

కొద్దిగా పంచామృతం లేదా పాలు 100 ML

పండుగ

# వరలక్ష్మి వ్రతం



లక్ష్మీం క్షీరసముద్రరాజతనయాం

శ్రీ రంగధామేశ్వరీం|

దాసీభూత సమస్తదేవ వనితాం

లోకైక దీపాంకురాం|
శ్రీమన్మంద కటాక్ష లబ్ధ విభవః
బ్రహ్మేంద్ర గంగాధరాం|
త్వాం త్రిలోక్య కుటుంబినీం సరసిజాం
వందేముకుందప్రియాం||

ఫంగల్ ఇన్ఫెక్షన్లు సోకకుండా ఉంటాయని కూడా చెప్తారు. వర్షాకాలంలో జీర్ణ సంబంధ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. ఉపవాసం ఉండటం వల్ల జీర్ణ సంబంధ సమస్యలు తగ్గుతాయని, అప్పుడప్పుడు ఉపవాసం ఆరోగ్యానికి మేలు చేస్తుందని చెప్తారు

**వ్రత విధానం :**

తొలుత పసుపుతో గణపతిని చేసి పూజించి, కలశం లోనికి వరలక్ష్మీ దేవిని ఆవాహన చేసి, షోడశోపచార పూజ, తరువాత అథాంగ పూజచేయవలెను. దాని తరువాత అష్టోత్తరశతనామ పూజతో నామాలను చదివి, దూప, దీప, నైవేద్యాలను తాంబూలాలని సమర్పించి, కర్పూర నీరాజనం, మంత్రపుష్పం సమర్పించి, మంగళహారతి ఇచ్చి, తోరగ్రంథి పూజ చేసి, తోరబంధన మంత్రం పఠిస్తూ, ఆ నవసూత్రాన్ని కుడిచేతికి కట్టుకొనవలెను. నవకాయ పిండివంటలూ, పండ్లూ మొదలైన వాటిని అమ్మవారికి సమర్పించి. చివరగా వాయనదాన మంత్రం పఠిస్తూ ఒక ముత్తైదువకు తాంబూలం సమర్పిస్తూ ఆమెని మహాలక్ష్మీగా భావించి వాయనమీయవలెను.

**తోరం ఎలా తయారుచేసు-కోవాలి :**

తెల్లటి దారాన్ని ఐదు లేక తొమ్మిది పోగులు తీసుకుని దానికి పసుపు రాసుకోవాలి. ఆ దారానికి ఐదు లేక తొమ్మిది పూలు కట్టి ముడులు వేయాలి. అంటే ఐదు లేక తొమ్మిది పోగుల దారాన్ని ఉపయోగించి, ఐదు లేక తొమ్మిదో పువ్వులతో ఐదులేక తొమ్మిది ముడులతో తోరాలను తయారు చేసుకుని, పీఠం వద్ద ఉంచి పుష్పాలు, పసుపు, కుంకుమ, అక్షతలు వేసి, తోరాలను పూజించి ఉంచుకోవాలి. ఆవిధంగా తోరాలను తయారు చేసుకున్న తరువాత పూజకు సిద్ధంకావాలి.

**గణపతి పూజ:-**

అదౌ నిర్విఘ్నేన వ్రత పరిసమాప్త్యర్థం గణపతి పూజాం కరిష్యే

వక్రతుండ మహాకాయ కోటి సూర్య సమప్రభ

నిర్విఘ్నం కురుమేదేవో సర్వ కార్యేషు సర్వదా॥

ఆగచ్ఛ వరసిద్ధ వినాయక, అంబికా ప్రియనందన

పూజాగృహాణ సుముఖ, నమస్తే గణనాయక॥

గణపతిపై అక్షతలు చల్లాలి. యధాశక్తి షోడశోపచార పూజ చేయాలి.

ఓం సుముఖాయ నమః,

ఓం ఏకదంతాయ నమః,

ఓం కపిలాయ నమః,

ఓం గజకర్ణికాయ నమః,

ఓంలంబోదరాయ నమః,

ఓం వికటాయ నమః,

ఓం విఘ్నరాజాయ నమః,

ఓం గణాధిపాయ నమః,

పండుగ

# వరలక్ష్మి వ్రతం





ఓంధూమకేతవే నమః,

ఓం వక్రతుండాయ నమః,

ఓం గణాధ్యక్షాయ నమః,

ఓం ఫాలచంద్రాయ నమః,

ఓం గజాననాయ నమః,

ఓం శూర్పకర్ణాయ నమః,

ఓం హేరంబాయ నమః,

ఓం స్కందపూర్వజాయనమః,

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః

నానావిధ పరిమళపుత్ర పుష్పాణి సమర్పయామి అంటూస్వామిపై పుష్పాలు ఉంచాలి.

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః ధూపం ఆఘ్రాపయామి

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః దీపం దర్శయామి. అంటూ పసుపు విఘ్నేశ్వరుడి ముందు పళ్ళుగానీ బెల్లాన్ని గానీ నైవేద్యంగా పెట్టాలి. అనంతరం

ఓం భూర్భువస్సువః తత్సవితుర్వర్యేణ్యం,

భర్గోదేవస్య ధీమహి ధియోయోనఃప్రచోదయాత్!! అంటూ

నీటిని నివేదన చుట్టూ జల్లుతూ ---సత్యం త్వర్తేన పరిషించామి, అమృతమస్తు, అమృతో పస్తరణమసి---ఓం ప్రాణాయ స్వాహా, ఓం అపానాయ స్వాహా, ఓంవ్యానాయస్వాహా, ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా, ఓం బ్రహ్మేణ్యే స్వాహాగుడ సహితఫల నివేదనం సమర్పయామి, మధ్యే మధ్యే పానీయం సమర్పయామి (నీటినివదలాలి).

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః తాంబూలం సమర్పయామి, తాంబూలానంతరం అచమనం సమర్పయామి. (కర్పూరం వెలిగించి నీరాజనం ఇవ్వాలి)

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః కర్పూర నీరాజనం సమర్పయామి------ నీరాజనానంతరం ఆచమనీయం సమర్పయామి! అనేన మాయా చరిత గణపతి అర్చనేన భగవతః సర్వాత్మకః శ్రీ గణపతిర్దేవతా సుప్రీతసుప్రసన్న వరదాభవతు! మమ యిష్టకామ్యార్థ సిద్ధిరస్తు! అంటూ ------ వినాయకునికి నమస్కరించి పూజ చేసిన అక్షతలు తలమీద వేసుకోవాలి. ఈ విధంగామహాగణపతి పూజను ముగించిన అనంతరం వరలక్ష్మీ వ్రతాన్ని ప్రారంభించాలి.

**కలశ-పూజ :-**

కలశస్య ముఖే విష్ణు కంఠే రుద్రసమాశ్రితాః

మూలేతత్ర స్థితో బ్రహ్మ మధ్యే మాతృగణ ఃస్థితాః

కుక్షౌతుస్సాగరస్సర్వే సప్తద్వీపా వసుంధరా

ఋగ్వేదోథ యజుర్వేదో స్సామవేదో అధర్వణః

అంగైశ్చ స్సహితా స్సర్వే కలశాంబు సమాశ్రితాః

ఆయాంతు గణపతి పూజార్థం దురితక్షయకారకాఃగంగేచ యమునేచైవ గోదావరి సరస్వతి నర్మదే సింధూ కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు॥ అంటూ శ్లోకాన్ని చదివి కలశంలోని నీటిని పుష్పంతో ముంచి భగవంతుడిపైన, పూజాద్రవ్యాలపైన, పూజ చేస్తున్నవారు తలపైన చల్లుకోవాలి.

అధాంగపూజ:- పువ్వులు లేదా అక్షతలతో కలశానికి పూజ చేయాలి.

చంచలాయై నమః – పాదౌ

# వరలక్ష్మి వ్రతం



పూజయామి, చపలాయై నమః – జానునీ పూజయామి, పీతాంబరాయైనమః – ఉరుం పూజయామి, కమలవాసిన్యైనమః – కటిం పూజయామి, పద్మాలయాయైనమః –నాభిం పూజయామి, మదనమాత్రేనమః – స్తనౌ పూజయామి, కంబుకంఠ్యై నమః– కంఠంపూజయామి, సుముఖాయైనమః – ముఖంపూజయామి, సునేత్రాయైనమః – నేత్రౌపూజయామి, రమాయైనమః – కర్ణౌ పూజయామి, కమలాయైనమః – శిరః పూజయామి, శ్రీవరలక్ష్మ్యైనమః – సర్వాణ్యంగాని పూజయామి.

(ఆ తరువాత పుష్పాలతో అమ్మవారిని ఈ అష్టోత్తర శతనామాలతో పూజించాలి)

***శ్రీ వరలక్ష్మి అష్టోత్తర శతనామావళి :-***

ఓం ప్రకృత్యై నమః

ఓం వికృత్యై నమః

ఓం విద్యాయై నమః

ఓం సర్వభూత హితప్రదాయై నమః

ఓం శ్రద్ధాయై నమః

ఓం విభూత్యై నమః

ఓం సురభ్యై నమః

ఓంపరమాత్మికాయై నమః

ఓం వాచ్యై నమః

ఓం పద్మాలయాయై నమః

ఓం శుచయే నమః

ఓంస్వాహాయై నమః

ఓం స్వధాయై నమః

ఓం సుధాయై నమః

ఓం ధన్యాయై నమః

ఓంహిరణ్మయై నమః

ఓం లక్ష్మ్యై నమః

ఓం నిత్యపుష్టాయై నమః

ఓం విభావర్యైనమః

ఓం ఆదిత్యై నమః

ఓం దిత్యై నమః

ఓం దీప్తాయై నమః

ఓం రమాయై నమః

ఓం వసుధాయై నమః

ఓం వసుధారిణై నమః

ఓం కమలాయై నమః

ఓం కాంతాయై నమః

ఓంకామాక్ష్యై నమః

ఓం క్రోధ సంభవాయై నమః

ఓం అనుగ్రహ ప్రదాయై నమః

ఓంబుద్ధ్యై నమః

ఓం అనఘాయై నమః

ఓం హరివల్లభాయై నమః

ఓం అశోకాయై నమః

ఓంఅమృతాయై నమః

ఓం దీప్తాయై నమః

ఓం తుష్టయే నమః

ఓం విష్ణుపత్న్యై నమః

ఓంలోకశోకవినాశిన్యై నమః

ఓం ధర్మనిలయాయై నమః

ఓం కరుణాయై నమః

ఓంలోకమాత్రే నమః

ఓం పద్మప్రియాయై నమః

ఓం పద్మహస్తాయై నమః

ఓంపద్మాక్ష్యై నమః

ఓం పద్మసుందర్యై నమః

ఓం పద్మోద్భవాయై నమః

ఓంపద్మముఖియై నమః

ఓం పద్మనాభప్రియాయై నమః

ఓం రమాయై నమః

ఓంపద్మమాలాధరాయై నమః

ఓం దేవ్యై నమః

ఓం పద్మిన్యై నమః

ఓం పద్మ గంధిన్యైనమః

ఓం పుణ్యగంధాయై నమః

ఓం సుప్రసన్నాయై నమః

ఓం ప్రసాదాభిముఖీయైనమః

ఓం ప్రభాయై నమః

ఓం చంద్రవదనాయై నమః

ఓం చంద్రాయై నమః

ఓంచంద్రసహోదర్యై నమః

ఓం చతుర్భుజాయై నమః

ఓం చంద్ర రూపాయై నమః

ఓంఇందిరాయై నమః

ఓం ఇందుశీతలాయై నమః

ఓం ఆహ్లోదజనన్యై నమః

# వరలక్ష్మి వ్రతం



ఓం పుష్ట్యైనమః
ఓం శివాయై నమః
ఓం శివకర్యై నమః
ఓం సత్యై నమః
ఓం విమలాయై నమః
ఓం విశ్వజనన్యై నమః
ఓం దారిద్ర నాశిన్యై నమః
ఓం ప్రీతా పుష్కరిణ్యైనమః
ఓం శాంత్యై నమః
ఓం శుక్లమాలాంబరాయై నమః
ఓం శ్రీయై నమః
ఓంభాస్కర్యై నమః
ఓం బిల్వ నిలయాయై నమః
ఓం వరారోహాయై నమః
ఓం యశస్విన్యైనమః
ఓం వసుంధరాయై నమః
ఓం ఉదారాంగాయై నమః
ఓం హరిణ్యై నమః
ఓంహేమమాలిన్యై నమః
ఓం ధనధాన్యకర్యై నమః
ఓం సిద్ధ్యై నమః
ఓం త్రైణసౌమ్యాయై నమః
ఓం శుభప్రదాయై నమః
ఓం నృపవేశగతానందాయై నమః
ఓంవరలక్ష్మ్యై నమః
ఓం వసుప్రదాయై నమః
ఓం శుభాయై నమః
ఓంహిరణ్యప్రాకారాయై నమః
ఓం సముద్రతనయాయై నమః
ఓం జయాయై నమః
ఓంమంగళాదేవ్యై నమః
ఓం విష్ణువక్షస్థల స్థితాయై నమః
ఓం ప్రసన్నాక్ష్యైనమః
ఓం నారాయణసీమాశ్రితాయై నమః
ఓం దారిద్ర ధ్వంసిన్యై నమః
ఓంసర్వోపద్రవ వారిణ్యై నమః
ఓం నవదుర్గాయై నమః
ఓం మహాకాళ్యై నమః
ఓంబ్రహ్మవిష్ణుశివాత్మికాయై నమః
ఓం త్రికాలజ్ఞానసంపన్నాయై నమః
ఓంభువనేశ్వర్యై నమః

**తోరానికి పూజ :-**

తోరాన్ని అమ్మవారి వద్ద ఉంచి అక్షతలతో ఈ క్రింది విధంగా పూజ చేయాలి.

కమలాయైనమః – ప్రథమగ్రంథిం పూజయామి,

రమాయైనమః – ద్వితీయ గ్రంథింపూజయామి,

లోకమాత్రేనమః – తృతీయ గ్రంథింపూజయామి,

విశ్వజనన్యైనమః – చతుర్థగ్రంథింపూజయామి,

మహాలక్ష్మ్యై నమః – పంచమగ్రంథిం పూజయామి,

క్షీరాబ్ధి తనయాయై నమః – షష్ఠమ గ్రంథిం పూజయామి,

విశ్వసాక్షిణ్యై నమః – సప్తమగ్రంథిం పూజయామి,

చంద్రసోదర్యైనమః – అష్టమగ్రంథిం పూజయామి,

శ్రీ వరలక్ష్మ్యై నమః – నవమగ్రంథిం పూజయామి.

ఈ కింది శ్లోకాలు చదువుతూ తోరం కట్టుకోవాలి

బద్నామి దక్షిణేహస్తే నవసూత్రం శుభప్రదం


పుత్రపౌత్రాభివృద్ధించ మమ సౌభాగ్యం దేహిమే రమే

★★★

SUMATHI TV Channel
సుమతి



# విశ్వకవి రవీంద్రుడి "గీతాంజలి"





డాక్టర్ పార్థసారథి చిరువోలు

ప్రభూ ఒక్కక్షణం.. నన్ను నీ పక్కన కూర్చోవాలని నా నివేదన.. నా చేతిలోని పనులను తర్వాత పూర్తి చేస్తాను. నీ దివ్యదర్శనం దూరమైన నా హృదయానికి శాంతి లేదు, కలగదు విశ్రాంతి...

ప్రభూ ఈ చిన్ని పువ్వును వెంటనే తుంచేసుకో.. జాగు సేయకుమయ్యా, ఇది వాడి, రాలి, మట్టిలో కలిసిపోవునేమో.. నీకు వేసే జపమాలలో దీనికి చోటు దొరకపోవచ్చు. అయినా నీ చేతిలో తుంచిన గౌరవం దీనికి కలిగించవా?...

నీవు నాతో మాట్లాడవేమి? నీ మౌనంతో నా హృదిని నింపుకుని భరిస్తాను వేదనాగరళం.. అంతేకాక ఓరిమితో వేచి ఉంటాను.

తారలతో నిండిన నిశి ఓరిమితో తలవంచి ఉషస్సుకై వేచి ఉన్నట్టు...

నువ్వు ఎలా పాడతావో, నాకు తెలియదు ప్రభూ, నేను సదా నిశ్శబ్దంతో ఆశ్చర్యంతో వింటూ ఉంటాను. నీ సంగీత కాంతిలో ప్రకాశించేను ప్రపంచం.. నీ సంగీతపు జీవనశ్వాస అంబరమంత ప్రసారం.. నీ పావన గాన స్రవంతి నిరంతర ప్రభావం..

పాషాణ మార్గాలలో ముందుకు సాగును అహరహం...


నేను దారిలో గడపగడపకూ భిక్షం అడుగుతూ వెళుతూండగా, నీ బంగారు రథం దూరం నుంచి అద్భుతకలగా కనిపించినప్పుడు, నేను ప్రభువులకు ప్రభువైన ఎవరో అని ఆశ్చర్యపడితిని'' అంటూ రవీంద్రుని కవితాత్మకు అక్షరాలను పొదిగారు కవి కమలేకర్ రామచందర్ జీ రావు.

గీతాంజలిలో రవీంద్రుని అంతరంగం, తాత్విక, ఆధ్యాత్మిక మార్మిక భావాలు ఆకర్షించి, చదివినప్పుడల్లా కొత్త భావాలు స్ఫురించటంతో అనువాదానికి పూనుకున్నట్లు స్వయంగా చెప్పుకున్నారు. అవన్నీ ఒక్కసారి అనువదించినవి కావు. తనకు తీరిక దొరికినప్పుడల్లా రాసుకుని ఒక చోట భద్రపరుచుకున్నానని కూడా చెప్పారు. 20వ శతాబ్దం ప్రథమంలో వచ్చిన ఈ ఖండకృతి దేశ, విదేశీయులను అంతగా ఆకట్టుకోవటానికి కారణం ఏమిటి? ప్రకృతి ప్రేరణగా భగవంతుణ్ణి చేరుకోవాలనే ప్రయత్నం ఇందులో కనిపిస్తుంది. ఆరాధన, అన్వేషణ, ఆత్మనివేదన, సమర్పణ భావం, శరణాగతి అడుగడుగునా తొంగిచూస్తాయి. ప్రకృతి ఆరాధన, భగవంతుని నివేదన, దేశాభిమానం కలగలిపి ఉంటాయి.

తాను బెంగాలీ భాషలో రాసుకున్న పద్యాలను రవీంద్రనాథ్ ఠాగూర్ స్వయంగా ఆంగ్లంలోకి అనువదించారు. 1912 నవంబర్ లో లండన్ లోని ఇండియా సొసైటీ దీన్ని ప్రచురించింది. ఈ గ్రంథంలో 53 పద్యాలు మూల గ్రంథమైన బెంగాలీ గీతాంజలి నుండి అనువాదం చేయగా తక్కిన 50 పద్యాలను తన ఇతర రచనల నుంచి చేర్చారు. 20వ శతాబ్దపు

పుస్తక వీక్షణం

# "గీతాంజలి"




ప్రముఖ ఐరిష్ కవి విలియం బట్లర్ యీట్స్ తొలి ముద్రణకు పరిచయ వాక్యాలు రాశారు. గీతాంజలి బెంగాలీ రచన 1910లో ప్రచురితమైంది. మానవుని కృంగదీసే నిరాశా నిస్పృహలను, సకల సృష్టిని ప్రేమభావంతో చూచి శ్రమ గొప్పతనాన్ని సూచించే మహత్తర సందేశం ఇందులో ముఖ్యాంశం. ఈ కావ్యంలోని మార్మిక మాధుర్యం, శబ్ద మాధుర్యం, తాత్విక సౌరభం ప్రపంచ ప్రజలను ఆకట్టుకుంది.

1900-1913 ప్రాంతంలో భక్తి మార్గం ప్రబలంగా ఉండేది. అలాంటి సమయంలో ప్రకృతి ఆరాధన ద్వారా దేవుణ్ణి చేరుకోవడానికి మార్గం ఈ కావ్యం ద్వారా చూపించాడు రచయిత. భక్తితో కూడిన దేశప్రేమ మనకు ఈ పద్యాలలో కనిపిస్తుంది . టాగూర్ 1912లో తన ఇంగ్లాండు పర్యటనకు ముందు రాశాడు. పాశ్చాత్య దేశాలలో గీతాంజలి ఎక్కువ ప్రజాదరణ చూరగొంది. 1913లో గీతాంజలి ఆంగ్ల అనువాదానికి రవీంద్రనాథ్ టాగూరు సాహిత్యంలో నోబెల్ బహుమతి పొందారు. నోబెల్ బహుమతి పొందిన మొట్టమొదటి ఐరోపా ఖండేతర వ్యక్తిగా నిలబడ్డారు.

గీతాంజలి గొప్పతనం ఏమిటని టాగూర్ నే ఎవరో అడిగారట? "నీ పాటల అర్థాలన్నీ చెప్పమని నన్నుఅడుగుతారు. ఏం చెప్పాలో నాకు తెలీదు. ఏమో, వాటి అర్థమేమిటో ఎవరికి తెలుసు? అంటాను!" అంటారు టాగూర్. తన భావద్వేగ అనుభవానికి రూపకల్పన చేస్తాడు కవి. తమ విరహాన్ని, నిరాశని, విశ్వాసాన్ని, భయాన్ని ఎన్నోవిధాలా పాడారు, రవీంద్రుని గీతాంజలి ఎంతో ఇష్టంతో అనువాదం చేసిన చలం ఇందులో కవిత్వాన్ని ఎలా ఆస్వాదించాలో చెబుతారు. "కవిత్వం వినోదం కాదు.. అనుభవం. మానవుడి హృదయానికి విశాలత్వాన్నిచ్చి, ఉన్నత పరివర్తనం కలగచెయ్యాలని ప్రయత్నిస్తుంది. గీతాంజలి కొంతవరకైనా అర్థం కావాలంటే కవిత్వరసాన్ని హృదయానుభవంగా తీసుకోగల సంస్కారం వుండాలి. గీతాంజలి సంపూర్ణంగా అర్థం కావాలన్నా, అనుభవంలోకి రావాలన్నా, ఈశ్వరుడిలో విశ్వాసం ఉండాలి. మానవుడికి ఈశ్వరుడితోప్రత్యక్ష సంబంధం ఉండడానికి వీలు వుంటుందని అంగీకరించుకోవాలి.


జయదేవుడి అష్టపదులు, కృష్ణశాస్త్రి గీతాలు, మాటల అర్థంతో ఎంత చెపుతాయో, ధ్వనితో, సంగీతంతో, భాషామాధుర్యంతో అంతకన్నా ఎక్కువ చెపుతాయి. గీతాంజలి బెంగాలీ పాటల సంగతి అదే చెపుతారు. అవి పాడగా విన్నవారికి అవి పూర్తిగా తెలీక పోవొచ్చు. కాని వాటి గానం, శబ్దలాలిత్యం, పదాల ధ్వని విన్యాసం, ఇవన్నీ శ్రవణాన్ని, మనసుని ఆకర్షించి, మనసును దాటి ఎక్కడో అంతఃకరణంలో ఆత్మలో మాధుర్యాన్నీ తేజస్సునీ నింపుతాయి. ఆ శ్రోత అంతరాంతరంలో ఏం మార్పు జరుగుతుందో అతని మనసుకే తెలీదు. గీతాంజలి అంతరార్థం చలానికేం తెలుసు? టాగూరు కెంతమాత్రం తెలుసు?" అంటారు చలం. చలం అనువాదం చదువుతుంటే హృదయం ఉప్పొంగుతుంది.

ఒక్క చలాన్ని కాదు. చాలా మంది సాహితీవేత్తలను గీతాంజలి ఆకర్షించింది. ఒక్క తెలుగులోనే 50కి పైగా అనువాదాలు అందుబాటులో ఉన్నాయి. రాయప్రోలు సుబ్బారావు, కె.వి.రమణారెడ్డి, ఆదిపూడి సోమనాథరావు, బొమ్మకంటి, బెందాళం,

చిలుకమఱ్ఱి రామానుజాచార్యులు, ముద్దల సుబ్బరామయ్య, నాగరాజు రామస్వామి, కొంగర జగ్గయ్య, శంకరంబాడి సుందరాచార్య,

పుస్తక వీక్షణం

# “ గీతాంజలి”




బెజవాడ గోపాలరెడ్డి, ఇటీవల కాలంలో డాక్టర్ భార్గవి, శివరామకృష్ణ తదితరులు అనువాదం చేశారు.

ఇందులో ఒక అనువాదం గొప్పదనీ, మరొకటి తక్కువదనీ చెప్పలేం. దేని ప్రత్యేకత దానిదే. ఇప్పుడు కమలేకర్ రామచందర్ జీ రావు అనువాదంలో భావార్థాలకు భంగం కలగకుండా అనువాదంలో జాగ్రత్తలు తీసుకున్నారు. ఇది ప్రమోదాన్ని పెంచిన అనువాదం అని ప్రశంసించారు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి తన ముందుమాటలో. ‘ఇది కేవలం భాషానువాదం కాదు. అది కేవలం భావానువాదమైన అను సృజన’’ అని ఆచార్య ఎస్వీరామారావు ప్రశంసించారు.

టాగూర్ భావనలకు కమలేకర్ చక్కగా అక్షరాలను పొదిగారు. ఒకసారి పరిశీలించండి. అది అతడే..తన గాఢమైన మార్మికస్పర్శతో నన్ను మేలుకొలుపు అంతరాత్మ /నేను నిన్ను కనుగొన్నానని జనుల మధ్య పలికాను. వారు పనులన్నింట్లోనూ నన్ను చూస్తారు. వారు వచ్చి నన్నడుగుతారు. అతనెవరని? వారికెలా జవాబు చెప్పాలో నాకు తెలియదు. నేనంటాను. నిజంగా నేను చెప్పలేనని.. వారు నన్ను నిందించి వెళ్లిపోతారు. నీవేమో అక్కడ కూర్చుంటావు చిరునవ్వుతో...మృత్యువు గురించి చెబుతూ,‘‘ మృత్యువు నీ సేవకుడు నా వాకిట నిలుచున్నాడు. అజ్ఞాత సాగరాన్ని దాటి అతను నీ పిలుపును నా ఇంటికి తెచ్చాడు. ఈ

చీకటి రాత్రిలో నా హృదయంలో భయం... అయినా దీపాన్ని తీసుకుని, ద్వారం తెరిచి, శిరసు వంచి స్వాగతిస్తాను

నా జీవితంలో నిన్ను సతతం నా పాటలతోనే అన్వేషించాను. ఒక ద్వారం నుంచి మరో ద్వారంలోకి నడిపించాయి. వాటితోనే నిన్ను నేను స్పృశించాను..... ఆ పాటలే నాకు దినమంతా దేశ కష్టసుఖాల రహస్య దారి చూపి చివరికి అవి నన్ను ఏ భవన ముఖద్వారం వద్దకు తెచ్చాయి. ఈ సాయం సంధ్యలో నా యాత్ర ముగింపు వద్దకు / ఇప్పుడు నేను వేగిరపడుతున్నాను.

అమరత్వంలోకి మరణించాలని.. ఎక్కడ శృతిలేని తీగల సంగీతం ఉప్పొంగుతుందో అక్కడికి ఈనా జీవిత వీణను తీసుకుని వెళతాను. నేను దాని శృతిని శాశ్వతంగా సరిచేస్తాను. ఎప్పుడు అది తన చివరి విషాదయోగాన్ని పలుకుతుందో.. అప్పుడు నా మౌనవీణను నీ నిశ్శబ్ద చరణాల వద్ద ఉంచెదను.. మకరందం ఎంతో కాలం దాగి ఉందని..

నేను నిన్ను అలంకరిస్తాను. నా అపజయాల కానుకలతో, నా ఓటమి పూలమాలతో, నిన్ను అలంకరిస్తాను. శతపత్రం కమలం ఎల్లప్పుడూ మూసుకుని ఉండదని, అందులో మకరందం ఎంతో కాలం దాగి ఉందని. ఓ నా అంతిమ జీవిత సాఫల్యమా? మరణమా? నా మరణమా?రమ్ము నాతో మెల్లిగా మాట్లాడు. రోజు రోజూ నేను నీకై నిరీక్షిస్తున్నాను. జీవితపు సుఖదు:ఖాలను నేను నీకోసం భరించాను. నీ వ్యక్తిత్వం, నా దైన సర్వస్వం. నా ప్రేమా అంతా నీ వైపే. నిరంతరం ఎంతో లోతైన గోప్యంగా ప్రవహిస్తుందని నా నమ్మకం...

ప్రాచుర్యం పొందిన టాగూర్ కవిత ‘వేర్ ది మైండ్ ఈజ్ వితవుట్ ఫియర్ కి... కమేలకర్ అనువాదం చూడండి. ‘‘ఎచ్చోట మనసు భయరహితమై తలఎత్తగలదో.. ఎచ్చోట జ్ఞానం స్వేచ్ఛాలబ్ధమగునో.. ఎచ్చోట జగము సంకుచిత గృహకుడ్యములచే విచ్ఛిన్నం కాక వర్ధిల్లునో, ఎచ్చోట పలుకులు సత్యగర్భము నుంచి వెలువడునో, ఎచ్చోట అవిశ్రాంత, నిరంతర మానవ యత్నం పరిపూర్ణ సిద్ధికై కరములు సాచునో... ఇలా సాగుతుంది. ఈ పుస్తకంలో ఏ కవితయినా ఆణిముత్యమే.

(141 వ పేజి తరువాత ) చలం చెప్పినట్టు, ‘‘కవి చెప్పేది మనకు పూర్తి అనుభవంలో ఉంటే, ఆ కవిత్వం అనవసరం. కవిత్వం చదివిన తర్వాత కూడా అనుభవానికి విషయం ఏ మాత్రం అందకపోతే ఆ కవిత్వం వృథా! మీకు తోచనిదీ కనపడనిదీ కవి చెప్పిన తర్వాత అనుభవంలోకి ఎంతో కొంత వొచ్చేదీ, అదే మీకు సరిపడే కవిత’’. గీతాంజలి కవితా సౌందర్యాన్ని ఎవరికి వారే తమ అనుభవంలోకి తెచ్చుకోవాలసిందే. స్వీయ అనుభవంతో తాదాత్మ్యతకు లోనుకండి.

★★★

# నాదభూమి నా దేశం

సాధారణ ప్రచురణకు ఎన్నికైన కవిత

నామాని సుజన

పరాయి మహిళను కాంక్షించిన పరాభవం తప్పదని బోధించిన
పవిత్ర కావ్యాలైన రామాయణ మహాభారతాల చరిత గలది నా దేశం
దైవం మానుష రూపేణ అని నిరూపిస్తూ మృత్యువును సైతం జయించి
మరల జీవించిన ఇలలో వెలసిన సర్వమత దైవం సాయిబాబాను కన్నది నా దేశం
నీలాంటి తెలివైన సహచరుడు కావాలన్న విదేశీ మహిళకు
నీ బిడ్డనవుతానన్న వివేకుడైన విశ్వ విజేత ను కన్నది నా దేశం
వేదాలకు, సుమధురపద్యాలకు,దేవతల్నివశీకరించే సంగీత సాహిత్య సారస్వతులకు
విశ్వమంతావినుతికెక్కిన మహిమాన్వితశక్తులకు, యోగాకు పుట్టినిల్లు నా దేశం
జాతిగర్వించే అష్టదిగ్గజాలకు, కవిత్రయానికి, నవరసాలొలికించే సంకీర్తనకారులకు
సులభశైలిలోజగత్సత్యాలనురచించిన శతకకర్తలకు,యోగులకు కన్నతల్లి నాదేశం
బానిస సంకెళ్ళు తెంచడానికి కులమతవర్ణవర్గజాతిలింగభేదాల కతీతంగా పోరాడి
అహింస తో జయించిన విశ్వవిఖ్యాతి గాంచిన వీరులను కన్నది నా దేశం
‘ఝండా ఊంచా రహే హమారా ‘అంటూ వినువీధుల్లో జెండా విహరించడానికి
సాయశక్తులు ఒడ్డి ప్రాణత్యాగాలు చేసిన వీరులను గన్న త్యాగధనులదీ దేశం
కాషాయరంగుతోనిస్వార్ధత్యాగాన్నిచూపి వెలుగుసత్యాలతెలుపుతోప్రవర్తన నిర్దేశించి
కులమతాల కతీతమైన స్వచ్ఛత సాఫల్య ధర్మాలకు ప్రతీక నా జెండా
ఆకుపచ్చతో పచ్చనిచెట్ల మట్టితో ఉన్న అనుబంధాన్ని తెలిపి
అశోకచక్రంతో ధర్మపాలన, జీవచలన చైతన్యాలను ప్రతిబింబించేది నా జెండా
రక్తం ఏరులై పారుతున్నా శరీరం తూటాలతో జల్లెడైనా
పెదవులపై చెక్కుచెదరని దరహాసాన్ని పూయించిన ఘనత గలది నా జెండా
తెల్లదొరలు రాక్షసానందముతో వనితల వలువల్ని ఒలిచినా
మానాన్ని కప్పి విలువల్ని కాపాడి రక్షించిన ఉత్తేజ భరితం నా జెండా
వందేమాతర మంటూ ప్రాణాలను త్యజించే దేశభక్తిని రగిల్చినది నా జెండా
వేదభూమి నాదభూమి యోగభూమి కర్మభూమి శాంతిభూమి తపోభూమి నాదేశం
ఆధ్యాత్మిక శాంతియుత చైతన్య ధర్మ ప్రగతి సస్య సమృద్ధి సమాహారం నా జెండా

సీరియల్



# విధి విన్యాసం

## సీరియల్



రాయప్రోలు సుజాతా ప్రసాద్

పైకి మామూలుగా ఉండటానికి ప్రయత్నిస్తున్నా మనసుకి తగిలిన షాక్ వల్ల ఇంటికి వచ్చాక కూడా నేను అన్యమనస్కంగానే ఉన్నాను. "రేపు ఉదయం తొందరగా తెమిలి ఏటి ఒడ్డున ఆంజనేయస్వామి కోవెలకు వెళ్ళి వద్దామా?! పడుకునే ముందు రఘు అడిగారు. "అంతకంటేనా? పండుగ రోజు దర్శనం అదృష్టం కదూ! " అన్నాను. పండుగయినా, పబ్బమయినా, ఏ చిన్న సందడయినా, ఆంజనేయస్వామి కోవెలకు వెళ్ళడం మాకలవాటు. నా మనసులో మాట ఆయన నోటివెంట రావడం నాకు సంతోషమయింది. మర్నాడు ఉదయం టిఫిన్ చేసి బయలుదేరి మా అత్తవారింటికి వెళ్తున్నాము. మా అత్తవారిల్లు యలమంచిలి. అక్కడ రెండు రోజులున్నాక మళ్ళీ నెల్లిమర్ల వచ్చి సునాబెడ వెళ్ళాలి. అదీ మా ప్రోగ్రామ్!

మర్నాడు ఉదయాన్నే ఇద్దరం కోవెలకి బయలుదేరాం. పండుగరోజు అవడం వలన రష్ గానే ఉంది. దర్శనం చేసుకుని ఆహ్లాదంగా కబుర్లు చెప్పుకుంటూ వచ్చి బ్రిడ్జి మీద ఆగాం. బ్రిడ్జి కి ఎడమ వైపు జ్యూట్ మిల్ క్వార్టర్స్ తో కొండపేట, పాత బ్రిడ్జి, పచ్చని కొండలు, నడుమ సూర్యుడు! బ్రిడ్జ్ కింద సన్నగా సడి లేకుండా పారుతున్న ఏరు! కుడి ఏటి ఒడ్డున గ్రౌండు పండుగ కారణంగా ఖాళీగా, నిశ్శబ్దంగా ఉంది. లేకపోతే ఈ సమయంలో ప్రతీరోజూ పి.డి. రామారావుగారి ఆధ్వర్యంలో పిల్లలు ఆటలు ప్రాక్టీసు చేస్తుంటారు. ఏటికి అటువైపు మామిడి తోటలు. పండుగ హడావిడి అక్కడ, అటువైపు ఏటి ఒడ్డున మామిడి తోపుల్లో కనిపిస్తోంది. చాలామంది యువకులు, కొద్ది మంది యువతులు అక్కడ సందడి చేస్తున్నారు. వాళ్ళల్లో రజనీ, ముందు రోజు కనపడిన అబ్బాయి కూడా ఉన్నట్టు నా కళ్ళు పసికట్టాయి. మామిడి చెట్టు క్రింద కబుర్లు చెప్పుకుంటున్నారు. ఏదో బాధ నరాల్ని మెలి పెడుతోంది. ఓ పదిహేను రోజుల క్రితం పరిచయం అయిన అమ్మాయి కోసం నా కింత బాధేమిటి?తన వర్తనతో నన్ను ఆకర్షించి, తనకు తెలియకుండానే నా మనసులో పీఠం వేసుకుని కూచుని, తన భవిష్యత్తు పట్ల నా కళ్ళనిండా కలలు నింపిన ఆ చిన్నారి ఇలా పతనం వైపు జారిపోతుంటే చూడవలసి రావడం నిజంగా దుఃఖ దాయకం. కోవెలకి వెళ్ళి రావడం వలన కలిగిన మానసిక ప్రశాంతత కాస్తా ఏట్లో కొట్టుకు పోయింది. ఆయన మళ్ళీ గమనిస్తే, రాత్రి లాగే చికాకు పడతారు. ఆయన మూడ్ పాడు చేయడం నాకిష్టం లేదు. “ఇక వెళ్దామా? చాలా సేపయింది. పిల్లలు లేస్తే పాపం అత్తయ్య గారికి ఇబ్బంది అవుతుందేమో” అన్నారు రఘు.

“వాళ్ళకి చెప్పి వస్తే ఎంతసేపయినా అమ్మని అల్లరి పెట్టకుండా ఉంటారు. లేకపోతే గోల గోల చేస్తారు. పదండి” అంటూ ఆయనని అనుసరించాను.

ఇంటికి వచ్చేసరికే అమ్మ మెల్లగా పిల్లలకు నచ్చచెప్పి నీళ్ళుపోసింది. ఇక అక్కడి నుండి. టిఫిన్ చేసి, బయలుదేరి విజయనగరం లో యలమంచిలి బస్ ఎక్కేవరకు కాలానికి చక్రాలు వచ్చినట్లే అనిపించింది. పిల్లల సందడే

సీరియల్

# విధి విన్యాసం




## జరిగిన కథ

**వి**జయకు రజని గురించి శుభవార్త తెలిసి ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అవుతుంది. భర్త రఘుకు ఫోన్ కలియక పోవడంతో మెసేజ్ పెట్టి, రజనితో తన పరిచయాన్ని గుర్తు చేసుకుంటుంది. పెళ్ళయి ఇద్దరు పిల్లల తల్లయిన విజయకు, టెంత్ చదివే రజని పండగకు పుట్టింటికి వెళ్ళినపుడు పరిచయం అవుతుంది. ఇద్దరూ ఒకరి వ్యక్తిత్వం పట్ల మరొకరు ఆకర్షింప బడతారు. రజనీకి చదువు అంటే ఉన్న ఇష్టానికి ముచ్చట పడి తన సందేహాలను తీరుస్తుంది విజయ. టీచర్ ట్రైనింగ్ కంప్లీట్ అయినా పిల్లలను తనే పెంచుకోవాలనే కోరికతో జాబ్ కి అప్లై చేయదు విజయ. పండుగకి వచ్చిన భర్త రఘుకి రజనిని పరిచయం చేస్తుంది విజయ. సినిమా హాల్లో రజనిని లవర్ తో చూసిన విజయ తీవ్రమైన షాక్ కి గురవుతుంది..


## ఇక చదవండి

వేరు. అప్పుడు ఓవర్ బ్రిడ్జి లు లేవు. మూడు, నాలుగు రైల్వే గేట్లు దాటాల్సివచ్చేది. గేట్ పడితే లేట్ అవుతోందని మాకు చికాకు అయితే “కూ”రైలుని చూడచ్చని పిల్లలు ఆనందపడేవారు. కబుర్లు చెపుతూనే, కేరింతలు కొడుతూనే పిల్లలునిద్రలోకిజారుకున్నారు. వాళ్ళు పడుకున్న కాసేపటికి రఘు” నిన్న రాత్రి చూసిన దృశ్యానికే మనసు కలగి పోతే ఈరోజు చూసిన సన్నివేశం నీ మనశ్శాంతిని పూర్తిగా హరించేసినట్లుందే” అన్నారు. నివ్వెరపోయాను నేను. ఆయనకున్న పరిశీలనా శక్తిని తక్కువ అంచనా వేసినందుకు బిడియపడ్డాను. “చూడు విజ్జీ!” అనునయంగా నా చేతిని తన చేతిలోకి తీసుకున్నారు. “జీవితంలో ఎన్నో సంఘటనలు జరుగుతాయి. వాటిని సాక్షీభూతంగా చూడాలికానీ వాటితో మమైకమయిపోవడం చాలాపొరపాటు.. ఆ అమ్మాయి మీద ఇంత తక్కువ సమయంలో ఇంత అభిమానం పెంచుకోవడం మొదటి తప్పు. ఇక తనని ఎవరితోనో చూసేసరికి ఇంతగా డిస్టర్బ్ అవడం మరో తప్పు. అసలు వాళ్ళిద్దరూ నిజంగానే ప్రేమించుకుంటున్నారేమో ఎవరికి తెలుసు? పెళ్ళి చేసుకోడానికే నిర్ణయించుకున్నారేమో? కాస్త పాజిటివ్ గా ఆలోచించచ్చు. కదా!” అన్నారు. నేను కంపరంగా చూసాను.” ప్రేమా? పెళ్ళా? ఈ వయసులోనా? ఏం మాట్లాడుతున్నారు.

మీరు? అన్నాను. “ఏం ? ఎందుకు చేసుకోకూడదు? మీ అత్తగారికి, మా అత్తగారికి అదే వయసులో పెళ్ళిళ్ళు కాలేదా? వాళ్ళు హాయిగా సుఖసంతోషాలతో లేరా? మనకి ఒకళ్ళ నొకళ్ళకి కానుకగా ఇవ్వలేదా?” ఆయన కళ్ళల్లో దోగాడుతున్న చిలిపిదనం కనిపెట్టాను.

“స్వామీ! ఇందులో తేడాలు చాలా ఉన్నాయి. తరాలు మారాయి. వాళ్ళు పెళ్ళి ముందు చెట్లలోను డొంకల్లోను తిరగలేదు. ఇరుపక్షాల పెద్దవారు వాళ్ళకి దన్నుగా ఉన్నారు. సామాజిక బలం ఉంది. అన్నింటినీ మించి వాళ్ళకి వైవాహిక జీవితం పట్ల ఏ కలలూ లేవు. ఏది జీవితంలో లభిస్తే దాన్ని సంతోషంగా స్వీకరించారు. వాళ్ళతో వీళ్ళని అర్థం లేకుండా పోలుస్తారేమిటి?” అన్నాను చికాకుగా!

“అబ్బ! ఎన్ని విషయాలు మాట్లాడావు? నేను ఒక్క ఇది పెళ్ళికి తగిన వయసు కాదు. అన్న దానికి చెప్పాను. ఒక్క విషయం సీరియస్ గా చెప్పు. అసలు పెళ్ళి ముందు ప్రేమ అంటే అంత కోపం దేనికి నీకు? చెప్పగలవా? మనం ఈ సీన్స్ అన్నీ మిస్ అయిపోయాం అని నేను విచారిస్తుంటే! “అన్నారు.

“ పెళ్ళి ముందు ప్రేమ అంటే నాకేం ద్వేషం లేదు. నా స్నేహితురాళ్ళలో వాణి, కమల ఇద్దరివీ ప్రేమ వివాహాలే ! వాళ్ళతో నా సంబంధాలు ఈ రోజుకీ బావున్నాయి. ఆ సంగతి మీకూ తెలుసు. కానీ మనమేమిటో, మనకి కావలసినది ఏమిటో, మన

సీరియల్

# విధి విన్యాసం

కుటుంబానికి ఆ వ్యక్తి సరిపోతారో తెలుసుకోడానికి, జీవిత భాగస్వామిని ఎన్నుకోవడానికి మాత్రం ఇది సరైన వయసు కాదు అన్నది నా స్థిరమైన అభిప్రాయం." దృఢంగా చెప్పాను.

"నువ్వన్న మాట నిజమే విజ్జీ! కానీ ఒకటి బాగా ఆలోచించు. ఆ అమ్మాయి మెచ్యూరిటీ లెవల్ వేరే అని చెప్పావు. తను కూడా ఇవన్నీ దృష్టిలో పెట్టుకునే ఆ అబ్బాయిని ఎన్నుకుందేమో ! ఎవరికి తెలుసు? వాళ్ళు మనకి పబ్లిక్ ప్లేస్ ల లోనే కనిపించారు. అంటే వాళ్ళకి పెద్దల సపోర్ట్ ఉందేమో!" అన్నారు.

సాలోచనగా చూసాను. "అయినా చదువు అంటే అంత ఇష్టపడే పిల్ల చదివితే ఏ రికార్డ్ సృష్టిస్తుందో అనుకున్నాను. కానీ.......

"ఇక కానీలు దమ్మిడీలు లేవు. పెళ్ళయ్యాక చదవడం ఛాలెంజింగ్ గానే ఉంటుంది కాదనను. కానీ మీ రజని అలా రికార్డు సృష్టిస్తుందేమో! వెండితెరపై చూడుము!" అన్నారు. నాటకీయంగా!

నేను ఆలోచనలో పడిపోయాను. నిజమే! ఏ గుణం తనకు, తన రూపానికి వన్నె తెస్తుందనుకున్నానో, ఏ గుణం వలన నా కంత అభిమాన పాత్రురాలయిందో దాన్ని పక్కన పెట్టి తననెందుకు చూడడం! నేను కృతజ్ఞతతో రఘు వైపు చూసాను. ప్రతీ విషయానికి వేరే కోణాలు ఉంటాయి. మనం చూసే విధానం లోనే అంతా ఉంటుంది. ఏ రంగు కళ్ళజోడు పెట్టుకుంటే అదే రంగు కనిపించడం సహజమే కదా! సరిగ్గా చూడగలిగితే సమస్య తీవ్రత కాస్త తగ్గుతుంది. నామొహంలో మార్పు కనిపెట్టిన రఘు

సాంత్వనగా చెప్పారు. " చూడు! వెళ్ళాక ఒకసారి ఆ అమ్మాయితో మాట్లాడు. నీ సందేహాలు తీర్చుకో! నీకు నమ్మకం కలగకపోతే చెప్పాల్సిన విషయాలు నాలుగూ చెప్పు. ఆ అమ్మాయి అర్థం చేసుకోగలదనే నా నమ్మకం!"

"థాంక్యూ రఘూ! నన్ను ఈ ఆలోచన లోంచి బయట పడేసారు. మళ్ళీ తనతో మాట్లాడే వరకూ ఈ విషయం ఆలోచించను. ప్రామిస్!" తేలికపడిన మనసుతో అన్నాను.

అత్తవారింటినుంచి మూడు రోజుల్లో తిరిగి వచ్చేసాం. అంజుకి జ్వరం రావడంతో నేను ఆయనతో కలిసి వెళ్ళలేకపోయాను. రజనీ ముందు రోజు వచ్చి వెళ్ళిందని అమ్మ చెప్పింది. సాయంత్రం అంజుకి కాస్త తేలికగా ఉండడంతో అది లేచి ఆడుకుంటోంది. మనసు తేలిక పడింది. ఇంతలో రజని వచ్చింది. నన్ను చూడగానే తన మొహం విప్పారింది.

"అమ్మయ్య! మిమ్మల్ని కలియకుండానే వెళ్ళిపోవలసి వస్తుంది అనుకున్నాను. చూడగలిగాను.. అదేచాలు. అదేమిటి? అంజు అంత నీరసంగా ఉంది?" అంది ఆదుర్దాగా.

"జ్వరం వచ్చింది. ఇప్పుడు తగ్గిందిలే!" అని "అమ్మా! మేము మేడ మీదకి వెళ్తున్నాము. అరగంటలో వచ్చేస్తాము." అని చెప్పి మేడ మీదకి దారి తీసాను. ఇద్దరం ఎప్పటిలాగానే డాబా మీద చాప వేసుకుని కూచున్నాం. రజని మా ట్రిప్ గురించి అడిగింది. అన్యమనస్కంగానే జవాబులు చెప్పాను. " రజనీ! ఎన్నో విషయాలలో నువ్వు నీ వయసుకి మించి మెచ్యూరిటీ తో ఆలోచించడం చూసి నీ మీద వల్లమాలిన అభిమానాన్ని పెంచుకున్నాను.. ఈ రోజు కొన్ని విషయాలు నీ మనసు విప్పి నాతో పంచుకుంటావా? నీకు ఇబ్బంది అనిపించినా, లేదు నేను హద్దులు దాటుతున్నానని అనిపించినా ఈ చర్చ అసలు మొదలే పెట్టొద్దు."అన్నాను.

"లేదు, అలాంటిది ఏమీ లేదు. మీరు అడగండి. నేను మనసు విప్పి నిజమే చెప్తాను." అంది. ! "జీవితానికి నీకు తెలిసినంత వరకు నిర్వచనం చెప్పగలవా?" అడిగాను.

"జీవితం సాధించవలసింది. అది

కొత్త సీరియల్

# విధి విన్యాసం



ఒక వరం.” కాసేపాగి చెప్పింది.

“జీవితానికి లక్ష్యం ఏమిటి ? అది చెప్పు” అన్నాను.

“ అమ్మో! ఇది చాలా పెద్ద ప్రశ్న! నేనెప్పుడూ ఆలోచించలేదు. జీవితం అంటే మా స్కూలు గోడల మీద ఉన్న కొటేషన్స్ రోజూ చూస్తాను కాబట్టి ఆలోచించాను. అంది కంగారుగా! చిన్నపిల్లని గాభరా పెడుతున్నాను అనిపించింది. “పోనీ వద్దులే! కానీ ప్రేమ గురించి నీ అభిప్రాయం ఏమిటి? అన్నాను.

నా వైపు దీక్షగా చూసి మౌనంగా ఉండిపోయింది. “చెప్పు రజని! సమాధానం చెప్పు”. రెట్టించాను. ”మీరు నన్ను, మధుని సినిమా హాల్ లో చూసారా?” చాలా సూటిగా అడిగేసరికి తెల్లబోయాను. “నేను, ఆయన ఇద్దరం భోగీ రోజు ధియేటర్ లో చూసాం. నీకు మేము కనిపించామా?ఆ తరువాత ఓ రకంగా చెప్పాలంటే బాగా డిస్టర్బ్ అయిపోయాను. ఈ కొద్ది రోజుల్లో నువ్వు నాకు చాలా ఆత్మీయురాలివి అయిపోయావు. నాకు తెలీకుండానే నీ ఫ్యూచర్ గురించిన ఊహలు ఏర్పరుచుకున్నాను. దాని వలన చాలా బాధ అయిపోయింది.” ఇక మనసులో మాట బయట పెట్టాను.

సినిమా అయిపోయి వస్తుంటే మీరు మాకంటే చాలా ముందు నడుస్తుండగా మిమ్మల్ని చూసాను. నన్ను చూసారో లేదో తెలీలేదు. చూస్తే మాత్రం ఈ ప్రసంగం వస్తుందని ఊహించాను. అడిగితే చెప్పాలనే నిర్ణయించుకున్నాను. మధు వాళ్ళు మా తాతగారి వీధిలోనే ఉంటారు. క్రితం సంవత్సరం వేసవి సెలవులకి వచ్చినపుడు మధు వాళ్ళ కజిన్ సుధకి నాకు స్నేహం ఏర్పడింది. అలాగ వాళ్ళింటికి వెళ్ళినపుడు అతను పరిచయమయ్యాడు. నేనంటే అతనికి చాలా ఇష్టం, ఆ తరువాత అదే ప్రేమగా మారింది. నన్ను పెళ్ళి చేసుకోవాలనుందని అప్పుడే చెప్పాడు. కానీ నేను సమాధానం చెప్పలేదు. ఈ ఆరు నెలలూ అతను విడవకుండా విజయనగరం మా స్కూల్ దగ్గరకు వచ్చేవాడు. నేనెప్పుడూ మాట్లాడకపోయినా అతను వచ్చేవాడు. ఈ సారి మాత్రం వాళ్ళ పెద్దవాళ్ళ దగ్గరనుండీ కూడా నన్ను కోడలిగా చేసుకోవడం ఇష్టమన్న సిగ్నల్స్ అందేసరికి అతనిని ఏవిధంగా కాదనాలో, ఎందుకు వ్యతిరేకించాలో ఏ కారణమూ దొరకలేదు. మంచి వాళ్ళు, మంచి సంబంధం అని సరే అన్నాను.”

“మధు ఏం చదివాడు? ఉద్యోగం ఏంటి? వాళ్ళ నాన్నగారేమి చేస్తారు? అతనెందుకు నచ్చాడోకూడా చెప్పు.”

మధు బి.కామ్ పాస్ అయ్యాడు. మధు ఒక్కడే కొడుకు. చాలా గారాబం. మధు రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తాడు. చాలా బాగా నడుస్తోంది. ( అప్పుడు చాలా తక్కువ మంది దాన్ని ప్రొఫెషన్ గా తీసుకునేవారు. వాళ్ళ నాన్నగారు గవర్నమెంట్ స్కూల్ టీచరు... ఎందుకు నచ్చాడు అన్నారు కదా? అతనికి నేనంటే చాలా ఇష్టం ఆ ఇష్టాన్ని చాలా

అందంగా చాలా రకాలుగా చెప్తూ ఉంటాడు. అతను అందగాడు. నా కోరికలు ఇష్టాలు గౌరవిస్తాడు. తను అలా చెప్తుంటే ఆ మొహం లోకి వచ్చిన వెలుగుని, ఒకరకం పరవశాన్ని గమనించాను. “ నా చదువు ఆగకూడదన్నది నా మొదటి కండిషన్! అన్నింటికీ అతను ఒప్పుకున్నాకే నేను ఒ.కె. చెప్పాను. మొన్న సినిమా కి వచ్చినట్లు వాళ్ళ పేరెంట్స్ కి తెలుసు. అతను వాళ్ళ పర్మిషన్ తీసుకున్నాకే నేను ఒప్పుకున్నాను. ‘ రజని తన వెర్షన్ వినిపించింది. “వాళ్ళ పేరెంట్స్ సరే! మీ మామ్మ, తాతగారికి తెలుసా? ఇక్కడ ప్రస్తుతం బాధ్యత వాళ్ళది కదా!” అన్నాను.

“ఉహూ! ముందు డాడీకి చెప్పాకే మా వైపు ఇంకెవరికైనా! వీధిలో చాలా మంది పిల్లలందరము కలిసి వెళ్ళాం. డాడీని ఒప్పించగలనన్న ధైర్యం నాకుంది. ఆయన ద్వారానే అందరికీ తెలియాలి అని నా ఉద్దేశ్యం.”



# పాపం సత్తిబాబు

**కె .రవి కుమార్**

ఆ రోజు ఆదివారం. మధ్యాహ్నం సుష్టుగా భోజనం చేసి నిద్ర పోయాడు సత్తిబాబు. మొగుడ్ని అప్పుడప్పుడూ మాటలన్నా సమయానికి మాత్రం చాలా రుచికరంగా వండి పెడుతుంది సత్తిబాబు భార్య కనకం. అందుకే కనకం మాట కంచు గానీ మనసు వెన్నపూసని అందరూ అంటుంటారు. ఆ రోజు కనకం చేసిన బిర్యానీని లొట్టలేసుకుంటూ పీకలదాకా తిని ఇదిగో గుర్రు పెట్టి నిద్ర పోతున్నాడు సత్తిబాబు.

★ ★ ★

సత్తిబాబు ఒక న్యూస్ పేపర్ కి రిపోర్టర్ గా పనిచేస్తున్నాడు. తను రిపోర్టర్ గా ఉంటూనే అప్పుడప్పుడూ తనలో దాగున్న కవిని కూడా బయటకి తీస్తుంటాడు. అందుకే తను రోజు వారీ అందించే వార్తలతో పాటు కొన్ని కొన్ని కాలమ్స్, కవితలు కూడా రాస్తుంటాడు. ప్రత్యేకంగా చెప్పాలంటే కాలమ్స్ ని హాస్యంగా రాయడంలో సత్తిబాబుది అందె వేసిన చెయ్యి. ముఖం మాడ్చుకుని కూర్చునే వాళ్ళు సహితం ఇతని కాలమ్స్, జోక్స్ ని చదివి నవ్వకుండా ఉండలేరు. అందుకే తన కాలమ్స్ కి, హాస్య చతురతకి చాలామందే అభిమానులు ఉన్నారు.

ఈ ప్రత్యేకత వల్లే ఆ న్యూస్ పేపర్ ఎడిటర్ దృష్టిలో సత్తిబాబుకి మంచి పేరుంది. న్యూస్ సేకరించడంలో కూడా తన ప్రతిభను కనబరుస్తాడు. వారమంతా గొడ్డులా కష్టపడతాడు. కానీ సత్తిబాబుకి ఒక చిన్న వీక్ నెస్ ఉంది. మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత మాత్రం రెండు, మూడు గంటలు ఒళ్ళు తెలియకుండా పడుకుంటాడు. అందుకే సత్తిబాబు గురించి తెలిసిన వాళ్ళు మధ్యాహ్నం పూట ఇతన్ని డిస్టర్బ్ చేయరు, ఆ న్యూస్ ఎడిటర్ తో సహా. రోజూ లాగే ఈ రోజు కూడా భోజనం చేసి పడుకున్నాడు మన సత్తిబాబు.

★ ★ ★

మాంచి నిద్రలో ఉండగా ఎప్పుడూ లేనిది అరుపులు, కేకలు వినబడి ఒక్కసారిగా నిద్రలోంచి ఉలిక్కి పడి లేచాడు సత్తిబాబు.

"సత్తిబాబు బయటకి రావాలి. ఆడవాళ్ళందరికీ క్షమాపణ చెప్పాలి. ఆడవాళ్ళ మీద ఇలాంటి కారు కూతలు ఇంకెప్పుడూ కూయకూడదు. సత్తిబాబు బయటకి రావాలి. ఆడవాళ్ళని చిన్న చూపు చూసే మగాళ్ళందరికీ బుద్ధి రావాలి. సత్తిబాబు బయటకి రావాలి " అని ఒకేసారి కొన్ని వందల ఆడవాళ్ళ గొంతులు మైకులో ధ్వజమెత్తడం వినిపించింది సత్తిబాబుకి. నిద్రలో ఉలిక్కి పడి లేచిన సత్తిబాబుకి ఏమీ అర్థం కాక, పక్క మీద నుండి లేచి అమాంతం డోర్ తీసి బయటికి వెళ్ళాడు.

"ఏయ్ ఎవరు మీరు? ఏంటి ఈ గొడవ?" అని మత్తు కళ్ళతో చూస్తూ అడిగాడు సత్తిబాబు.

"ముందు నువ్వు బట్టలేసుకుని రా! ఆ తర్వాత మాట్లాడుదాం " అన్న గార్దభ స్వరం విని కళ్ళు నులుముకుని చూసాడు.

ఎదురుగా ఆ వార్డు కార్పొరేటర్ కాంతం, సిటీ మహిళా అధ్యక్షురాలు అన్నపూర్ణ, ఇంకా వందల సంఖ్యలో ఆడవాళ్ళు

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# పాపం సత్తిబాబు



ఉన్నారు. ఇంతమంది తన ఇంటి మీదకు దండయాత్రకి ఎందుకొచ్చారో అర్థం కాక ఆలోచిస్తున్నాడు సత్తిబాబు.

"ఇంకా ఇలాగే నిలబడ్డావే? బట్టలేసుకుని రా!" అన్న కేకలతో ఈ లోకంలోకి వచ్చి పైనుంచి కింద దాకా తనని తాను చూసుకున్నాడు.

ఒంటి పై భాగంలో బట్టల్లేవు. కింది భాగంలో ఊడిపోవడానికి రెడీగా ఉన్న లుంగీ. ఒక్కసారి తన అవతారాన్ని చూసుకుని పరుగు పరుగున లోపలికి వెళ్ళాడు సత్తిబాబు. ఫ్రెషప్ అయ్యి కాసేపటి తర్వాత బయటకి వచ్చాడు సత్తిబాబు. ఇందాకటి కన్నా ఇంకా పెద్ద గొంతుతో అరుస్తున్నారు ఆ లేడీ దళం.

"రండి మేడమ్! లోపలికి రండి. ఏం తీసుకుంటారు?" అని లోపలికి ఆహ్వానించాడు సత్తిబాబు.

"మేము నీ చేత మర్యాదలు చేయించుకోవడానికి రాలేదు. ఆడవాళ్ళ మీద అవాకులు, చెవాకులు పేలిన నీకు బుద్ధి చెబుదామని వచ్చాము. ఆడవాళ్ళని చులకన చేసి మాట్లాడిన నీవు అందరిముందూ ఈ ఆడవాళ్ళకి క్షమాపణ చెప్పాలి. అంతవరకూ మేము ఇక్కడి నుండి కదిలేది లేదు " అని అప్పటికే కనకం వేసిన కుర్చీల్లో కూర్చున్నారు కాంతం, అన్నపూర్ణ లు. వారిని అనుసరిస్తూ అక్కడున్న వందలాది ఆడవాళ్ళందరూ నేల మీదే బైఠాయించారు.

"నేను ఆడవాళ్ళని కించపరుస్తూ మాట్లాడడమేమిటి మేడమ్. నాకు లేడీస్ మీద మంచి రెస్పెక్ట్ ఉంది మేడమ్. నేను ఎప్పుడూ అలా మాట్లాడను. ఎక్కడో ఏదో పొరపాటు జరిగింది మేడమ్. నేను అలాంటి వాడిని కాదు మేడమ్. నేను ఎక్కడ మాట్లాడానో చెప్పండి మేడమ్ " అని అడిగాడు సత్తిబాబు.

"నోటితో మాట్లాడితే ఒకటి, కలంతో మాట్లాడితే ఒకటా? మొన్న కార్తీక శుక్రవారం నాడు నువ్వు రాసిన ఆర్టికల్ ఆడవాళ్ళని కించపరుస్తూ రాయలేదా?" అని గట్టిగా అడిగింది కాంతం.

"నేను ఆడవాళ్ళని కించపరచమేమిటి మేడమ్? మీరు సరిగ్గా చదవలేదనుకుంటాను. సరిగ్గా చదివి అర్థం చేసుకోండి మేడమ్!" అని అన్నాడు సత్తిబాబు.

"అబ్బా ఛా! మాకు చదవడం, అర్థం చేసుకోవడం రాదులే. ఏమి రాసావో నువ్వే చదివి వినిపించు. మేము అర్థం చేసుకుంటాం " అని ఆ కాలమ్ ఉన్న పేపర్ ని, మైక్ ని సత్తిబాబు చేతిలో పెట్టింది అన్నపూర్ణ. సత్తిబాబు మైక్ లో ఆ ఆర్టికల్ చదవడం ఆరంభించాడు.

★ ★ ★

( ఇది ఎవరినీ ఉద్దేశించి రాసినది కాదు. ఎస్పెషియల్లీ ఆడవారిని ఉద్దేశించి అస్సలు రాయలేదు. తోటి మగాడిగా అందరి మగాళ్ళ మనోభావాలను తెలియజేసే ప్రయత్నం మాత్రమే. మీ సహృదయాలతో నా ఈ ప్రయత్నాన్ని ఆశీర్వదిస్తారని నమ్ముతూ రాసాను. చదివి హాయిగా నవ్వుకోండి. సీరియస్ గా మాత్రం తీసుకోకండని నా రిక్వెస్ట్ మనవండి. ఆయ్ మరింకెందుకు లేటు ఆలస్యం చదివేయండి. )

ఈ రోజు పొద్దున్నే లేవగానే భూమ్మీదే ఉన్నానా లేక స్వర్గంలో ఉన్నానా అన్నంత డౌటనుమానం వచ్చేసిందండి ఈ మట్టిబుర్రకి. ఎందుకంటే రోజూ ఏదో విషయానికి మొగుడ్ని కాల్చుకు తినే మా ఇంటి ఆడది ఒక్కసారిగా మౌనంగా పసుపు, కుంకుమ, అక్షింతలు ఉన్న ప్లేట్ తో, పెద్ద తెపాల నిండా నీళ్ళ తోటి, ఒక ఖాళీ బేసిన్ తోటి నాకు ఎదురయ్యేటప్పటికి నాకు కాస్తంత అర్థం కాలేదండి బాబూ! ఒక్కసారిగా దేవుడు దీనిని

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# పాపం సత్తిబాబు

నోరు లేని దేవతలా మార్చేసాడా అన్న అనుమానం అయితే వచ్చిందండోయ్! ఆ అనుమానం నిజమయితే బాగుండునని పైకి చూసి మనసులోనే ఆ దేవుడిని ఎంత మంచి పనిచేసావు అని ఎప్రిషియేట్ చేద్దామని నోరు తెరిచానండి.

దేవుడితో మాట్లాడే లోపే ఈ సిట్యుయేషన్ కి మాంచి క్లారిఫికేషన్ వచ్చేసిందండి. "పైకి చూసి నోరెళ్ళబెట్టింది చాలు. మీ కాళ్ళు ఓ సారి ఇటాడేస్తే నేను కడుక్కుని వెళ్ళిపోతాను. ఇది కూడా పూజలో ఒక భాగమంట. ఈ శ్రావణ మాసంలో చన్నీళ్ళతో ఓ సారి కడిగేస్తే ఎల్లకాలం మా కాపురాలు చల్లగా ఉంటాయంట. సాములోరు సెప్పారు.

మనసొప్పాపోయినా సాములోరు చెప్పారు కాబట్టి చేయాలి కదా!" అని గొణుక్కుంటూ, సారీ అండీ, గొణుక్కోవడమేటండి, పైకే ఇనపడేట్టు అంటూనే నేను ఇవ్వకపోయినా నా కాళ్ళు తనే లాగేసుకుని, పళ్ళెంలో పెట్టేసి, కడిగేసి, పసుపు కుంకుమ పెట్టేసి, నా చేత్తో తనే అక్షింతలు వేయించేసుకుని, నా కాళ్ళ వేళ్ళ మధ్య నాలుగు అగరొత్తులు వెలిగించేసి నా దీవెనలు కోసం వెయిట్ చేసేస్తోందండి.

"ఏటి అట్టా గుడ్లు తేలేసి చూస్తున్నారు? చూసింది చాలు గానీ నేను బాగుండాలని ఓ సారి దీవించేయండి " అని గదిమింది మా ఇల్లాలు.

నోట్లోనే దీవిస్తే ఎక్కడ తిడుతున్నానో అనుకుంటుందని పైకే "దీర్ఘసుమంగళీ భవ" అని నా చేయి తన తల మీదెట్టి కళ్ళు మూసుకుని మనస్ఫూర్తిగా దీవించేసానండి. కళ్ళు తెరిచి చూసేటప్పటికి చెయ్యి కింద తను లేదండి. నేను దీవించగానే చటుక్కున లోపలికి పారిపోయిందండి మా మహా ఇల్లాలు. ఇంకా నయం, సాములోరు చన్నీళ్ళని చెప్పారు కాబట్టి సరిపోయింది కానీ వేన్నీళ్ళని చెప్పుంటే సలసలా కాగే వేన్నీళ్ళని సరాసరి పొయ్యిమీంచి నా కాళ్ళమీద పడేసేదేనండి మా తెలివైన ఇల్లాలు.

నాకింకో డౌటనుమానమండీ, వీళ్ళు ఈ శ్రావణ శుక్రవారాల్లో మాంచి కలర్ ఫుల్ చీరలు కట్టేసి, నగలు ఓ.. ఒంటినిండా దిగేసేసుకుని నోములు పేరు చెప్పి పేరంటాలు ఎందుకు పెడతారు అనుకుంటన్నారండి? మా ఆయన ఇవి కొన్నాడు, మా ఆయన అవి కొన్నాడని గొప్పగా నలుగురికీ చూపించుకోవడానికే కదండీ! నిజంగా వీళ్ళు మెడమీద కత్తెట్టి 'కొంటావా, చస్తావా' అంటే కొంటాం గానీండి, లేకపోతే ఏ మగోడైనా స్వచ్ఛందంగా, ఇష్టంగా కొంటాడేటండి.

వీళ్ళు మాత్రం అవన్నీ చూపించుకుని మా ఆయన బంగారం, మా ఆయన వజ్రం అని ఓ.. మనల్ని పొగిడేస్తారు కానీండి ఇంట్లో మనల్ని అలా చూసుకుంటారా అండి? ఆకలేసేస్తోందిరా బాబూ అని మనం గంట అరిస్తే, విసుక్కుంటా టివి సీరియల్ దగ్గర నుంచి లేచి పరధ్యానంగా మనకో ముద్ద పడేస్తారండి. అందులో వేసిన కూర ఉడికిందో, లేదో, దానిలో ఉప్పుందో, లేదో కూడా వాళ్ళకి పట్టదండి. మహా ఇల్లాళ్ళు. వాళ్ళకి మాత్రం పండగలకి, పబ్బాలకి వాళ్ళ ముచ్చట తీర్చేయాలంతేనండి.

ఇంకో సీక్రెట్ రహస్యమండి, మీ చెవి ఇలా పడేయండి. గట్టిగా అంటే వాళ్ళు విన్నారనుకోండి మహా చెడ్డ మాటొచ్చేస్తాదండి. ఆ సీక్రెట్ ఏటంటే, వీళ్ళు దేవుడుని వేడుకునేటప్పుడు వచ్చే జన్మలోనైనా మంచి మొగుడు రావాలని కోరుకుంటారు కదండీ! అంటే వీళ్ళని మనం సరిగ్గా చూసుకోవట్లదనే కదండీ మీనింగు. ఏటండీ వీళ్ళకి మనం చేసిన అన్యాయం? గొడ్డులా నెలంతా కష్టపడిన సొమ్ము వీళ్ళ చేతుల్లోనే పోస్తున్నామా, వీళ్ళు ఏదడిగితే అది క్షణాల్లో ఎరేంజ్ చేసేస్తున్నామా, వీళ్ళు ఏది వండితే



అది నోర్మూసుకుని పల్లెత్తు మాటాడకుండా తినేస్తున్నామా, మళ్ళీ వీళ్ళు అడిగినప్పుడు బాగోకపోయినా ఆ వంటలకి గుడ్ సర్టిఫికేట్ ఇచ్చేస్తున్నామా, వీళ్ళ షోకులకి షికార్లకి ఏరోజైనా అడ్డు చెప్పామా? మరేటండి వీళ్ళకి మనం చేసిన బేడ్? ఇంకా చెప్పాలంటే మనమే అనుకోవాలండి, వచ్చే జన్మలో మంచి పెళ్ళాం రావాలని. ఈ మాట మాత్రం చెవుల్లోనే అట్టిపెట్టేయండి. నోటితోటి రానీయకండి. వస్తే తర్డ్ వరల్డ్ వార్ వచ్చేస్తుందండి.

సాములోరు సెప్పారు కాబట్టి వీళ్ళు మనల్ని పూజించారు కానీండి లేకపోతే మన కాళ్ళు వీళ్ళు కడగడమేటండి? ఇంకో మూడో, నాలుగో శుక్రవారాలు ఇలాగే కడుగుతారంటండి. నాక్కూడా తెలియదండి, మా భార్యా బాధిత సంఘాల గ్రూపుల్లో ఎవడో ఆనందంగా పోస్ట్ పెడితే తెలిసిందండి. ఇయర్ మొత్తం మనల్ని ఫుట్ బాల్ ఆడుకున్న వీళ్ళ చేత ఇలా కాళ్ళు కడిగించుకోవడం అనే కాన్సెప్ట్ మాత్రం మాంచి వెరైటీగా ఉందండి. ఏదైతేనేమండీ ఒక్కోసారి దేవుడు మన వైపు కూడా ఉన్నాడని అనిపిస్తుందండి. లేడీస్, మనల్ని గౌరవించే నెల కూడా ఒకటి పెట్టి చాలా హెల్ప్ చేసాడండి ఆ దేవుడు.

చివరాఖరుగా మా మగాళ్ళందరికీ, సారీ అండీ, భార్యా బాధిత మొగుళ్ళందరికీ శ్రావణ మాసం శుభాకాంక్షలండి. అయ్ ! ఉంటానండి. నేను శుభాకాంక్షలు చెప్పినట్టు మా ఇల్లాలికి మాత్రం చెప్పకండే. మాటొచ్చేస్తాదండి.

ఇట్లు.....మీ సత్తిబాబు

★ ★ ★

చదవడం పూర్తయిన తర్వాత "ఇందులో ఆడవాళ్ళని కించపరుస్తూ ఎక్కడ మాట్లాడాను మేడమ్!" అని అడిగాడు సత్తిబాబు.

"ఆడవాళ్ళని ఇంత దిగజార్చి మాట్లాడి, ఇంకా ఏం మాట్లాడానని అడుగుతున్నావా? మా ఆడవాళ్ళ మనో భావాలు దెబ్బ తిన్నాయి. కంటికి రెప్పలా చూసుకునే నీ భార్యని ఎంత నీచంగా మాట్లాడావు. పాపం చూడు. సిగ్గుతో ఎలా తలవంచుకుందో?" అని కనకం కేసి చూపించింది కాంతం.

అందరితో పాటు తనూ చూసాడు కనకాన్ని. ఎప్పుడూ లేనిది మర్యాదగా చీర ఒంటి నిండా కప్పుకుని తల దించుకుని ఉంది. ఎవరికి తెలిసినా తెలియక పోయినా సత్తిబాబుకి మాత్రం ఒకటి తెలుసు, కనకం తలదించుకుని తనలో తాను ముసి ముసి నవ్వులు నవ్వుకుంటోందని. "ఏం సత్తిబాబు? ఇక్కడ అందరిముందూ ఆడ జాతికి క్షమాపణ చెప్తావా? కోర్టుకు లాగమంటావా?" అని అడిగింది అన్నపూర్ణ.

"నాకు తెలిసుండి నేను ఎవరినీ కించపరచలేదు. ఒకవేళ మీ మనోభావాలు దెబ్బతిన్నాయనిపిస్తే ఒక్కసారి మా ఎడిటర్ గారితో మాట్లాడి, అవసరమైతే పత్రికా ముఖం గానే క్షమాపణ చెప్తాను మేడమ్ " అని అన్నాడు సత్తిబాబు.

"సరే! నువ్వు ప్రెస్ వాడివి కాబట్టి ఇప్పుడు వదిలేస్తున్నాము. రేపు ఈ టైమ్ కల్లా నీ నుండి క్షమాపణలు రాలేదా, ఇంతకు మించి రాద్ధాంతం జరుగుతుంది. ఇంకెప్పుడూ కూడా ఇలాంటి తింగరి రాతలు రాయకు " అని ఉచిత సలహా ఇచ్చి అక్కడ నుండి బయల్దేరారు కాంతం, అన్నపూర్ణ లు.

ఈ పూటకి ఎలాగోలా తప్పించుకున్నానని మెల్లగా లోపలికి వెళ్ళాడు సత్తిబాబు.

★ ★ ★

**సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ**

ఆఫీసుకి వెళ్ళడం, వెళ్ళడం తన బాస్ రూమ్ లోనికి డైరెక్ట్ గా దూరిపోయాడు సత్తిబాబు. తన మీద మంచి ఇంప్రెషన్ ఉన్న తన బాస్ తన కోసం ఏమైనా చేస్తాడన్న కాన్ఫిడెన్స్ తో నిన్న జరిగినదంతా ఏకరువు పెట్టాడు సత్తిబాబు.

"చూసానయ్యా సత్తిబాబూ! నిన్న అన్ని ఛానల్స్ లోనూ మీ భాగోతమే ప్రసారమయ్యింది" అని అన్నాడు ఎడిటర్.

"సార్! మీరే ఏదో ఒకటి చేయండి సార్! నాకు వాళ్ళకి క్షమాపణ చెప్పడం ఎంతమాత్రం ఇష్టం లేదు. అయినా అది మీరు చూసాకే కదా సార్ ప్రింట్ చేసారు. మీరే నాకు ఏదో ఒక ఐడియా ఇవ్వండి సార్!" అని మొర పెట్టుకున్నాడు సత్తిబాబు.

"సారీ సత్తిబాబు! ఆడవాళ్ళ మనో భావాలు బాగా దెబ్బతిన్నటున్నాయి. చూడు అందరి ముఖాలు ఎంత కోపంగా ఉన్నాయో! ఆ నాలుగో వరుసలో మూడో ఆవిడని చూడు. ఎంత క్రూరంగా చూస్తోందో. ఆవిడని గుర్తు పట్టావా?" అని వీడియోని

జూమ్ చేసి చూపించాడు ఎడిటర్.

"సార్! ఆవిడ మేడమ్ గారు కదా! నేను మేడమ్ గారి మనోభావాలు కూడా దెబ్బ తీసానా సార్?" అని అడిగాడు సత్తిబాబు.

"అదే సత్తిబాబు నేను చెప్పేది. మా ఆవిడ మనోభావాలు దెబ్బతిన్నాక నేను ఇందులో దూరితే ఏమవుతుందో తెలుసుగా. నువ్వు తెలివైన వాడివి. నీకు నేను వేరేగా చెప్పక్కర్లేదు " అని చెప్పాడు ఎడిటర్.

పరిస్థితి మొత్తం అర్థమయ్యి తెల్ల ముఖం వేసాడు సత్తిబాబు.

★★★★★ సమాప్తం ★★★★★



## దేశమంటే మట్టి కాదోయ్...

నేర్చిన నాలుగు ఇంగ్లీష్ ముక్కలు
రివ్వున ఎగిరి దేశం దాటేందుకు
ఇచ్చాయి రెక్కలు
జీతం కోసం నేర్చుకున్న భాష
మరిచేలా చేసింది సొంత యాస

ప్రభుత్వ ఖజానా ఖర్చుతో
పొందిన విజ్ఞానం
ధారపోస్తు పరాయి దేశాల్లో ఎంత
అజ్ఞానం
ఏమిటో ఆ దేశాల గొప్ప
అమ్మానాన్నలకు దూరమవడం తప్పు

చేస్తూ ఎక్కడో కొలువు
వదిలి రాలేమంటారు నెలవు

బంధువుల మధ్య పెరిగిన మనం
రామంటే తిరిగి దేశం ఏం స్తారిక
మనసంతానం

కన్నవారి కోసం రాకుంటే మనసు
కడుపున పుట్టిన వారికి మాత్రమేం
తెలుసు.

దొరుకుతుంది ఆత్మవిశ్వాసం
అమిత డబ్బు మనది కాని
జీవన విధానం అబ్బు ఎందుకు
జరుగుతుంది మేధో వలస

స్వదేశాన గౌరవం లేక అలుసా
ఏ దేశానున్నా ప్రయత్నిస్తే స్వదేశ
అభివృద్ధి తన దేశంలోనే జరుగు
అధిక సమృద్ధి

మాతని దేశమాతని మరువకు
దేశం కోసం ఏం చేయడానికైనా
వెరవకు

అరుణ చామర్తి ముటుకూరి

చిత్ర కవిత

# 'బ్రతుకు' బొమ్మ!

సాధారణ ప్రచురణకు ఎన్నికైన కవిత



ఈతి 'బాధ'లు తప్పని 'బ్రతుకు'న ఈసురోమంటూ....
'బ్రతుకు తెరువు' కోసమని.....
'ఇటుక' ప్రక్కన 'ఇటుక' పేర్చుకుంటూ....
'కడుపు తీపి'తో......
వీపున వ్రేలాడే 'పసి'బిడ్డకు 'స్తన్య'మిచ్చి 'ఆకలి'
తీర్చుకుంటూ...
ఎన్నాళ్ళిలా?....ఎన్నేళ్ళిలా??
తడారిన 'ఎడారి' బ్రతుకున.....
'నీటి చుక్క' కానరాని 'ఎండమావుల' వెంబడి....
ఎంతని 'పరుగు'లు తీసేవూ....?
నీ నిరుపేద 'గుండె'లో.....
ఎన్ని 'ఆశ'లు దాచేవూ......!?
ఓ కదిలే ఎముకల 'రెక్కా'.....!
రగిలే 'ఆకలి' డొక్కా....!
'నిశీథి' నిండిన 'బ్రతుకు' ముక్కా !!
చాలీ చాలని 'కూలి'రాళ్ళతో.....
'నిరాశ', 'నిస్పృహ'లు నిండిన.../
'నిట్టూర్పు'ల వాగులాంటి నిరుపేద 'బ్రతుకు'న...
నీ 'ఆకలి' తీర(ని)దమ్మా.....!
కాలే కడుపు చల్లారేందుకు......
'కుళాయి' నీళ్ళే ఆ 'దేవుడి' తీర్థమనుకునీ.....!
అవసరమైతే 'అర్థాకలి'తోనే సరిపెట్టుకోక
తప్పదు!

'బ్రతుకు'...ఓ బొమ్మలాట....!
ముందున్నది 'ముళ్ళ' బాట.....!
'మది'న ఈ విచారమెందులకమ్మా.....?
'విధి' విలాసానికి తలవంచక....
ఎవరికయినా తప్పదు సుమా!
ఓ 'బ్రతుకు' బొమ్మా......!

--రాయపురెడ్డి సత్యనారాయణ,

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# సైబరాయణం

చేసెట్టి వరాహ కృష్ణ

సాయిలక్ష్మి వర్క్ ఫ్రం హోం విధానంలో కంపెనీ పని ముగిసిన తర్వాత వాళ్ళ అమ్మగారు రెస్ట్ తీసుకోమని చెప్పినా వినకుండా తన మొబైల్ ఫోన్ లో ఏదో ఒకటి సెర్చ్ చేస్తూ ఉంటుంది. గూగుల్ సెర్చ్ ఇంజన్ తన కోసమే ఉన్నట్లుగా భావిస్తుంది. ఫోన్ వాడకం తగ్గించమని తన తల్లి చెప్తూనే ఉంది.

★★★

దీంతో కాస్త తెలివిగా ఆలోచించి ముచ్చటగా మూడోసారి యాభై వేలు పంపకుండా తల్లిదండ్రులకు నిజం చెప్పి వాపోయింది. ఇది పూర్తిగా నీ స్వయం తప్పిదమని ఆడపిల్లను కొట్టలేక మాటలతో మందలించాడు. తల్లికి ఉన్న స్వతంత్రం కొద్దీ ఒక చెంప దెబ్బ వేసి నోరు నొప్పి పెట్టే వరకు తిట్టింది. దాంతో ఏం చేయాలో తోచని సాయి లక్ష్మి ఒక మిత్రుడికి ఫోన్ చేస్తే వాడు "ఈమెకు ఏ మాత్రం తీసుపోని అమాయకుడిలా" మిగిలిన డబ్బులు కూడా వేసి చూస్తే మొత్తం వచ్చేస్తాయేమో ఎందుకు మానేసావు. ఆ యాభై వేలు కూడా వేయెచ్చు కదా, నీ దగ్గర లేకపోతే నేను అప్పు ఇస్తాను అని ఈమెను ప్రోత్సహిస్తూ మరింత నష్టపోయే సలహా ఇచ్చాడు. వారి ఫోన్ సంభాషణ చాటునుండి విన్న అమ్మ.. అవతలి మిత్రుడికి , సాయి లక్ష్మికి చీవాట్లు పెట్టి, నష్టపోయింది చాలు నోరు మూసుకుని ఉండు, నీ ఫోన్ తో ప్రతిదీ కెలుకుతూ కూర్చోకు అని కాస్త ఘాటుగా చెప్పింది. దాంతో చేసేదేమీ లేక సాయిలక్ష్మి మూడు రోజులు సరైన నిద్ర, ఆకలి లేక బాధతో కమిలిపోయింది. మూడు రోజుల తర్వాత పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించింది సాయి లక్ష్మి.

★★★

సాయి లక్ష్మి జరిగిన సంగతులన్నీ పిర్యాదు లో వ్రాసి ఫిర్యాదును ఎస్ ఎచ్ ఓ గారికి ఇచ్చింది. పిర్యాదు ను ఎస్ హెచ్ ఓ గారు పరిశీలించగా------

"సాఫ్ట్వేర్ జీతం నెలకి యాభై వేలు వస్తున్నా, ఇంకా వేరే జాబ్ చేస్తూ మరింత సంపాదించాలని ఆమె సర్చ్ చేస్తున్న సమయంలో ఒక ఆగంతకుడు ఒక జాబ్ కు సంబంధించిన లింకు పంపించాడు. ఆ లింకు ఓపెన్ చేసి వారు అడిగిన వ్యక్తిగత వివరాలు టకటక చేరవేసింది. పేరుకు సాఫ్ట్వేర్ ఇంజనీర్ అయినా టెక్నాలజీతో ఉండాల్సినంత జాగ్రత్తగా లేదు తనకు. అవతలి అపరిచిత వ్యక్తి రెండు వందల రూపాయలు మీరు వేస్తే అది డబుల్ అవుతుందని అలాగే మీరు కొన్ని స్టేజీలు దాటాల్సి ఉంటుందని అప్పుడు మీకు చాలా ఎక్కువ డబ్బులు వస్తాయని చాట్ ద్వారా నమ్మించాడు. ఆమెకు ఆ వ్యక్తి చెప్పినట్లుగానే మొదట్లో రెండు వందల రూపాయలకు నాలుగు వందల రూపాయలు, నాలుగు వందల రూపాయలు వేస్తే ఎనిమిది వందల రూపాయలు అయ్యాయి. అలాగే ఐదు వేలుకు పది వేలు,పది వేలు పెడితే ఇరవై వేలు పెరిగినట్లు ఆ యాప్ లో కన్పిస్తుంది. ఆమెకు ఆ అపరిచిత వ్యక్తి ఫోన్ చేసి మీరు బాగా టాస్క్ పూర్తి చేస్తున్నారని, ఇప్పుడు మీరు తొంభై వేలు గనుక పంపినట్లయితే ఒక లక్ష ఎనభై వేలు మీ అకౌంట్లో జమ అవుతాయని చెప్పాడు. అంత డబ్బులు అనేసరికి కాస్త కంగారు పడిన సాయి లక్ష్మి, నా దగ్గర అంత మొత్తం లేదని చెప్పింది. అయినా.. వాడి మాటల మ్యాజిక్ ముందు ఈమె బుర్ర

సాధరణ
ప్రచురణకు
ఎన్నికైన
కథ

# సైబరాయణం

పని చేయలేదు. మేము నలభై వేల రూపాయలు సహాయం చేస్తామని మీరు యాభై వేల రూపాయలు చూసుకుంటే ఈ టాస్క్ నెక్స్ట్ స్టేజ్ కి వెళ్ళవచ్చు అని భరోసా ఇచ్చాడు. ఆ అపరిచిత వ్యక్తితో సాయి లక్ష్మి "ముందు మీరు ఇస్తానన్న నలభై వేల రూపాయలు నా అకౌంట్ కు ట్రాన్స్ఫర్ చేయండి, అప్పుడు నేను టాస్క్ కంప్లీట్ చేస్తాను" అంది. దాంతో అవతల వ్యక్తి అలా మీ ఎకౌంట్ కి పంపకూడదు, కేవలం టాస్క్ కి సంబంధించిన అకౌంట్ కి వేస్తామని నమ్మకంగా చెప్పాడు. ఆ మాట నిజమని నమ్మిన సాయి లక్ష్మి ఆ టాస్క్ కు సంబంధించిన భిన్నమైన పేటీఎం, ఫోన్ పే మొదలైన క్యూఆర్ కోడ్ లింక్ లకు అమౌంటులు ట్రాన్స్ఫర్ చేసింది. వలలో చిక్కి బయటకు రాలేక లోపల ఉండలేక గిలగిలలాడే చేప పిల్లలా సాయి లక్ష్మి వాడి (సైబర్) వలలో చిక్కింది.

ఇప్పుడు ఆ గడసరి వ్యక్తి మరొక టాస్క్ ఇచ్చాడు. మరొక యాభై వేలు పంపాలి అని చెప్పి, అప్పుడు మీకు మొత్తం కలిపి రెట్టింపు డబ్బులు వస్తాయి అని, అప్పుడు మీరు మా నలభై వేల రూపాయలు వెనక్కి ఇచ్చేయొచ్చు అని సాయి లక్ష్మిని నమ్మించాడు. ఇప్పుడు అనాలోచితంగా దిగిన ఆమె పరిస్థితి ముందు నుయ్యి వెనక గొయ్యి మాదిరి తయారైంది. వాడితో వాదానికి దిగి డబ్బులు వెనక్కి పంపాల్సిందిగా డిమాండ్ చేసింది. సైబర్ కేటుగాడు ఆమెతో "మీరు నెక్స్ట్ టాస్క్ కంప్లీట్ చేసిన వెంటనే మొత్తం డబ్బులు వచ్చేస్తాయి, టాస్క్ కంప్లీట్ చేయని యెడల ఈ డబ్బులు కూడా పోతాయి" అని ఆమెను బెదిరించాడు. ఆమె చేసేది ఏమి లేక మరొక యాభై వేలు కూడా పంపింది. అలా ఆమె మొత్తం ఒక లక్ష రూపాయలు అపరిచితులకు పంపింది. అప్పటికి 95% టాస్క్ కంప్లీట్ అని ఆమెకు మెసేజ్ వస్తుంది. దాంతో సాయిలక్ష్మికి అర్థం కాక వాడిని కాంటాక్ట్ అయితే మరొక యాభై వేల రూపాయలు పంపిస్తే మీ టాస్క్ కంప్లీట్ అవుతుందని ముందు చెప్పినట్లే చెప్పాడు."

★★★

ఆమె యొక్క స్వయం తప్పిదమే ఈ సైబర్ నేరానికి దారితీసిందని ఆమెపై జాలిపడి ఏమి చదువుకున్నావ్ అమ్మా అని అడుగుతారు ఎస్ఎచ్ఓ.దాంతో సాయి లక్ష్మి బీటెక్ చదువుకున్నాను సార్, బెంగళూరులో సాఫ్ట్వేర్ కంపెనీలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్నానని ప్రస్తుతం వర్క్ ఫ్రం హోం లో ఉన్నానని చెప్పింది.ఆమె క్వాలిఫికేషన్ తెలుసుకున్న ఎస్ హెచ్ ఓ గారికి ఏం మాట్లాడాలో అర్థం కాక కాసేపు మౌనం వహించారు. ఏంటమ్మా...! సాఫ్ట్వేర్ ఇంజనీర్ అయి ఉండి సైబర్ నేరానికి గురి అయ్యావా? అవునులేమ్మా... ఈ సైబర్ నేరాలకు చదువుకున్న వాళ్ళే ఎక్కువగా గురవుతున్నారు. చదువు రాని వాళ్ళకి ఆండ్రాయిడ్ ఫోన్ వాడకం తక్కువ కదమ్మా. బహుశా అదే వారిని ఈ నేరాల నుండి కాపాడుతుంది కాబోలు. నెలంతా కష్టపడితే నీ జీతం ఎంత అమ్మ. సాయి లక్ష్మి 'యాభై వేలు సార్'. దాంతో ఎస్ హెచ్ వో గారు " యాభై వేల కోసం నెలంతా కష్టపడే నువ్వు, ఒక్క రోజులో లక్షాధికారి అవుతావు అంటే ఎలా నమ్మావు తల్లి" అని మందలించారు.

ఇకపై మోసపోకుండా కౌన్సిలింగ్ చేసి ఆమె కంప్లైంట్ ను స్వీకరించి, బ్యాంకు వారికి నోటీసులు పంపిస్తామని, నీ అకౌంట్ యొక్క ట్రాన్సాక్షన్ స్టేట్మెంట్ వచ్చిన తర్వాత పరిశీలిద్దామని చెప్పారు. ప్రస్తుతానికి వెళ్లవచ్చునని చెప్పి, ఎస్ ఎచ్ ఓ గారు వేరే పనిలో ఉండగా, సాయిలక్ష్మి ఎఫ్ఐఆర్ కావాలి సార్ అంది.ఎస్ ఎచ్ ఓ "బ్యాంకు నుంచి నోటీసుకు రిప్లై వచ్చిన తర్వాత చూద్దాంలే" అన్నారు. నిజానికి సైబర్ నేరగాళ్లు బ్యాంక్ అకౌంట్లు, ఫోన్ నెంబర్లు మొదలైనవి బెగ్గర్ల పేరుమీద, జిరాక్స్ సెంటర్లలో కొనుగోలు చేసిన కొన్ని వ్యక్తిగత పత్రాల సహాయముతో ఫోన్ నెంబర్లు తీసుకుంటూ, ఆన్లైన్ లో బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేస్తూ

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# సైబరాయణం

తప్పించుకుంటున్నారు. వీరు ఎక్కువగా నార్త్ ఇండియా నుంచి ఆపరేట్ చేస్తున్నారు. మూడు రోజుల తర్వాత పోలీస్ స్టేషన్ నుంచి సాయిలక్ష్మి కి ఫోన్ కాల్ వచ్చింది. కొండంత ఆశతో పోలీస్ స్టేషన్ కు చేరుకుంది సాయిలక్ష్మి. అక్కడ ఎస్ హెచ్ ఓ గారికి బదులుగా కానిస్టేబుల్ ఉన్నారు. అతను సాయిలక్ష్మితో "మీరు సైబర్ సెక్యూరిటీ గురించి పని చేస్తారా, లేక వేరే విభాగంలో పని చేస్తున్నారా, మీరు ఒక సాఫ్ట్వేర్ ఇంజనీర్ అని తెలిసింది" అన్నాడు. సాయి లక్ష్మి "నేను సైబర్ సెక్యూరిటీ కాదులెండి, వేరే విభాగంలో పనిచేస్తున్నాను" అంది. మీరు మీ డబ్బులు రాబట్టుకోవడం కోసమైనా సైబర్ సెక్యూరిటీ నేర్చుకోండి అని సలహా ఇచ్చాడు కానిస్టేబుల్. ఆ మాటతో సాయి లక్ష్మి ఆలోచనలో పడింది. సదరు కానిస్టేబుల్ తో సాయి లక్ష్మి "నిజమే సార్ తప్పకుండా నేర్చుకుని నా డబ్బులు నేను వెనక్కి రప్పించుకుంటాను" అని చాలా ఉత్సాహంగా చెప్పింది. ఇంతలో ఎస్ ఎచ్ ఓ గారు వచ్చారు. "ఆ... హా సాయి లక్ష్మి, వచ్చావా తల్లి.. నీ కేసుకు సంబంధించి బ్యాంకు నుండి రిప్లై వచ్చింది. బ్యాంకు వారు సైబర్ నేరగాడి కేవైసీ వివరాలు ఇచ్చారు. వాడిది హర్యానా దగ్గర ఒక మారుమూల ప్రాంతం అని తెల్సింది. మేము అక్కడికి వెళ్లాలి అంటే చాలా ఫార్మాలిటీస్ పూర్తి చేయాల్సి ఉంటుంది.ఒక రాష్ట్రానికి చెందిన పోలీసు వేరొక రాష్ట్రానికి ఇన్వెస్టిగేషన్ కోసం వెళ్లాల్సి వస్తే ముందుగా జిల్లా ఎస్పీ గారి వద్ద నుండి ఇంటర్ స్టేట్ పాస్పోర్ట్ తీసుకోవాల్సి ఉంటుంది. సరే ఇప్పుడు వెళ్లి రా... తల్లి. త్వరలో కేసు చేధిస్తాను" అని ఆమె ఇచ్చిన పిర్యాదు పై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశారు. పోలీస్ ఇన్వెస్టిగేషన్ టీం హర్యానా వెళ్లి విఫలమైంది. నేరస్తులు అమాయకులను డబ్బులు ఎర చూపి వారి పేర్ల మీద బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేసి ఏటీఎం కార్డ్స్ దగ్గర పెట్టుకుని డబ్బులు డ్రా చేసుకున్నట్లు తెలిసింది. అసలు దొంగలు దొరకలేదు. కేసును అన్ డిటెక్టబుల్ గా క్లోజ్ చేశారు.

సాయిలక్ష్మికి విషయం చెప్పగా ఆమె బాధపడింది. ఎస్. ఎచ్. ఓ. ఆమెను ఓదార్చారు.. అలాగే సైబర్ నేరాల పట్ల అవగాహనతో మసులుకోవాలని జాగ్రత్తగా ఉండమని చెప్పారు. ఒక అనుభవం ఆమెకి ఓ మేలుకొలుపు. నాటి నుండి సాయిలక్ష్మి తన పని సక్రమంగా నిర్వర్తిస్తూ, ఎలాంటి అపరిచిత లింకులు క్లిక్ చేయకుండా, ఎవరితో ఏ విధమైన వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోకుండా, ఎవరికీ ఓ టి పీలు చెప్పకుండా, తెలిసిన వారందరికీ సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పిస్తూ... అందరికీ ఆదర్శంగా నిలిచింది. సైబర్ సెక్యూరిటీ గురించి సాఫ్ట్వేర్ కోర్సు కూడా పూర్తి చేసింది. తన కేసును చేధించలేకపోయినప్పటికీ తను పనిచేసే సంస్థకు సైబర్ సెక్యూరిటీలో అపారమైన ప్రతిభ కనబరుస్తూ.. ఎన్నో సందర్భాల్లో సంస్థకు నష్టం కలిగించాలని చూసిన హ్యాకర్లు కంగుతినేలా తిప్పికొడుతూ చివరికి సంస్థ మేనేజ్మెంట్ దృష్టిలో పడింది సాయి లక్ష్మి. అప్పటి నుంచి యాజమాన్యం ఈమెకు "సైబర్ వారియర్" గా నామకరణం చేసి రివార్డ్స్ ఇచ్చి, జీతం ఘనంగా పెంచి ప్రోత్సహించారు. ఆ విషయం తెలిసిన తల్లిదండ్రులు ఎంతగానో సంతోషించి ఆమెను మనస్ఫూర్తిగా దీవించారు. ఆమె తెలియక చేసిన తప్పు అందరికీ కనువిప్పు కావాలని,ఆశ వలలో చిక్కుకుని సైబర్ నేరాల పాలిట పడవద్దని సోషల్ మీడియా ద్వారా ప్రచారం సాగించి అందర్నీ చైతన్యపరిచే పనిలో నిమగ్నమైంది.

★★★





# ధర్మ సందేహాలు

సహస్ర వ్యాస కవి

### కోడి ముందా ? గుడ్డు ముందా ?

అనాదిగా మనం ఈ విషయం పై వివిధ వాదనలు వింటున్నాము. చెట్టు ముందు అని చెబితే, విత్తనం లేకుండా ఆ చెట్టు ఎలా వచ్చిందని ప్రశ్నిస్తారు. విత్తనం ముందు అని చెబితే చెట్టు లేకుండా విత్తనం ఎలా వచ్చిందని ప్రశ్నిస్తారు. అలాగే పక్షి ముందు అని చెబితే గుడ్డు లేకుండా పక్షి ఎలా పుట్టిందని ప్రశ్నిస్తారు. గుడ్డు ముందు అని చెబితే, పక్షి లేకుండా గుడ్డు ఎలా వచ్చిందని ప్రశ్నిస్తారు. చివరికి ఈ వాదన ఎటూ తేలకుండా ముగుస్తుంది. ఈ ప్రశ్న ప్రశ్న లాగే మిగిలిపోతుంది.

మనిషైనా, పశు పక్ష్యాదులైనా, చెట్లైనా ఈ చరాచర సృష్టి ని సృష్టించింది 'బ్రహ్మ' అని మన విశ్వాసం. అటువంటి 'బ్రహ్మ' ఒక జీవిని సృష్టించినప్పుడు ఆ జీవికి సంపూర్ణ ఆకృతి కల్పించి ఆపైన ఆ జీవిలో ప్రాణం ప్రవేశ పెట్టినట్లుగా బ్రహ్మ సృష్టిని పరిశీలించితే మనకు తెలుస్తుంది. ఈ విధం గా లక్షలాది చరాచర సృష్టి ని సృజించిన బ్రహ్మ ఆయా జీవులు పునరుత్పాదన క్షీరదాలలో 'పిండం' ' ద్వారా పక్షులలో, పాములలో 'గుడ్డు' ద్వారా వృక్షాది అచర సృష్టి వాటి 'విత్తనాల' ద్వారా అయ్యే లా వాటికి వరం అనుగ్రహించాడు. కాబట్టి కొంతమంది ఉద్దేశ్యం ప్రకారం 'విత్తనం' కంటే చెట్టే ముందు గుడ్డు కంటే పక్షే ముందు. క్షీర సాగర మథన సమయం లో లక్ష్మి దేవి, ధన్వంతరి, కామ ధేనువు, కల్ప వృక్షం, ఐరావతం, పారిజాతం మొదలైనవి పూర్తి ఆకారం తో పుట్టినవే అని మనకు తెలుసు కదా! కుటుంబ సభ్యులలో

### మాంసాహారం తిన్న తరువాత దైవ దర్శనం చేయ వచ్చా?

మన ప్రవర్తన మనం తినే ఆహారం పై ఆధార పడి ఉంటుంది అని పరిశోధనలు చెబుతున్నాయి. మాంసాహారం తమో గుణాన్ని పెంచుతుంది. అలాగే శాకాహారం అయిన ఉల్లిపాయలు కూడా తమోగుణాన్ని పెంచుతాయి. మాంసాహారం తిన్న తరువాత దైవ దర్శనం చేసుకో కూడదు అని ఎక్కడా చెప్పలేదు.

కానీ ఒక పవిత్ర భావనతో దైవ దర్శనం చేసుకుందాము. అని అనుకున్న వారు మాంసాహారం తీసుకోకుండా దైవ దర్శనం చేసుకోవడం మంచిది. అసలు ఏ ఆహారం స్వీకరించకుండా (మాంసాహారం / శాకాహారం) దైవ దర్శనం చేసుకోవడం చాల మంచిది.

### ఎవరైనా కాలం చేసినప్పుడు ఆ సంవత్సరం పండుగలు జరుపు-కోకూడదా?

పండుగను సాధారణం గా కుటుంబ సభ్యులతో, బంధు మిత్రులతో కలసి ఆనందం గా జరుపుకుంటారు. కుటుంబ సభ్యులలో ఎవరైనా మరణించినప్పుడు ఆ ఆనందం ఉంటుందా?. ఉండదు కదా? అందుకే ఒక సంవత్సరం పాటు పోయిన వారిపై గౌరవ భావం తో మాత్రమే పండుగలు జరుపుకో కూడదు అని ఒక కట్టుబాటు ఏర్పరిచారు మన పెద్దలు.

అయితే ఈ రోజుల్లో అటువంటి ఆటంకం తో పండుగ జరుపుకోని ఆ కుటుంబీకులను వారి బంధువులలో కొందరు పండుగ సందర్భాలలో తీసుకొని వెళ్తున్నారు. వీరు అక్కడ వారితో పండుగ జరుపుకొంటున్నారు. ఈ విధం గా పండుగ జరుపుకోవడం అనేది మంచి పద్ధతి కాదు అని కొందరి అభిప్రాయం. ఆచారాలను, సాంప్రదాయాలను గౌరవించాలే గాని. మనకు అవసరమైన సవరణలు చేసుకొని ఆచరించడానికి కాదు.

★★★

పిల్లల కథ

# కాకి -దాహం -దేవుడు





అనగనగా ఒక కాకి. అది ఒక రోజు ఎగురుతూ ఎగురుతూ! వుండగా దాహం వేసింది. దాహం తీర్చుకుందామ ని క్రిందకి చూస్తే అది ఒక ఎడారి ప్రాంతమని తెలిసింది.

ఇక తన పని అయిపోయినట్లే అనుకుంది. ఇంతలో దానికిఒక పొడవాటి కూజా కనిపించింది . దానితో పోయిన ప్రాణం తిరిగి వచ్చినట్లయ్యింది. అమ్మయ్య కనీసం గుక్కెడు నీళ్ళు ఉండక పోవా అని కూజాని సమీపించింది . కూజాలో అడుగువ ఎక్కడో గుకెడు నీళ్ళు కనబడుతున్నాయి. వాటిని పైకి తేవటం ఎలా అని ఆలోచనలో పడింది.

అంతలో దానికి చిన్నప్పుడు తన తాత ముత్తాతలు చదివిన కాకి దాహం కథ గుర్తుకొచ్చింది. తన తాతగారికి కుడా ఇలాగే దాహం వేస్తే ఒక కుజ కనపడింది . అందులో నీళ్ళు అడుగున ఉంటె రాళ్ళూ వేస్తే నీళ్ళు పైకోచ్చెయని గుర్తుకువచ్చింది .

దానితో , రాళ్ళ కోసం చుట్టూ చూసింది. ఎడారి ప్రాంతం కాదా ఒక్క రాయి కూడా కనపడలేదు. ఎమి చెయ్యాలో పాలు పోలేదు . ఇక తనకు దేవుడే దిక్కనుకొని దేవుడ్ని ప్రార్థించింది.

కాకి బాధ చూడలేక, దాని అమాయకత్వానికి జాలి పడి దేవుడు దాని ఎదురుగా ప్రత్యక్షమై ఏమి వరం కావాలో కోరుకో మన్నాడు .

కాకి వెంటనే నాలుగు రాళ్ళు ఐవ్వు స్వామి అన్నది. వెంటనే దేవుడు పెద్దపెట్టున నవ్వ సాగాడు.

కాకికి ఏమి అర్థంకాలా, స్వామి నా అవస్థ నీకు నవ్వు లాటగా వుందా అన్నది

దానికి దేవుడు బదులిస్తు,'కాకి నీ ఎదురుగా భగవంతుడు ప్రత్యక్షమైతే నువ్వు ఏమి కోరుకోవాలి. కనీసం దాహం తీర్చమని అడగాల్సిందిపోయి, రాళ్ళు కోరుకుంటున్నావు .అందుకే నీఅమాయకత్వానికి జాలివేసి 'నవ్వుకున్నాను" అన్నాడు...

దానికి కాకి తన అజ్ఞానానికి సిగ్గుతో తలవంచుకుంది

ఈ రోజున చాలా మంది విద్యార్థులు కాకుల వలె నాలుగు మార్కుల కోసం తాపత్రయ పడుతున్నారు తప్ప జ్ఞాన సంపదను పెంచు కుందామని ఎవ్వరూ చూడట్లేను. నేటి విద్యా వ్యవస్థ కూడా విద్యార్థుల ను కాకులుగా తయారు చేస్తున్నారు తప్ప, వారిని హంసలుగా తీర్చి దిద్దుదామని లేదు. హంస జ్ఞానానికి చిహ్నం, మంచి చెడు విశ్లేషించగల సామర్థ్యం కలది. హంసలుగా విద్యార్థులను తీర్చి దిద్దటానికి అందరం ప్రయత్నిద్దాం .

--- ఈ. మనికంఠ




## పక్కన ఉన్న పదాలు గుర్తించండి

can
pea
robot
snake
brown
house




| | | | | | |
|---|---|---|---|---|---|
| u | t | o | b | o | r |
| r | e | n | i | v | s |
| p | s | w | c | a | n |
| p | u | o | e | a | a |
| e | o | r | b | b | k |
| a | h | b | y | n | e |

## దారి కనిపెట్టటానికి సహాయం చెయ్యండి



## బొమ్మకు రంగులు వెయ్యండి




## తేడాలు కనిపెట్టండి



తెలుగు పదబంధం

# సాహితీ పద సుమతి – 6

**నిర్వహణ: దినవహి సత్యవతి**





* ఈ పేజీ ప్రింట్ తీసి జవాబులు వ్రాసి పంపండి.

* కరెక్టుగా వ్రాసి పంపిన వారిలో లాటరీ తీసి ఇద్దరికి రూ.116/–నగదు బహుమతి

* పంపవలసిన చివరి తేది :25 జూలై

**అడ్డం**

1)బసవ పురాణం రచయిత (9)
6)మాయలమారి (4)
7) గంజి (2)
9) శత్రువు (2)
11) పిల్లలు – చెల్లా చెదురు (3)
13) అటునుంచి అవతలి ప్రదేశం (3)
15) యోగా శాస్త్రం రచయిత (4)
17) రాజా కళింగ గంగు నాటక రచయిత ఇంటిపేరు (4)
20) దిట్టకవి రామచంద్ర కవి శతకం (7)
23) శబ్దం తిరగబడింది (2)
24) నూకల సత్యనారాయణ శాస్త్రి శతకం (3)
25) తెలుగు కట్ పుతలీ (4)

**నిలువు**

1) నంది తిమ్మన ప్రసిద్ధ గ్రంథం (7)
2)అమెరికాలో తెలుగుజ్యోతి పత్రికా సంపాదకులు రఘునాథ్ ఇంటిపేరు(3)
3)తెల్ల మచ్చల చర్మ వ్యాధి (2)
4)మూర్ఖత్వము (5)
5)ఒకప్పుడు (2)
8)అమ్మో అమ్మాయేనా.....పాట ఈ సినిమాలోది (4)
10) వాడుక (3)
12) మాగాణి / మడి (2)
14) కనకధారా స్తోత్రం చదివిన వారు (5)
16) కుబేరుడు (5)
18) ఆగమనం (2)
21) సన్నని భూభాగమా? (3)
22) ఎన్.టి.ఆర్ & ఏ.ఎన్.ఆర్ ఇద్దరికీ ఒకే అత్తగారు!

# చిత్ర కవిత



ఈ క్రింద చిత్రానికి కవిత రాయండి , ఉత్తమ కవితకు రూ116 బహుమతి ఇవ్వబడును



| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 మ | ధు | 2 బా | బు | | 3 తో | 4 ప | రా | |
| ధు | | ధ | | 5 క్రై | వ | ల్యం | | 6 జై |
| 7 రాం | 8 కు | ప | శం | | | 9 కి | స్త్రీ | లు |
| 10 త | మ్ము | డు | | 11 క | 12 వి | క | | గో |
| కం | | 13 తు | 14 ము | | భా | | 15 నీ | డ |
| 16 రా | స్తా | | 17 ప | 18 ర | వ | స్తు | | ల |
| జా | | 19 దు | నె | దా | రి | | 20 త | మ |
| రాం | | వ్యా | | గు | | 21 ఆ | రా | ధ్య |
| | 22 అ | డ | వి | బా | పి | రా | జు | |

సాహితీ పద సుమతి – 4

నగదు బహుమతి విజేత:

---

సాధారణ విజేత :


టి .రామలింగయ్య ,ఒంగోలు

సమాధానాలు సుమతి పత్రిక లోని పేజిలో మాత్రమే రాసి పంపాలి

**సుమతి పాఠకుల అభిప్రాయాలకు అత్యంత విలువను ఇస్తుంది. మీ మంచి సలహాలే మా అభివృద్ధికి సోపానం. పాఠకుల సలహాలను, అభిప్రాయాలను ఈ క్రింది మెయిల్ కు పంపండి.**

sumathi.salahalu@gmail.com

# ఈ నెల మీ అదృష్టం....



కొలుకుల చంద్ర శేఖర్




ఏ పని చేపట్టినా సంపూర్ణమైన అవగాహన ముఖ్యమని గుర్తుంచుకోండి. వృత్తి వ్యాపారాల్లో జాగ్రత్తలు అవసరం. పై అధికారులతో సంయమనం పాటించండి. కీలక విషయాల్లో మొహమాటాన్ని దరిచేరనీయకండి. ఆర్థికంగా మధ్యమ ఫలితాలు. నెల మధ్యలో చిన్నపాటి లాభాలు. వత్తిడికి లోనుకాకండి. ఆరోగ్యపరమైన జాగ్రత్తలు చంచల స్వభావాన్ని వీడండి. కుటుంబసభ్యుల సలహాలు పరిగణలోకిఅవసరం.




సామాన్య గ్రహబలం. చేపట్టిన పనుల్లో మనోబలం తగ్గకుండా చూసుకోవాలి. తొందరపాటు నిర్ణయాలు వద్దు. ఇబ్బందిపెట్టేవారికి దూరంగా ఉండండి. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకండి. కీలక వ్యవహారాల్లో బుద్ధిబలంతో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. మొహమాటంతో ఇబ్బందులు ఎదురవుతాయి. ఆర్థికంగాఫర్వాలేదనిపిస్తుంది. కుటుంబ వాతావరణం బాగుంటుంది.




కీలక విషయాల్లో ఉత్సాహం తగ్గకుండాచూసుకోవాలి. ఆర్థికస్థితి సామాన్యంగా ఉంటుంది. ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయకండి. ప్రయాణాల్లో సైతం జాగ్రత్తలు తీసుకోవాలి. శత్రువులతో ఆచితూచివ్యవహరించాలి. కుటంబబంధాలను పటిష్టంగా ఉంచుకోవాలి.వృత్తిఉద్యోగ వ్యాపారాల్లో సంయమనం పాటించాలి.ముఖ్యమైన పనులను వాయిదా వేయటం మంచిది.




ప్రయత్నాలు సిద్ధిస్తాయి. పట్టుదలతో పనిచేస్తే శుభఫలితాలు. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునేటప్పుడు జాగ్రత్తగావ్యవహరించాలి. కొత్త ప్రణాళికలు అమలు చేయడం వాయిదా వేస్తే మంచిది. ఆచార సంప్రదాయాలకు పెద్దపీట వేస్తారు. ఆదాయానికి తగిన వ్యయం ఉంటుంది. ఆరోగ్యం సహకరిస్తుంది. కుటుంబ వాతావరణం బాగుంటుంది.నవగ్రహ ఆరాధన మరిన్ని శుభాలనిస్తుంది.




శుభవార్తలు వింటారు. ముఖ్యమైన వ్యవహారాల్లో ముందడుగు వేస్తారు. ఆర్థికంగా అనుకూల ఫలితాలు. మిత్రబలం పెరుగుతుంది. పెద్దల సహకారం లభిస్తుంది. కుటుంబ జీవితం ప్రశాంతంగా ఉంటుంది. ప్రయాణాలు అనుకూలిస్తాయి. వివాదాలకు దూరంగా ఉండటం విశేష సూచన. అనవసరమైన పట్టింపులకు వెళ్లకండి. వ్యాపారపరంగా మార్పుచేర్పులు చేయకుండా ఉండటం ఉత్తమం.





మీ మీ రంగాల్లో మంచి ఫలితాలు పొందుతారు. శుభ భవిష్యత్తు ఉంటుంది. పెద్దలతో మంచి పరిచయాలు ఏర్పడతాయి. ముఖ్యమైన వ్యవహారంలో వారి సహకారం లభిస్తుంది. ఒక శుభవార్త మీకు మానసిక ప్రశాంతతను కలిగిస్తుంది. ఆదాయ – వ్యయాలు సరిసమానంగా ఉంటాయి. ఆరోగ్యంపై శ్రద కొనసాగించండి. గృహయోగానికి సరైన కాలం.

రాశి ఫలాలు

# ఈ నెల మీ అదృష్టం...






వృత్తిఉద్యోగపరంగా కొత్త బాధ్యతలు చూడాల్సి ఉంటుంది.సమర్థవంతంగా నిర్వహిస్తారు. మనోబలంతో అనుకున్నది సాధిస్తారు.కుటుంబాభివృద్ధికి సంబంధించిన శుభవార్తలు వింటారు. భూగృహలాభాలున్నాయి. బంధుమిత్రులతో ఆనందంగా గడుపుతారు.ప్రయాణాలు విద్యార్థులకు మంచి అవకాశాలు,

ఫలవంతమవుతాయి. మొత్తంగా




పట్టుదలతో లక్ష్యాలు నెరవేర్చుకోవాల్సి ఉంటుంది. ముఖ్యమైన విషయాల్లో ఆచితూచి వ్యవహరించండి. ఉద్యోగపరంగా సమస్యలు రాకుండా చూసుకోవాలి. తోటివారి సలహాలు ఉపకరిస్తాయి. బంధుమిత్రులతో సఖ్యతగా ఉండటం ఉత్తమం. ఆర్థిక స్థితి బాగున్నా ఖర్చులు పెరగకుండా చూసుకోవాలి. వివాదాలకు దూరంగా ఉండండి. కుటుంబ వాతావరణం బాగుంటుంది.




పట్టుదలతో ముందుకు సాగితేనే అనుకున్నది సాధిస్తారు.ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. వ్యాపారంలో మిశ్రమ ఫలితాలు. మీ మీ రంగాల్లో అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ అవసరం. కుటుంబసభ్యుల సహకారం తప్పనిసరి అని గుర్తుంచుకోండి. ఆరోగ్యపరమైన శ్రద్ధ తీసుకోండి. ప్రయాణాల్లోనూ జాగ్రత్తలు అవసరం. ఆర్థికపరంగ ఫర్వాలేదనిపిస్తుంది. మధ్యవర్తిత్వాలకు దూరంగ ఉండండి.




మీ మీ రంగాల్లో ఆశించిన ఫలితాలు పొందుతారు.పట్టు వదలకుండా పనిచేయాల్సి ఉంటుంది. సమాజంలో మంచి పేరు సంపాదిస్తారు. వ్యాపారంలో లక్ష్మీ కటాక్షం. విందువినోదాల్లో పాల్గొంటారు. స్థిరాస్తి కొనుగోలు విషయంలో లాభపడతారు. కుటుంబసభ్యులతో కలిసి తీసుకునే నిర్ణయాలతో మంచి ఫలితాలు. గతంలో వాయిదా పడిన పనులు పూర్తిచేస్తారు. అనవసరమైన ఆందోళనలకు తావివ్వకండి.




మంచి శుభకాలం. ఆర్థికంగా బాగున్నప్పటికీ ఖర్చులు అదుపులో ప్రశాంతత నెలకొంటుంది. ఆరోగ్యం అనుకూలిస్తుంది. ఒక వార్త ఉంచుకోండి. ముఖ్యమైన వ్యవహారంలో పెద్దల సహకారం లభిస్తుంది. ఇంట్లో ఆనందాన్ని పెంచుతుంది. వృత్తిఉద్యోగ వ్యాపారాల్లో కొంతమేర వత్తిడి ఉంటుంది. విభేదాలకు, ఇతరులతో కలహాలకు దూరంగా ఉండండి. భూ సంబంధ విషయాల్లో తొందరపాటు నిర్ణయాలు తీసుకోకండి..




భవిష్యత్ ప్రణాళికలు ఫలిస్తాయి. లక్ష్యసాధనలోచిన్న చిన్న ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. పనితీరుకు తగిన ప్రశంసలు లభిస్తాయి. విందువినోదాల్లో పాల్గొంటారు. కీలక విషయాల్లో సమయస్ఫూర్తితో నిర్ణయాలు తీసుకుంటారు. ఇబ్బందిపెట్టే దూరంగా ఉండండి. అప్పు ఇవ్వడానికి లేదా తీసుకోవడానికి ఇది సరైన సమయం కాదు. స్థిరాస్తి వ్యవహారాలు కూడా వద్దు.

# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

## సుమతి వినాయక చవితి కార్టూన్ల పోటీలు

**సుమతి** అంతర్జాల కుటుంబ మాసపత్రిక వినాయక చవితి సందర్భంగా తెలుగు కార్టూనిస్ట్ లను చిత్రకారులును ఆహ్వానిస్తోంది .

వినాయకుడి మీద మీ విలువైన కార్టూన్లు & కారికేచర్ లను పోటీలకు పంప వలసినదిగా కోరుతున్నాము.

ఉత్తమ కార్టూన్లు & కారికేచర్ లకు రూ1 1 6 /– నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రం అందించబడుతుంది. సాధారణ ప్రచురణకు ఎంపికైన వాటికి ప్రశంసా పత్రం ఇవ్వబడుతుంది.

## నిబంధనలు

* కార్టూన్లు & కారికేచర్లు A4 సైజ్ లో ఉండాలి.
* ఎవ్వరినీ కించ పరిచే విధంగా ఉండరాదు.
* కార్టూన్లు & కారికేచర్ లు ఎక్కడా ప్రచురించ లేదని హామీ పత్రం తప్పనిసరి

**ఉత్తమ కార్టూన్లకు 116/- బహుమతి**

★ పంపవలసిన ఆఖరు తేది :15–08–2023

**కార్టూన్లను పంపవలసిన ఈ మెయిల్ ఐ.డి.**

sumathi.cartoons2023@gmail.com

సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

# సుమతి వినాయక చవితి కథల పోటీలు

**సుమతి** అంతర్జాల కుటుంబ మాసపత్రిక

వినాయక చవితి సందర్భంగా **హాస్య కథల** పోటీలకు ఇదే మా ఆహ్వానం.

ఉత్తమ హాస్య కథలుగా ఎంపిక అయిన వాటికి రూ1000/-నగదు బహుమతితో పాటు వాటిని ఆడియోగా మార్చి ,సుమతి యుట్యూబ్ ఛానల్ లో ప్రసారం చెయ్యబడతాయి .

★ **నిబంధనలు**

* కథలు డిటిపి లో 10 నుండి 12 పేజీలకు మధ్య ఉండాలి
* ప్రతి పేజీకి 20-25 లైన్లు ఉండాలి
* ప్రతి రచన మొదటినుండి చివరి వరకు చదివించే గుణం ఉండాలి
* ప్రతి రచనతో హామీ పత్రాలు తప్పనిసరి
* రచయిత రచనలు అన్నీ యూనికోడ్లో టైప్ చేసి పంపాలి

**రచనలను పంపుటకు చివరి తేది : 15-08-23**

**రచనలను పంపవలసిన ఈ మెయిల్ ఐ.డి.**

: sumathi.kathalu2023@gmail.com

# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

## సుమతి ఇప్పుడు ఆన్లైన్లో

**సుమతి** అంతర్జాల కుటుంబ మాసపత్రిక ఇప్పుడు ఆన్లైన్ లో వెలువడుతోంది . మి మొబైల్ నుండి కాని లేదా మె కంప్యూటర్ నుండి ఆన్లైన్ లో హాతిగా చదువుకోండి .
www.sumathimasapathrika.com

**సుమతి** మాసపత్రిక అంతర్జాల పత్రిక విడి ప్రతి వెల.

**రూ. 25 /-** రూపాయలు

సంవత్సర చందా కి కేవలం **రూ. 250/-**

ఐదు సంవత్సరాల చందా కేవలం **రూ. 1,200/-**

ఐదు సంవత్సరాలు చందా కట్టిన వారిక
రూ.200 విలువచేసే పుస్తకాలను ఉచితంగా
పంపబడును

